

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 65

శనివారం 27-5-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



గిల్ గర్జన...


శుబ్‌మన్ సూపర్ సెంచరీ. ముంబైపై గెలుపుతో ఐపీఎల్ ఫైనల్లో గుజరాత్. - 17లో



హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా

జస్టిస్ రావు, జస్టిస్ భట్టి


- 6లో



సెంగోల్‌పై రగడ

పార్లమెంట్ నూతన భవనంలోని లోక్‌సభ సభామందిరంలో ప్రతిష్టించనున్న సెంగోల్ (రాజదండం)పై వివాదం ముదురుతోంది.

- వివరాలు 6లో



మోదీకి కాంగ్రెస్ 9 ప్రశ్నలు

మోదీ సర్కారు 9 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధానికి తొమ్మిది ప్రశ్నలు సంధించింది.

- వివరాలు 6లో



119 మార్కులకు టాప్ ర్యాంక్

టీఎస్ పాలిసెట్-2023 ఫలితాల్లోనూ బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మీద 82.17 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

- వివరాలు 8లో



చైనాలో మరో కరోనా వేవ్

చైనాలో ఒమిక్రాన్ సబ్ వేరియెంట్ ఎక్స్‌బీబీ విజృంభిస్తోంది. జూన్ చివరికల్లా వారానికి 6.5 కోట్ల కేసులు నమోదవ్వొచ్చని అంచనా.

- వివరాలు 6లో

దూస్తున్న విత్తు కత్తులు

రాష్ట్రంలో యథేచ్ఛగా నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు

- కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రల నుంచి తెలంగాణకు
- పత్తి సాగుకు సర్కారు ప్రోత్సాహం... రంగంలోకి దిగిన మాఫియా... అధిక లాభాల కోసం రైతన్నలను ముంచుతున్న కంపెనీలు
- అప్పుగా తీసుకునేవారికి అంటగడుతున్న వ్యాపారులు
- తాజాగా 2.65 టన్నులు పట్టుబడటంతో ఉలిక్కిపడిన అధికార యంత్రాంగం
- ఇప్పటికే లక్షలాది మంది రైతులకు నకిలీ విత్తనాలు?



హైదరాబాద్‌లో స్వాధీనం చేసుకున్న నకిలీ పత్తి విత్తనాలు

సాక్షి, హైదరాబాద్: మరో వారం పది రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మళ్లీ నకిలీ విత్తనాల బెడద మొదలైంది. దళారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి నకిలీ విత్తనాలను అంటగడుతున్న ఉదంతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ, కర్ణాటక సరిహద్దులో తాజాగా 2.65 టన్నుల నకిలీ పత్తి విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతుల వద్దకు నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు చేరి ఉంటాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతియేటా కీలకమైన సమయంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి.

ఇతర రాష్ట్రాల నుంచి తరలింపు..

రాష్ట్రంలో నూతన సాగు పద్ధతులను ప్రోత్సహించాలని, వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా పత్తి విస్తీర్ణాన్ని పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ఈసారి 65 లక్షల ఎకరాల నుంచి 75 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాలని వ్యవసాయశాఖ రైతులకు సూచించింది. 75 లక్షల ఎకరాలకు సరిపోయేలా కోటిన్నర పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేసేందుకు కంపెనీలు కూడా సన్నాహాలు చేసుకున్నాయి. అయితే పత్తి సాగు పెరగనుండటాన్ని అదనుగా భావించిన నకిలీ విత్తన కంపెనీలు రంగంలోకి దిగాయి. నిషేధిత హెచ్‌టీ కాటన్ (బీజీ-3) విత్తనాలను కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రల నుంచి తరలించి తమ దళారులకు అప్పగించాయి. రైతుల్ని మోసగిస్తున్న దళారులు వారికి నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. వర్షాలు ప్రారంభమైతే మొదటగా వేసేది పత్తే కాబట్టి మిగతా 8వ పేజీలో ▶

ఎన్ని మోసాలో..

నకిలీ విత్తన మాఫియా పలు రకాలుగా మోసాలకు పాల్పడుతోంది. గడువు ముగిసిన విత్తనాలను రీసైక్లింగ్ చేయడం, నకిలీ విత్తనాలను స్థానికంగా తయారు చేయడం, ప్యాక్ చేయకుండా విత్తనాలు అమ్మడం, జీఈఏసీ అనుమతి లేకుండా విక్రయించడం, లేబుళ్లు మార్చడం, స్టాక్ రిజిస్టర్లలో నమోదు చేయకపోవడం, అనధికారికంగా విత్తనాలను ప్యాక్ చేయడం లాంటి అక్రమాలకు నకిలీ కంపెనీలు పాల్పడుతున్నాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

- నాలుగేళ్ల తర్వాత..

సీబీఐ చిలుక 'కొత్త పలుకు'

వివేకా హత్య కేసులో ఎల్లో స్క్రిప్టు ప్రకారమే దర్యాప్తు

వివేకా మృతి విషయం అవినాశ్‌కు ముందే తెలుసంటూ అభియోగం

- ఆయన ఆ విషయాన్ని వైఎస్ జగన్‌కు చెప్పారంటూ దుష్ప్రచారం
- అవినాశ్ ఫోన్ ఐపీడీఆర్ డేటా పేరిట బురిడీ కొట్టించే కుట్ర..
- టీడీపీ కమిట్మెంట్ మేరకు ఓ ఉన్నతాధికారి నిర్వాకం
- ఐపీడీఆర్ సహేతుకం కాదంటున్న టెలికాం మార్గదర్శకాలు
- సునీత, నర్రెడ్డి, బీటెక్ రవి ఐపీడీఆర్ డేటా కూడా అలానే ఉందన్నది నిజం
- టీడీపీ ఇచ్చిన ఫొటోలతో కోర్టును తప్పుదోవ పట్టించేందుకు సునీత యత్నం
- టీడీపీ నిరాధార ఆరోపణలే.. అఫిడవిట్‌లో ప్రస్తావన
- 6 నెలలుగా టీడీపీ ఇదే విష ప్రచారం ఇప్పుడు సీబీఐ నోటా ఇదే మాట
- సీబీఐ తీరుపై సర్వత్రా విస్మయం

- వివరాలు 16లో



అవినాశ్ లక్ష్యంగా సీబీఐ దర్యాప్తు

- ఆయనకు ముందస్తు బెయిలివ్వండి
- ఇప్పటివరకు ఒక్క ప్రాథమిక ఆధారం కూడా చూపలేదు.. ఆధారాలు లేకుండా అరెస్టు చేసే ప్రయత్నం చేస్తోంది...
- హంతకుడు దస్తగిరికేమో పూర్తి సహకారం
- అతడు సీబీఐకి పెంపుడు చిలుక
- తల్లి అనారోగ్యంతో అవినాశ్ ఆస్పత్రిలో ఉన్నారు.. అయినా సరే విచారణకు రావాలని సీబీఐ వేధిస్తోంది.. హత్య చేసిన నలుగురికి వివేకాతో విభేదాలు
- ఇద్దరు నిందితుల తల్లి, భార్యను వివేకా లైంగికంగా వేధించారు
- గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సునీత సుప్రీంకోర్టుకు వెళ్లారు
- టీడీపీ నేతలను కలిశాకే ఆమెలో మార్పు
- తెలంగాణ హైకోర్టులో అవినాశ్ తరఫు న్యాయవాది వాదనలు.. సీబీఐ వాదనల కోసం విచారణ నేటికి వాయిదా

14లో

న్యూస్‌రీల్

దశదిశలా బోన వైభవం



తెలంగాణ సంస్కృతిని ప్రపంచం నలుదిశలా చాటిచెప్పేలా ఆషాఢ బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తలసాని తెలిపారు. జూన్ 22న ప్రారంభం కానున్న ఆషాఢ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

- వివరాలు 9లో

నేడు ఖమ్మంలో బీజేపీ నిరుద్యోగ మార్చ్



బీజేపీ ఖమ్మం పట్టణంలో శనివారం నిరుద్యోగ మార్చ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర నేతలు పాల్గొననున్నారు.

- వివరాలు 2లో

నేడు పరేడ్ గ్రౌండ్స్‌లో యోగా మహోత్సవ్



ప్రపంచ యోగా దినోత్సవమైన జూన్ 21కి 25 రోజుల కౌంట్‌డౌన్‌గా శనివారం పరేడ్ గ్రౌండ్స్‌లో యోగా మహోత్సవాలను నిర్వహిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రులు సోనోవాల్, కాశూభాయ్‌లతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.

- వివరాలు 2లో

ఇదండీ సంగతి



హామీలను మరీ ఇంత సీరియస్‌గా తీసుకుంటారని అనుకోలేదు!

మారీచులపై నిరుపేదల

విజయమిది

దేశ చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయం

సీఆర్డీఏలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఏపీ సీఎం వైఎస్ జగన్



- ఒకేసారి 50,793 మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు
- రూ.443.71 కోట్లతో నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లు అందజేత
- ఇకపై ఇది సామాజిక, మనందరి అమరావతి
- అన్ని హక్కులతో అక్కచెల్లెమ్మలకు ఆస్తి.. జూలై 8 నుంచి ఇళ్ల నిర్మాణం
- పేదలకు ఇళ్లు, స్థలాలు ఇవ్వొద్దని ధర్నాలు చేసే వారిని ఇక్కడే చూశాం
- నరకాసురుడినైనా నమ్మొచ్చుగాని.. నారా చంద్రబాబును మాత్రం నమ్మొద్దు

14లో

దశాబ్ది ఉత్సవాల్లో నాలుగు కలెక్టరేట్లు

ప్రారంభం

4న నిర్మల్, 6న నాగర్‌కర్నూల్, 9న మంచిర్యాల, 12న గద్వాల కలెక్టరేట్లను ప్రారంభించనున్న సీఎం

సాక్షి, హైదరాబాద్: నిర్మాణం పూర్తయిన నాలుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలను తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. జూన్ 4న నిర్మల్, జూన్ 6న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను ప్రారంభిస్తారు. జూన్ 9న మంచిర్యాల, జూన్ 12న గద్వాల జిల్లా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ప్రారంభిస్తారు. సీఎం షెడ్యూల్ దృష్ట్యా ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఈ సందర్భంగా సభలను కూడా నిర్వహించే యోచనలో సీఎం ఉన్నట్లు తెలిసింది.

నేడు హైదరాబాద్‌కు

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

- అధికారుల పోస్టింగ్‌లపై కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా కేసీఆర్ మద్దతు కోరనున్న కేజ్రీవాల్
- సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనే వ్యూహాలపైనా చర్చించే అవకాశం



సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారుల పోస్టింగ్, బదిలీలకు సంబంధించి కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాల మద్దతు కూడగడుతున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుతో భేటీ కానున్నారు. ఈ మేరకు శుక్రవారం కేజ్రీవాల్ స్వయంగా ట్వీట్ చేశారు. 'సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం ఆమోదించిన మిగతా 2వ పేజీలో ▶

అభ్యర్థులే లేరు.. అధికారమా?

కాంగ్రెస్ పార్టీపై మంత్రి హరీశ్ ఫైర్



- నిరుద్యోగం రాష్ట్రంలో లేదు.. అది ఉన్నది కాంగ్రెస్‌లోనే..
- తెలంగాణ పథకాలను మోదీ సర్కారు కాపీ కొడుతోంది... ప్రతిపక్షాలు అవాస్తవ ప్రచారాలతో విషం చిమ్ముతున్నాయి
- మూడోసారి వచ్చేది ముమ్మాటికీ మా ప్రభుత్వమే

2లో

పార్టీని నడిపే సత్తా బండికి లేదు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



- బీజేపీలో చేరినవారు భ్రమలు వీడి తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చేయండి
- తెలంగాణలో గెలిచే పరిస్థితి లేదని బీజేపీ కీలక నేతనే స్పష్టం చేశారు
- రాష్ట్రంలో బీజేపీది మూడో స్థానమే..

- వివరాలు 2లో

క్లుప్తంగా...

నేడు ఖమ్మంలో బీజేపీ నిరుద్యోగ మార్చ్

సాక్షి, హైదరాబాద్: భారతీయ జనతాపార్టీ ఖమ్మం పట్టణంలో శనివారం నిరుద్యోగ మార్చ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌తోపాటు, ఇతర నేతలు హాజరుకానున్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ, పరీక్ష రద్దు వల్ల నష్టపోయిన నిరుద్యోగయువతకు రూ.లక్ష పరిహారం చెల్లింపు తదితర డిమాండ్ల సాధనకు పది ఉమ్మడి జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్ సభలు పెట్టాలని బీజేపీ నిర్ణయించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల పరిధిలో నిర్వహించారు. వీటికి స్థానిక నిరుద్యోగులు, ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో మిగతా ఉమ్మడి జిల్లాల్లోనూ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఖమ్మం మార్చ్ ముగిశాక త్వరలోనే నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, ఇతర జిల్లాల్లోనూ నిర్వహించేందుకు బీజేపీ ప్రణాళికలు రూపొందించింది. తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలో నిరుద్యోగ మార్చ్‌లు పూర్తయ్యాక, మిలియన్ మార్చ్ తరహాలో హైదరాబాద్‌లో నిరుద్యోగ మార్చ్ నిర్వహించేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది.

ఎస్టీ కావడం వల్లే రాష్ట్రపతికి అవమానం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రపతి గిరిజన మహిళ కావడం వల్లే అవమానిస్తున్నారని ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ విమర్శించారు. ఆయన శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉండే రాష్ట్రపతితోనే పార్లమెంట్‌ను ప్రారంభింపజేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈనెల 28న గాంధీభవన్, నెక్లెస్ రోడ్‌లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించి వినతి పత్రం అందజేస్తామన్నారు.

48 గంటల్లో క్షమాపణలు చెప్పాలి

రేవంత్‌రెడ్డికి హెచ్‌ఎండీఏ నోటీసులు

సాక్షి, హైదరాబాద్: నెహ్రూ ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)ను టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ పద్ధతి (టీఓటీ)లో లీజుకివ్వడంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై 48 గంటల్లోగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆయనకు శుక్రవారం హెచ్‌ఎండీఏ లీగల్ నోటీసులు పంపింది. ఈ వ్యవహారంలో హెచ్‌ఎండీఏతో పాటు అధికారులపై రేవంత్‌రెడ్డి తప్పుడు, నిరాధార, ధ్రువీకరించలేని ఆరోపణలు చేస్తున్నారని, వెంటనే తన ఆరోపణలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని, లేదంటే తాము తీసుకోబోయే న్యాయపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ లీగల్ నోటీసులో పేర్కొంది. కాగా, హెచ్‌ఎండీఏ నోటీసులపై తాను న్యాయపరంగానే పోరాడుతానని రేవంత్ చెప్పారు.

కేసీఆర్ జిమ్మిక్కులు మొదలుపెడుతున్నారు

వైఎస్ షర్మిల ఆగ్రహం



సాక్షి, హైదరాబాద్: గత ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాల అమలు సంగతి ఏమిటని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిలదీశారు. 'ఎన్నికలు వచ్చేశాయ్.. కుంభకర్ణుడు నిద్రలేచారు.. జిమ్మిక్కులు మొదలుపెడుతున్నారు'అని ఆమె విమర్శించారు. ఓట్ల కోసం కొత్త, పాత పథకాలకు తెరలేపుతున్నారన్నారు. 'ఇండ్లకు పైసలిస్తాడట.. పోడు పట్టాలిస్తాడట.. బీసీలకు ఆర్థిక సాయం చేస్తాడట'అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చెప్పేది బారాణా అయితే ఇచ్చేది చారాణా మందం కూడా ఉండదని శుక్రవారం ట్వీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. 13 లక్షల డబుల్ బెడ్ రూం దరఖాస్తులు వస్తే.. 30 వేలు కూడా ఇవ్వలేని సీఎం, ఎన్ని కల నాటికి నియోజకవర్గానికి 3 వేల మందికి రూ.3 లక్షల చొప్పున ఇస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో 15 రోజుల్లోనే మూడు లక్షలు ఇస్తానన్న కేసీఆర్, ఇప్పుడు ముందు రూ.లక్ష, ఎన్నికల్లో గెలిస్తే రూ.లక్ష.. అంటూ తిరకాసు పెడుతున్నారని విమర్శించారు. గత 9 ఏళ్లలో ఒక్క ఎకరాకు కూడా పోడు పట్టా ఇవ్వని కేసీఆర్.. ఎన్నికల సమయంలో మళ్లీ పోడు పట్టాలు అంటూ మాయమాటలు చెపుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కలు ఉంటేనే ఆయన బయటకు వస్తారని, పథకాల పేరుతో వంచిస్తారని మండిపడ్డారు. పదో, పరకో ఇచ్చి పేదలను ఉద్ధరించినట్లు మాటలు చెప్తారని విమర్శించారు.

కాంగ్రెస్‌లో నేతల చేరిక

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పర్వం ప్రారంభమైంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన బీఆర్ఎస్ నేత మట్టా దయానంద్, మెదక్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి శుక్రవారం ఆ పార్టీలో చేరారు. శుక్రవారం గాంధీభవన్‌లో కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి నేతృత్వంలో జరిగిన ఓ కార్యక్రమంలో మట్టా దయానంద్‌కు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి శశిధర్‌రెడ్డిని స్వాగతించారు.

ర'గడల' రాజకీయం

హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు రాజకీయ వ్యాఖ్యలు..	ప్రభుత్వ అధికారిగా ఉండీ రాజకీయ వ్యాఖ్యలు చేయడంపై దుమారం
	ఇంతకుముందూ పలు సందర్భాల్లో వివాదాస్పద కామెంట్లు
కొత్తగూడెం ఎమ్మెల్యే వనమాపై విమర్శలు	తన ట్రస్ట్ సేవా కార్యక్రమాలను అడ్డుకున్నందుకే విమర్శలు చేశానన్న డీహెచ్
	అధికార పార్టీ పెద్దల అండదండలు ఉండటంతోనే ఇలా చేస్తున్నారనే అభిప్రాయాలు



సాక్షి, హైదరాబాద్

➤ 'ఎనిమిది పదుల వయసులో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విశ్రాంతి తీసుకోక రాజకీయాలంటూ అవస్థలు పడటం అవసరమా?'అంటూ వైద్య, ఆరోగ్య శాఖలో కీలకమైన ప్రజారోగ్య సంచాలకుడిగా ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అదికూడా అధికార బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం ఆ పార్టీ వర్గాల్లో చర్చకు కారణమైంది. కొత్తగూడెం అసెంబ్లీ స్థానంలో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసేందుకు శ్రీనివాసరావు ప్రయత్నిస్తుండటం, ఈ దిశగా జీఎస్సార్ ట్రస్ట్ పేరుతో నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడుతుండటం తెలిసిందే. దీంతో స్థానిక ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఆందోళన చెందుతున్నట్టు అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో డీహెచ్ శ్రీనివాసరావు తాజాగా చేసిన కామెంట్లు కలకలం రేపాయి. ''గడల శ్రీనివాసరావు కార్యక్రమాలకు వెళ్తే దళితబంధు ఆపేస్తామని, కార్పొరేషన్ రుణాలు రానివ్వబోమని, పదవి పోయేలా చేస్తామని నా అనుచరులను కొందరు అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారు. వారికి భయపడేదిలేదు. నన్ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక కొందరు నా అనుచరులను బెదిరిస్తున్నారు. ఎవరూ అధైర్యపడొద్దు. ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా..''అని డీహెచ్ పేర్కొనడం గమనార్హం.

➤ డాక్టర్ శ్రీనివాసరావు కరోనా కాలంలో వార్తల్లో నిలిచిన వైద్యాధికారి. అలా సాధించిన పాపులారిటీని రాజకీయ భవిష్యత్తుకు వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. జీఎస్ఆర్ ట్రస్టు పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. వైద్య శిబిరాలు, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు.

రాజకీయాలపైనే ఫోకస్ పెట్టి

ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ కార్యకలాపాలపైనే పూర్తిగా కేంద్రీకరించి పనిచేస్తున్నారు. కీలకమైన ప్రజారోగ్య సంచాలకుడి పదవిలో ఉండి రాజకీయ కార్యకలాపాలకు అధిక సమయం కేటాయించడంపై విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ కోఠిలోని ఆయన కార్యాలయం 'మినీ కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయ కేంద్రం'గా మారిపోయిందన్న విమర్శలు ఉన్నాయి. తన వద్ద అధికారులుగా పని చేసే కొందరిని కొత్తగూడెంలో నిర్వహించే పలు కార్యకమాలకు వాడుకుంటున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి.

తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో..

➤ కొంతకాలం నుంచి డాక్టర్ శ్రీనివాసరావు చేస్తున్న వ్యాఖ్యలు తరచూ వివాదాస్పదం అవుతున్నాయి. ఇటీవల రంజాన్ ఇఫ్తార్ పార్టీలో 'చిన్నతనంలో నాకు దెబ్బ తగిలి రక్తస్రావమైంది. మా తాత దగ్గరిలోని ఒక మసీదుకు తీసుకెళ్లి మౌలాసాబ్‌తో ఒక తాయత్తు కట్టించారు. ఆ తాయత్తు మహిమతో ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నా..'' అని శ్రీనివాసరావు పేర్కొనడం వివాదాస్పదమైంది. వైద్యాధికారిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటన్న విమర్శలు వచ్చాయి. శ్రీనివాసరావు ఓ సందర్భంలో.. ''నా పెరుగుదల అంతా అన్నల అడుగుజాడల్లో జరిగింది. గన్ పట్టుకొనే వాడిని, దారి తప్పి స్టెతస్కోప్ పట్టుకున్నా..'' అనడంపైనా విమర్శలు వచ్చాయి. కొన్నిరోజుల కింద కొత్తగూడెం జిల్లాలో ఒక మహిళ తనకు తానే దేవతగా ప్రకటించుకోవ డం, క్షుద్రపూజల తరహాలో పూజలు చేయడం, ఆమె వద్దకు వచ్చిన వారి కోరికలు నెరవేరుతాయనే ప్రచారం జరిగింది. డాక్టర్ శ్రీనివాసరావు అక్కడికి వెళ్లి ఆమె చుట్టూ ప్రదక్షిణలు చేసి, నమస్కరిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రభుత్వ అధికారి అయి ఉండీ శ్రీనివాసరావు గతంలో పలుమార్లు సీఎం కేసీఆర్ కాళ్లు మొక్కడం కూడా వివాదాస్పదమైంది. శ్రీనివాసరావుకు రాజకీయంగా అవకాశం కల్పిస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని.. ఈ క్రమంలోనే ఆయన రాజకీయ కార్యకలాపాలపై బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం చూసీ చూడనట్టు ఉంటున్నాయని నేతలు చెప్తున్నారు.

నా అనుచరులను వనమా వేధిస్తున్నందుకే..

కొత్తగూడెం నియోజకవర్గంలో మా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాను. వాటిని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అనుచరులు అడ్డుకుంటున్నారు. నా అనుచరులను వేధిస్తున్నారు. అందుకే విమర్శలు చేశాను. ఈ విషయాన్ని త్వరలో పెద్దల దృష్టికి తీసుకెళ్తా.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం బీఆర్ఎస్ టికెట్ ఇస్తే తప్పకుండా పోటీ చేస్తా..

– శ్రీనివాసరావు, ప్రజారోగ్య సంచాలకుడు

పార్టీని నడిపే సత్తా సంజయ్‌కు లేదు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో బీజేపీని నడిపించే సత్తా ఆ పార్టీ రాష్ట అధ్యక్షుడు బండి సంజయ్‌కు లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మాట తాము చెపుతోంది కాదని, బీజేపీకి చెందిన జాతీయ నాయకుడు, పెద్దపెద్ద రాష్ట్రాలకు ఇన్‌చార్జిగా ఉన్న ఓ వ్యక్తి ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శులు నదీమ్‌జావేద్, సంపత్‌కుమార్, టీపీసీసీ నేతలు హర్కర వేణుగోపాల్, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, అనిల్‌కుమార్ యాదవ్, మెట్టుసాయికుమార్‌లతో కలసి విలేకరులతో మాట్లాడుతూ.. తాను మొదటి నుంచీ చెబుతున్నట్టుగానే బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకే తాను ముక్కలని, మోదీ–కేసీఆర్‌లు అవిభక్త కవలలని వ్యాఖ్యానించారు. 'తెలంగాణలో బీజేపీది మూడో స్థానమేనని ఆ పార్టీ జాతీయ నాయకులే చెబుతున్నారు. గట్టిగా 40 మంది నాయకులు లేని తాము ఎలా గెలుస్తామని వారే అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను అడ్డుకోవడమే తమ లక్ష్యమని చెపుతున్నారు'అని పేర్కొన్నారు. కర్ణాటకలో బీజేపీ పోషించిన పాత్రను ఇక్కడ బీఆర్ఎస్, అక్కడ జేడీఎస్ పోషించిన పాత్రను ఇక్కడ బీజేపీ పోషించాలని చూస్తున్నాయని, కానీ, కర్ణాటకలో, ఇక్కడా అధికార పార్టీలను ఓడించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. కేసీఆర్‌ను ఓడించగలిగేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, అయితే కొందరు క్షణికావేశంలో బీజేపీలో చేరారని, ఆ తర్వాత వారికి అసలు సంగతి, బీజేపీ రంగు అర్థమయ్యాయని, ఇప్పటికైనా భ్రమలు వీడి బీజేపీలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నేతలు, పార్టీ నుంచి వెళ్లిపోయిన వారు తిరిగి కాంగ్రెస్‌లో చేరాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం పునరాలోచన చేసుకోవాలని సూచించారు. ఎంఐఎం నేతల ప్రచారంతో మైనార్టీలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపిస్తున్నారని, గెలిచిన తర్వాత బీఆర్ఎస్ ఆ ఓట్లను మోదీకి తాకట్టు పెడుతోందని ధ్వజమెత్తారు.

ఓఆర్ఆర్ వ్యవహారంలో కేంద్రం ఏం చేస్తోంది?

రూ.లక్ష కోట్ల విలువైన ఔటర్‌రింగురోడ్డు టెండర్ల వ్యవహారంలో కల్వకుంట్ల కుటుంబం దారిదోపిడీకి పాల్పడిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇది ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే వెయ్యి రెట్లు పెద్దదని అన్నారు. ఇంత యథేచ్ఛగా టెండర్లు కట్టబెట్టి దోచుకుంటుంటే కేంద్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు. టెండర్ దక్కించుకున్న సంస్థ మొత్తం విలువలో 10 శాతాన్ని 30 రోజుల్లో, మిగిలిన మొత్తాన్ని 120 రోజుల్లోగా చెల్లించాల్సి ఉంటుందని, అయితే అలాంటి నిబంధనలు లేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెపుతున్నారని, నిబంధనలు మార్చి ఉంటే ఆ మార్చిన నిబంధనలేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఇప్పటి వరకు ఐఆర్‌బీ సంస్థ డబ్బులు చెల్లించిందో లేదో తెలియదు. చెల్లించకుంటే నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆ సంస్థ టెండర్‌ను రద్దు చేయాలి'అని డిమాండ్ చేశారు. ఓఆర్ఆర్ టెండర్ల వ్యవహారాన్ని అంత సులువుగా వదిలిపెట్టబోమని, దీనిపై న్యాయం పోరాటం చేస్తామన్నారు.

ఏ విషయంలో ప్రజలకు నమ్మకం కలిగించారు?

ఏ హామీలు అమలు చేశారని.., ప్రజలకు ఏం నమ్మకం కలిగించారని మంత్రి హరీశ్‌రావు తమ తొమ్మిదేళ్ల పాలనను సమర్థించుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. తాను స్వాతిముత్యం, మామ ఆణిముత్యం అని అనుకుంటే సరిపోదని ఎద్దేవా చేశారు. అన్నీ మంచిగా చేస్తే భద్రత లేకుండా హరీశ్, కేటీఆర్‌లు ఓయూకు వెళ్లి నిరుద్యోగులతో చర్చించాలని, వారు క్షేమంగా తిరిగివస్తే.. చెప్పింది నిజమని ఒప్పుకుంటామని వ్యాఖ్యానించారు.

సంఘటిత శక్తిగా హక్కులు సాధించుకోవాలి

- అంబేడ్కర్ ఇచ్చిన ఓటు ఆయుధంతో ప్రభుత్వాల మెడలు వంచాలి
- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ పిలుపు



సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైదరాబాద్): సంచార జాతులన్నీ సంఘటిత శక్తులుగా ఏర్పడి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని అప్పటికీ ప్రభుత్వాలు వినకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధం ద్వారా మెడలు వంచాలని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. సంచార జాతుల వారు దేశంలోని వివిధ ప్రాంతాల్లో వేర్వేరుగా పిలుస్తున్నప్పటికీ వారు కూడా అణచివేతకు, వివక్షకు గురవుతున్నవారేనన్నారు. తెలంగాణలో 10% ఉన్న సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సంచార జాతులు కూడా చట్టసభల్లోకి రావాలని కోరారు. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ...జాతీయ కమిషన్‌కు చైర్మన్‌ను మాత్రమే నియమించి వైస్ చైర్మన్, ఇతర సభ్యులను నియమించకపోవడం వల్ల ఈ కమిషన్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని విమర్శించారు. ఈ సందర్భంగా సంచార జాతుల హైదరాబాద్ డిక్లరేషన్–2023 ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కొప్పుల రాజు, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంటిద్దు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌కు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

▶ మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగ విరుద్ధమైన, అప్రజాస్వామిక ఆర్డినెన్స్ రద్దుకోసం మద్దతు కోరేందుకు శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ సీఎంను కలుస్తున్నాను'అని ట్వీట్‌లో పేర్కొన్నారు. తమ రాష్ట్ర హక్కులను హరించేలా కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌ను బీజేపీయేతర పక్షాలన్నీ రాజ్యసభలో అడ్డుకోవాలని కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. దీనిపై విపక్షాల మద్దతు కూడగట్టే క్రమంలో ఆయన పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌తో భేటీ అయ్యారు. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఓటు వేయా లని కోరారు. కేజ్రీవాల్ తాజాగా ఇదే అంశంపై కేసీఆర్‌తోనూ చర్చించనున్నారు. ఈ భేటీలోనే వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనే వ్యూహాలు, విపక్షాలను కూడగట్టేలా బిహార్ సీఎం నితీశ్‌కుమార్ చేస్తున్న మంత్రాంగం వంటి అంశాలు చర్చకు రావొచ్చని తెలుస్తోంది.

నేడు పరేడ్ గ్రౌండ్స్‌లో యోగా మహోత్సవ్

- అంతర్జాతీయ యోగా దినోత్సవం 25 రోజుల కౌంట్‌డౌన్ సందర్భంగా వేలాది మందితో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా గవర్నర్ తమిళిసై.. హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు
- భారతీయ వారసత్వ సంపద యోగా: కిషన్‌రెడ్డి
- ప్రధాని మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్తమైంది: శర్వానంద సోనోవాల్



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

రసూల్‌పురా(హైదరాబాద్): భారతీయ వారసత్వ సంపద యోగా అని.. ఇస్లామిక్, క్రిస్టియన్ అనే భేదాలు, భాషలు, ప్రాంతాల తేడా లేకుండా ప్రపంచమంతా యోగాను అనుసరిస్తున్నాయని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ యోగా దినోత్సవమైన జూన్ 21కి 25 రోజుల కౌంట్‌డౌన్‌గా శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో యోగా మహోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా నేతృత్వంలో చేపడుతున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం కేంద్ర ఆయుష్ మంత్రి శర్వానంద సోనోవాల్, కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి ముంజ్‌పరా మహేంద్రభాయ్ కాళూభాయ్‌లతో కలసి కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. ఈ యోగా మహోత్సవ్‌కు గవర్నర్ తమిళిసై ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని కూడా ఆహ్వానించామని చెప్పారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు ప్రపంచ యోగా దినోత్సవానికి కౌంట్‌డౌన్‌గా యోగా మహోత్సవ్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. 75 రోజుల కౌంట్‌డౌన్‌ను అసోంలో, 50 రోజుల కౌంట్‌డౌన్ జైపూర్‌లో నిర్వహించామని చెప్పారు. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే యోగా మహోత్సవ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, కళాకారులు, వేలమంది యోగా గురువులు, సినీ ఆర్టిస్టులు, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నట్టు తెలిపారు.

ఆర్కిటిక్ నుంచి అంటార్కిటికా దాకా: సోనోవాల్

ఈసారి ప్రపంచ యోగా దినోత్సవ నినాదం 'వసుధైక కుటుంబం కోసం యోగా'అని కేంద్ర మంత్రి శర్వానంద సోనోవాల్ తెలిపారు. ప్రధాని మోదీ కృషి కారణంగా ప్రపంచం మొత్తం యోగాను సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శిగా అంగీకరించిందని చెప్పారు. మూడు శాఖల సాయంతో ఓడరేవుల్లో నౌకలతో 'ఓషన్ రింగ్ ఆఫ్ యోగా'ను నిర్వహించనున్నామని.. ఆర్కిటిక్ నుంచి అంటార్కిటికా వరకు ఉత్తర, దక్షిణ ధ్రువ ప్రాంతాల్లో ఈ యోగా ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఆర్కిటిక్‌లోని స్వాల్బార్డ్ భారత పరిశోధన స్థావరం, హిమాద్రి, అంటార్కిటికాలోని మూడో భారత పరిశోధన స్థావరం, ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య ఫ్లైట్ డెక్‌లపై యోగా ప్రదర్శన ఉంటుందన్నారు.

అభ్యర్థులే లేరు.. అధికారమా?

- కాంగ్రెస్ పార్టీకి 40–50 స్థానాల్లో అభ్యర్థులే లేరని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా
- నిరుద్యోగం రాష్ట్రంలో లేదు.. అది ఉన్నది కాంగ్రెస్‌లోనే..
- తెలంగాణ పథకాలను మోదీ సర్కారు కాపీకొడుతోంది



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, నల్లగొండ/మఠంపల్లి: కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో పోటీ కోసం ఆ పార్టీకి 40, 50 స్థానాల్లో అభ్యర్థులే లేరని వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అభ్యర్థులే కరువైన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఏరియా ఆస్పత్రిని 200 పడకలకు అప్‌గ్రేడ్ చేసే పనులకు మంత్రి హరీశ్‌రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దీనితోపాటు 29 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలకు ఎన్ఎస్పీ క్యాంపు మైదానంలో శంకుస్థాపన చేశారు. తర్వాత ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌లతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టాలి

తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని.. రాష్ట్ర పథకాలకు ఎన్నో అవార్డులు వచ్చిన విషయం కాంగ్రెస్, బీజేపీ నాయకులకు కనిపించడం లేదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఢిల్లీలో అవార్డులు ఇస్తున్నవారే గల్లీలో అబద్ధాలు చెబుతున్నారని బీజేపీ నేతలను ఉద్దేశించి విమర్శించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, జిల్లాకో మెడికల్ కాలేజీ వంటి పథకాలన్నింటినీ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాపీకొట్టి పేర్లు మార్చుకుని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అవాస్తవ ప్రచారంతో విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నాయని.. బీఆర్ఎస్ కార్యకర్తలు అభివృద్ధి అనే అస్త్రంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో నిరుద్యోగం లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులకే పదవుల నిరుద్యోగం పట్టుకుందని విమర్శించారు. హిమాచల్‌ప్రదేశ్ సీఎం తెలంగాణలో నిరుద్యోగ సమస్య ఉందని చెప్పడం విడ్డూరమని, ముందు వారి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీర్చుకోవాలని హితవుపలికారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఏళ్ల తరబడి పాలించిన జానారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటివారు జిల్లా అభివృద్ధి కోసం ఏం చేశారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక నల్లగొండ, నకిరేకల్‌లో బత్తాయి, నిమ్మ మార్కెట్లు ఏర్పాటు చేశామని.. ఎత్తిపోతల పథకాలను మంజూరు చేశామని చెప్పారు.

కేసీఆర్ పుణ్యానే కాంగ్రెస్, బీజేపీ నేతలకు పదవులు: జగదీశ్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, తమ కుర్చీలను కాపాడుకోవడమే ఆ పార్టీ నేతలకు సరిపోయిందని.. ఇప్పుడా ముసలి సింహాలు కూర్చొని గాండ్రిస్తున్నాయని మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాడు తెలంగాణ ఆకలి చావులతో అల్లాడితే.. నేడు కేసీఆర్ పాలనలో దేశానికే అన్నం పెట్టే స్థాయికి రైతులు ఎదిగారని చెప్పారు. కేసీఆర్ పుణ్యమా అని కాంగ్రెస్, బీజేపీ నాయకులు పదవులు అనుభవిస్తున్నారని.. టీపీసీసీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల అడ్రస్‌లు పుట్టింది కేసీఆర్ వల్లేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు నమ్మకం లేకనే ఒక్కో నియోజకవర్గంలో ఒక్కొక్క మాట మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఆ హక్కు కాంగ్రెస్, బీజేపీలకు లేదు

ఉద్యమ సమయంలో రాజీనామాలు చేయకుండా ముఖం చాటేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులకు తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరిపే నైతిక హక్కు లేదని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులు, గిరిజన యూనివర్సిటీ ఇచ్చిన తరువాతే బీజేపీ నాయకులు ఆవిర్భావ ఉత్సవాలు జరపాలన్నారు.

ఆ ఇద్దరు ఎవరో..!

- నేడు ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పదవీ విరమణ
- ఆరేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న ఫారూఖ్, రాజేశ్వర్‌రావు

సాక్షి, హైదరాబాద్: గవర్నర్ కోటాలో శాసన మండలి సభ్యులుగా పనిచేస్తున్న ఫారూఖ్ హుస్సేన్, డి.రాజేశ్వర్ ఆరేళ్ల పదవీకాలం శనివారంతో ముగుస్తోంది. ఈ ఇద్దరి స్థానంలో కొత్తగా ఎవరికి అవకాశం దక్కుతుందనే ఉత్కంఠ బీఆర్ఎస్ వర్గాల్లో నెలకొంది. ఇప్పటికే డి.రాజేశ్వర్ వరుసగా మూడు సార్లు, ఫారూఖ్ హుస్సేన్ రెండు పర్యాయాలు ఎమ్మెల్సీలుగా పనిచేశారు. ఇద్దరూ మైనారిటీ వర్గాలకు చెందినవారే కావడంతో మరోమారు అవకాశం దక్కుతుందనే ధీమాతో ఉన్నారు. ఇప్పటికే గవర్నర్ కోటాకు ఇద్దరు ఎమ్మెల్సీలను నామినేట్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ సిఫారసు చేయాల్సి ఉన్నా ముందుకు సాగడం లేదు. జూన్ 2 నుంచి ప్రారంభమయ్యే దశాబ్ది ఉత్సవాల తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నామినేషన్ అంశం తెరమీదకు వస్తుందని ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ఖాళీ అవుతున్న స్థానాల్లో కొత్తగా ఎవరిని నామినేట్ చేయాలనే అంశంపై సీఎం కేసీఆర్ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది.

సర్క్యులేషన్ విధానంలో సిఫారసు

సర్క్యులేషన్ విధానంలో ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. వివిధ రంగాల్లో పేరొందిన వారిని గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి. టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, బీఆర్ఎస్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్, విద్యావేత్త డాక్టర్ పీఎల్ శ్రీనివాస్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. క్రిస్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన విద్యావేత్తలకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ ఆ సామాజికవర్గ నేతలు కొందరు కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు?

- ఈటలకు, నాకు మధ్య గ్యాప్ మీడియా సృష్టే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ బండి సంజయ్

కరీంనగర్‌టౌన్: బీఆర్ఎస్ సర్కార్ ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ జిమ్మిక్కు అని ధ్వజమెత్తారు. రాష్ట్రపతితో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలంటూ కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలను కొట్టిపారేశారు. గతంలో రాష్ట్రపతిని ఓడించాలనుకున్నోళ్లే... ఆమెపై మొసలికన్నీరు కారుస్తుండటం సిగ్గుచేటన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజచేసిన సంజయ్ అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ తెలంగాణలో కోట్ల రూపాయలతో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకి పరిహారం ప్రకటించి రెండు నెలలైనా ఇప్పటికి అకౌంటులో డబ్బులు పడలేదని ఆరోపించారు. తనకు, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మధ్య విభేదాలున్నాయన్నది మీడియా సృష్టేనని వివరించారు. బీజేపీ గ్రాఫ్‌ను తగ్గించి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇమేజ్‌ను పెంచాలని దానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలతో మీడియా లంకె పెట్టేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గ్రానైట్ వ్యవహారంలో తనకు కోట్లు ముట్టాయని గోనెప్రకాశరావు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆయనంటే తనకు గౌరవముందని చెప్పారు. ఈనెల 30 నుంచి వచ్చే నెల 30 వరకు ''ఇంటింటికీ బీజేపీ''పేరుతో మోదీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తీసుకెళ్తామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌కు యువత తరలిరావాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను పిలవరుగానీ.. రాష్ట్రపతి విషయంలో విమర్శలా?

రాష్ట్ర ప్రయోజనాలపై సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఏదీ?: కిషన్‌రెడ్డి

అంబర్‌పేట (హైదరాబాద్): సీఎం కేసీఆర్ బాధ్యతా రహిత సీఎం అని.. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కీలక సమావేశాలు, కార్యక్రమాలకు కూడా హాజరుకాకపోవడం కేసీఆర్ అహంకారానికి నిదర్శమని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్ విద్యానగర్ శివం రోడ్డులోని అడ్వాన్స్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఏటీఐ)లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు హాజరుకాలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, సికింద్రాబాద్‌లో వందేభారత్ రైలు ప్రారంభోత్సవాలకు కేసీఆర్ రాలేదేమని నిలదీశారు. ప్రముఖుల జయంతులకు వెళ్లే తీరిక సీఎం కేసీఆర్‌కు ఉండదుగానీ.. మహారాష్ట్రలో బీఆర్ఎస్ సమావేశాలకు మాత్రం తీరిక ఉంటుందని విమర్శించారు. కేంద్రంతో ఘర్షణాత్మక వైఖరిని అవలంబిస్తూ తెలంగాణకు నష్టం కలిగేలా కేసీఆర్ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం రోజుకు ఎన్ని సెటిల్‌మెంట్లు చేశాం, ఎందరిని మోసం చేశామని సమీక్షించుకుంటుందే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాలపై సమీక్ష ఉండదని ఆరోపించారు. రాష్ట్ర సచివాలయం ప్రారంభానికి గవర్నర్‌ను పిలవాలనే సోయిలేని సీఎం కేసీఆర్.. కొత్త పార్లమెంటు ప్రారంభానికి రాష్ట్రపతిని పిలవడం లేదని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.

టికెట్‌తోపాటు చిరుతిళ్లు

- ఆర్టీసీ నిర్ణయం.. నేటి నుంచి ప్రారంభం
- టికెట్‌తోపాటు ఖాక్రా, చిక్కీ, మౌత్ ఫ్రెషనర్
- రూ.30 చొప్పున టికెట్‌లో అదనంగా వసూలు
- ప్రయోగాత్మకంగా విజయవాడ రూట్లోని ఈ–గరుడ బస్సుల్లో అమలు
- స్పందన బాగుంటే మిగతా బస్సుల్లోనూ ప్రారంభం



సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ కొత్తగా ప్రారంభించిన ఈ–గరుడ బస్సుల్లో టికెట్‌తోపాటు చిరుతిళ్లతో కూడిన ఓ డబ్బా (స్నాక్ బాక్స్) ఇవ్వాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా హైదరాబాద్–విజయవాడ మధ్య కొత్తగా ప్రారంభమైన 9 ఈ–గరుడ బస్సుల్లో శనివారం నుంచి సరఫరా చేస్తోంది. ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభిస్తే దూరప్రాంతాలకు తిరిగే ఇతర సర్వీసుల్లోనూ దీన్ని ప్రారంభించాలని నిర్ణయించింది.

టికెట్ ధరపై రూ.30 అదనం..

ఆర్టీసీ ఏసీ బస్సుల్లో టికెట్‌తోపాటు అరలీటర్ ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్‌ను ఉచితంగా అందిస్తోంది. కానీ ఈ చిరుతిండి డబ్బాకు మాత్రం రూ.30 వసూలు చేయబోతోంది. దీన్ని తీసుకునే విషయంలో ప్రయాణికులకు చాయిస్ ఉండదు. చార్జీతోపాటు రూ.30 చేర్చి టికెట్ జారీ అవుతుంది. ఇష్టం ఉన్నా లేకున్నా ఈ బాక్సును తీసుకోవాల్సిందే.

డబ్బాలో ఏముంటాయి?

ఈ చిరుతిండి డబ్బాలో చిరుధాన్యాలతో చేసిన దాదాపు 25 గ్రాముల ఖాక్రా, 20 గ్రాముల చిక్కీ, 10 గ్రాముల మౌత్‌ఫ్రెషనర్, టిష్యూ పేపర్ ఉంటుందని సమాచారం. ఇది ప్రయోగాత్మకంగా చేపడుతున్నదే. స్పందన బాగుంటే.. చిరుతిళ్ల రకాల్లో, పరిమాణంలోనూ మార్పులుంటాయని సమాచారం. 'ప్రతి డబ్బాపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. ప్రయాణికులు చిరుతిండి గురించి ఫీడ్‌బ్యాక్‌ను ఈ క్యూఆర్‌కోడ్‌ను ఫోన్ ద్వారా స్కాన్ చేసి పంపవచ్చు. ఆ సూచనలను పరిగణలోకి తీసుకుని మార్పుచేర్పులు ఉంటాయి. ఈ డబ్బాను కొనసాగించాలా, వద్దా అనే నిర్ణయమూ తీసుకుంటాం'అని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ సజ్జనార్‌లు తెలిపారు.

ఎన్టీఆర్, కేసీఆర్ నాకు నచ్చినోళ్లు.. మిగతా సీఎంలు బ్రోకర్లు: ఎర్రబెల్లి



పెద్దవంగర: 'నేను చూసిన వారిలో ఎన్టీఆర్, కేసీఆర్ నాకు నచ్చిన ముఖ్యమంత్రులు. మిగతా సీఎంలు బ్రోకర్లు'అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగరలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో కలిసి మంత్రి ప్రసంగించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో తనకెంతో ఇష్టమైన సీఎంలు వీరిద్దరేనన్నారు. సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్, ప్రస్తుతం పాలిస్తున్న బీజేపీ దుష్పరిపాలనతో దేశం అభివృద్ధిలో వెనకబడిపోయిందన్నారు. అందుకే సీఎం కేసీఆర్‌లాంటి పాలనాదక్షుల అవసరం దేశానికి, రాష్ట్రానికి ఏర్పడిందన్నారు.

ఢిల్లీకి బౌద్ధ శిల్పాల తరలింపు

నాగారం: దక్షిణ కొరియా, న్యూయార్క్‌ల్లో జరిగే అంతర్జాతీయ పురావస్తు ప్రదర్శనకు ఎంపికైన సూర్యాపేట జిల్లా ఫణిగిరి బౌద్ధక్షేత్రంలోని చారిత్రక బౌద్ధ శిల్పాలు, విగ్రహాలను పురావస్తు శాఖాధికారులు శుక్రవారం ఢిల్లీకి తరలించారు. జులై 17 నుంచి నవంబర్ 13 వరకు న్యూయార్క్‌లో, 2024 ఫిబ్రవరి 22 నుంచి ఏప్రిల్ 14 వరకు దక్షిణ కొరియాలో పురావస్తు అంతర్జాతీయ ప్రదర్శనలు జరగనున్నాయని పురావస్తు శాఖాధికారులు తెలిపారు. ఫణిగిరి మ్యూజియంలో భద్రపరిచిన మండప స్థూపం, సింహ తోరణాలు, బౌద్ధ జాతక కథలను తెలిపే విగ్రహాలను అంతర్జాతీయ ప్రదర్శనలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న బౌద్ధ విగ్రహాలను తరలించేందుకు అధికారులు ప్రయత్నించగా గ్రామస్తులు వారిని అడ్డుకోవడం తెలిసిందే. శుక్రవారం పోలీసు బందోబస్తు నడుమ పురావస్తు శాఖాధికారులు బౌద్ధ విగ్రహాలను పెట్టెలలో భద్రపరిచి, ప్రత్యేక వాహనంలో ఢిల్లీకి తరలించారు.



తరలించే శిల్పాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి: ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు మన బడి', 'మన ఊరు మన బస్తీ' పేరిట ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు చెబుతోంది కానీ, ఇప్పటివరకు ఎక్కడా పనులు పూర్తి కాలేదన్నారు. సౌకర్యాలు కల్పిస్తే సరిపోదని, అందుకు తగినట్టుగా సిబ్బందిని నియమిస్తేనే విద్యలో నాణ్యత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. వేసవి సెలవుల్లోనే బదిలీల ప్రక్రియ పూర్తిచేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని లేఖలో కోరారు.



ఈసారి సాధారణ వర్షపాతమే

సాక్షి, హైదరాబాద్: నైరుతి రుతుపవనాల సీజన్‌లో రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దేశవ్యాప్తంగానూ 87 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతమే నమోదవుతుందని తెలిపింది. ఈ మేరకు ఐఎండీ హైదరాబాద్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. తొలి ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో రాష్ట్రంలో సాధారణ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించే తొలి నెల జూన్‌లో వర్షాలు సాధారణం కంటే తక్కువగా పడతాయని, జులై నుంచి క్రమంగా పుంజుకుంటాయని వెల్లడించింది. జూన్ మొదటి వారమంతా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని తెలిపింది.

పెరగనున్న ఉష్ణోగ్రతలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయి. గత రెండ్రోజులుగా పలుచోట్ల సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతుండగా... ఇకపై మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వచ్చేనెల మొదటి వారమంతా సగటు గరిష్ట ఉష్ణోగ్రతలే 41 డిగ్రీల సెల్సియస్ నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవ్వొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రానికి వాయవ్య, పశ్చిమ దిశల నుంచి తక్కువ ఎత్తులో బలమైన గాలులు వీస్తున్నట్లు సూచించింది. గురువారం రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లా దామెరచర్లలో 44.3 డిగ్రీల సెల్సియస్, నల్లగొండలో 42.0 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
నల్లగొండ	42.0	24.4
రామగుండం	41.6	28.0
ఖమ్మం	41.4	29.0
భద్రాచలం	41.0	28.0
హనుమకొండ	41.0	32.5
ఆదిలాబాద్	40.3	26.2
నిజామాబాద్	40.1	29.0
మహబూబ్‌నగర్	40.0	28.0
మెదక్	40.0	24.0
హైదరాబాద్	38.0	27.9
హకీంపేట్	37.5	27.6
దుండిగల్	37.5	26.1

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలు

ప్రాంతం	జిల్లా	గరిష్ట ఉష్ణోగ్రత
దామెరచర్ల	నల్లగొండ	44.3
ముత్తారం	పెద్దపల్లి	43.8
జూలురుపాడు	కొత్తగూడెం	43.8
మణుగూరు	కరీంనగర్	43.7
తంగుల	భూపాలపల్లి	43.5

వడదెబ్బతో ఇద్దరు మృతి

కరీంనగర్ క్రైం/రాయికల్(జగిత్యాల): వడదెబ్బతో ఇద్దరు మృతిచెందారు. పెద్దపల్లి జిల్లా గర్రెపల్లికి చెందిన తంగెళ్ల మధుకుమార్ (41) రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని హెడ్‌క్వార్టర్స్‌లో పీఎస్‌వోగా పని చేస్తున్నారు. గురువారం విధులు నిర్వహించి ఇంటికి రాగానే కళ్లు తిరుగుతున్నాయని పడుకున్నారు. శుక్రవారం ఉదయం స్నానానికని బాత్‌రూమ్‌కు వెళ్లి కిందపడి మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మధు వడదెబ్బతో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు చెప్పారని పోలీసులు తెలిపారు. కాగా, జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన వృద్ధురాలు కలమడుగు మల్లు (78) వడదెబ్బతో మృతిచెందినట్లు కుటుంబసభ్యుల నుంచి ఫిర్యాదు అందిందని ఎస్సై అజయ్ శుక్రవారం తెలిపారు.

'కల్లురీ' ఫెడరేషన్ చైర్మన్‌గా కుమార్‌గౌడ్


సాక్షి, న్యూఢిల్లీ: ఫెడరేషన్ ఆఫ్ కల్లురీ అసోసియేషన్స్ చైర్మన్‌గా తెలంగాణకు చెందిన వి.కుమార్‌గౌడ్ నియమితులయ్యారు. దేశవ్యాప్తంగా గౌడ కులానికి చెందిన అన్ని వర్గాలతో ఏర్పాటైన ఫెడరేషన్ ఆఫ్ కల్లురీ అసోసియేషన్స్ సమావేశం శుక్రవారం ఢిల్లీలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్స్ క్లబ్ ద్వారా తెలంగాణలో సామాజిక వర్గానికి విశేష సేవలందిస్తున్న కుమార్‌గౌడ్‌ను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్మితా సబర్వాల్‌ను కలిసిన ట్రెసా బృందం

పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి



సాక్షి, హైదరాబాద్: రెవెన్యూ శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తహసీల్దార్లకు, డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతులు కల్పించాలని ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్‌ను తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ప్రతినిధి బృందం కోరింది. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్ తదితరులు శుక్రవారం సచివాలయంలో స్మితా సబర్వాల్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. జూనియర్ అసిస్టెంట్ నుంచి డిప్యూటీ తహసీల్దార్ వరకు గత ఏడేళ్లుగా పదోన్నతులు కల్పించలేదని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వీలున్నంత త్వరగా పదోన్నతులు కల్పించాలని కోరారు. అనంతరం సీసీఎల్ఏ నవీన్ మిత్తల్‌ను కూడా కలిసిన ట్రెసా బృందం.. పదోన్నతుల విషయమై వినతిపత్రం అందజేసింది. కార్యక్రమంలో ట్రెసా అసోసియేట్ అధ్యక్షుడు మన్నె ప్రభాకర్‌తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు, ట్రెసా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



తనని తాను పొగుడుకోక పోవడం, డంభము లేకుండా ఉండడం,
ఇష్టం కానిది ప్రాప్తించినా మనస్సును సమస్థితిలో ఉంచుకోవడం...
జ్ఞానము. దానికి భిన్నమైనది అంతా అజ్ఞానము.
– భగవద్గీత

సాక్షి

శనివారం, 27 మే 2023

బహిష్కరణ సబబేనా?!

వాకౌట్లు, వాయిదాలు, అరుపులు, కేకలతో తరచు వార్తల్లోకెక్కే పార్లమెంటు కనీసం కొత్త భవనం ప్రారంభోత్సవ సందర్భంలోనైనా పండుగ కళను సంతరించుకుంటుందని ఆశిస్తే అది సాధ్యపడేలా లేదు. నూతన పార్లమెంటు భవనాన్ని ఎవరు ప్రారంభించాలన్న అంశం చుట్టూ ఇప్పుడు వివాదం రాజుకుంది. పనిలో పనిగా రాజ్యాంగ చట్రంలో ఎవరి పాత్రేమిటన్న చర్చ కూడా మొదలైంది. ఈ ఆదివారం నూతన పార్లమెంటు భవనం ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమవుతుండటమే తాజా వివాదానికి మూలం. రాజ్యాంగం నిర్దేశించిన మూడు వ్యవస్థల్లో శాసన వ్యవస్థ ఒకటి కనుక రాజ్యాంగాధినేత అయిన రాష్ట్రపతి ప్రారంభిస్తేనే బాగుంటుందని విపక్షాలు వాదిస్తున్నాయి. కార్యనిర్వాహక వ్యవస్థకు ప్రాతినిధ్యం వహించే ప్రధాని పార్లమెంటులో మెజారిటీ పక్షానికి మాత్రమే నాయకుడని, అందువల్ల ఆయన ప్రారంభించటం సరికాదంటున్నాయి. తమ వాదనకు ప్రభుత్వం సమ్మతించటం లేదని అలిగి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరించటానికి నిర్ణయించుకున్నాయి. మొత్తంగా 20 పార్టీలు బహిష్కరణ పిలుపులో భాగం కాగా, 25 పార్టీలు ఈ వేడుకకు హాజరవుతున్నాయి. ఏ నిర్ణయాన్నయినా అందరూ ఆమోదించాలని లేదు. విభేదించే హక్కు, భిన్నాభిప్రాయాన్ని ప్రకటించే హక్కు ప్రజాస్వామ్యంలో అందరికీ ఉంటుంది. కానీ ఆ పరిధి దాటి ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నప్పుడే సమస్య మొదలవుతుంది.

సమస్త అధికార సౌధాలూ ఒకేచోట ఉండాలని నిర్ణయించి అందుకోసం బృహత్తరమైన సెంట్రల్ విస్టా ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం పూనుకుంది. అందులో నూతన పార్లమెంటు భవనం ఒకటి. పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా పరిగణిస్తారు. దేశ పౌరుల ప్రయోజనాలు, భద్రతతో ముడిపడివుండే అనేక అంశాలు అక్కడ చర్చకొస్తాయి. చట్టాలు రూపొందుతాయి. ప్రతి పక్షం ఏమి ఆశిస్తున్నదో ప్రభుత్వం తెలుసుకోవటం, ప్రభుత్వ వైఖరేమిటో విపక్షాలు గ్రహించటం ఎక్కడో ఒకచోట రెండు పక్షాలూ అంగీకారానికి రావటం ప్రజాస్వామ్యానికి శోభనిస్తుంది. లేదంటే పరస్పరం విభేదించుకోవటానికైనా ఆ పక్షాల మధ్య అంగీకారం కుదరాలి. ఇవేమీ లేకుండా ఎప్పుడూ కత్తులు నూరుకోవటమే, ఎదుటి పక్షంపై పైచేయి సాధించటమే ధ్యేయంగా మారితే అలాంటిచోట ప్రజాస్వామ్యం బతికి బట్టగడుతుందా? అందుకే బహిష్కరణ నిర్ణయం ఎలాంటి సందేశం పంపుతుందో విపక్షాలు ఆలోచించుకోవాలి. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తున్నదనో, దాని నిర్ణయాలు ఏకపక్షంగా ఉంటున్నాయనో విమర్శిస్తే, నిలదీస్తే అర్థం చేసుకోవచ్చు. అడపా దడపా విపక్షాలు ఆ పని చేస్తూనే ఉన్నాయి. నూతన సౌధాన్ని రాష్ట్రపతి ప్రారంభించటమే సరైందన్న తమ అభిప్రాయాన్ని ప్రజలముందుకు తీసుకువెళ్లటంలో కూడా తప్పు పట్టాల్సిందేమీ లేదు. ఆ వాదనను ఆమోదించటమో, తిరస్కరించటమో ప్రజలు తేల్చుకుంటారు. జనం తీర్పుకే దాన్ని విడిచిపెట్టి యధావిధిగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటే విపక్షాల హుందాతనం వెల్లడయ్యేది. ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన పార్లమెంటు నూతన సౌధం సమకూర్చుకోవటం ఎంతో ప్రాముఖ్యతగల ఘట్టమని విపక్షాలే ప్రకటించివున్నాయి. మరి అటువంటి ముఖ్య ఘట్టానికి ముఖం చాటేయటం ఏం సబబన్న విజ్ఞత వాటికి ఉండొద్దా? స్వాతంత్ర్య వచ్చిన తొలినాళ్లలో పార్లమెంటుతోపాటు రాష్ట్రాల్లోని చట్టసభలన్నిటా పరిణత చర్చలు జరిగేవి. ఆరోగ్యకరమైన విధానాలూ, సంప్రదాయాలూ అమలయ్యేవి. కానీ రాను రాను అవి బలప్రదర్శనలకు వేదికలవుతున్నాయి. నేలబారు రాజకీయాలే దర్శనమిస్తున్నాయి. మొన్న మార్చిలో రూ. 45 లక్షల కోట్ల విలువైన కేంద్ర బడ్జెట్ లోక్‌సభలో ఎలాంటి చర్చా లేకుండా గిలెటిన్‌తో ముగిసిపోయిందని గుర్తుంచుకుంటే మన పార్లమెంటు ఎలాంటి దుఃస్థితిలో పడిందో అర్థమవుతుంది. అదానీ వ్యవహారంపై దర్యాప్తు కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటుకు అంగీకరించాలని విపక్షాలూ... దేశ వ్యవహారాల్లో విదేశీ జోక్యం కోరినందుకు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అధికార పక్షమూ పట్టుబట్టడంతో బడ్జెట్ సమావేశాలు తుడిచిపెట్టుకుపోయాయి. కనీసం కొత్త పార్లమెంటు భవనంలోనైనా అధికార, విపక్షాలు సరికొత్త ఒరవడికి నాంది పలుకుతాయనుకుని భ్రమించిన వారికి విపక్షాల బహిష్కరణ పిలుపు నిరాశ మిగిల్చింది.

పార్లమెంటుపై రాజ్యాంగ నిర్ణాయక సభలో చర్చ జరిగినప్పుడు దాన్ని కేవలం రెండు చట్టసభల సముదాయంగా మాత్రమే పరిగణించటం సరికాదన్న అభిప్రాయం వ్యక్తమైంది. దేశంలో మున్ముందు చోటుచేసుకోవాల్సిన సామాజిక, ఆర్థిక మార్పులకు దాన్నొక సాధనంగా రాజ్యాంగ నిర్మాతలు పరిగణించారు. ఈ లక్ష్యసాధనలో పార్లమెంటు విఫలమైతే దేశంలో అశాంతి ప్రబలుతుందని కూడా హెచ్చరించారు. కానీ వర్తమాన రాజకీయ నేతలకు అదేమీ గుర్తున్నట్టు లేదు. వారు ఎదుటి పక్షాన్ని శత్రువుగానే భావిస్తున్నారు. అంతకుముందు సంగతెలావున్నా గత పదేళ్లుగా ఇదే తంతు నడుస్తోంది. ప్రజాస్వామ్యానికి ఈ మాదిరి వైఖరి తోడ్పడుతుందో, దాన్ని కడతేరుస్తుందో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే ఇరుపక్షాలూ పరిణతితో మెలగాలి. దేశ ప్రజల విశాల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి. అలిగిన విపక్షాలను ఒప్పించేందుకు, వాటిని కలుపుకొని పోయేందుకు బీజేపీ ప్రయత్నించాలి. తమ అభ్యంతరాల అంతస్సారం ప్రజల్లోకి వెళ్లింది గనుక అంతకుమించటం మితిమీరడంతో సమానమవుతుందని విపక్షాలు గుర్తించాలి. ప్రజాస్వామిక స్ఫూర్తిని విస్మరించటం సరికాదని గ్రహించాలి.

ప్లాస్టిక్ ముప్పు ఇంతింత కాదయా!

విశ్లేషణ



దొంతి నరసింహా రెడ్డి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) ద్వారా పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఈ యేడు ప్లాస్టిక్ మీద దృష్టి పెట్టాలని నిర్ణయం జరిగింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2023... ప్లాస్టిక్ కాలుష్యంపై ప్రజలు చేపట్టే చర్యలు ముఖ్యమైనవని గుర్తు చేస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు తీసుకునే చర్యలు ప్రజల ఆకాంక్షల మేరకే ఉంటాయని నొక్కి చెబుతున్నది. ప్రజా చైతన్యంతో ఒక 'వృత్తాకార ఆర్థిక వ్యవస్థ'కు నాంది పలికే సమయం ఆసన్నమైంది. ప్లాస్టిక్ కాలుష్యంతో ఏర్పడే ప్రతికూల ప్రభావాల నుండి భూమిని, మానవ సమాజాన్ని, సహజ ప్రకృతి వ్యవస్థలను రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి.

నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటి. ఇప్పటికే బిలియన్ల టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయింది. జీవవైవిధ్యంతో పాటు మానవ ఆరోగ్యం మీద కూడా ప్లాస్టిక్ దుష్ప్రభావం చూపుతుంది. ఆహారంలో, నీటిలో మైక్రో ప్లాస్టిక్ చేరి నేరుగా మనుష్యుల ఆరోగ్యంపై త్వరగా ప్రభావం చూపే దశకు చేరుకున్నాం. ప్లాస్టిక్ వస్తువులను కాల్చడంవల్ల విష వాయువులు వెలువడి ఆహారం, నీరు కలుషితం అవుతున్నాయి. అయినా ప్లాస్టిక్ ఉత్పత్తి పెరుగుతున్నది. సంవత్సరానికి 40 కోట్ల టన్నులకు చేరుకుందని అంచనా. ఈ ఉత్పత్తిని అరికట్టడానికి నిర్ణయాత్మక చర్యలు చేపట్టకుంటే 2040లోపే ఇది రెట్టింపు అవుతుందని అంచనా.

ప్లాస్టిక్ కాలుష్య సమస్య భౌగోళికంగా ఏదో ఒక దేశానికి పరిమితమైనది కాదు. నదులు, మహాసముద్రాల ద్వారా, గాలి ద్వారా, వివిధ సరఫరా గొలుసు వ్యవస్థల ద్వారా, ఎగుమతులు, దిగుమతుల ద్వారా ఈ కాలుష్యం ఎల్లలు దాటుతున్నది. ముఖ్యంగా మైక్రో, నానోప్లాస్టిక్‌ల విషయంలో ఇది కచ్చితం! మొత్తం సముద్ర వ్యర్థాలలో ప్లాస్టిక్ 85 శాతం ఉందని అంచనా. ఈ వ్యర్థాలు సముద్ర జలచరాలకు ప్రాణ సంకటంగా మారాయి. జీవాల మనుగడ, సుస్థిర పునరుత్పత్తి సమస్యగా మారింది. సముద్రంలో చేరడం కాకుండా, 46 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి మీద గుట్టలుగా మిగులుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల్లో 17 శాతం కాల్చేస్తున్నారు. కేవలం 15 శాతం పునర్వినియోగం అవుతోంది. ఈ రెండు ప్రక్రియల ద్వారానూ గాలి కాలుష్యం అవుతున్నది. ప్లాస్టిక్ ఉపయోగం క్రమంగా తగ్గించుకోవడమే సుస్థిర మార్గం. దీర్ఘకాలిక పరిష్కారం అంటే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ పదార్థాలను వాడటం.

మైక్రో ప్లాస్టిక్ ఇంకా తీవ్ర సమస్య

ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసిపోవడానికి వందల ఏండ్లు పడుతుందని మనందరికీ తెలుసు. ఇప్పుడు కొత్తగా గమనించిన విషయం ఆందోళన కలిగిస్తున్నది. ఈ వ్యర్థాలు ఎండకు, వానకు, గాలికి, సముద్రంలో ఉప్పు నీటికి పగిలిపోతూ, చిన్న సూక్ష్మ పరిమాణంలోకి మారి, కంటికి కనపడని కణాలుగా, ఫైబర్‌గా మారుతున్నాయి. ఈ మైక్రో ప్లాస్టిక్... కణాలుగా, ఫైబర్ (నూలు)గా తాగే నీటిలో, జలచరాల శరీరాలలో చేరి, తరువాత క్రమంగా మనుష్యలలో చేరుతున్నది. ప్లాస్టిక్ ఉత్పత్తిలో మైక్రో ప్లాస్టిక్ ఉత్పత్తి కూడా ఉన్నది. పెళ్లిళ్లలో ఒకరి మీద ఒకరు పోసుకునే చమ్కీలు, పుట్టిన రోజు కేకు కట్ చేసేటప్పుడు వాడుతున్న ప్లాస్టిక్ గోలీలు మైక్రో ప్లాస్టిక్ ఉత్పత్తులే. ఒకసారి వాడి పారేసే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్‌తో పాటు, అసలు అవసరం లేని (జీరో యూజ్) ప్లాస్టిక్ కూడా ఉత్పత్తి అవుతున్నది. అరటి పండు తొక్క తీసేసి ప్లాస్టిక్ కవర్ ప్యాక్ చేయడం, కొబ్బరి బోండాం ప్లాస్టిక్ కవర్లో పెట్టి అమ్మడం, పళ్లను 'ఫోమ్'తో చేసిన తొడుగుల మీద పెట్టడం వంటివి అనవసర ప్లాస్టిక్ వినియోగంలోకి వస్తాయి. ప్యాకేజింగ్ పరిశ్రమ పూర్తిగా ప్లాస్టిక్ మీద ఆధారపడి, అనవసర వినియోగాన్ని ప్రజల మీద రుద్దుతున్నది. ఇటువంటి అనవసర ప్లాస్టిక్ వినియోగం మీద ప్రభుత్వ నియంత్రణ అవసరం.



మన జీవన శైలి వల్ల కూడా ప్లాస్టిక్ వినియోగం పెరుగుతున్నది. ప్లాస్టిక్ బాధ పోవాలంటే ఉత్పత్తి తగ్గడంతో పాటు దాని వినియోగం తగ్గాలి. అన్నింటికీ ప్లాస్టిక్ వాడే బదులు అవసరమైన వాటికే వాడితే వ్యర్థాలు తగ్గుతాయి. ప్రతి మనిషీ తన ప్లాస్టిక్ వినియోగం మీద దృష్టి పెట్టి, ప్రణాళిక ప్రకారం చేస్తే, వినియోగం తగ్గించవచ్చు. ప్రతి ఇంటిలో స్వల్ప మార్పులతో, భారీ త్యాగాలు చేయకుండా ప్లాస్టిక్ వినియోగం తగ్గించవచ్చు. అపార్ట్‌మెంట్ సంస్కృతి వల్ల కూడా ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ అవుతున్నది. ప్రతి బహుళ అంతస్తుల నివాస సముదాయాలలో, గేటెడ్ కమ్యూనిటీలలో ప్లాస్టిక్ ఆడిట్ చేసుకుని, పునర్వినియోగ పద్ధతులు అవలంబిస్తే ప్లాస్టిక్ డిమాండ్ తగ్గుతుంది. ప్రభుత్వం కూడా ప్రజా రవాణా వ్యవస్థను విస్తృత పరిస్తే ప్రైవేటు కార్ల వినియోగం తగ్గుతుంది. కార్లు తగ్గాయంటే, ఆ మేరకు వినియోగం ఉండదు. మనం ప్లాస్టిక్ వాడకున్నా ప్లాస్టిక్ భూతం స్పష్టమైన ప్రభావం చూపుతుంది. కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరుగుతున్నట్లు, ప్లాస్టిక్ ఎవరో ఎక్కడో వాడినా దాని దుష్ప్రభావం వారితో పాటు మనం కూడా ఎదుర్కోవచ్చు.

ఎవరి బాధ్యత ఎంత?

2022 ఫిబ్రవరిలో ఐక్యరాజ్యసమితి 'పర్యావరణ అసెంబ్లీ' ప్లాస్టిక్ కాలుష్యంపై అంతర్జాతీయ, చట్టబద్ధమైన ఒడంబడిక అభివృద్ధి చేయడానికి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 'ఇంటర్ గవర్నమెంటల్ నెగోషియేషన్' కమిటీ (ఐఎన్‌సీ) ద్వారా, ఈ ఒప్పందం 2024 చివరి నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. మొత్తం ప్లాస్టిక్ జీవిత చక్రంపై దృష్టి సారించి, సుస్థిరమైన ఉత్పత్తి, వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఒక సమగ్ర విధానాన్ని ఈ ఒప్పందం ద్వారా సాధించవచ్చని ఆశిస్తున్నారు. వనరుల సామర్థ్యం పెంచడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను పరిమాణ పరంగా తగ్గిస్తూ చక్రాకార ఆర్థిక వ్యవస్థ వంటి పరిష్కారాలపై దృష్టి పెట్టాలని భావిస్తున్నారు.

2022 డిసెంబర్లో 'ఐఎన్‌సీ–1' మొదటి సమావేశాల్లో చర్చలు జరిగాయి. ఒకసారి వాడి పడేసే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్‌ను నిషేధించడం, ఉత్పత్తి మీద ఆంక్షలు విధించడం, మెరుగైన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలకు సంబంధించిన విధానాల కూర్పు పైన దృష్టి సారించారు. వివిధ వ్యక్తులు, వర్గాలకు సంబంధించి ఎవరికి ఎంత బాధ్యత ఉంటుంది అనే ప్రశ్నలపై కూడా దృష్టి పెట్టారు. ఉత్పత్తిదారుల మీద కూడా బాధ్యత ఉంది. అదనంగా వ్యర్థాల నిర్వహణలో సాధించాల్సిన మార్పులో సామాజిక న్యాయ కోణం కూడా చర్చించారు. వ్యర్థాల నిర్వహణ మీద ఆధారపడిన జీవనోపాధులకు నష్టం వాటిల్లకుండా చేపట్టవలసిన చర్యలు ఆలోచిస్తున్నారు. ఇక్కడ కొంత సున్నితత్వం అవసరం అని భావిస్తున్నారు. పారదర్శక పర్యవేక్షణ యంత్రాంగాల అవసరం, పర్యావరణానికి హాని కలిగించని ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ వంటివి ఈ ఒప్పందంలోని కీలక అంశాలు కానున్నాయి. ప్రపంచ ప్లాస్టిక్ ఒప్పందం, కాలుష్యం తగ్గించే చర్యల అమలుకు తీసుకునే నిర్ణయాలు, చేపట్టే ప్రక్రియలలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం. ప్రజలు పాల్గొనే విధంగా ఒప్పంద ప్రక్రియలను రూపొందించడం అవసరం. ఈ ఒప్పందం తయారీలో, అన్ని దేశాలు ఆమోదించే దశలలో ఎదురయ్యే సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలలో అవగాహన పెరగాలని ఈ ఒప్పందం మీద ఆశ పెట్టుకున్నవాళ్ళు భావిస్తున్నారు.

ప్లాస్టిక్ మీద ఈ ఒప్పందాన్ని ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్ర వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి ప్రక్రియలతో అనుసంధానించేలా ముడిపెడితే బాగుంటుంది. కర్బన ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాలను తగ్గిస్తూ, ప్రత్యామ్నాయ ఇంధనాల వాడకం పెంచే క్రమంలో ప్లాస్టిక్ ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ప్లాస్టిక్ ఉత్పత్తి ముడి చమురు శుద్ధి నుంచి వస్తుంది కనుక. ముడి చమురు వినియోగం తగ్గితే ప్లాస్టిక్ వినియోగం తగ్గవచ్చు. ప్రత్యామ్నాయ ఇంధనాలతో పాటు ప్లాస్టిక్‌కు కూడా ప్రత్యామ్నాయం తేవాలి. అయితే ఇదంత సులువు కాదు. కాగా, మనుషులు ధరించే దుస్తులలో పత్తి, పట్టు, ఉన్ని వంటి సహజమైనవి ప్రోత్సహిస్తే, వేల టన్నుల పాలిస్టర్ వస్త్ర వ్యర్థాలు తగ్గుతాయి. ఎక్కడ వీలైతే అక్కడ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులకు ప్రభుత్వం పెట్టుబడులు పెంచి, తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి. భారతదేశంలో చేనేత రంగానికి ఊతం ఇస్తే ప్లాస్టిక్ తగ్గించవచ్చు. కాలుష్యం తగ్గుతుంది, ఉపాధి పెరుగుతుంది, దేశ ఆర్థిక వ్యవస్థ లాభపడుతుంది.

వ్యాసకర్త విధాన విశ్లేషకులు । 90102 05742

(ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ కోసం ఐరాస 'ఐఎన్‌సీ' రెండో సమావేశాలు మే 29 నుంచి జూన్ 2 వరకు ఫ్రాన్స్‌లో జరగనున్నాయి.)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

వెనక్కి నడుద్దామా?



సెంగోల్ (రాజదండం) అనేది రాచరికం, భూస్వామ్యవాదాలకు ప్రతీక. అది మ్యూజియంలో ఉండటమే సరైనది. దాన్ని పార్లమెంటులోకి తేవడం అంటే, మనల్ని వెనక్కి తీసుకెళ్లడానికి ప్రయత్నించడమే!

– మినీ నాయర్, రచయిత్రి

ఉప్పొంగిన ఉద్వేగాలు



'సెంగోల్' వార్తలు వచ్చినప్పటినుంచీ ఉద్వేగాలు వెల్లువెత్తుతున్నాయి. ఏ ఒక్క ఉత్తర భారతీయుడూ అది దక్షిణాది సంప్రదాయమని అనలేదు. ఏ దక్షిణ భారతీయుడూ దాన్ని గంగాజలంతో ఎందుకు శుద్ధి చేయాలని అడగలేదు. అంతటా హర్షాతిరేకాలే. ఒక ఉద్వేగం అందరినీ కలుపుతోంది.

– సునందా వశిష్ట్, కాలమిస్ట్

బతకడం సులభం కాదు!



చీతాలు ఎందుకు బతకడం లేదు? ఇదొక కొత్త అక్వేరియం ఏర్పాటు చేయడం లాంటిది. ముందు ట్యాంక్‌ను సిద్ధం చేయాలి, నీరు స్థిరపడాలి, పీహెచ్ విలువలు, ఆక్సిజన్ సరిగ్గా ఉండాలి. నెమ్మదిగా చేపల్ని విడవాలి. అయినప్పటికీ ప్రారంభంలో కొన్ని చనిపోతాయి. ఒక జీవావరణం ఏర్పడాలంటే దానికి సమయం పడుతుంది.

– టైగర్ రమేశ్, వన్యప్రాణి ఔత్సాహికుడు

తప్పుడు వార్తలు



మీ వ్యూస్, హిట్స్ కోసం దయచేసి తప్పుడు వార్తలను ప్రచారం చేయొద్దు. దాన్ని చీప్ టీఆర్‌పీ అంటారు. నేను ఏ సినిమానూ నిషేధించమని అనలేదు, మున్ముందూ అనను. సినిమాలను నిషేధించడం ఆపండి. తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మానండి.

– నవాజుద్దీన్ సిద్ధిఖీ, నటుడు

నియమాలకు బలి




నాకు 26 ఏళ్లకు పెళ్లయింది. 27 ఏళ్లకు తల్లినయ్యాను. 32వ యేట విడాకులు తీసుకున్నాను. సమాజ నియమాలకు అనుగుణంగా నడుచుకున్నప్పటికీ ఒంటరిగా మిగిలిపోయాను. వయసు కాదు, వివేకం ముఖ్యం.

– శిఖా భట్, కంటెంట్ పబ్లిషర్

తెలంగాణ సాంస్కృతిక కేతనం

భాషా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో గాఢాంధకారం అలముకున్న గడ్డు కాలాన వెలుగులు పంచి తరతరాల జాతిజనులు రుణపడేలా చేసిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలంగాణలో 90 శాతం ప్రజలకు వారి భాషలో మాట్లాడుకునే అవకాశం లేదు. తమ భాషల్లో విద్యాభ్యాసం చేసే సౌకర్యం లేదు. ప్రాథమిక హక్కులు లేవు. అటువంటి పరిస్థితుల్లో భాషా సాహిత్యాల వికాస యుగానికి సూర్యోదయంలా రంగం మీదకు వచ్చిన వ్యక్తుల్లో సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, దేవులపల్లి రామానుజరావు వంటి వారు గణనీయులు. శ్రీకృష్ణ 'దేవరాయాంధ్రభాషా నిలయం', 'ఆంధ్ర సారస్వత పరిషత్తు', 'గోల్కొండ' పత్రిక, 'సుజాత' పత్రిక, 'ఆంధ్ర మహాసభ'లు, గ్రంథాలయోద్యమం వంటి వేదికల ద్వారా తెలంగాణ అభ్యుదయాన్ని శీఘ్రతరం చేయడానికి మాడపాటి, సురవరం చేసిన కృషి చిరస్మరణీయం.



సురవరం ప్రతాపరెడ్డి

1896, మే 28న పాలమూరు జిల్లా బోరవెల్లిలో సురవరం ప్రతాపరెడ్డి జన్మించారు. తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడే సంస్కృత విద్వాంసులు వెల్లాల శంకరశాస్త్రి వద్ద 'రఘువంశం', 'కుమార సంభవం', 'భారత చంపూ', 'కిరాతార్జునీయం', 'లఘుసిద్ధాంత కౌముది' వంటి గ్రంథాలను అధ్యయనం చేశారు. నిజాం కళాశాలలో ఎఫ్.ఎ. ఇంటర్మీడియెట్, బీఏ పూర్తి చేశారు. తర్వాత న్యాయ శాస్త్రాన్ని అధ్యయనం చేశారు. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో లోతైన ప్రజ్ఞను సముపార్జించారు. తెలంగాణలో కవులెక్కడున్నారన్న విమర్శలకు ధీటైన సమాధానం చెప్పడానికి ఆయన చేసిన పరిశోధనా కృషి నుంచి ఉద్భవించిందే 'గోల్కొండ కవుల సంచిక'. 'గోల్కొండ' పత్రిక ద్వారా ఆ విజ్ఞాన సారాన్ని అనుదినం పంచి పెడుతూ తెలంగాణ జ్ఞానార్తిని తీర్చారు. ఆత్మాభిమానం, దేశాభిమానం, భాషాభిమానం ఏమీలేక స్తబ్ధుగా ఉన్న తెలంగాణను వెన్నుతట్టి జాగృతం చేసిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. భాషపైనే గాక భావ ప్రకటనపైన కూడా తీవ్ర నిర్బంధం అమల్లో ఉన్న కాలంలో గోల్కొండ పత్రిక ద్వారా ప్రతాపరెడ్డి అత్యంత సాహసోపేతంగా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

పత్రికా సంపాదకునిగా, ఆ పత్రికకు ప్రూఫ్ రీడర్ గా, అన్నీ తానే అయ్యి గోల్కొండను నడుపుతూనే కవిత్వం, కథలు, నవలలు, నాటికలు, విమర్శలు... ఒక్కటేమిటి అన్ని ప్రక్రియల్లో రచనలు చేశారు. 'పరుసవేది', 'ధర్మశాల', 'మిత్రుడా', 'తెలుగువాడు' వంటి ఖండకావ్యాలు, 'శుద్ధాంతకాంత' అనే నవల, 'ఉచ్ఛల విషాదం', 'భక్తతుకారం' నాటకాలు, 'హైందవ ధర్మ వీరులు', 'రామాయణ విశేషాలు', 'హిందువుల పండుగలు', 'మొగలాయి కథలు', 'ప్రతాపరెడ్డి కథలు' ఇలా ఎన్నో రచనలు చెప్పుకోదగినవి. 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' ప్రతాపరెడ్డికి అపారమైన గౌరవం, ఆదరణ తెచ్చిపెట్టినది. కేంద్ర సాహిత్య అకాడమీ నుంచి తెలుగు వారికి లభించిన తొలి పురస్కారం ఈ గ్రంథానికి దక్కింది. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఈ గ్రంథాన్ని ప్రచురించింది. 1952లో శాసనసభకు పోటీచేసి వనపర్తి నుంచి విజయం సాధించారు. అయితే నాటి రాజకీయాలలో ఇమడలేకపోయారు. తన జీవితాన్ని, తన కృషిని తన సందేశంగా మిగిల్చి 1953, ఆగస్టు 25న కన్నుమూశారు.

– డా॥ జె. చెన్నయ్య, ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి

(రేపు సురవరం ప్రతాపరెడ్డి జయంతి)

బ్లాక్ అండ్ వైట్‌లో కరెన్సీ కథ

సారాంశం

సరికొండ చలపతి

ముందు సరదాగా అక్బర్, బీర్బల్ లోపలికి, బయటకి కథ చెప్పుకుందాం.



ఎప్పటిలాగే ఇద్దరూ మాట్లాడుకుంటున్నారు. రాజకీయాలు, వ్యూహాలు, ఆర్థిక విషయాలు చాలాసేపు మాట్లాడేసుకున్నారు. ఓ గంట పాటు సంభాషణ సాగాక, అక్బర్‌కు కాస్త చిల్ అవుదామనిపించి.. "బీర్బల్!.. నీకు ఓ పరీక్ష, మన మధ్య ఇలాంటి సరదా జరిగి చాలా రోజులయింది. కానీ, ఈ సారి అంత తేలిగ్గా నన్ను ఏమార్చలేవు..' అన్నాడు. దానికి బీర్బల్ సరేనన్నాడు. వెంటనే అక్బర్.. 'నన్ను ఒక్క నిమిషంలో ఈ గది నుంచి బయటకు పంపగలవా..' అని అడిగాడు. సీరియస్ విషయాల నుంచి సడెన్‌గా సరదా సంభాషణకు మారడంతో కంగుతిన్న బీర్బల్.. రెప్పపాటు కాలం ఆలోచించి.. 'నాకు సాధ్యం కాదు జహాపనా!, నేను ఓడిపోయాను. కానీ, మీరు బయటకు వెళ్తే మాత్రం ఒక్క నిమిషంలో లోపలికి తీసుకురాగలను..' అని అన్నాడు. అక్బర్ విజయ దరహాసంతో .. ఓకే అదీ చూద్దాం, ఎలా తీసుకురాగలవో..' అంటూ గదిలోంచి బయటకు వెళ్లాడు. అలా గదిలోంచి బయటకు వెళ్లిన అక్బర్ బీర్బల్ రాకకోసం ఎదురు చూడసాగాడు. కొంతసేపటికి అక్బర్‌కు లైట్ వెలిగింది. తాను అడిగినట్టుగానే బీర్బల్ తనను బయటికి పంపినట్టు అర్థమయి మొహాన చిరునవ్వు ప్రత్యక్షమయింది.

లోపలికి తీసుకు వస్తానన్న బీర్బల్ మాట, పందెం అక్బర్‌ను బయటకు పంపింది.. ఇది సరదా కథే కానీ.. 2016లో దాదాపు ఇదే కథ జరిగింది.

బయట నల్లధనం రూపంలో ఉన్న 3 లక్షల కోట్లను ఆర్థిక వ్యవస్థ లోపలికి తీసుకువస్తానన్న మాటతో నోట్లను రద్దు చేసి, ఆపై కొత్త రూ. 2000 నోట్లతో మళ్లా అంతా బయటకు పంపిన కథ ఇది.

పైన కథలో అక్బర్ మొహంలో చిరునవ్వు కనిపిస్తే, 2016లో బ్లాక్‌మనీ వైట్ అయి.. దాని యజమానుల ముఖాన నవ్వు కనిపించింది.

పెద్ద నోట్లు 500, 1000 రూపాయలు బ్లాక్ మనీకి, టెర్రర్ ఫైనాన్సింగ్‌కు ఉపయోగ పడతాయని, వాటిని రద్దు చేసి.. మొత్తం భారతదేశాన్ని తెల్లముఖాలతో క్యూలో నిలబెట్టి... బ్లాక్‌మనీని ఇంకా ఈజీగా దాచుకునేలా 2000 రూపాయల నోట్లు ముద్రించి పంచేశారు. మొత్తం ధనాన్ని బ్లాక్ హోల్‌లోకి పంపేశారు.

దానితో సుప్రీం కోర్టులో చెప్పిన 3 లక్షల కోట్లు కాదు కదా.. విరమించుకున్న నోట్లు మళ్లీ ముద్రించడానికి అయ్యే ఖర్చు లెవెల్లో కూడా నల్లధనం నుంచి రానేలేదన్న విమర్శ వినిపించింది.

ఇప్పుడు రూ. 2000 నోట్ల రద్దు దిశగా ప్రయత్నాలు. అదే కారణం 'నల్లధనం కంట్రోల్ చేయడానికే..'

బ్లాక్‌మనీని ఎకానమీ లోపలకి తీసుకురావడానికే రూ. 2000 నోట్ల ముద్రణ, బ్లాక్ మనీ లోపలకి తీసుకురావడానికే రూ. 2000 నోట్ల ఉపసంహారణ... కానీ అంతిమంగా చిరునవ్వుతో బ్లాక్‌మనీ బయటకు పోవడానికే దారి తీస్తోంది. అక్బర్, బీర్బల్ కథలా.

నల్ల ధనం వెలికితీత... అది భారతీయుల ఎకౌంట్‌లోకి డిపాజిట్ కావడం..అనేది 2016 నుంచీ ఓ ప్రహసనమే. అమిత్ షా అన్నట్టుగా 'పొలిటికల్ జుమ్లా'లా తయారయ్యింది.

"ఇప్పుడు మార్కెట్లో రూ. 2000 నోట్లు కనిపించడమే లేదు..అంటే లక్షలాది రూ.2000 నోట్లు ఏమయ్యాయి. ఎక్కడో బ్లాక్‌మనీ రూపంలో ఉన్నాయన్న మాట. ఇప్పుడు ఆ లక్షల కోట్ల డబ్బు బయటకి రాబోతోంది.."..అని రద్దు అభిమానులు ఆనందిస్తోంటే..

"2016లో చూశాంగా ఎంత వచ్చిందో. అది రాజమార్గంలో బయటకి పోయింది. అంత ట్రిక్‌గా చేసినప్పుడే ఏమీ చెయ్యలేక పోయారు. ఇప్పుడిలా బ్యాంకుకు పోతే అలా రూ. 2000 నోట్లు మార్చుకుని రావచ్చు.. ఐడీ కార్డు కూడా లేకుండా. కోటి రూపాయలు ఉన్నా కాసింత తిరిగే ఓపిక ఉంటే బ్లాక్ ఇట్టే వైట్ అయిపోతుంది. మళ్లీ అంతా బ్లాక్‌హోల్‌లో పోసినట్టే.."

– అని 2016 లో నోట్ల మార్పిడి కోసం మండుటెండల్లో క్యూలో నిల్చుని, కాళ్లకు కాయలుకాసిన వారి కడుపు మంట.

నల్లధనాన్ని కంట్రోల్ చేయడానికే రూ. 2000 నోట్ల ఉపసంహారణ అన్న వార్త విని.. ఆహా!.. రాజకీయాలు ప్రక్షాళన అవుతాయి అని ఎవరైనా అంటే.. 2016 నోట్ల రద్దు తర్వాత ఎన్ని ఎన్నికలు జరిగాయి.. ఎక్కడయినా మనీ పంపకం ఆగినట్టు కనిపించిందా.. మన పక్కన మునుగోడు ఎలక్షన్‌లోనే రాజకీయ పార్టీలు 100 కోట్లు ఖర్చుపెట్టినట్టు విన్నాం కదా..

– నల్ల ధనాన్ని ఎక్కువగా ఎంకరేజ్ చేసేది రియల్ ఎస్టేట్ ..అక్కడ ఇప్పుడు లావాదేవీలన్నీ తెల్లమొహం వేశాయా..?

– టెర్రర్ ఫైనాన్సింగ్, వారి యాక్టివిటీ ఆగిందా..?

– మేం క్యూల్లో గంటల తరబడి, రోజుల తరబడి నిలబడ్డ ఏడేళ్ల తర్వాత సర్కారు దొరకబుచ్చుకున్న బ్లాక్ మనీ ఎంత..? ఇప్పుడీ తంతు ఎఫెక్ట్ ఎంత? అని ఘాటుగా విసుర్లు వస్తున్నాయి. దీనితో పాటు జోక్‌లు కూడా మస్తుగా పేలుతున్నాయ్..

- రెండువేల రూపాయలనోటు బీఆర్ఎస్ జెండా రంగులో పింక్‌కలర్‌లో ఉంటది.. అది మోదీకి నచ్చలేదు.. అందుకే రద్దుచేస్తున్నాడని వెటకారాలు..

'నోట్' దిస్ పాయింట్..

- 1873లోనే అమెరికా డీమానిటైజేషన్ చేసింది. బంగారు నాణేలకు అధికారిక చలామణీ కల్పించేందుకు అప్పటికే ఉన్న వెండి నాణేలను రద్దు చేసింది. దీంతో నగదు చలామణీకి కొరత ఏర్పడి తర్వాతి ఐదేళ్లు ఆర్థిక సంక్షోభం తలెత్తింది. దీనితోపాటు వెండి గనుల యజమానులు, రైతుల ఒత్తిడితో 1878లోనే తిరిగి వెండి నాణేలను పునరుద్ధరించింది.
- పన్నుల ఎగవేత, అధిక నగదు చలామణీని అరికట్టేందుకు 1982లో ఘనా కరెన్సీ 50 సెడిని రద్దు చేసింది. కానీ ఇది పూర్తిగా ఫెయిలైంది. జనం బ్యాంకింగ్ వ్యవస్థపై విశ్వాసం కోల్పోయారు.
- 1987లో బ్లాక్ మనీని అరికట్టేందుకంటూ మయన్మార్ మిలటరీ ప్రభుత్వం 80 శాతం నోట్లను రద్దు చేసింది. అది ఫెయిలవడమేగాక.. విద్యార్థుల ఆందోళనలతో ప్రభుత్వం దిగిపోవాల్సి వచ్చింది.
- నల్ల ధనాన్ని నియంత్రించడం కోసమంటూ 1991లో సోవియట్ యూనియన్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ 50, 100 రూబుల్ నోట్లను రద్దు చేశారు. చెలామణీలో ఉన్న నగదులో అవి ఏకంగా మూడో వంతు కావడంతో.. సమస్యలు తలెత్తాయి. యూనియన్‌లో భాగమైన కజకిస్తాన్, ఉక్రెయిన్‌లపై తీవ్ర ప్రభావం పడింది. జనానికి ప్రభుత్వంపై, బ్యాంకులపై నమ్మకం దెబ్బతిన్నది. అంతిమంగా ఈ పరిస్థితి సోవియట్ యూనియన్ విచ్ఛిన్నానికి ఆజ్యం పోసింది.
- 1993లో జైరేలో సంస్కరణల పేరిట నోట్లను రద్దు చేయడం ఆర్థిక సమస్యలకు దారితీసి.. నాటి నియంతృత్వ పాలకుడు మొబుటు పదవి నుంచి దిగిపోవడానికి దారి తీసింది.
- 2010లో ఉత్తర కొరియా నియంత కిమ్‌జోంగ్–ఐఐ బ్లాక్ మార్కెట్ నియంత్రణ, ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చడం లక్ష్యంగా కరెన్సీ నోట్లలో మార్పులు చేశారు. దీనితో నిత్యావసరాల ధరలు పెరిగి జనం ఆందోళనల బాట పట్టారు. ఈ పరిస్థితి నాటి ఆర్థిక మంత్రి హత్య వరకు దారితీసింది.
- భారత్‌లో నోట్ల రద్దు చేపట్టిన 2016లోనే వెనెజువెలాలో నికోలాస్ మదురో ప్రభుత్వం 100 బొలివర్ నోట్లను రద్దు చేసింది. మొత్తం చలామణీలో ఉన్న నగదులో 77 శాతం ఉన్న ఆ నోట్లను మార్చుకోవడానికి కేవలం మూడు రోజుల గడువు ఇచ్చింది. కానీ హింసాత్మక నిరసనలు చెలరేగడంతో నోట్లను మార్చుకునే గడువు పెంచింది.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, **తిథి:** శు.అష్టమి పూర్తి (24గంటలు), **నక్షత్రం:** మఖ రా.9.54 వరకు, తదుపరి పుబ్బ, **వర్జ్యం:** ఉ.8.15 నుండి 10.03 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.5.28 నుండి 7.11 వరకు, **అమృతఘడియలు:** సా.6.54 నుండి 7.34 వరకు ; **రాహుకాలం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **యమగండం:** ప.1.30 నుండి 3.00 వరకు, **సూర్యోదయం:** 5.29, **సూర్యాస్తమయం:** 6.24.


D Mart®
Daily Discounts Daily Savings
కొత్త క్లాస్,
కొత్త ఆరంభం
ఇప్పుడు ఆన్‌లైన్‌లో కూడా కొనుగోలు చేయవచ్చు
D Mart ready
యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి
లేదా విజిట్ www.dmart.in
స్టేషనరీ
ఎంఆర్‌పిపై 20%–30% తగ్గింపు బ్రాండెడ్ నోట్‌బుక్‌లు
ఎంఆర్‌పిపై కనీసం 20% తగ్గింపు
ఎంఆర్‌పిపై కనీసం 20% తగ్గింపు పెన్సిల్స్
₹29* నుంచి ప్లాస్టిక్ పెన్సిల్ బాక్స్‌లు 1N
₹275* మాత్రమే జెకె కాపీయర్ పేపర్ ఎ4 (21 సెం.మీ x 29.7 సెం.మీ) 70 జిఎస్ఎమ్ 500 షీట్‌లు ఎంఆర్‌పి ₹350
JK Sparkle
ఎంఆర్‌పిపై కనీసం 20% తగ్గింపు అన్ని పిడిలైట్ ఉత్పత్తులపై
ఎంఆర్‌పిపై కనీసం 20% తగ్గింపు డ్రాయింగ్ ఉపకరణాలు
₹25* నుంచి పెన్సిల్ పర్సులు 1N
₹139* నుంచి మెటల్ మరియు మాగ్నెటిక్ పెన్సిల్ బాక్స్‌లు 1N
₹179* మాత్రమే 12 ఫోల్డర్ ఎగ్జిక్యూటివ్ ఫైల్ 1N ఎంఆర్‌పి ₹250
₹21* నుంచి బుక్ లేబుల్ స్టిక్కర్ 1N
₹55* మాత్రమే బ్రౌన్ బుక్ కవర్ 1N ఎంఆర్‌పి ₹70
₹249* మాత్రమే కాలిక్యులేటర్ 1N ఎంఆర్‌పి ₹400
₹49* నుంచి కత్తెర 1N
₹199* మాత్రమే ఎగ్జిక్యూటివ్ ఫోల్డర్ 12 పాకెట్ ఫైల్ 1N ఎంఆర్‌పి ₹310
ఎంఆర్‌పిపై 20% తగ్గింపు అన్ని కంగారు ఉత్పత్తులపై
ఎంఆర్‌పిపై 20% తగ్గింపు అప్సర ఎరేజర్ మరియు షార్పెనర్
₹995* మాత్రమే స్టడీ టేబుల్ 1N ఎంఆర్‌పి ₹1,110
బ్యాగులు, బాక్స్‌లు మరియు మరిన్ని
₹299* నుంచి DISNEY MARVEL స్కూల్ సంచి 1N
₹299* నుంచి స్కూల్/ కాలేజ్ బ్యాగులు 1N
₹149* నుంచి లంచ్ బాక్స్ + వాటర్ బాటిల్ కాంబో 1N
₹99* మాత్రమే స్టీల్ ఫ్లెక్సీ 2 లేయర్ లంచ్ బాక్స్ 1N ఎంఆర్‌పి ₹399
₹59* నుంచి DISNEY లంచ్ బాక్స్ 1N
₹79* నుంచి DISNEY బాటిల్ 1N
₹199* నుంచి స్టీల్ బాటిల్ 1N
₹349* మాత్రమే ఫుట్‌బాల్ 1N ఎంఆర్‌పి ₹470
₹149* నుంచి బిల్డింగ్ బ్లాక్స్ 1N
₹249* నుంచి DISNEY కిడ్స్ రెయిన్ కోట్ 1N
₹199* నుంచి DISNEY కిడ్స్ గొడుగు 1N
₹179* నుంచి స్కూల్ షూస్ 1 జత
టిఫిన్ స్నాక్స్ మరియు గ్రోసరీ
కొనండి 1 పొందండి 1 ఉచితంగా క్యాడ్‌బరీ బోర్న్‌విటా బిస్కెట్ 400 గ్రాములు ఎంఆర్‌పి ₹120
కొనండి 1 పొందండి 1 ఉచితంగా పార్లే హ్యాపీ వెనీలా కేక్ 120 గ్రాములు ఎంఆర్‌పి ₹40
కొనండి 1 పొందండి 1 ఉచితంగా క్యాడ్‌బరీ ఫ్యూజ్ హోమ్ ట్రీట్‌లు 108.5 గ్రాములు ఎంఆర్‌పి ₹120
₹62* మాత్రమే క్యాడ్‌బరీ పెర్క్ హోమ్ ట్రీట్‌లు 138 గ్రాములు ఎంఆర్‌పి ₹99
₹66* మాత్రమే బ్రిటానియా మిల్క్ బికీస్ 500 గ్రాములు ఎంఆర్‌పి ₹90
₹52* మాత్రమే కెల్లాగ్స్ చోకో వెరైటీ ప్యాక్ 156 గ్రాములు ఎంఆర్‌పి ₹70
₹189* మాత్రమే కిసాన్ మిక్స్‌డ్ ఫ్రూట్ జామ్ 700 గ్రాములు ఎంఆర్‌పి ₹245
₹105* మాత్రమే సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ చోకో ఫిల్స్ 300 గ్రాములు ఎంఆర్‌పి ₹170
₹75* మాత్రమే సన్‌ఫీస్ట్ యిప్పీ మ్యాజిక్ మసాలా నూడుల్స్ 540 గ్రాములు ఎంఆర్‌పి ₹109
₹129* మాత్రమే రాజాం గార్లిక్ మిక్సర్ 800 గ్రాములు ఎంఆర్‌పి ₹199
₹305* మాత్రమే నుటెల్లా ఫెరెరో 350 గ్రాములు ఎంఆర్‌పి ₹380
₹102* మాత్రమే బాంబినో వెర్మిసెల్లి 1.4 కిలో ఎంఆర్‌పి ₹142
₹47* మాత్రమే లూస్ సోనా మసూరి కర్నూల్ రైస్ 1 కిలో
₹63* మాత్రమే లూస్ శనగపప్పు 1 కిలో
₹41* మాత్రమే లూస్ అటుకులు 1 కిలో
₹27* మాత్రమే లూస్ గోధుమపిండి 1 కిలో
₹39* మాత్రమే లూస్ చక్కెర 1 కిలో
₹113* మాత్రమే లూస్ మినపగుళ్ళు 1 కిలో
కనీసం 6% డిస్కౌంట్
రామంతపూర్: 040-33457200 • ఉప్పల్ భాగ్: 9154846426 • మేడిపల్లి: 7337325489 • ఉప్పల్ రంగారెడ్డి: 040-29331007 • బండ్లగూడ: 040-29556703 • సనత్‌నగర్: 040-33235100 • బాలానగర్: 040-23075362 • మూసాపేట్: 040-23866770 • కొంపల్లి: 0841-8332100
• అంబర్‌పేట: 040-30853500 • హైదర్‌గూడ (హిమాయత్ ఎన్‌జిఆర్): 040-23298560 • కాచిగూడ: 040-29550956 • మదీనాగూడ (మియాపూర్): 040-23047281 • ఆర్‌సి పురం: 08455-297917 • నల్లగండ్ల: 040-29568265 • హఫీజ్‌పేట: 040-48540013
• కూకట్‌పల్లి (ఎన్ఎస్ఎల్): 040-39911700 / 29568182 • టోలీచౌకి (టోలీ చౌకీ): 040-30102100/ 7207851378 • కావేరీ హిల్స్: 040- 23119921 • ఉప్పర్‌పల్లి (అత్తాపూర్): 040-29705890 • బోవెన్‌పల్లి: 040-46014924 • ఎస్.డి. రోడ్ (సికింద్రాబాద్): 040 27718045
• కుషాయిగూడ: 040-29707831• నల్లకుంట: 040-27130120 • వనస్థలిపురం: 040-29882486 • చంపాపేట్: 040-39911800 • మలక్‌పేట: 040-33503900 • ఎల్‌బి నగర్: 040-33203801 • ఘట్‌కేసర్: 7382054232
చిత్రాలు ప్రాతినిధ్య ప్రయోజనాల కోసం మాత్రమే • ఉత్పత్తి ఆఫర్‌లు స్టాక్‌లు ఉండే వరకు చెల్లుబాటు అవుతాయి • స్టోర్‌లను బట్టి ధరలు మరియు ఆఫర్‌లు మారవచ్చు
• ప్రదర్శించబడే బ్రాండ్‌లు సంబంధిత బ్రాండ్ యజమానుల స్వంతం • ^ నిర్వహణ తన అభీష్టానుసారం ధరలను మార్చడానికి మరియు ఉత్పత్తులను విక్రయించే హక్కును కలిగి ఉంది. • నియమ నిబంధనలు వర్తిస్తాయి • *రిటైల్ విక్రయ ధర
Impulse/05/23

క్లుప్తంగా

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా
జస్టిస్ రావు, జస్టిస్ భట్టి


జస్టిస్ రావు


జస్టిస్ భట్టి

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు. పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మామిదాన సత్యరత్న శ్రీరామచంద్రరావు హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. కేరళ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ సారస వెంకటనారాయణ భట్టి అదే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. కేంద్ర న్యాయ శాఖ ఈ మేరకు శుక్రవారం నోటిఫికేషన్లు జారీ చేసింది. హైదరాబాద్‌కు చెందిన జస్టిస్ రావు 2021లో జస్టిస్ హిమా కోహ్లీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన నేపథ్యంలో తెలంగాణ హైకోర్టుకు కొంతకాలం పాటు తాత్కాలిక సీజేగా సేవలందించారు. జస్టిస్ భట్టి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లె. వీరితో పాటు మరో ముగ్గురు న్యాయమూర్తులు జస్టిస్ విజయ్‌కుమార్ గంగాపూర్‌వాలా (మద్రాస్ హైకోర్టు), జస్టిస్ రమేశ్ దేవకీనందన్ ధనూకా (బాంబే హైకోర్టు), జస్టిస్ అగస్టీన్ జార్జి మాసి (రాజస్తాన్) కూడా పదోన్నతి పొందారు. జస్టిస్ ధనూకా ఈనెల 30న రిటైరవుతున్నారు.

సత్యేంద్ర జైన్‌కు ఆరు వారాలపాటు
మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ మాజీ మంత్రి, ఆప్ నేత సత్యేంద్ర జైన్(58)కు సుప్రీంకోర్టు ఆరు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న జైన్ గురువారం తిహార్ జైలులో కుప్పకూలడం తెలిసిందే. ఆయనకు ప్రభుత్వాసుపత్రిలో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. జైన్ బెయిల్ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. నచ్చిన ఆసుపత్రిలో చికిత్స పొందవచ్చని, జూలై 10వ తేదీలోగా మెడికల్ రిపోర్టులు సమర్పించాలని ఆదేశించింది. జూలై 11 దాకా మీడియాతో మాట్లాడవద్దని, ఢిల్లీ విడిచి వెళ్లవద్దని స్పష్టం చేసింది. జైన్ తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నారని, జైలులో 35 కిలోల బరువు తగ్గారని ఆయన తరఫు న్యాయవాది తెలిపారు.


అన్నీ అనర్థాలే

భూగోళం మండిపోతోంది.. ఎండ ప్రచండంగా మారుతోంది.. వాతావరణంలో మార్పులతో రుతువులు గతి తప్పుతున్నాయి. పెట్రోల్, డీజిల్, ఇతర శిలాజ ఇంధనాల మితిమీరిపోయిన వాడకంతో కర్బన ఉద్గారాలు అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతున్నాయి. ఉష్ణోగ్రతల పెరుగుదలతో భూతాపం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఉష్ణోగ్రతల పెరుగుదల ఇలాగే ఉంటే ముందు ముందు మరిన్ని అనర్థాలు ఎదుర్కోబోతున్నాం. 2030కి భారత్ ఎన్నో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటుందని ఆర్‌బీఐ నివేదిక హెచ్చరిస్తోంది.

భారత ఆర్థిక రంగంపై వాతావరణ మార్పుల తీవ్ర ప్రభావం

2030 నాటికి 4.5% జీడీపీకి ముప్పు
3.4 కోట్ల ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం
వాతావరణ మార్పులపై ఆర్‌బీఐ నివేదిక

మండే ఎండలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. శ్రామిక శక్తి నిర్వీర్యమైపోతోంది. సూర్యుడు నిప్పులు కురిపిస్తూ ఉంటే శ్రామికులు సత్తువ కోల్పోతున్నారు. పని గంటలు తగ్గిపోతున్నాయి. ఫలితంగా వాతావరణ మార్పులతో మన దేశం ఆర్థికంగా కుదేలయ్యే దుస్థితి రాబోతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజా నివేదిక హెచ్చరించింది. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8 కోట్ల ఉద్యోగాలు ఊడిపోతే అందులో దాదాపుగా సగం 3.4 కోట్లు భారత్‌లోనేనని ఆర్‌బీఐ నివేదిక అంచనా వేసింది. ఇక స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 4.5 శాతం వరకు కోల్పోయే ముప్పు ఉందని హెచ్చరించింది....!



భారత్‌లో కర్బన ఉద్గారాల విడుదల ఇలా (టన్నుల్లో)

(ప్రతి 10 లక్షల డాలర్ల విలువైన ఉత్పత్తికి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు)

రంగం	ఉద్గారాలు
నిర్మాణం	26
నీటి వ్యర్థాల నిర్వహణ	110
భూ రవాణా	379
రియల్ ఎస్టేట్	49
గనులు, క్వారీయింగ్	567
వ్యవసాయం, అడవులు	85
వైమానిక రవాణా	1210
లోహ ఉత్పత్తులు	2797
నీటి రవాణా	1588
విద్యుత్, గ్యాస్ పంపిణీ	7264

వచ్చే ఐదేళ్లలో భగభగలే..!

వచ్చే అయిదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతల్లో భారీగా పెరిగిపోనున్నాయి. గ్రీన్ హౌస్ గ్యాస్‌లు, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే ఎల్‌నినో ప్రభావంతో ఎండ ప్రచండంగా మారుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. 2023–2027 మధ్యలో సగటు ఉష్ణోగతల్లో పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుందని అంచనా. వచ్చే అయిదేళ్లలో ఏదో ఒక ఏడాది రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవడానికి 98% అవకాశం ఉంది. 2015 నుంచి ఉష్ణోగ్రతల్లో సగటు పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటూ వస్తోంది. ఆర్కిటిక్ కరిగి మంచు కరిగిపోయే పరిస్థితులు ఎదురవుతాయి. వందేళ్లలో ఒక్కసారి ఇలా జరుగుతూ ఉంటుంది.

వ్యవసాయం: భారత్ వ్యవసాయ ఆధారిత దేశం. అత్యధికులు ఇప్పటికీ వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ సీజన్‌లే మారిపోతాయి. దీని వల్ల పంట దిగుబడులు తగ్గిపోతాయి. ఫలితంగా గ్రామీణ ఆర్థిక రంగం కుదేలైపోతుంది. దాని ప్రభావంతో పట్టణాల్లో ధరాభారం పెరిగిపోతుంది.

పరిశ్రమలు: పారిశ్రామిక రంగంలో నిర్వహణ వ్యయాలు తడిసిమోపెడయిపోతాయి. లాభాలు తగ్గుతాయి. పర్యావరణ పరిరక్షణ కోసం కొత్త నియంత్రణలు పాటించాల్సి రావడంతో పెట్టుబడులు పెరుగుతాయి.

సేవలు: ఆర్థిక సేవలపై ఒత్తిడి పెరిగిపోతుంది. అనారోగ్యాల బారిన పడేవారి సంఖ్య పెరిగి బీమా క్లెయిమ్‌లు పెరుగుతాయి. ప్రయాణాలు తగ్గి ఆతిథ్య రంగం కుదేలవుతుంది.

శ్రామిక మార్కెట్: పర్యావరణ మార్పులతో ఉత్పాదకత తగ్గి వలసలు పెరుగుతాయి. ఎండలకు శ్రామికుల పని గంటలు తగ్గుతాయి. రుణాలు, మార్కెట్, లిక్విడిటీ, బ్యాంకులు, ఆర్థిక సంస్థలపైనా ప్రభావం పడనుంది.

పార్లమెంట్ నూతన సౌధం
ప్రారంభోత్సవం ఇలా...

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 7.15 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. రెండు దశలుగా ప్రారంభోత్సవం ఉంటుందని అధికార వర్గాలు వెల్లడించాయి.

ఉదయం **7.15** గంటలు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నూతన భవనం వద్దకు చేరుకుంటారు.
7.30: యజ్ఞం, పూజ ప్రారంభం. దాదాపు గంటపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.
8.30: ప్రధాని మోదీ లోక్‌సభ చాంబర్‌లోకి ప్రవేశిస్తారు.
9.00: చరిత్రాత్మక రాజదండం సెంగోల్‌ను లోక్‌సభ స్పీకర్ స్థానం సమీపంలో ప్రతిష్ఠిస్తారు.
9.30: పార్లమెంట్ లాబీలో ప్రార్థనా కార్యక్రమం ప్రారంభమవుతుంది. పార్లమెంట్ నుంచి ప్రధాని మోదీ బయటకు వెళ్తారు.
11.30: ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అతిథులు కొత్త భవనం వద్దకు చేరుకుంటారు.
12.00: ప్రధాని మోదీ రాక. జాతీయ గీతాలాపాన ప్రారంభం.
12.10: రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ప్రసంగం. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పంపించిన సందేశాన్ని చదివి వినిపిస్తారు.
12.17: రెండు షార్ట్ ఫిలింలు ప్రదర్శిస్తారు.
12.38: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రసంగిస్తారు.
1.05: రూ.75 నాణెం, స్మారక పోస్టల్ స్టాంప్‌ను ప్రధాని మోదీ విడుదల చేస్తారు.
1.10: ప్రధానమంత్రి ప్రసంగం ప్రారంభం
2.00: అధికారికంగా వేడుకల ముగింపు

ప్రతి భారతీయుడికీ
గర్వకారణం

నూతన పార్లమెంట్ భవనం వీడియోను షేర్ చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: నూతన పార్లమెంట్ భవనం ప్రతి భారతీయుడినీ గర్వపడేలా చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం పేర్కొన్నారు. కొత్త సౌధం వీడియోను ఆయన శుక్రవారం తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. ఈ వీడియోను తిలకిస్తే అద్భుతమైన మన పార్లమెంట్ కొత్త భవనం గురించి సమాచారం తెలుస్తుందని వివరించారు. వీడియోను 'మైపార్లమెంట్‌మైప్రైడ్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియా వేదికలపై పంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సొంత వ్యాఖ్యానం సైతం జోడించాలని సూచించారు. ప్రజల ట్వీట్లను రీట్వీట్ చేస్తానన్నారు. ప్రధాని మోదీ ట్విట్టర్‌లో షేర్ చేసిన వీడియో పార్లమెంట్ బిల్డింగ్‌లో వర్చువల్ టూర్‌లా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. కొత్త భవనాన్ని మోదీ ఆదివారం ప్రారంభించనుండటం తెలిసిందే.


పార్లమెంటు నూతన భవనం విహంగ వీక్షణం

న్యూఢిల్లీ: మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో పార్లమెంటు కొత్త భవనం ప్రారంభోత్సవమైన ఈ నెల 28న కేంద్ర ప్రభుత్వం రూ.75 నాణేన్ని విడుదల చేయనుంది. ఆర్థిక శాఖలోని ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం

రూ.75 నాణెం విడుదల

ఈ నాణెం బరువు 34.65–35.35 గ్రాములు ఉంటుంది. నాణేనికి ఒక వైపు అశోకుడి స్థూపం నాలుగు సింహాలతో పాటు దేవనాగరి లిపిలో భారత్, ఆంగ్లభాషలో ఇండియా అన్న అక్షరాలు ఉంటాయి. రెండో వైపు పార్లమెంటు కొత్త భవనాన్ని ముద్రించారు.

పార్లమెంటు భవన ప్రారంభోత్సవ బహిష్కరణ నిర్ణయం...
కుటుంబ పార్టీల నిర్వాకం!

పలు రంగాలకు చెందిన 270 మంది ప్రముఖుల ఆగ్రహం

న్యూఢిల్లీ: పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవాన్ని బహిష్కరించాలన్న విపక్షాల నిర్ణయాన్ని ప్రముఖులు ఖండించారు. కుటుంబ పార్టీల నిర్వాకం ఇలాగే ఉంటుందని విమర్శించారు. ఈ మేరకు 270 మంది ఉమ్మడిగా ఒక ప్రకటన విడుదల చేశారు. వీరిలో మాజీ ఉన్నతాధికారులు, రాయబారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. పార్లమెంట్ కొత్త భవనాన్ని ప్రారంభించుకోవడం దేశ ప్రజలు గర్వపడాల్సిన సందర్భమని వివరించారు. ప్రతిపక్షాలు అపరిపక్వ, డొల్ల వాదనలతో బహిష్కరణ నిర్ణయం తీసుకోవడం సరికాదని హితవు పలికారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రధాని ప్రారంభిస్తే తప్పుపట్టడానికి ఏముందని ప్రశ్నించారు. 'ఇండియా ఫస్ట్' నినాదంతో కేంద్రం ముందుకు సాగుతోందని, కొన్ని పార్టీలు 'ఫ్యామిలీ ఫస్ట్' అంటున్నాయని ఎద్దేవా చేశారు.

చైనాలో మరో కరోనా వేవ్

జూన్‌లో వారానికి 6.5 కోట్ల కేసులు నమోదయ్యే ప్రమాదం!

బీజింగ్: కరోనాకు పుట్టిల్లయిన చైనా మరో వేవ్‌తో వణికిపోతోంది. ఒమిక్రాన్ సబ్ వేరియెంట్ ఎక్స్‌బీబీతో నెల రోజులుగా అక్కడ కరోనా కేసుల సంఖ్య పెరిగిపోతోంది. జూన్ చివరికి కరోనా తారస్థాయికి చేరి వారానికి ఏకంగా 6.5 కోట్ల కేసులు నమోదు కావచ్చన్న అంతర్జాతీయ మీడియా కథనాలు ఆందోళన పెంచుతున్నాయి. దీనికి సరైన వ్యాక్సిన్ రాకపోతే చైనా మృత్యు దిబ్బగా మారుతుందని చైనా అంటువ్యాధి నిపుణులు హెచ్చరిస్తున్నారు. వృద్ధులపై ఈ వేరియెంట్ అత్యధిక ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు.

ప్రతి 10 మందిలో ఒకరికి లాంగ్ కోవిడ్


వాషింగ్టన్: ఒమిక్రాన్ వేరియెంట్ తర్వాత కరోనా బాధితుల్లోని ప్రతీ 10 మందిలో ఒకరికి లాంగ్ కోవిడ్ బయటపడుతోందని అమెరికా అధ్యయనంలో వెల్లడైంది. కోవిడ్ సోకిన ప్రతీ పది మందిలో ఒకరు ఇప్పటికీ అనునిత్యం ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నట్టుగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనం నివేదిక తెలిపింది. చిన్న పనికే అలిసిపోవడం, మెదడుపై ప్రభావం, తల తిరగడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, గుండె దడ, సెక్స్‌పై అనాసక్తత, తరచూ దాహం వేయడం, రుచి, వాసన కోల్పోవడం, విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివన్నీ లాంగ్ కోవిడ్ ఉన్న వారిలో కనిపిస్తున్నాయని ఆ నివేదిక వివరించింది.

సెంగోల్‌పై రగడ

అది రాజదండం కాదు: కాంగ్రెస్

తమిళనాడులో రాజకీయ లబ్ధి కోసమే: జైరామ్ రమేశ్

మన సంస్కృతిపై అంత ద్వేషమెందుకు: అమిత్ షా



న్యూఢిల్లీ: పార్లమెంట్ నూతన భవనంలోని లోక్‌సభ సభామందిరంలో ప్రతిష్టించనున్న సెంగోల్ (రాజదండం)పై వివాదం ముదురుతోంది. బ్రిటిష్ పాలకుల నుంచి అధికార మార్పిడికి గుర్తుగా సెంగోల్‌ను ఉపయోగించినట్లు ఆధారాలు లేవని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన భజనపరులు కేవలం తమిళనాడులో రాజకీయ లబ్ధి కోసమే సెంగోల్‌ను తెరపైకి తెచ్చారంటూ శుక్రవారం ట్వీట్ చేశారు. ''నిజానికి సెంగోల్‌ను మద్రాసు ప్రావిన్స్‌లోని ఓ మత సంస్థ మద్రాసు లో తయారు చేయించి 1947 ఆగస్టులో నెహ్రూకు బహుమతిగా ఇచ్చింది. తర్వాత దాన్ని అలహాబాద్ మ్యూజియానికి తరలించారు. దాన్ని నెహ్రూ రాజదండంగా వాడినట్లు ఆధారాల్లేవు. మోదీ ప్రభుత్వ వాదన బోగస్. సెంగోల్‌పై మోదీ భజనపరులు సోషల్ మీడియాలో, ప్రధాన స్రవంతి మీడియాలో తప్పుడు ప్రచారం సాగిస్తున్నారు'' అన్నారు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఎందుకు ఆహ్వానించడం లేదని నిలదీశారు. ప్రజాస్వామ్యంపై మోదీ సర్కారు దాడి చేస్తోందన్నారు.

సెంగోల్‌ను అవమానించడం దారుణం: షా

సెంగోల్‌పై కాంగ్రెస్ నేతల విమర్శలను కేంద్ర మంత్రి అమిత్ షా ఖండించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై కాంగ్రెస్‌కు ద్వేషం ఎందుకని ప్రశ్నించారు. ''అధికార మార్పిడికి ప్రతీకగా తమిళనాడు మఠం నిర్వాహకులు పవిత్ర సెంగోల్‌ను నెహ్రూకు అందజేశారు. దాన్ని 'చేతికర్ర'గా పేర్కొంటూ కాంగ్రెస్ పాలకులు మ్యూజియంలో పడేశారు'' అంటూ తప్పుపట్టారు. ఇప్పుడేమో అదే కాంగ్రెస్ నేతలు సెంగోల్‌ను దారుణంగా అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు మఠం చరిత్ర బోగస్ అంటూ మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవాన్ని బహిష్కరించాలన్న విపక్షాల నిర్ణయం దురదృష్టకరమని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. రాజకీయాలకూ ఓ పరిమితి ఉండాలన్నారు. నూతన భవన ప్రారంభోత్సవాన్ని ప్రజలంతా పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. బహిష్కరణ పిలుపుతో మన స్వాతంత్ర్య సమరయోధులను విపక్ష నేతలు అవమానిస్తున్నారని కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పురి విమర్శించారు.

తప్పుడు ప్రచారం! తిరువావదుత్తురై పీఠం

చెన్నై: సెంగోల్ రాజదండంపై తప్పుడు ప్రచారం సాగుతుండడం చాలా విచారకరమని తమిళనాడులోని తిరువావదుత్తురై అధీనం పీఠాధిపతి అంబలావన దేశిక పరమాచార్య స్వామి శుక్రవారం అన్నారు. అధికార మార్పిడికి గుర్తుగా ఈ రాజదండాన్ని లార్డ్ మౌంట్‌బాటన్ 1947 ఆగస్టులో నెహ్రూకు అందజేశారని చెప్పారు. దీనిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఫొటోలతోపాటు అప్పట్లో పత్రికల్లో ప్రముఖంగా వార్తలు ప్రచురితమయ్యాయని గుర్తుచేశారు. ''సెంగోల్‌ను రాజదండంగా వాడలేదన్నది కొందరి ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారమే. సెంగోల్ తమిళనాడుకు గర్వకారణం. తిరుక్కురళ్‌తో పాటు తమిళ ప్రాచీన సాహిత్యంలో సెంగోల్ ప్రస్తావన ఉంది'' అని తెలిపారు.

ప్రారంభోత్సవంపై పిల్... కొట్టేసిన సుప్రీం

పార్లమెంటు కొత్త భవనం ప్రారంభోత్సవం రాష్ట్రపతి జరిపేలా ఆదేశించాలన్న పిల్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. దీన్ని ఎందుకు, ఎలా దాఖలు చేశారో అర్థమవుతోందని న్యాయమూర్తులు జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ పి.ఎస్. నరసింహలు అన్నారు. విచారణకు స్వీకరించకపోతే పిల్ వెనక్కి తీసుకోవడానికి అనుమతినివ్వాలని కోరినా దాన్ని కొట్టేస్తున్నట్టుగా తెలిపారు. ప్రారంభోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేయడం రాష్ట్రపతిని అవమానించడమేనని విమర్శిస్తూ ఇప్పటికే 20కి పైగా రాజకీయ పార్టీలు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించిన విషయం తెలిసిందే.

జూన్‌లో వర్షాభావం

ఎల్‌నినో ఉన్నా ఈసారి వానలు సాధారణం

న్యూఢిల్లీ: పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ఏర్పడినప్పటికీ వాయవ్య భారత్ మినహా మిగిలిన ప్రాంతాల్లో ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందని కేంద్ర వాతావరణ శాఖ వెల్లడించింది. అయితే జూన్ నెలలో చాలా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులుంటాయని తెలిపింది. దక్షిణ కర్ణాటక, ఉత్తర తమిళనాడు, రాజస్తాన్, లద్దాఖ్ మినహా మిగిలిన ప్రాంతాల్లో జూన్ నెలలో వానలు అంతగా కురిసే అవకాశాల్లేవని అంచనా వేసింది. పసిఫిక్ మహా సముద్రం వేడెక్కడం ఇప్పటికే ప్రారంభమైందని మన రుతుపవనాలపై ప్రభావాన్ని చూపిస్తే ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం 90శాతం ఉందని కేంద్ర వాతావరణ శాఖ పర్యావరణ పర్యవేక్షణ అధ్యయన కేంద్రం చీఫ్ డి. శివానంద చెప్పారు. అయితే వానలు కురవడానికి అనుకూలమైన ఇండియన్ ఓషన్ డిపోల్ (ఐఓడీ) హిందూ మహాసముద్రంలో ఏర్పడడం వల్ల చాలా ప్రాంతాల్లో వర్షాలు పడతాయని తెలిపారు. మధ్య భారతదేశంపై ఎల్‌నినో ప్రభావాన్ని ఐఓడీ సమర్థంగా ఎదుర్కోవడం వల్ల ఏడాది మొత్తమ్మీద సాధారణ వర్షపాతం కురుస్తుందని వివరించారు.

గాల్లోనే విమానం డోర్ తెరిచాడు..!



సియోల్: దక్షిణ కొరియా విమానంలో ఒక ఆకతాయి చేసిన పని ప్రయాణికులందరి ప్రాణాలనూ ప్రమాదంలోకి నెట్టింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ముప్పు తప్పింది. 194 మందితో జెజు నుంచి డేగ్‌కు వెళుతున్న ఆసియానా ఎయిర్‌లైన్స్ విమానం ల్యాండింగ్‌కు సిద్ధపడుతుండగా అత్యవసరం ద్వారం దగ్గర కూర్చున్న ప్రయాణికుడు లివర్ లాగి డోర్ తెరిచాడు. దాంతో విమానంలోకి భారీగా గాలులు వీచాయి. ప్రయాణికులు హాహాకారాలు చేశారు. కొందరిలో శ్వాస కోశ సమస్యలు తలెత్తాయి. మరికొందరు గాలుల ధాటికి కిందపడి గాయాలయ్యాయి. పైలట్ చాకచక్యంగా సురక్షితంగా లాండ్ చేశాడు. ఆ ప్రబుద్ధున్ని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

రాహుల్ పాస్‌పోర్టుకు కోర్టు ఓకే

న్యూఢిల్లీ: కొత్త పాస్‌పోర్టు వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఢిల్లీ కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. మూడేళ్ల పాటు సాధారణ పాస్‌పోర్టు పొందడానికి అనుమతి మంజూరు చేసింది. ఎంపీగా అనర్హత వేటు పడిన తర్వాతరాహుల్ గాంధీ తన డిప్లొమాటిక్ పాస్‌పోర్టును, ఇతర ప్రయాణ అనుమతి పత్రాలను అధికారులకు అందజేశారు. విదేశాల్లో ప్రయాణించడానికి వీలుగా సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో నిందితుడిగా ఉండడంతో పాస్‌పోర్టు కోసం నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) తీసుకోవాల్సి ఉంది. ఎన్‌ఓసీ ఇవ్వాలంటూ ఆయన ఢిల్లీ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టింది. మూడేళ్లపాటు సాధారణ పాస్‌పోర్టు కోసం ఎన్‌ఓసీ ఇస్తున్నట్లు కోర్టు వెల్లడించింది.

స్మార్ట్ ఫోన్ కోసం రిజర్వాయర్‌నే తోడించాడు

ఛత్తీస్‌గఢ్‌లో ఓ అధికారి నిర్వాకం, సస్పెన్షన్

రాయపూర్: ఖరీదైన తన స్మార్ట్ ఫోన్ రిజర్వాయర్‌లో పడిపోయిందని ఒక అధికారి ఏకధాటిగా మూడు రోజుల పాటు నీరంతటినీ తోడించాడు! 1500 ఎకరాల సాగు భూమికి ఉపయోగపడే 21 లక్షల లీటర్ల నీటిని తోడి వృథాగా పోసేయడంతో ప్రభుత్వం అతనిని సస్పెండ్ చేసింది. ఛత్తీస్‌గఢ్‌లోని కంకేర్ జిల్లా కొయిలిబెడా బ్లాక్‌లో ఫుడ్ ఆఫీసర్ రాజేశ్ విశ్వాస్ ఖేర్‌కట్టా డ్యామ్ సందర్శనకు వచ్చారు. సెల్ఫీ తీసుకుంటూంటే దాదాపు రూ.లక్ష విలువైన స్మార్ట్ ఫోన్ రిజర్వాయర్‌లో పడిపోయింది. 15 అడుగుల లోతున్న ఆ రిజర్వాయర్‌లోకి గజ ఈతగాళ్లు దూకి వెదికినా దొరకలేదు. దాంతో డీజిల్ పంప్స్ తెప్పించి సోమవారం సాయంత్రం నుంచి గురువారం దాకా నీళ్ల తోడించాడు. ఫోన్ దొరికినా 3 రోజులు నీళ్లలో ఉండడంతో మూగబోవడం కొసమెరుపు!

మోదీ తొమ్మిదేళ్ల పాలనపై...
కాంగ్రెస్ 9 ప్రశ్నలు

తప్పుడు హామీలతో జాతిని దగా చేసిన ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్



న్యూఢిల్లీ: కేంద్రంలో మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనపై కాంగ్రెస్ దుమ్మెత్తిపోసింది. మోదీ తొలిసారిగా ప్రధాని పదవి స్వీకరించి శుక్రవారానికి తొమ్మిదేళ్లయ్యాయి. తప్పుడు హామీలతో జాతిని దగా చేసినందుకు ఈ సందర్భంగా ఆయన క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. 'నౌ సాల్, నౌ సవాల్ (తొమ్మిదేళ్లు, తొమ్మిది ప్రశ్నలు)' పేరుతో మోదీకి 9 ప్రశ్నలు సంధిస్తూ బుక్‌లెట్ విడుదల చేశారు. కోట్లాది మంది నిరుద్యోగ యువత నుంచి తొమ్మిదేళ్లుగా మోదీ పారిపోతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. దేశంలో పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం, విద్వేషం, నిరుద్యోగానికి మోదీయే బాధ్యత వహించాలని రాహుల్ అన్నారు. మోదీకి కాంగ్రెస్ సంధించిన 9 ప్రశ్నలు...

1. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఎందుకు పెరుగుతున్నాయి? ప్రజా ఆస్తుల్ని మోదీ స్నేహితులకి ఎందుకు విక్రయిస్తున్నారు?
2. సాగు చట్టాల రద్దు ఒప్పందాలను ఎందుకు గౌరవించడం లేదు? కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం లేదేం?
3. మీ స్నేహితుడు అదానీ లబ్ధి కోసం ఎల్ఐసీ, ఎస్‌బీఐలలో ప్రజలు కష్టించి దాచి పెట్టుకున్న డబ్బుని ఎందుకు ప్రమాదంలో పడేశారు?
4. మీరు క్లీన్‌చిట్ ఇచ్చిన చైనా భారత భూభాగాలను ఆక్రమించుకుంటోందేం?
5. ఎన్నికల ప్రయోజనాల కోసం విద్వేష రాజకీయాలతో సమాజంలో భయానక వాతావరణాన్ని ఎందుకు సృష్టిస్తున్నారు ?
6. సామాజిక న్యాయ పునాదుల్ని ధ్వంసం చేస్తున్నారెందుకు? అణగారిన వర్గాలపై అరాచకాలపై మౌనమెందుకు?
7. ప్రజాస్వామిక విలువలు, ప్రజాస్వామ్య సంస్థల్ని ఎందుకు బలహీనపరుస్తున్నారు? విపక్ష నేతలపై కక్ష సాధింపు రాజకీయాలెందుకు? ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల్ని ధన బలంతో ఎందుకు కూలదోస్తున్నారు?
8. పేదల సంక్షేమ పథకాలకు బడ్జెట్‌ను తగ్గించి ఎందుకు బలహీనపరుస్తున్నారు?
9. కోవిడ్‌తో 40 లక్షల మంది పై చిలుకు మరణించినా వారి కుటుంబసభ్యులకు ఇప్పటికీ నష్టపరిహారం ఎందుకు చెల్లించడం లేదు?

అన్నీ పచ్చి అబద్ధాలు: బీజేపీ

కాంగ్రెస్ సంధించిన ప్రశ్నలన్నీ అబద్ధాల పుట్టలేనని బీజేపీ దుయ్యబట్టింది. మోదీపై విద్వేషం నుంచి అవి పుట్టుకొచ్చాయని బీజేపీ నాయకుడు రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. ప్రధానిపై కాంగ్రెస్‌కున్న ద్వేషం ఒక రోగమని విమర్శించారు. మోదీ హయాంలో భారత్ ప్రపంచంలో ఐదో అతి పెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. అన్ని రంగాల్లోనూ దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. బీజేపీ శుక్రవారం దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి 9 ఏళ్లలో దేశ వృద్ధిని వివరించింది.

వాంగ్మూలపత్రం రాసిస్తేనే
ధాన్యం కాంటా..!

- మిల్లర్లు పెట్టే తరుగుకు ఒప్పుకోవాలంటూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల కొర్రీ
- లేదంటే కాంటా వేయకుండా ఇబ్బంది పెడుతున్న తీరు
- ఉన్నతాధికారులు స్పందించాలని రైతుల విజ్ఞప్తి

నల్లబెల్లి: ఇన్నాళ్లూ గుట్టుచప్పుడు కాకుండా రైతుల ధాన్యానికి కోతలు పెట్టడం సాగుతుంటే.. ఇప్పుడు ఏకంగా సంతకాలు తీసుకుని మరీ కోతలు పెడుతున్న పరిస్థితి మొదలైంది. ''నేను నా ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. జల్లెడ పట్టి ఇతరత్రా చెత్త, మట్టిని క్లీన్ చేయకుండా పీపీసీ సెంటర్‌కు అమ్ముతున్నాను. నిబంధనల ప్రకారం నా ధాన్యం లేనందున మిల్లర్ తెలిపిన తరుగుదలకు నా ఇష్టపూర్తిగా అంగీకరిస్తున్నాను''అని రైతుల నుంచి వాంగ్మూలపత్రంపై సంతకం చేయించుకుంటున్నారు. సంతకం చేయని వారి ధాన్యం కాంటా వేయట్లేదు. వరంగల్ జిల్లా నల్లబెల్లి, అర్శనపల్లి కొనుగోలు కేంద్రాల్లో శుక్రవారం ఈ వ్యవహారం వెలుగు చూసింది. నల్లబెల్లి మండలంలో పీఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. 17శాతం తేమ ఉన్న ధాన్యాన్ని ఒక్కోబస్తా 40 కిలోలు చొప్పున తూకం వేయాల్సి ఉంది. వానలు పడితే ధాన్యం తడుస్తుందని రైతుల్లో ఉన్న భయాన్ని అదునుగా తీసుకుని నిర్వాహకులు ఒక్కో బస్తాను 43 కిలోల వరకు తూకం వేస్తున్నారు. దీనికి అదనంగా తాలు, తేమ పేరుతో మిల్లర్లు అభ్యంతరం తెలిపితే.. మరింత కోత ఉంటుందంటూ రైతుల నుంచి బలవంతంగా వాంగ్మూలపత్రం తీసుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ధాన్యాన్ని కాంటా వేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై కొందరు రైతులు నిర్వాహకులను నిలదీశారు. తాను వాంగ్మూలం ఇవ్వడానికి నిరాకరిస్తే కాంటా పెట్టలేదని నల్లబెల్లికి చెందిన రైతు ఉడుత వీరన్న పేర్కొన్నాడు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఈ దోపిడీని అరికట్టాలని విజ్ఞప్తి చేశాడు.

నీతి ఆయోగ్‌లో సీఎం పాల్గొనాలి

సాక్షి, హైదరాబాద్: ఢిల్లీలో శనివారం జరగనున్న నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం కేసీఆర్ హాజరై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఫోర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు ఎఫ్‌జీజీ కార్యదర్శి పద్మనాభరెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ప్రధాని అధ్యక్షతన కేంద్ర మంత్రులు, రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు సభ్యులుగా నీతి ఆయోగ్ పని చేస్తుందని పేర్కొన్నారు. దీనిలో రాష్ట్రాల సమన్వయంతో దేశాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చ జరుగుతుందని వెల్లడించారు. సమావేశానికి సీఎం గైర్హాజరైతే రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగుతుందని లేఖలో స్పష్టం చేశారు.

వెంటనే వస్తే ప్రాధాన్యమిస్తాం!

చేరికలపై దూకుడు పెంచిన బీజేపీ.. ఆసక్తిగా ఉన్నవారికి ఆఫర్లు

- వివిధ పార్టీల నేతలతో టచ్‌లోకి చేరికల కమిటీ నాయకులు
- స్వయంగా భేటీలు.. సన్నిహితుల ద్వారా, ఫోన్లతో సంప్రదింపులు

సాక్షి, హైదరాబాద్: పార్టీలో చేరికల విషయంలో ఇకపై దూకుడుగా ముందుకు వెళ్లాలని, కసరత్తు వేగవంతం చేయాలని బీజేపీ నిర్ణయించింది. పార్టీలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నవారు.. ఈ విషయంలో ఆలస్యం చేయకుండా వెంటనే చేరితే ప్రాధాన్యమిస్తామని భరోసా కల్పించేందుకు సిద్ధమైంది. ఐదారు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున చేరికల అంకాన్ని త్వరగా ముగించి ఎన్నికల సన్నద్ధతపై దృష్టి పెట్టాలన్న జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకత్వం, చేరికల కమిటీ అప్రమత్తమయ్యాయి. ఈ మేరకు పది ఉమ్మడి జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అధికార బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన నేతలతో బీజేపీ చేరికల కమిటీ కన్వీనర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, ఇతర నేతలు మరో విడత సంప్రదింపులు మొదలుపెట్టారు.



కొనసాగిన ఈటల ఆపరేషన్!

చేరికల ప్రక్రియలో భాగంగా ఈటల రాజేందర్ శుక్రవారం కూడా పలువురు నేతలను స్వయంగా కలుసుకోవడం, సన్నిహితుల ఫోన్ల ద్వారా మంతనాలు సాగించడం చేసినట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. ఉదయమే ఇంట్లో నుంచి బయలుదేరిన ఈటల.. తొలుత విద్యానగర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డితో భేటీ అయ్యారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులతో జరిపిన చర్చల సారాంశాన్ని, వారి నుంచి వచ్చిన స్పందనను ఆయనకు వివరించారు. ఈటల తన వ్యక్తిగత సహాయకులు, డ్రైవర్, గన్‌మన్లు లేకుండానే.. పలుచోట్లకు వెళ్లి ఇతర పార్టీల నేతలను కలిశారని, కొందరితో ఫోన్లలో సంప్రదింపులు జరిపారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

కీలక నిర్ణయాలతో త్వరలోనే ఊపు?

రాష్ట్ర పార్టీకి సంబంధించి జాతీయ నాయకత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటుందని బీజేపీ నేతలు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని, కచ్చితంగా విజయం సాధించేలా పార్టీలో జరుగుతాయని చెప్తున్నారు. ఆ మార్పుల తర్వాత చేరికల వేగం పుంజుకునే అవకాశం ఉంటుందని, ఈ క్రమంలోనే బీజేపీలో చేరనున్న నేతలకు పలు అంశాలపై హామీలు ఇచ్చేందుకు ముఖ్య నేతలు సిద్ధపడినట్టు పేర్కొంటున్నారు.

సమతాస్ఫూర్తి కేంద్రం తొలి అధ్యక్షుడిగా రమేష్‌గుప్తా



చినజీయర్‌స్వామి ఆశీర్వాదం తీసుకుంటున్న రమేష్‌గుప్తా

శంషాబాద్ రూరల్: ముచ్చింతల్ శివారు శ్రీరామనగరంలోని సమతాస్ఫూర్తి కేంద్రానికి తొలి అధ్యక్షుడిగా తేలుకుంట్ల రమేష్‌గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం త్రిదండి చినజీయర్‌స్వామి సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. వికాస తరంగిణి సంస్థకు దశాబ్దకాలంగా అధ్యక్షుడిగా సేవలందించిన తనను సమతాస్ఫూర్తి కేంద్రానికి అధ్యక్షుడిగా నియమించడంపై గుప్తా సంతోషం వ్యక్తం చేశారు.

అధర్‌సిన్హాతో హరియాణా అడిషనల్ చీఫ్ సెక్రటరీ భేటీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ అధర్‌సిన్హాతో హరియాణా సహకార శాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ టీవీఎస్‌ఎన్ ప్రసాద్ శుక్రవారం సచివాలయంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన చర్చించారు. తెలంగాణలో నిర్వహిస్తున్న పశువుల హాస్టల్ గురించి సిద్దిపేట జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జగత్‌కుమార్‌రెడ్డి వివరించారు. పశువుల హాస్టల్ నిర్మాణం, నిధుల వినియోగం, నిర్వహణపై ప్రసాద్ వివరాలడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ వాతావరణం, చెట్లపై అధ్యయనం

- పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్ వెల్లడి
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ, తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ ఎంవోయూ
- అటవీ సంబంధిత విషయాలపై అధ్యయనం, సిబ్బంది శిక్షణలో కలిసి పనిచేయనున్న సంస్థలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ వాతావరణం, చెట్ల జాతులు, అటవీ అభివృద్ధిపై అధ్యయనం చేపట్టాలని పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేప చెట్లకు వస్తున్న తెగులు విషయంలో మరింత అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. అటవీ సంబంధిత విషయాలపై అధ్యయనం, సిబ్బంది శిక్షణలో కలిసి పనిచేసేందుకు డెహ్రాడూన్‌లోని భారత అటవీ పరిశోధన, విద్యామండలి (ఐసీఎఫ్‌ఆర్‌ఈ)-తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ (దూలపల్లి) ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా ఆగ్రో ఫారెస్ట్రీ విధానాలను అభివృద్ధి చేయాలన్నారు. అదేవిధంగా గంధపు చెట్ల (శాండల్ వుడ్) పెంపకానికి ఆదరణ, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మంచి మొక్కల వంగడాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. హరితహారం ఫలాలను, పర్యావరణ పరంగా చేకూరిన లబ్ధిపై కూడా అధ్యయనం చేయాలని కోరారు. ఇప్పటికే అటవీ పరిరక్షణ విధానాలు, నేల, తేమ పరిరక్షణ, అటవీ చెట్ల జాతుల అభివృద్ధి, వృక్షాలకు వచ్చే వ్యాధుల నివారణ, ఆధునిక పద్ధతుల ద్వారా సిబ్బంది శిక్షణపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం చేస్తోంది. తాజా ఒప్పందం ద్వారా అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తామని ఐసీఎఫ్‌ఆర్‌ఈ డైరెక్టర్ జనరల్ ఏ.ఎస్.రావత్ తెలిపారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్ (కంపా) లోకేశ్ జైస్వాల్, పీసీసీఎఫ్ (విజిలెన్స్) ఏలూసింగ్ మేరు, పీసీసీఎఫ్ (ఎఫ్‌ఏసీ) ఎం.సీ.పర్గెయిన్, ఐఎఫ్‌బీ డైరెక్టర్ ఈ.వెంకట్‌రెడ్డి, ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఆశ, సీసీఎఫ్ రామలింగం పాల్గొన్నారు.



గచ్చిబౌలిలోని ఐఎస్‌బీలో మొక్కను నాటుతున్న ఎరిక్ గార్సెట్టి. చిత్రంలో కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ , ఐఎస్‌బీ డీన్, ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల తదితరులు

'ఐఎస్‌బీ'ని సందర్శించిన అమెరికా రాయబారి

రాయదుర్గం: గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)ని యూఎస్ రాయబారి ఎరిక్ గార్సెట్టి శుక్రవారం సందర్శించారు. ఆయనకు ఐఎస్‌బీ పరిపాలనా భవనం వద్ద ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల, ఇతర ప్రొఫెసర్లు స్వాగతం పలికారు. ఆయనకు ఐఎస్‌బీలో అమలు చేస్తున్న కోర్సులు, సౌకర్యాలపై ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల వివరించారు. ఎరిక్ గార్సెట్టి వెంట హైదరాబాద్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ ఉన్నారు.

ఫారెస్ట్ బ్లాక్‌గా 61.16 ఎకరాలు

సాక్షి, హైదరాబాద్: నల్లగొండ జిల్లా నల్లగొండ డివిజన్ నార్కట్‌పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలోని 61.16 ఎకరాల భూమి (24.95 హెక్టార్లు)ని చౌడంపల్లి-2 కాంపన్సేటరీ అఫారెస్టేషన్ ఫారెస్ట్ బ్లాక్‌గా రిజర్వ్ చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. యాదాద్రి సర్కిల్ పరిధిలోని ఈ గ్రామం సర్వేనంబర్ 137లోని 61.16 ఎకరాల భూమిని ఇందుకోసం రిజర్వు చేశారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

నెలాఖరున హైదరాబాద్‌కు మంత్రి కేటీఆర్ రాక

- మరో 4 రోజులు కుటుంబంతో అమెరికాలో ప్రైవేటు పర్యటన

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడుల సాధన లక్ష్యంగా అమెరికా వెళ్లిన మంత్రి కేటీ రామారావు అధికార పర్యటన శుక్రవారం ముగిసింది. ఈ నెల 16న అమెరికాకు బయలుదేరి మంత్రి కేటీఆర్ పది రోజుల పాటు తీరిక లేకుండా పలు సమావేశాలు, సదస్సుల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. అధికారిక పర్యటన పూర్తి చేసుకున్న కేటీఆర్.. తన కుటుంబంతో మరో 4 రోజుల పాటు అమెరికాలోనే గడపనున్నారు. ప్రైవేటు పర్యటన పూర్తయిన తర్వాత తిరిగి ఈ నెలాఖరున హైదరాబాద్‌కు చేరుకుంటారు. కేటీఆర్ వెంట అమెరికాకు వెళ్లిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారుల బృందం కూడా ఒకటి రెండు రోజుల్లో హైదరాబాద్‌కు చేరుకోనుంది. జూన్ 2 నుంచి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభంకానుండటంతో హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఆయన దశాబ్ది ఉత్సవాలపై దృష్టి సారించనున్నారు.



క్లుప్తంగా...

దేశాభివృద్ధిలో స్టాటిస్టిక్స్, డేటా అనలిటిక్స్‌ది కీలకపాత్ర

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



సాక్షి, హైదరాబాద్: సమర్థవంతమైన విధానాలతో దేశాభివృద్ధిలో గణాంకాలు (స్టాటిస్టిక్స్), డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తున్నాయని గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ అన్నారు. డేటా అనలిటిక్స్‌ను ఉపయుక్తంగా వినియోగించడం ద్వారా తెలివైన విధానపరమైన నిర్ణయాలు వెలువడేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. నగరంలోని డా. సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్, మాథమెటిక్స్, కంప్యూటర్‌సైన్స్‌లో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ ఐఎస్ఎస్-2021, 2022 బ్యాచ్‌లను ఉద్దేశించి గవర్నర్ శుక్రవారం ప్రసంగించారు. గిరిజన కమ్యూనిటీలకు సంబంధించిన ఆరోగ్యం, పౌష్టికాహారం, సామాజిక-ఆర్థిక స్థితి గురించి సమగ్ర డేటాబేస్‌ను ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ (ఐఎస్ఎస్) అధికారులు అభివృద్ధి చేయాలని కోరారు. తద్వారా గిరిజనుల పురోగతికి సమర్థవంతమైన ప్రణాళికలు, తగిన చర్యలకు అవకాశం ఉంటుందన్నారు.

111 జీవోపై టీపీసీసీ నిజనిర్ధారణ కమిటీ

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం రద్దు చేసిన 111 జీవోపై టీపీసీసీ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీకి చైర్మన్‌గా ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్‌చైర్మన్ ఎం.కోదండరెడ్డిని, సభ్యులుగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆర్థికవేత్త డాక్టర్ లుబ్నా సర్వాత్, సేవ్ అవర్ అర్బన్ లేక్స్ (సోల్) వ్యవస్థాపక కన్వీనర్ డాక్టర్ జస్వీన్ జైరథ్‌లను నియమించారు. ఈ మేరకు శుక్రవారం గాంధీ భవన్ వర్గాలు ఓ ప్రకటన విడుదల చేశాయి. అనంతరం కమిటీ గాంధీభవన్‌లో సమావేశమై 111 జీవో రద్దును తప్పుబట్టింది.

ఐఐటీహెచ్‌లో నేవీ ఇన్నోవేషన్ సెంటర్



ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఇండియన్ నేవీ వైస్ అడ్మిరల్ చీఫ్ ఆఫ్ మార్షల్ సందీప్ నైతానీ

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: భారతీయ నౌకాదళంతో ఐఐటీ (భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ) హైదరాబాద్ చేతులు కలిపింది. ఇండియన్ నేవీ వెపన్స్, ఎలక్ట్రానిక్స్ సంస్థ ఐఐటీహెచ్‌లో కో-డెవలప్‌మెంట్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ (సీటీఐసీ)ను ప్రారంభించింది. ఇండియన్ నేవీకి అవసరమయ్యే ఉత్పత్తుల అభివృద్ధి కోసం జరిగే పరిశోధనలో ఈ కేంద్రం భాగస్వామిగా ఉంటుందని ఐఐటీ వర్గాలు తెలిపాయి. ఈ సీటీఐసెంటర్‌ను నేవీ వైస్ అడ్మిరల్ చీఫ్ ఆఫ్ మార్షల్ సందీప్ నైతానీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ ఐఐటీహెచ్‌లో నేవీ అధికారులు పీజీ కోర్సులు చేస్తున్నారన్నారు. దేశాన్ని గ్లోబల్ లీడర్‌గా చేసే సమర్థవంతమైన మానవవనరులను ఐఐటీహెచ్ తయారు చేస్తుందని ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి తెలిపారు. గత ఐదేళ్లలో 125కు పైగా స్టార్టప్‌లు, వెయ్యికి పైగా ఉద్యోగాలను సృష్టించిందన్నారు. కార్యక్రమంలో ఐఐటీహెచ్ డీన్ ప్రొ ఫెసర్ చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి 'మహా'నేతలు

సాక్షి, హైదరాబాద్: మహారాష్ట్రలోని వివిధ పార్టీల నేతలు శుక్రవారం సీఎం కేసీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. సౌత్ వెస్ట్ నాగపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో శివసేన (షిండే వర్గం)కు చెందిన సీనియర్ నేత ప్రవీణ్ షిండేకు కేసీఆర్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ధవలయన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విక్రమ్ పిస్కేతో పాటు వివిధ సంఘాల నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, దండే విఠల్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పార్టీ సీనియర్ నేత శంకరన్న డోంగ్రే తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో మరొకరి అరెస్టు

సాక్షి, హైదరాబాద్:టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శుక్రవారం మరొకరిని అరెస్టు చేసింది. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 40కి చేరింది. లీకేజీ వ్యవహారంలో సూత్రధారులుగా ఉన్న కమిషన్ మాజీ ఉద్యోగులు ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి ద్వారా అనేక పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు ఒకప్పుడు కమిషన్‌లో పనిచేసిన వీరి స్నేహితుడు సురేష్‌కు చేరాయి. ఇతను వీటిలో ఏఈ, డీఏఈ పేపర్లను తన అపార్ట్‌మెంట్‌లో ఉండే వారికి మధ్యవర్తి పూల రవికిశోర్ ద్వారా విక్రయించాడు. ఈ క్రమంలో రవి నుంచి ఏఈ పశ్నపత్రాన్ని రూ.3లక్షలకు లోకిణి సతీష్ కొనుగోలు చేసినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. శుక్రవారం సతీష్‌ను అరెస్టు చేశారు.

బాసర నుంచి భద్రాచలానికి లాంచీ!

గోదావరి తీరం వెంబడి పర్యాటకం అభివృద్ధికి ప్రభుత్వం సన్నాహాలు

ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రాలు.. మరోవైపు అడవుల అందాలు

జలవనరుల సవ్వడుల మధ్య ఆహ్లాదకర ప్రయాణం

ప్రజాప్రతినిధుల నుంచీ ప్రభుత్వానికి వినతులు



మంథని వద్ద గోదావరి తీరం

మంథని: గోదావరి పరీవాహక తీర ప్రాంత కేంద్రాలను పర్యాటక క్షేత్రాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం (ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా)లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి నిత్యం నిండుకుండలా ఉంటోంది. అంతేకాకుండా తీరం వెంట పచ్చని అడవులు, ఆధ్యాత్మిక కేంద్రాలు కొలువై ఉన్నాయి. ఇవి యాత్రికులకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో నిర్మల్ జిల్లాలోని బాసర నుంచి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వరకు గోదావరి నదిపై పర్యాటకం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా లాంచీలు నడిపే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

బాసర నుంచి భద్రాచలం వరకు..

గోదావరి తీరం వెంట నిర్మల్ జిల్లా బాసరలో సరస్వతి అమ్మవారు, జగిత్యాల జిల్లాలో ధర్మపురి, పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్లలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలు, మంథని తీరంలో గౌతమేశ్వర, రామాలయం, మంచిర్యాల జిల్లాలో వేలాల మల్లన్న, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణకాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి, భద్రాద్రి రామాలయంతోపాటు అనేక శివాలయాలు, ఇతర దేవతల పుణ్యక్షేత్రాలు కొలువై ఉన్నాయి. జలమార్గంలో ప్రయాణిస్తూ వీటన్నిటినీ దర్శించుకోవడానికి పర్యాటకులు ఆసక్తి చూపిస్తారని అధికారులు అంటున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మేడిగడ్డ, అన్నారం, పెద్దపల్లి జిల్లాలో సుందిళ్ల బ్యారేజీలు చేపట్టారు. ఈ బ్యారేజీలు, పంపుహౌస్‌ల సందర్శనకు రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడి బ్యారేజీల వద్ద పర్యా

తీరం వెంట అడవి అందాలు..

టకం అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు కేటాయించింది. అలాగే గోదావరి తీరం వెంట ఉన్న అడవులు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఇవి యాత్రికులను ఆకట్టుకుంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రభుత్వానికి ఆదాయం

గోదావరి తీరం వెంట పర్యాటకం అభివృద్ధి చేయడం ద్వారా పుణ్యక్షేత్రాలకు భక్తుల సందర్శన పెరగనుంది. యాత్రికుల రాకవల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరే అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు. కాళేశ్వరం వద్ద ఉన్న అంతర్రాష్ట్ర వంతెనతోపాటు బ్యారేజీ, ఇతర వంతెనలు, కేంద్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా రాకపోకలు సైతం పెరిగి.. పర్యాటక ప్రాంతాలకు సందర్శకులు పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం గోదావరిలో స్టీమర్లు, లాంచీలు ఏర్పాటు చేయాలని, తద్వారా ఆదాయాన్ని కూడగట్టవచ్చని భావిస్తోంది.

గోదావరి తీర ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న మంథని వాసులు ఇక్కడికి వచ్చినప్పుడు వారికి ఆహ్లాదం పంచాలనే ఆలోచనతో పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట

ప్రజాప్రతినిధుల ప్రయత్నాలు

మధు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మంథని వద్ద గోదావరి తీర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఇటీవలే ఆయన ప్రకటన కూడా చేశారు. దీని కోసం ఆయన సీఎం కేసీఆర్‌తోపాటు కేంద్ర పర్యాటక అభివృద్ధి శాఖ మంత్రిని త్వరలో కలసి వినతిపత్రం సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు.

సీఎంను కలుస్తాం..

గోదావరి తీర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని త్వరలోనే సీఎం కేసీఆర్‌తోపాటు కేంద్ర పర్యాటక శాఖ మంత్రిని కలుస్తాం. యాత్రికుల సందర్శనతో ఈ ప్రాంతాలు కచ్చితంగా అభివృద్ధి చెందుతాయి. ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుంది.



కొండేల మారుతి
విద్యార్థి యువత వ్యవస్థాపకుడు, మంథని

ఆహ్లాదం పంచేలా ఏర్పాట్లు

గోదావరి నది తీరంలో పుణ్యస్నానాలకు వచ్చే భక్తులు, సందర్శనకు వచ్చే యాత్రికులకు ఆహ్లాదం పంచేలా ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇతర దేశాల్లో నివాసం ఉండే మంథని వాసులు ఇక్కడికి వస్తే.. సేదతీరేందుకోసం కోనసీమను తలపించేలా తీర ప్రాంతాన్ని తీర్చిదిద్దాలనే ఆలోచన ఉంది. చిన్న పిల్లల కోసం పార్కులు, ఇతర సదుపాయాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం.



పుట్ట మధు
పెద్దపల్లి జెడ్పీ చైర్మన్

దూస్తున్న విత్తు కత్తులు..

▶ మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే హెచ్‌టీ కాటన్ విత్తనాలు సరఫరా అయ్యాయి. గతేడాది నకిలీ విత్తనాలను పట్టుకునేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ ఆ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లోనే దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలు పెద్దమొత్తంలో పట్టుకుంది. అయినప్పటికీ గతేడాది ఏకంగా ఆరేడు లక్షల ఎకరాల్లో హెచ్‌టీ కాటన్ సాగైనట్లు సమాచారం.

బీజీ-3 అమ్మకాలతో లాభాలు..

సీజన్ ప్రారంభం కాగానే రైతులు చాలావరకు గ్రామంలోని షావుకార్ల వద్దనో, విత్తన వ్యాపారుల వద్దనో అప్పు కింద విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తారు. పంట వచ్చినప్పుడు అప్పు తీర్చేలా ఒప్పందం చేసుకుంటారు. ఎలాగూ అప్పు ఇస్తున్నారు కాబట్టి వ్యాపారి ఇచ్చిన విత్తనాలనే రైతులు తీసుకుంటారు. వీటికి ఎలాంటి రశీదులు ఉండవు. విత్తన డీలర్ నిబంధనల ప్రకారం ఒక పత్తివిత్తన ప్యాకెట్ (450 గ్రాములు) అమ్మితే రూ.25-30 లాభం వస్తుంది. కానీ అదే బీజీ-3 విత్తన ప్యాకెట్‌ను విక్రయిస్తే ఏకంగా రూ.500, అదే లూజ్‌గా విక్రయిస్తే కిలోకు రూ.1,000కి పైగా ఆదాయం వస్తుంది. ఈ కారణంగానే ఏజెంట్లు రైతులకు అక్రమ విత్తనాలు అంటగడుతున్నారు. గ్రామాల్లో ప్రతి 100 మంది రైతుల్లో సగం మంది మండల కేంద్రాల్లోని అధికారిక విత్తన దుకాణల నుంచి విత్తనాలు తీసుకుంటుండగా.. మరో సగం మంది షావుకార్లు, ఇతర విత్తన వ్యాపారుల వద్ద అప్పు కింద విత్తనాలు తీసుకుంటున్నారు. బ్యాంకులు అవసరమైన సమయంలో రుణాలు ఇవ్వకపోవటంతో రైతులు ఇలా వడ్డీ వ్యాపారులు, విత్తన వ్యాపారులను ఆశ్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

బీజీ-1, బీజీ-2లకు మాత్రమే అనుమతి

దేశంలో బీజీ-1, బీజీ-2 పత్తి విత్తనానికి మాత్రమే అనుమతి ఉంది. అయితే ప్రస్తుతం బీజీ-2 మాత్రమే ఎక్కువగా వినియోగంలో ఉంది. అయితే బీజీ-2 పత్తి విత్తనం వేస్తున్నా గులాబీ రంగు పురుగు ఆశిస్తుండటంతో బీజీ-3 రంగప్రవేశం చేసింది. అయితే ఇది అన్ని విధాలుగా హానికరం కావడంతో దేశంలో దీని వినియోగంపై నిషేధం ఉంది. అయితే బీజీ-2కు బీజీ-3 పత్తి విత్తనానికి మధ్య తేడా గుర్తించలేని పరిస్థితి ఉండటంతో దీన్నే అవకాశంగా తీసుకొని కంపెనీల నిర్వాహకులు, వ్యాపారులు లాభాల కోసం నిషేధిత బీజీ-3ని రైతులకు అంటగడుతున్నారు. దీంతో ఏటా బీజీ-3 సాగు చాపకింద నీరులా పెరుగుతోంది.

రీసైక్లింగ్‌తో దగా..

కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను అంటగట్టి వారిని నిలువునా మోసం చేస్తున్నాయి. గడువు తీరిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్తవని చెప్పి రైతులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాయి. ఆ విత్తనం... ఈ విత్తనం అనే తేడా లేకుండా దాదాపు అన్ని రకాల విత్తనాలనూ ఇలాగే విక్రయించి రైతన్నలను నష్టాల ఊబిలోకి నెట్టేస్తున్నాయి. ఒకసారి రూపొందించిన విత్తనాలనే మళ్లీ మళ్లీ రీసైక్లింగ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాయి. నాణ్యత లేని విత్తనాల వల్ల సరైన దిగుబడి రాకపోవడంతో రైతాంగం కుదేలవుతోంది. పత్తితో పాటు వరి, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, ఆవాలు, బఠానీ సహా దాదాపు 30 రకాల పంటల విత్తనాలను కూడా కంపెనీలు రీసైక్లింగ్ చేస్తూ రైతన్నలను దగా చేస్తున్నాయి. ఈ రీసైక్లింగ్ కుంభకోణంలో కొన్ని బహుళజాతి కంపెనీలు కూడా ఉండటం విస్మయం కలిగించే అంశం. కాగా రాష్ట్రం మొత్తానికి సరఫరా అయ్యే విత్తనాల్లో దాదాపు 15 నుంచి 20 శాతం వరకు రీసైక్లింగ్ విత్తనాలే ఉంటాయని అంచనా. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని విజిలెన్స్ దాడుల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. అయినా ఈసారి ముందస్తు చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఉన్నతస్థాయిలో అండదండలు ఉండటం వల్లే నకిలీ విత్తన దందా యథేచ్ఛగా సాగిపోతోందనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

లైసెన్స్ ఉన్న షాపుల్లోనే కొనాలి

రైతులు నకిలీ విత్తన ఉత్పత్తిదారుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తక్కువ ధరకు వస్తున్నాయని మార్కెట్‌లోకి వచ్చి విక్రయిస్తున్న వారి నుంచి కొనొద్దు. లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనుక్కోవాలి. కవర్‌పై ధర, ఎన్ని గ్రాములు ఉన్నాయి, గడువు తేదీ తదితర వివరాలు గమనించాలి. రశీదు తప్పకుండా తీసుకోవాలి. గ్రామాల్లోని రైతు వేదికల్లో నకిలీ విత్తనాలపై అవగాహన కల్పిస్తున్నాం. ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నాం. రైతులకు కావలసినన్ని విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ఎక్కడా కొరత లేదు. - రాష్ట్ర వ్యవసాయ శాఖ

ఏడుగురు నకిలీ విత్తన విక్రేతల అరెస్టు

2.65 టన్నుల పత్తి విత్తనాలు స్వాధీనం

హఫీజ్‌పేట్ (హైదరాబాద్): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న ఏడుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. సీపీ స్టీఫెన్ రవీంద్ర శుక్రవారం వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లా పుట్‌పక్ మండలానికి చెందిన సదాశివరెడ్డి గతంలో సీడ్ కంపెనీలో పని చేశాడు. అతను ప్రభుత్వం నిషేధించిన బీజీ-3/హెచ్‌టీ పత్తి విత్తనాలను కర్ణాటకు చెందిన కుమ్మరి తయ్యప్ప, బుడ్డనోడు రాంచందర్, మీర్‌పేట్‌కు చెందిన బొడుగు సురేష్‌తో కలిసి ఆకర్షణీయంగా ప్యాక్ చేసి రైతులకు విక్రయిస్తున్నాడు. గురువారం వీరు బాచుపల్లి, బాలానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో బొలేరో వాహనంలో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందడంతో బాలానగర్ ఎస్ఓటీ, వ్యవసాయ విభాగం అధికారులు కలిసి దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 1.40 టన్నుల నకిలీ పత్తి విత్తనాలు, 2200 నకిలీ బ్రాండెడ్ సీడ్ కవర్లు, బొలేరో వాహనం, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేశామని, మీర్‌పేట్‌కు చెందిన సురేష్‌పై ఇప్పటికే నకిలీ విత్తనాల అమ్మకాలకు సంబంధించి పలు కేసులు ఉన్నట్లు సీపీ తెలిపారు.

షాబాద్ పరిధిలో...: నారాయణపేట జిల్లా మాగనూర్‌కు చెందిన పి.రఘుపతి రెడ్డి, జలాల్‌పూర్ గ్రామానికి చెందిన కె.ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఏపీలోని కావలికి చెందిన వెంకటరమణ బొలేరోలో 1.25 టన్నుల నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

119 మార్కులకు టాప్ ర్యాంక్

- పాలిసెట్‌లో 82.17% ఉత్తీర్ణత నమోదు
- ఎంపీసీలో సురభి శరణ్య, ఎంబైపీసీలో చీర్ల ఆకాశ్‌కు మొదటి ర్యాంకు
- జూన్ 14 నుంచి తొలి విడత కౌన్సెలింగ్



మాట్లాడుతున్న నవీన్ మిత్తల్

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్, నాన్- ఇంజనీరింగ్, అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల్లో (పాలిటెక్నిక్) ప్రవేశానికి రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీఎస్ పాలిసెట్-2023)లో బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణుల య్యారు. బాలురు, బాలికలు కలిపి మొత్తం మీద 82.17 శాతం ఉత్తీర్ణత నమోదైంది. శుక్రవారం హైదరాబాద్‌లోని సాంకేతిక విద్యాభవన్ ఆడిటోరియంలో సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ ఫలితాలను విడుదల చేశారు. 86.63 శాతం ఉత్తీర్ణతతో బాలికలు సత్తా చాటారు. బాలురు 78.62 శాతం ఉత్తీర్ణత సాధించారు. అర్హులైన వారికి జూన్ 14 నుంచి తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని మిత్తల్ తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో మరో నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలు కొత్తగా వస్తున్నాయని చెప్పారు.

119తో టాప్ ర్యాంక్

ఈనెల 17న నిర్వహించిన పాలిసెట్‌కు 1,05,742 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 98,274 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో ఎంపీసీ విభాగంలో 80,358, ఎంబైపీసీ విభాగంలో 80,752 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. సూర్యాపేట జిల్లాకు చెందిన సురభి శరణ్య 120 మార్కులకు 119 మార్కు లు సాధించి ఎంపీసీ విభాగంలో స్టేట్ మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. అదే జిల్లాకు చెందిన షేక్ సిద్దిక్ సైతం 119 మార్కులు సాధించి రెండో ర్యాంక్‌ను కైవసం చేసుకోగా, మెదక్ జిల్లాకు చెందిన జి.ప్రియాంశ్‌కుమార్, హైదరాబాద్‌కు చెందిన పి.ప్రణీత్, సూర్యాపేటకు చెందిన కె.శశివర్ధన్‌లు 118 మార్కులతో మూడో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. ఎంబైపీసీ విభాగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన చీర్ల ఆకాశ్ 116 మార్కులు సాధించి మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకోగా, సూర్యాపేట జిల్లా విద్యార్థి మిర్యాల అక్షయతార 116 మార్కులతో రెండు, సూర్యాపేట జిల్లాకే చెందిన కె.శశివర్ధన్ 116 మార్కులతో మూడో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. శశివర్ధన్ ఎంపీసీ, ఎంబైపీసీ రెండింటిలోనూ రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్‌ను సొంతం చేసుకోవడం విశేషం. పాలిసెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కాలేజీలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వెటర్నరీ, హార్టికల్చర్ వర్సిటీల్లోని కాలేజీల్లో సీట్లను భర్తీ చేస్తారు.

తొలి విడత కౌన్సెలింగ్..

- ➤ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం, ఫీజు చెల్లించడం, స్లాట్ బుకింగ్: జూన్ 14 నుంచి 18 వరకు
- ➤ సర్టిఫికెట్ల వెరిఫికేషన్: జూన్ 16 నుంచి 19 వరకు
- ➤ వెబ్ ఆప్షన్లు: జూన్ 16 నుంచి 21 వరకు
- ➤ ఆప్షన్ల ఫ్రీజింగ్ జూన్ 21
- ➤ సీట్ల కేటాయింపు జూన్ 25
- ➤ ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 25 నుంచి 29 వరకు

తుది విడత కౌన్సెలింగ్..

- ➤ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం, ఫీజు చెల్లించడం స్లాట్‌బుకింగ్: జూలై 1
- ➤ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జూలై 2
- ➤ వెబ్ ఆప్షన్లు జూలై 1 నుంచి 3 వరకు
- ➤ ఆప్షన్ల ఫ్రీజింగ్ జూలై 3
- ➤ సీట్ల కేటాయింపు జూలై 7
- ➤ ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ జూలై 7 నుంచి 10 వరకు.

స్పాట్ అడ్మిషన్లు..

- ➤ స్పాట్ అడ్మిషన్ల ప్రకటన: జూలై 7
- ➤ ఫీజు చెల్లింపు జూలై 8, 9
- ➤ ర్యాంక్ జనరేషన్ జూలై 10
- ➤ వెబ్ ఆప్షన్లు జూలై 8 నుంచి 11 వరకు
- ➤ ఆప్షన్ల ఫ్రీజింగ్ జూలై 11
- ➤ సీట్ల కేటాయింపు జూలై 14
- ➤ ఫీజు చెల్లించడం, ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూలై 14 నుంచి 15 వరకు
- ➤ కాలేజీల్లో రిపోర్ట్ చేయడం జూలై 15, స్పాట్ అడ్మిషన్లు పూర్తి జూలై 17

ఫలితాల వివరాలు..

	బాలురు	బాలికలు	మొత్తం
ఎంపీసీ	43,001	37,357	80,358
ఎంబైపీసీ	43,006	37,746	80,752

రైతుబిడ్డ.. ఎంబైపీసీలో ఫస్ట్‌ర్యాంకర్



తల్లిదండ్రులతో ఆకాశ్

కాటారం: రైతుబిడ్డ పాలిసెట్‌లో మెరిశాడు. ఎంబైపీసీలో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గంగారానికి చెందిన చీర్ల ఆకాశ్ 120కి 116 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్‌ర్యాంక్ సాధించాడు. ఆకాశ్ తండ్రి చీర్ల రమేశ్ రైతు కాగా, తల్లి రజిత గృహిణి. ఆకాశ్ 4వ తరగతి వరకు కాటారంలోని ప్రైవేటు పాఠశాలలో చదివాడు. 10వ తరగతి వరకు హనుమకొండలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివి 10 జీపీఏ సాధించాడు. 'మా నాన్న కష్టం చూసేవాడిని. ప్రణాళికాబద్ధంగా చదివాను. అనుకున్న ర్యాంకు సాధించాను. ఏ కోర్సు తీసుకోవాలనేది ఇంకా నిర్ణయించుకోలేదు' అని ఆకాశ్ తెలిపాడు.

కలకోవ విద్యార్థినికి ఎంపీసీ స్ట్రీమ్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్



శరణ్యకు స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

మునగాల: సూర్యా పేట జిల్లా కలకోవ గ్రామానికి చెందిన విద్యార్థిని శరణ్య శుక్రవారం విడుదల చేసిన పాలిసెట్ ఫలితాల్లో 120 మార్కులకు 119 మార్కులు సాధించి ఎంపీసీ స్ట్రీమ్‌లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించింది. తండ్రి భిక్షమయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు. శరణ్య 10వ తరగతి వరకు సూర్యాపేటలో చదివింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఈ ర్యాంక్ సాధించినట్లు శరణ్య తెలిపింది. భవిష్యత్‌లో ఐఐటీ పూర్తి చేసి సివిల్స్ సాధించడమే లక్ష్యమని చెప్పింది. ఇంకా ఎంపీసీ స్ట్రీమ్‌లో ఇదే జిల్లాకు చెందిన ఎస్‌కె.సిద్ధిఖ్ 120 మార్కులకు 116 మార్కులు సాధించి స్టేట్ 2వ ర్యాంకు, కె.శశివదన్ స్టేట్ 3వ ర్యాంకు సాధించారు. ఎంబైపీసీ స్ట్రీమ్‌లో ఎం.అక్షయతార 120 మార్కులకు 116 మార్కులతో స్టేట్ 2వ ర్యాంకు, కె.ఉజ్వల్ 116 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంకులు సాధించారు.

అసెంబ్లీ ఎన్నికల కసరత్తు షురూ

మొదటిదశ ఈవీఎంల తనిఖీపై వర్క్‌షాప్ నిర్వహించిన ఈసీఐ

సాక్షి, హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) మొదటి దశ తనిఖీ ప్రక్రియపై రాష్ట్ర స్థాయిలో ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. శుక్రవారం డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌నకు రాష్ట్రంలోని 33 మంది జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు హాజరయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన అధికారులు ఈవీఎంల పనితీరు ప్రదర్శన, కొత్త గుర్తులను చేర్చడం, వీవీప్యాట్‌లు.. తదితర అంశాలపై జిల్లా అధికారులకు శిక్షణనిచ్చారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. జిల్లాల ఎన్నికల అధికారులు సమస్యాత్మక నియోజకవర్గాలు, ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. అలాగే అవసరమైన సిబ్బంది వివరాలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఆగస్టు నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాలు సిద్ధం చేసుకోవాలని, అక్టోబర్ నాలుగున తుదిజాబితాలు ప్రచురించాలని కోరారు. ఎన్నిల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఎన్ఐఏ చేతికి భోపాల్ ఉగ్ర కేసు

- అధికారికంగా దర్యాప్తు ప్రారంభించిన ఎన్ఐఏ
- విదేశీ లింకులు, ఆర్థిక మూలాలపై దృష్టి
- వారి ల్యాప్‌టాప్‌లు, ఫోన్లలో లాడెన్ వీడియోలు
- 2021లో హైదరాబాద్‌లో శిక్షణ శిబిరం.. అది ఎక్కడన్న దానిపై ఆరా



అనుమానిత ఉగ్రవాదులను తీసుకెళ్తున్న పోలీసులు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్-భోపాల్‌లలో మధ్యప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు అరెస్టు చేసిన ఉగ్రవాదులకు సంబంధించిన కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పరిధిలోకి వెళ్లింది. ఈ నెల 9న ఏకకాలంలో దాడులు చేసిన ఏటీఎస్ అధికారులు హైదరాబాద్‌లో ఐదుగురు, భోపాల్‌లో 11 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గురువారం భోపాల్‌లో ఏటీఎస్ అధికారులతో భేటీ అయిన ఎన్ఐఏ అధికారులు.. శుక్రవారం నుంచి అధికారికంగా దర్యాప్తు ప్రారంభించారు. దీనికోసం ప్రత్యేకంగా కేసు నమోదు చేశారు. ఈ ఉగ్రవాదులకు ఉన్న విదేశీ లింకులు, ఆర్థిక మూలాలపైనే తొలుత దృష్టి సారించారు. దీనితోపాటు వారికి అందిన శిక్షణ, ఎక్కడెక్కడ శిబిరాలు నిర్వహించారన్నది ఆరా తీస్తున్నారు.

హెచ్‌యూటీ పేరుతోనే కొనసాగింపు..

హైదరాబాద్, భోపాల్‌లలో అరెస్టైన ఉగ్రవాదులు తొలుత అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ హిజ్బ్ ఉత్ తెహ్రీర్ (హెచ్‌యూటీ)కి అనుబంధంగా పనిచేశారు. రాకెట్ చాట్, త్రీమా యాప్స్‌లో ఏర్పాటు చేసుకున్న గ్రూపుల్లో హెచ్‌యూటీకి చెందినవారు పంపిన వీడియోలు, ఆడియోలు, పత్రాలను చూసి ప్రేరణ పొందారు. కానీ ఎంతకాలం ఎదురుచూసినా హెచ్‌యూటీ నుంచి విధ్వంసాలకు సంబంధించిన ఆదేశాలు అందలేదు. దీంతో సొంతంగా సలీం, యాసిర్‌ల నేతృత్వంలో హైదరాబాద్, భోపాల్ మాడ్యుల్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నిషేధం నుంచి తప్పించుకోవడానికి ఈ మాడ్యూల్స్‌కు ఎలాంటి పేర్లూ పెట్టుకోలేదు. ప్రాథమిక ఆధారాలను బట్టి హెచ్‌యూటీ ఉగ్రవాదులుగానే పరిగణించాలని, ఆ సంస్థపై నిషేధం విధించాలని కేంద్ర హోంశాఖకు నివేదిక పంపేందుకు ఎన్ఐఏ సన్నాహాలు చేస్తోంది. కేసు దర్యాప్తు పూర్తిచేసి, అభియోగపత్రాలు దాఖలు చేశాక ఈ ప్రక్రియ చేపట్టనుంది.

ఫోన్లు, ల్యాప్‌టాప్‌లలో లాడెన్ వీడియోలు

ఏటీఎస్ అధికారులు ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను ఫోరెన్సిక్ ల్యాబ్‌లో విశ్లేషణ చేయించగా.. పలు కీలక అంశాలను గుర్తించారు. యువత ఉగ్రవాద బాటపట్టాలని రెచ్చగొట్టేలా ఒసామా బిన్‌లాడెన్ చేసిన ప్రసంగాల వీడియోలు, తఫ్సీర్-ఎ-జిహాద్ పేరిట రెచ్చగొట్టే వ్యాఖ్యల ఆడియోలు వాటిలో ఉన్నట్టు ఏటీఎస్ అధికారులు చెప్తున్నారు. ఈ ఉగ్రవాదుల్లో ఇంజనీరింగ్ చదివిన రిజ్వీ, డానిష్, కరీం, అబ్దుర్ రెహ్మాన్ (హైదరాబాద్‌లో అరెస్టయ్యాడు) ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించడంపై మిగతా వారికి శిక్షణ ఇచ్చారు. భోపాల్ మాడ్యుల్‌కు చెందిన వారు అక్కడి ఇంద్రపురిలో ఉన్న కమల పార్కులో వివిధ అంశాలపై శిక్షణ తీసుకున్నరని దర్యాప్తు అధికారులు గుర్తించారు. యాసిర్ వీరికి తన ఫిట్‌నెస్ సెంటర్‌లో బాక్సింగ్, కత్తిని ఉపయోగించడం వంటి వాటిలో చిట్కాలు నేర్పినట్టు తేల్చారు.

హైదరాబాద్‌లో శిబిరం ఎక్కడ?

ఉగ్రవాదులను విచారించిన సమయంలో.. హైదరాబాద్‌తోపాటు భోపాల్‌కు చెందిన ఉగ్రవాదులు 2021 జూలైలో ఇక్కడి గోల్కొండలోని మహ్మద్ సలీం ఇంట్లో సమావేశమయ్యారని ఏటీఎస్ గుర్తించింది. తర్వాత రెండు రోజుల పాటు పెద్ద శిక్షణ శిబిరం నిర్వహించారని.. ఎయిర్ గన్ కాల్చడం, బరువు తగ్గడంతోపాటు ఆత్మరక్షణ, పోలీసుల ఇంటరాగేషన్‌ను ఎదుర్కోవడం వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారని తేల్చింది. అయితే ఈ శిక్షణ శిబిరం ఎక్కడ నిర్వహించారనేది ఉగ్రవాదులు బయటపెట్టలేదని.. ఆ ప్రాంతాన్ని గుర్తించడానికి ఎన్ఐఏ అధికారులు సాంకేతికంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారని తెలిసింది. ఇక గత ఏడాది నవంబర్‌లో భోపాల్ సమీపంలో జరిగిన శిబిరంలో వీరంతా నాటు తుపాకీ కాల్చడం, చిన్న చిన్న బాంబులు తయారు చేయడాన్ని ప్రాక్టీస్ చేసినట్టు అధికారులు చెప్తున్నారు.

కామర్స్ పీహెచ్‌డీ సిలబస్‌లో మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో కామర్స్ పీహెచ్‌డీ పార్టు-1 (కోర్స్ వర్క్) సిలబస్‌ను మార్చినట్లు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొ.అప్పారావు తెలిపారు. పీహెచ్‌డీ పార్టు-1లో 100 మార్కులకు రీసెర్చ్ మెథడాలజీ అండ్ ఎథిక్స్, మరో 100 మార్కులకు ఫైనాన్స్, అకౌంటింగ్, బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, మేనేజ్‌మెంట్ సబ్జెక్టుల్లో ఏదో ఒకటి ఎంపిక చేసుకోవాలన్నారు.

29న ఓయూ పాలక మండలి సమావేశం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ఈ నెల 29న పాలక మండలి (ఈసీ) సమావేశం జరగనుంది. పలు అంశాలతో పాటు వివిధ అభివృద్ధి పనులపై చర్చ జరిగే అవకాశం ఉంది. రిటైర్డు అధ్యాపకులు ప్రొ.అన్సారీ అంశం ఈసారి ఈసీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఉష్ణోగ్రత

గరిష్టం	కనిష్టం
38.0°	27.9°

న్యూస్‌రీల్

పాలిసెట్‌లో మెరిసిన నగర విద్యార్థులు

సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన 'టీఎస్ పాలిసెట్-2023' ప్రవేశ పరీక్షలో గ్రేటర్ విద్యార్థులు సత్తా చాటారు. టాప్-15 ఎంపీసీ విభాగంలో మీర్‌పేట్‌కు చెందిన పి.ప్రణీత్ 118 మార్కులతో మూడవ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా మరో తొమ్మిది మంది విద్యార్థులకు100 లోపు ర్యాంకులు లభించాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో సీహెచ్ లక్ష్మి హరిణి 113.5తో 16 ర్యాంక్, మాధురి 111 మార్కులతో 33వ ర్యాంక్, రితిక్ 110.5 మార్కులతో 35వ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందిన సాయిరాధ లాస్య ప్రియ 112 మార్కులతో 25వ ర్యాంక్, పి.సంజన 110 మార్కులతో 42వ ర్యాంక్, చింతల రిత్విక్ 109.5 మార్కులతో 48వ ర్యాంక్ సాధించగా, రంగారెడ్డి జిల్లా పరిధిలో టి.ఆశిష్ 110 మార్కులతో 44వ ర్యాంక్, వరాల శ్రీనిధి 109 మార్కులతో 57వ ర్యాంక్, కందగట్ల మహిత 107.5 మార్కులతో 83వ ర్యాంక్ సాధించారు.

30 వరకు 'హాస్పిటల్ మేనేజ్‌మెంట్' దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఎండీహెచ్‌ఎం (మాస్టర్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్) కోర్సులో 2023 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువును రూ.500 అపరాధ రుసుముతో ఈ నెల 30 వరకు పొడిగించారు. ఓయూ పరిధిలోని అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మిస్ట్రేషన్, దక్కన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కొనసాగుతున్న ఈ కోర్సులో ప్రవేశానికి ఏదేనీ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని ఓయూ పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ.పాండురంగారెడ్డి తెలిపారు.

బీసీ కుల గణన చేపట్టాలి

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఆర్.కృష్ణయ్య వినతి



కాచిగూడ: బీసీ కులగణన చేపట్టాలని, దేశ జనాభాలో 75 కోట్ల మంది ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కృష్ణయ్య నేతృత్వంలోని బీసీ సంఘం నేతలు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా బీసీల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా దేశంలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన వాటా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. పులులు, జంతువులకు లెక్కలున్నాయని, కానీ బీసీలకు మాత్రం లెక్కలు లేవన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బీసీలకు అన్నీ రంగాలలో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని, బీసీ డిమాండ్లు న్యాయమైనవేనని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడానికి, బీసీల బడ్జెట్‌ను పెంచడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



సమావేశంలో పాల్గొన్న మంత్రులు తలసాని, ఇంద్రకరణ్‌రెడ్డి తదితరులు



దశదిశలా బోన వైభవం

బోనాలు అదిరేలా

- ఉత్సవ నిర్వహణకు రూ.15 కోట్లు
- అంబారీ ఊరేగింపునకు ఏనుగును సమకూర్చనున్న ప్రభుత్వం
- బోనాల ఏర్పాట్లపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమీక్ష
- హాజరైన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, మల్లారెడ్డి, సీఎస్, డీజీపీ



బోనాల తేదీలు ఇలా...
- జూన్ 22న గోల్కొండ జగదాంబికాకు తొలిబోనం
- జులై 9న సికింద్రాబాద్ మహంకాళి
- జూలై 16న ఓల్డ్ సిటీ బోనాలు..

26 దేవాలయాలకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు..

సనత్‌నగర్: తెలంగాణ సంస్కృతిని ప్రపంచం నలుదిశలా చాటిచెప్పేలా ఆషాఢ బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. జూన్ 22న ప్రారంభం కానున్న ఆషాఢ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం బేగంపేటలోని హరితాప్లాజాలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించారని, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

ఉత్సవాల నిర్వహణకు రూ.15 కోట్లు

- బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జూన్ 22న గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. జులై 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, 10న రంగం, 16న ఓల్డ్ సిటీ బోనాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అనేక ప్రైవేటు దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. బోనాల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వసతులు, ఏర్పాట్ల కోసం సుమారు రూ.200 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.
- ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.
- విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం జీహెచ్‌ఎంసీ అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తామన్నారు.
- ఊరేగింపు నిర్వహించే రహదారులు, ఆలయాలకు వెళ్ళే రహదారుల్లో అవసరమైన మరమ్మ తులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు అధికారులు చర్య లు తీసుకోవాలని ఆదేశించారు.
- శాంతిభద్రతల పర్యవేక్షణకు ఇతర జిల్లాల నుంచి అదనపు పోలీసు సిబ్బంది సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుందని, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేయనున్నట్లు వివరించారు. స్వచ్ఛందంగా సేవలు అందించే వాలంటీర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులను అందజేస్తామని తెలిపారు.

ఎస్టీపీలపై ఫోకస్

జంట జలాశయాల పరిరక్షణకు 22 ఎస్టీపీలు



ఉస్మాన్ సాగర్



హిమాయత్‌సాగర్

- ఇప్పటికే 4 ఎస్టీపీల నిర్మాణానికి రూ.82.23 కోట్లు
- జీఓ 111 రద్దుతో మిగతావాటికి కార్యాచరణ
- జలాశయాల్లోకి మురుగునీరు చేరకుండా చర్యలు

సాక్షి, సిటీబ్యూరో: జీఓ 111 ఎత్తివేత నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి కార్యాచరణను వేగవంతం చేసింది. జంట జలాశయాల పరిరక్షణపైన దృష్టి సారించింది. జీఓ ఎత్తివేత వల్ల జలాశయాలు దెబ్బతింటాయని ఆందోళనలు వ్యక్తమవుతున్న దృష్ట్యా మురుగుశుద్ధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. జీఓ ఎత్తివేతకు ముందే గత నెలలోనే జలాశయాల పరిరక్షణ కోసం 4 చోట్ల ఎస్టీపీల నిర్మాణానికి ప్రభుత్వం రూ.82.23 కోట్లు విడుదల చేసింది. మిగతా చోట్ల ఎస్టీపీల నిర్మాణంపైన అధికారులు తాజాగా దృష్టి సారించారు. హెచ్‌ఎండీఏ నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణ అనుమతులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. జీవో 111 పరిధిలోని 84 గ్రామాల కోసం ప్రత్యేకంగా మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించేందుకు ఇప్పట్లో అవకాశం లేకపోవడంతో ప్రస్తుతం హెచ్‌ఎండీఏ పరిధిలో వివిధ రకాల భవనాలు, పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలకు అనుమతులను ఇచ్చేందుకు అనుసరిస్తున్న ప్రమాణాలనే 111 జీఓ పరిధిలోనూ అమలు చేయనున్నారు. ఈ క్రమంలోనే జలాశయాల్లోకి మురుగునీరు, కలుషిత జలాలు వచ్చి చేరకుండా వాటికి ఎగువన 22 చోట్ల సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు.

పక్కాగా ప్రణాళికలు...

జీఓ ఎత్తివేత వల్ల ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలు మరో హుస్సేన్‌సాగర్‌లా మారుతాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ అస్తిత్వాలు దెబ్బతినకుండా, ఏమాత్రం మురుగునీరు చేరకుండా ఈ ఎస్టీపీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. జీఓ 111 పరిధిలో 1.32 లక్షల ఎకరాలు అందుబాటులో ఉంది. అందులో మాస్టర్ డ్రైనేజీ ప్లాన్, మాస్టర్ సీవరేజ్ ప్లాన్‌లు అమలు చేయనున్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో జలాశయాల ఎగువన 945.51 మిలియన్ గ్యాలన్ల సామర్థ్యంతో 358 ఎకరాల్లో 22 వరకు రానున్నాయి. అందులో ఉస్మాన్‌సాగర్ ఎగువన 337.73 మిలియన్ గ్యాలన్ల సామర్థ్యంతో 129 ఎకరాల్లో 9 ఎస్టీపీలను, హిమాయత్‌సాగర్ ఎగువన 607.78 మిలియన గ్యాలన్ల సామర్థ్యంతో 229 ఎకరాల్లో 13 ఎస్టీపీలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను రూపొందించారు. ఈ దిశగా జీఓ 111 ఏరియాలో 22 ఎస్టీపీల నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించి ఇవ్వాలని ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశాలిచ్చినట్లు తెలిసింది. భూసేకరణ పూర్తయితే జలమండలి ఎస్టీపీల నిర్మాణ పనులను చేపట్టనుంది. ఎస్టీపీలను ఎక్కడికక్కడ నిర్మించినా వాటిని ఒకదానికొకటి పూర్తిగా అనుసంధానం చేయనున్నారు. ఆయా ఎస్టీపీలలో శుద్ధి చేసిన నీటిని జంట జలాశయాల్లో చేరకుండా చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం జంట జలాయాలకు ఇరువైపులా ప్రత్యేకంగా వరదకాల్వలను నిర్మాణం చేయనున్నారు. ఎగువ ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరంతా వరద కాల్వలోకి చేరనుంది. వరద కాల్వల నుంచి శుద్ధి చేసిన నీరు నేరుగా మూసీనదిలో కలుపుతారు. ఎస్టీపీల నుంచి ఒక్క చుక్క మురుగునీరు బయటకు రాకుండా, జంట జలాశయాల్లోకి చేరకుండా చేస్తారు.

ఉస్మాన్‌సాగర్ ఎగువన ఎస్టీపీలు వచ్చే ప్రాంతాలు

ప్రాంతం	ఎస్టీపీ సామర్థ్యం (ఎంజీడీ)	భూమి ఎకరాల్లో
ఖానాపూర్	70.10	26
జన్వాడ-1	36.27	14
జన్వాడ-2	20.60	8
బుల్కాపూర్	6.74	3
టంగుటూరు	20.68	8
చిన్నమంగళారం	47.48	18
రెడ్డిపల్లి	54.56	21
చిలుకూరు	25.67	10
హిమాయత్‌సాగర్	55.52	21
మొత్తం	337.73	129

హిమాయత్‌సాగర్ ఎగువన ఎస్టీపీలు వచ్చే ప్రాంతాలు

ప్రాంతం	ఎస్టీపీ సామర్థ్యం (ఎంజీడీ)	భూమి ఎకరాల్లో
అజీజ్‌నగర్	12.28	5
బంగాలిగూడ	16.38	6
నాగిరెడ్డిగూడ	12.15	5
అమ్డాపూర్	78.06	29
శ్రీరాంనగర్	7.62	3
వెంకటపూర్	27.05	10
సోలిపేట్	2.69	1
రామానుజపూర్	9.59	4
మల్కారం	4.01	2
సుల్తాన్‌పల్లి	46.16	17
నర్కుడ	53.97	20
కవ్వగూడ	244.40	92
కొత్వాల్‌గూడ	93.43	35
మొత్తం	607.78	229

వీధి దీపాలు వెలగవాయె!

నగరంలో పలు కాలనీలు, బస్తీల్లో అంధకారం

- నిత్యం వెయ్యికి పైగా ఫిర్యాదులు
- పేరుగొప్ప ఈఈఎస్ఎల్.. పనితీరు అధ్వాన్నం

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో వీధిదీపాల నిర్వహణ దారుణంగా ఉంది. ఓవైపు పలు ప్రాంతాల్లోని దీపాలు వెలగక అంధకారంలో ఉండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో మిట్టమధ్యాహ్నం సైతం ఆరిపోకుండా వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్ ఖర్చు పెరుగుతోంది. గతంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలోనే వీధి దీపాల నిర్వహణ ఉండేది. దాదాపు ఐదేళ్లక్రితం వీధిదీపాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఈఈఎస్ఎల్(ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్)కు అప్పగించింది. కాంట్రాక్టు మేరకు నెలకు జీహెచ్‌ఎంసీ రూ.7 కోట్లు ఈఈఎస్ఎల్‌కు చెల్లిస్తున్నా ప్రజలకు మాత్రం చీకట్లే మిగులుతున్నాయి. మొత్తం వీధి దీపాల్లో 98 శాతానికి తగ్గకుండా వెలగాలని ఒప్పందంలో ఉన్నప్పటికీ, అది అమలు కావడం లేదు. నగరంలోని కొన్ని సర్కిళ్లలో 50 శాతం వీధిదీపాలు వెలగడం లేవు. కొన్ని ప్రాంతాల్లో ఇది ఇంకా ఎక్కువే ఉంది. జీహెచ్‌ఎంసీ కాల్‌సెంటర్‌తోపాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రతినిత్యం వేయికి పైగా ఫిర్యాదులందుతున్నాయి. అయినప్పటికీ, అటు ఈఈఎస్ఎల్‌కు కానీ, ఇటు జీహెచ్‌ఎంసీకి కానీ చీమకుట్టినట్లు కూడా లేదు.

చర్యల లేమి..

ఆటో టైమర్లతో చీకటిపడగానే ఆటోమేటిక్‌గా లైట్లు వెలుగుతాయని, తెల్లారగానే ఆరిపోతాయని పేర్కొన్నప్పటికీ, ఆటోమేటిక్ సిస్టం పనిచేయడం లేదు. చాలా ప్రాంతాల్లో మాన్యువల్‌గానే నిర్వహిస్తున్నారు. ఈఈఎస్ఎల్‌లో తగినంత మంది సిబ్బంది లేక అదీ సవ్యంగా జరగడం లేదని తెలుస్తోంది. ఈఈఎస్ఎల్‌కు నిర్వహణను అప్పగించడంతో జీహెచ్‌ఎంసీలోని విద్యుత్‌విభాగంలో పనిచేసే సిబ్బందిని ఇతర విభాగాలకు తరలించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసేవారు లేరు. పాడైన వైర్లు,బల్బులను సకాలంలో బాగు చేయడం లేదు.నగరంలో వీధిదీపాల పరిస్థితి మొత్తం అధ్వాన్నంగా మారినా,కాంట్రాక్టు ఒప్పందం మేరకు పనులు జరగకున్నా జీహెచ్‌ఎంసీ తగిన చర్యలు తీసుకోవడంలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి.



జీహెచ్‌ఎంసీ డ్యాష్‌బోర్డు మేరకు శుక్రవారం (26 మే) రాత్రి 7.30 గంటలకు.. వీధి దీపాలు వెలుగుతున్నాయిలా..

మొత్తం వీధి దీపాలు	5,10,413
కనెక్ట్ చేసినవి	4,62,688
వెలగనివి	2,13,482
వెలిగినవి	2,49,145
వెలుగుల శాతం	53.85

రాత్రిళ్లు భయం..భయం

- వీధి దీపాలు వెలగక రాత్రుళ్లలో పలు ప్రాంతాల్లో ప్రజలు కుక్కల బారిన పడుతున్నారు. చీకటిగా ఉండటంతో కొన్ని ప్రాంతాల్లో బహిరంగంగానే మద్యపానం చేస్తుండటంతో అటు వైపు వెళ్లాలంటే ప్రజలు , ముఖ్యంగా మహిళలు భయాందోళనలకు గురవుతున్నారని రక్షాపురం, తదితర ప్రాంతాల ప్రజలు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేశారు.
- బోరబండ, అల్లాపూర్ ప్రాంతాల్లో రోడ్ల పనుల కోసం తొలగించిన స్విచ్‌బోర్డులు తిరిగి అమర్చ లేదు.

ఫలితమివ్వని పెనాల్టీలు

వీధిదీపాలు సరిగ్గా వెలగకపోవడంతో జీహెచ్‌ఎంసీ ఇప్పటికే దాదాపు రూ. 5 కోట్ల వరకు ఈఈఎస్ఎల్‌కు పెనాల్టీ విధించినట్లు తెలిసింది. నెలకుదాదాపు రూ.7 కోట్లు జీహెచ్‌ఎంసీ ఈఈఎస్ఎల్‌కు చెల్లిస్తుండగా, అందులో నెలకు రూ.30 లక్షలో, రూ.50 లక్షలో పెనాల్టీ విధించినా ఈఈఎస్ఎల్‌కు వచ్చే నష్టమేమీ లేదని అంటున్నారు.

అనురాధ మృతదేహంపై 15 కత్తిపోట్లు

- దర్యాప్తు నిమిత్తం కేసు చైతన్యపురి ఠాణాకు బదిలీ





అనురాధ(ఫైల్), చంద్రమోహన్

సాక్షి, సిటీబ్యూరో: ఆర్థిక వివాదాల నేపథ్యంలో దారుణంగా హతమైన మాజీ హెడ్-నర్సు వై.అనురాధ మృతదేహంపై 15 కత్తిపోట్లు ఉన్నట్లు ఫోరెన్సిక్ వైద్యులు తేల్చారు. ఈమె తల, మొండెం, కాళ్లు, చేతులకు ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం పరీక్షలు చేయించారు. అనంతరం మృతదేహాన్ని గురువారమే కుటుంబీకులకు అప్పగించారు. అనురాధ తల హైదరాబాద్ కమిషనరేట్‌లో ఉన్న మలక్‌పేట పోలీసుస్టేషన్ పరిధిలోని అఫ్జల్‌నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో మూసీ ఒడ్డున లభించింది. అయితే ఈ కేసులో నిందితుడిగా ఉన్న బి.చంద్రమోహన్ విచారణలో ఈ హత్య చైతన్యపురి కాలనీలోని రోడ్ నెం.17-డీలో ఉన్న అతడి ఇంట్లోనే జరిగినట్లు తేలింది. ఈ నెల 12 మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ దారుణానికి ఒడిగట్టానని అతడు బయటపెట్టాడు. చంద్రమోహన్ అరెస్టుకు సంబంధించి పోలీసులు కోర్టులో సమర్పించిన రిమాండ్ రిపోర్ట్‌లో ఈ వివరాలతో పాటు అనేక కీలక అంశాలు చేర్చారు.

మరో పెళ్లికి సిద్ధమవడంతోనే...

ఈ ద్వయం దాదాపు 15 ఏళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. తన నుంచి తీసుకున్న 20 తులాల బంగారం, రూ.8 లక్షల నగదును తిరిగి ఇవ్వాలంటూ అనురాధ గతకొన్నాళ్లుగా చంద్రమోహన్‌పై ఒత్తిడి చేస్తోంది. దీని నేపథ్యంలోనే వీరి మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో అప్పటికే విడాకులు తీసుకున్న అనురాధ చంద్రమోహన్‌కు దూరంగా వెళ్లి మరో వివాహం చేసుకోవాలని భావించారు. దీనిపై ఓ మాట్రిమోనియల్ సైట్‌లో రిజిస్టర్ చేసుకున్న ఆమె ఈ విషయం చంద్రమోహన్‌కు చెప్పి డబ్బు, నగలు తిరిగివ్వాలని ఒత్తిడి పెంచారు. అప్పటికే నగదు, బంగారం అమ్మగా వచ్చిన సొమ్ము మొత్తం షేర్లలో పోగొట్టుకున్న చంద్రమోహన్...అనురాధను చంపేస్తే తిరిగి ఇవ్వాల్సిన అవసరముండదని భావించి పథకం వేశాడు. 12న హత్య చేసినా 13వ తేదీ వరకు మృతదేహాన్ని గదిలో బయటే ఉంచాడు. ఆ తర్వాతే కట్టర్ తెచ్చి ముక్కలు చేసి ఫ్రిజ్‌లో దాచాడు. తన కూతురితో పాటు బంధువులు ఎవరితోనూ అనురాధకు సరైన సంబంధాలు లేకపోవడం ఇతడికి కొంత వరకు కలిసి వచ్చింది. ఈ కారణంగానే అనురాధను చంపినా.. శవం కనిపించకుండా చేస్తే ఎవరూ ప్రశ్నించరని అతడు భావించాడు. అప్పటికే తలను పారేసిన అతడు కాళ్లు, చేతులతో మరో గార్బేజ్ కవర్ సిద్ధం చేసుకున్నాడు. అనురాధను చంపిన తర్వాత ఆమె ఫోన్ ద్వారానే ఆస్ట్రేలియాలో ఉన్న ఆమె కుమార్తెతో అనురాధ మాదిరిగా చాటింగ్ చేశాడు. ఆమె చార్‌ధామ్ యాత్రకు వెళ్తున్నట్లు అనేక రకాలుగా చాటింగ్ చేసి అనురాధే చేస్తున్నట్లు నమ్మించాడు. దీంతో ఆమెకు ఎలాంటి అనుమానం రాలేదు. నగరంలో మృతదేహం ముక్కలు పారేసిన తర్వాత అనురాధ సెల్‌ఫోను ఉత్తరాఖండ్ వరకు తీసుకువెళ్లి ధ్వంసం చేయాలని భావించాడు.

వార్డు వ్యవస్థలో జలమండలి సైతం..



వార్డు అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎండీ దానకిశోర్

- మెరుగైన సేవలందేలా కసరత్తు
- 50 వేల జనాభాకు ఒక వార్డు ఏర్పాటు
- ప్రతి వార్డులో జలమండలి అసిస్టెంట్
- ఇప్పటికే వార్డు అసిస్టెంట్ల ఎంపిక..శిక్షణ
- జలమండలి ఎండీ దాన కిశోర్ వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ మహానగరంలో తాగునీటి సరఫరాతో పాటు సీవరేజీ సమస్యలు సత్వరమే పరిష్కారం చేసే దిశగా జలమండలి మరిన్ని చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే నగర వాసుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం త్వరలో వార్డు వ్యవస్థను తీసుకొస్తున్న విషయం తెలిసిందే. ప్రతి 50 వేల మంది జనాభాకు ఒక వార్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించి అన్ని శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు ఒకే చోట ఇచ్చేందుకు రూపకల్పన చేస్తుండటంతో జలమండలి సైతం దృష్టి సారించింది. అందులో భాగంగా తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణకు సంబంధించి జలమండలి నుంచి ఒక వార్డు అసిస్టెంట్ ను నియమించనుంది. ప్రజల నుంచి సంబంధింత ఫిర్యాదులు స్వీకరించి వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తారు అంతేకాకుండా ఫిర్యాదులను ఎంసీసీలో నమోదు చేసి, ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు ఫిర్యాదుదారులకు సమాచారం అందించనున్నారు. వార్డు స్థాయిలో నమోదయ్యే తాగునీటి, సీవరేజీ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఇతర శాఖల సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తారు. ఇప్పటికే వార్డు అసిస్టెంట్లను ఎంపిక చేశారు.

వార్డు అసిస్టెంట్లకు శిక్షణ

మహానగర వ్యాప్తంగా ఎంపిక చేసిన వార్డు అసిస్టెంట్లకు ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎండీ దానకిశోర్ పాల్గొని ప్రసంగించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యంగా వార్డు అసిస్టెంట్లు పని చేయాలని సూచించారు. ఇప్పటికే కస్టమర్ కేర్ సెంటర్, ఆన్‌లైన్‌లో ట్విట్టర్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. వీటికి తోడు ప్రజలు ఇచ్చే పిటిషన్లను సంబంధిత సెక్షన్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా వార్డులో పాటించాల్సిన విధి విధానాలు, చేయాల్సిన పనులు తదితర అంశాల గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

ఆకాష్ బైజూస్ క్లాస్ రూం సెంటర్ ప్రారంభం

కుత్బుల్లాపూర్: ఆకాష్ బైజూస్ సంస్థ నూతన క్లాస్ రూమ్ సెంటర్‌ను శుక్రవారం సుచిత్ర సర్కిల్‌లో ఆ సంస్థ రీజనల్ డైరెక్టర్ ధీరజ్‌కుమార్ మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో 9వ క్లాస్‌రూమ్ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్లాస్‌రూమ్ కేంద్రంలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, మెంటర్ల ద్వారా నీట్, జేఈఈ, ఒలింపియాడ్స్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సహాయ పడే కోర్సులను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆకాష్ బైజూస్ సీఈవో అభిషేక్ మహేశ్వరి, సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఆకాష్ బైజూస్ క్లాస్‌రూమ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ మహేశ్వరి, రీజనల్ డైరెక్టర్ ధీరజ్‌కుమార్ మిశ్రా..

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రికవరి సెక్షన్, రీజనల్ ఆఫీస్-II, హైదరాబాద్. ఫోన్ 040-23438734
ఇమెయిల్ ఐడి: recrohyd@canarabank.com

ఇ-వేలం-అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) మరియు 6(2)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిర మరియు చరాస్తులు దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్ శాఖల అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనంలోకి తీసుకోబడినవని, అవి దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ ఆ విధంగానే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే ప్రాతిపదికన" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఇ-వేలం తేది మరియు సమయం: 30.06.2023 ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతీసారి 10 నిమిషాల కాల వ్యవధి గల అపరిమిత పొడిగింపుతో)
బయానా డిపాజిట్ చేయడానికి ఆఖరి తేది: 27.06.2023 సా. 5.00 గం.లు

క్ర.సం. 1) అహ్మద్‌నగర్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(ల) పేరు మరియు చిరునామా: శ్రీమతి రత్నం శ్రీదేవి భర్త రత్నం నరేంద్రబాబు, ఫ్లాట్ నం.60-63, ఫ్లాట్ నం.303, రోడ్ నం.2, సంయుక్త రెసిడెన్సీ, శ్రీనివాస కాలనీ, హయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 501505, సహ-రుణగ్రహీత: శ్రీ రత్నం నరేంద్రబాబు తండ్రి రత్నం లక్ష్మీనారాయణ, ప్లాట్ నం.60-63, ఫ్లాట్ నం.303, రోడ్ నం.2, సంయుక్త రెసిడెన్సీ, శ్రీనివాస కాలనీ, హయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 501505
13.05.2023 నాటికి మొత్తం బకాయిలు: రూ. 88,78,865.86 (ఎనభై ఎనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) ప్లస్ దానిపై 13.05.2023 నుండి వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. (అమ్మకం ప్రకటన తేది: 24.05.2023 ప్రకారం)

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్, బ్లాక్ నం.2, జిహెచ్‌ఎంసి వార్డ్ నం.5 పరిధిలోని సాహెబ్‌నగర్ కలాన్ రెవెన్యూ గ్రామం వద్ద గల సర్వే నం.144/ఎసి, 144/ఎడి, 144/ఎబి లోని 150 చ.గజాల విస్తీర్ణం గల ప్లాట్ నం.63లోని ప్రతిపాదిత ట్రిప్లెక్స్ ఇల్లు యావత్తు మరియు నివాస భవనం సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.62, దక్షిణం: ప్లాట్ నం.64, తూర్పు: రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.78

రిజర్వు ధర: రూ. 1,02,06,000/- బయానా (EMD): రూ. 10,02,600/-

క్ర.సం. 2) అహ్మద్‌నగర్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/గ్యారంటార్(ల) పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి లలిత ఉపాధ్యాయ్ భర్త జితేందర్ లాల్ ఉపాధ్యాయ్, ఇ.నం.4-5-200/1/ఎ, లాలా టెంపుల్, పాన్‌బజార్, సికింద్రాబాద్-500003 (రుణగ్రహీత), 2. కునాల్ ధోలాకియ తండ్రి అతుల్ ధోలాకియ, ఫ్లాట్ నం.301, సునైనా టవర్స్, బాపూజీనగర్, బోయిన్‌పల్లి, హైదరాబాద్ - 500011 (గ్యారంటార్)
25.05.2023 నాటికి మొత్తం బకాయిలు: రూ. 29,82,886.48 (ఇరవై తొమ్మిది లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ దానిపై 25.05.2023 నుండి వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. (అమ్మకం ప్రకటన తేది: 25.05.2023 ప్రకారం)

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

ఆంధ్రప్రదేశ్, గుంటూరు సిటీ, బ్రాడీపేట 2/12 లేన్, బ్లాక్ నం.7, పాత వార్డు నం.2, డోర్ నం.5-21-68/ఎ మరియు బి, అసెస్‌మెంట్ నం.22453, గిరిధర్ హోమ్స్, గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నం.2 కలిగిన స్థిర నివాస భవనం యావత్తు. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: డి.వసుదేవ రత్నం ఆస్తి (64.03 అ.), దక్షిణం: అపార్ట్‌మెంట్ ప్రహరి ఆస్తి (90అ.), తూర్పు: కె.కృష్ణవేణి ఆస్తి (122 అ.), పశ్చిమం: బ్రాడీపేట 12వ క్రాస్ రోడ్ (50 అ.), మళ్లీ ఉత్తరం: బ్రాడీపేట 2వ లేన్ (39.06 అ.), మళ్లీ పశ్చిమం: డి.వసుదేవ రత్నం ఆస్తి (63 అ.). ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ, దక్షిణం: ఖాళీ, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: కారిడార్.

రిజర్వు ధర: రూ. 36,00,000/- బయానా (EMD): రూ. 3,60,000/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని Authorised Officer, Canara Bank, Ahmednagar Branch, Hyderabad పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా Canara Bank, Ahmednagar Branch, Hyderabad A/c No.209272434, IFSC Code: CNRB0001622 ఖాతాలో జమకు RTGS/NEFT/Fund Transfer ద్వారా డిపాజిట్ చేయవలెను.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన 'E-Auction' లింక్‌ను రిఫర్ చేయండి లేదా చీఫ్ మేనేజర్ శ్రీ జిజి మహేశ్వర్ రెడ్డి, అహ్మద్‌నగర్, హైదరాబాద్ బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నం.040-23436933, మొబైల్ 7382932143 వారిని ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

ఇ-వేలం తేది మరియు సమయం: 12.06.2023 ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతీసారి 10 నిమిషాల కాల వ్యవధి గల అపరిమిత పొడిగింపుతో)
బయానా డిపాజిట్ చేయడానికి ఆఖరి తేది: 09.06.2023 సా. 5.00 గం.లు

క్ర.సం. 3) లాలాపేట్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/గ్యారంటార్(ల) పేరు మరియు చిరునామా: 1. శ్రీ నెమని రవికాంత్, ఫ్లాట్ నం.5, ప్లాట్ నం.113, బాలాజీ రత్నం అపార్ట్‌మెంట్స్, కళ్యాణ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500038, 2. విశ్వనాథ్ కాశీనాథుని (పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్) తండ్రి కెవిఎస్‌వి కుమార్, 11-10-21, ఎస్‌బిఐ కాలనీ, రోడ్ నం.2, సరూర్‌నగర్, కెవి రంగారెడ్డి, తెలంగాణ - 500035, 3. గ్యారంటార్: శ్రీ కొండపాతూరి శివరామ్ తండ్రి రంగసాయి, ఇ.నం.5-5-426, ఎంజే రోడ్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, నాంపల్లి, హైదరాబాద్ - 500001
20.08.2022 నాటికి మొత్తం బకాయిలు: రూ. 2,27,61,832.48 (రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ దానిపై 20.08.2022 నుండి వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. (అమ్మకం ప్రకటన తేది: 24.05.2023 ప్రకారం)

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, గండిపేట మండలం, బండ్లగూడ జాగీర్ గ్రామం వద్దగల లునెట్టా-2 ప్రాజెక్టులో సర్వే నం.10లోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన 3000 చ.అడుగుల నిర్మిత ఏరియాతో 311.00 చ.గజాలు లేదా 259.99 చ.మీటర్లకు సమానమైన విస్తీర్ణం గల ప్లాట్ నం.38 కలిగిన ప్లాట్‌లోని రెసిడెన్షియల్ విల్లా నం.38 యావత్తు. రెసిడెన్షియల్ బిల్డింగ్ సరిహద్దులు: ఉత్తరం: ప్రహరీ గోడ, దక్షిణం: ప్లాట్ నం.39, తూర్పు: ప్రహరీ గోడ, పశ్చిమం: 40 అ. వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 2,07,14,000/- బయానా (EMD): రూ. 20,71,400/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని Authorised Officer, Canara Bank, Lalapet Branch, Hyderabad పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా Canara Bank, Lalapet Branch, Hyderabad A/c No.209272434, IFSC Code: CNRB0001286 ఖాతాలో జమకు RTGS/NEFT/Fund Transfer ద్వారా డిపాజిట్ చేయవలెను.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన 'E-Auction' లింక్‌ను రిఫర్ చేయండి లేదా సీనియర్ మేనేజర్ శ్రీమతి పి.సాధన, కెనరా బ్యాంక్, లాలాపేట్ బ్రాంచ్, హైదరాబాద్, ఫోన్ నం.040-23438706, మొబైల్ 7382932205 వారిని ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

ప్రదేశం: హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ వాహనాలు 18




- మరో రెండు వాహనాలు ప్రారంభం
- బాలానగర్, జీడిమెట్ల జోన్లలో అందుబాటులోకి
- సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: వాహనాల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ కోసం రాష్ట్రంలోనే తొలిసారిగా సైబరాబాద్‌లో అందుబాటులోకి తీసుకొచ్చిన ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ వాహనాల సంఖ్య పెరిగింది. ఇప్పటివరకు సైబరాబాద్ పరిధిలో 16 ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ మోటారు వాహనాలు ఉండగా.. శుక్రవారం మరో రెండు వాహనాలను కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర జెండా ఊపి ప్రారంభించారు. దీంతో వీటి సంఖ్య 18కి చేరింది. తాజా వెహికిల్స్ బాలానగర్, జీడిమెట్ల జోన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు దోహదపడతాయని సీపీ తెలిపారు. పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఈ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు పెట్రోలింగ్ తిరుగుతుంటాయన్నారు. ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసుల సమన్వయంతో పని చేస్తారన్నారు. కార్యక్రమంలో అదనపు సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ ట్రాఫిక్ నారాయణ్ నాయక్, డీసీపీ అడ్మిన్ యోగేశ్ గౌతమ్, ఉమెన్ అండ్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ నితిక పంత్, అదనపు డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ రెడ్డి, బాలానగర్ ఏసీపీ ట్రాఫిక్ చంద్రశేఖర్, ఎస్సీఎస్సీ జనరల్ సెక్రెటరీ కృష్ణ యేదుల తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ టు డ్రగ్!

- సంపాదన కోసం దందా మార్చిన నైజీరియన్
- ముంబై వాసితో కలిసి వ్యవహారం
- కస్టమర్లను వెతుక్కుంటూ ఇద్దరూ నగరానికి
- నిందితుల అరెస్ట్



సాక్షి, సిటీబ్యూరో: నైజీరియాలో ఎంబీఏ పూర్తి చేసిన చకుమెకా బిజినెస్ వీసాపై ముంబై వచ్చాడు. తొలినాళ్లలో అక్కడి నైజీరియన్లకు ఆహారం సరఫరా చేసే దందా చేసిన అతను ఆపై డ్రగ్స్ విక్రయాలు మొదలెట్టాడు. తన సహచరుడైన ముంబై వాసి సోహైల్‌తో కలిసి సిటీలో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకునేందుకు వచ్చి మధ్య మండల టాస్క్‌ఫోర్స్‌కు చిక్కాడు. వీరి నుంచి రూ.5 లక్షల విలువైన 60 గ్రాముల మెఫిడ్రోన్ మాదకద్రవ్యం స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ అదనపు డీసీపీ రమణా రెడ్డి తెలిపారు. బషీర్‌బాగ్‌లోని ఓల్డ్ కమిషనరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నైజీరియాలోని ఒసన్ స్టేట్ పాలిటెక్నిక్ కాలేజీ నుంచి ఎంబీఏ పట్టా పొందిన చకుమెకా నవీ ముంబైలోని కార్‌ఘర్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో నివసించే నైజీరియన్లకు తమ పద్ధతుల్లో వండిన ఆహారం సరఫరా చేసే వ్యాపారం నిర్వహించేవారు. ఇందులో ఆశించిన లాభాలు రాకపోవడంతో అదే నైజీరియన్లకు ఫుడ్‌కు బదులు డ్రగ్స్ విక్రయించడం మొదలెట్టాడు. ముంబైలోని కార్‌ఘర్, వాసి, తలూజా ప్రాంతాల్లోని డీలర్ల నుంచి మెఫిడ్రోన్ డ్రగ్‌ను తక్కువ ధరకు ఖరీదు చేసి ఎక్కువ ధరకు విక్రయించే వాడు. ఈ వ్యవహారంలో ముంబైలోని ముంబ్రా ప్రాంతానికి చెందిన పాద రక్షల వ్యాపారి సోహైల్ అహ్మద్ మహ్మద్ హసన్ షేక్ ఇతడికి సహకరిస్తున్నాడు. ఇటీవలి కాలంలో వీరి దృష్టి హైదరాబాద్‌పై పడింది. ఇక్కడ డ్రగ్స్‌కు భారీ డిమాండ్ ఉందని గుర్తించిన వీరు 60 గ్రాముల మాల్ తీసుకుని కస్టమర్లను వెతుక్కుంటూ శుక్రవారం తెల్లవారుజామున రైలులో సిటీకి వచ్చారు. చకుమెకా లక్డీకాపూల్‌లో, సోహైల్ నాంపల్లిలో మకాం వేసి డ్రగ్స్ ఖరీదు చేసే వాళ్ల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. వీరి వ్యవహారాలపై మధ్య మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో ఇన్‌స్పెక్టర్ ఆర్.రఘునాథ్ నేతృత్వంలో ఎస్సై సీహెచ్ నవీన్‌కుమార్ తన బృందంతో వలపన్ని తొలుత సోహైల్‌ను పట్టుకుని అతడి నుంచి 20 గ్రాముల సరుకు స్వాధీనం చేసుకున్నారు. ఇతడు ఇచ్చిన సమాచారంతో చకుమెకాను అదుపులోకి తీసుకున్న అధికారులు మరో 40 గ్రాములు సీజ్ చేశారు. వీరు ఈ డ్రగ్‌ను సిటీలో గ్రాము రూ.8 వేల చొప్పున విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని పోలీసులు గుర్తించారు. వీరి నుంచి స్వాధీనం చేసుకున్న రెండు సెల్‌ఫోన్లలోని సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా ఈ ద్వయం నగరంలో ఎవరెవరితో సంబంధాలు కలిగి ఉంది? ఎవరికి డ్రగ్ విక్రయించడానికి వచ్చింది? తదితర అంశాలు గుర్తించాలని నిర్ణయించారు. ఆపై వారి పైనా చర్యలు తీసుకుంటామని, ఈ ఇద్దరు నిందితులను కోర్టు అనుమతితో పోలీసు కస్టడీలోకి తీసుకుని లోతుగా ప్రశ్నిస్తామని డీసీపీ తెలిపారు.

మోసపోయానంటూ మోసం చేశాడు!

- ప్రవాస భారతీయుడికి రూ.12 కోట్లు టోకరా
- ఆరుగురిపై కేసు నమోదు చేసిన సిటీ సీసీఎస్
- ఇంకా ఎవరి పాత్ర ఉందనే కోణంలో దర్యాప్తు

సాక్షి, సిటీబ్యూరో: స్నేహితుల ద్వారా పరిచయమైన ప్రవాస భారతీయుడిని మోసం చేసిన వ్యక్తితో పాటు అతడితో కలిసి కుట్ర పన్నిన వారిపై హైదరాబాద్ నగర నేర పరిశోధన విభాగంలో (సీసీఎస్) కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరి ప్రమేయం ఉందనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన ప్రవాస భారతీయుడు పి.హరీందర్ రెడ్డి 1998 ఏప్రిల్ నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2009లో స్నేహితుల ద్వారా అతడికి రామకృష్ణ రాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను బిల్డర్ అని, సినీ డిస్ట్రిబ్యూషన్ కూడా చేస్తానని, తనను అనేక మంది మోసం చేశారని చెప్పాడు. దీంతో రాజు తన దైనందిన కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అవసరమైన కార్యాలయం ఏర్పాటుకు హరీందర్ సహకరించాడు. ఏటా అమెరికా నుంచి వచ్చి వెళ్తున్న ఆయన ప్రతి సందర్భంలోనూ రాజుకు అన్ని రకాలుగా సహకరించడంతో పాటు ఆయనకు ఉన్న రూ.19 లక్షల అప్పులు కూడా తీర్చారు. తన వ్యాపారాభివృద్ధికి నిధులు సమకూర్చాల్సిందిగా హరీందర్‌ను రాజు పలుమార్లు కోరాడు. దీంతో తనకు వరంగల్‌లో రూ.12 కోట్ల విలువైన స్థలం ఉందని ఆయన చెప్పడంతో దానిపై రూ.కోటి రుణం తీసుకుంటానని, వాయిదాలు సైతం తానే చెల్లిస్తానని రాజు నమ్మబలికాడు. హరీందర్ భారత్‌కు వచ్చిన సందర్భంలో కొన్ని డాక్యుమెంట్లపై ఆయనతో సంతకాలు చేయించుకున్నాడు. అయితే రుణం తిరిగి చెల్లించడంలో విఫలమైన రాజును హరీందర్ ప్రశ్నించగా, తాను మరోసారి మోసపోయానని, ఈసారి సురేందర్ అనే వ్యక్తి మోసం చేసినట్లు చెప్పుకొచ్చాడు. దీంతో పాటు తనకు డి.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు అనే వ్యక్తులు కలిశారని, వారు నగదు ఏర్పాటు చేయడం ద్వారా బ్యాంకు రుణం తీరుస్తారని చెప్పాడు. ఆపై సదరు స్థలంపై వారితో ఉమ్మడి అగ్రిమెంట్ చేసుకోవాలని, దాని ఆధారంగా వాళ్లు తీసుకునే రుణాన్ని అందరం పంచుకుని, అదే వంతును తిరిగి చెల్లించాలని హరీందర్‌తో చెప్పాడు. అందుకు హరీందర్ అంగీకరించడంతో పాటు ఇతర ఫార్మాలిటీస్ పూర్తి చేయడంతో 2016 మార్చిలో భువనేశ్వర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.25 కోట్ల రుణం మంజూరైంది. ఇందులో రూ.6 కోట్లను మాత్రమే బ్యాంకు వివిధ దశల్లో విడుదల చేసి మిగిలిన మొత్తం ఆపేసింది. వీటిలో సగం మొత్తం వెంకటేశ్వరరావుకు చెందిన రెండు సంస్థల్లోకి చేరగా.. మిగిలింది మాత్రమే మిగిలిన వారికి వచ్చింది. ఇది జరిగిన ఏడు నెలల తర్వాత బ్యాంకు నుంచి హరీందర్‌కు నోటీసులు వచ్చాయి. ఆ రెండు సంస్థల్నీ నిరర్థక ఆస్తులుగా ప్రకటించిన బ్యాంక్ సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రక్రియ ప్రారంభించింది. దీనిపై హరీందర్ రాజును ప్రశ్నించగా ఆ నిధులను తన సొంత అవసరాలకు వాడుకున్నానని, మూడు నెలల సమయం ఇస్తే తిరిగి చెల్లిస్తానని చెప్పాడు. నిర్ణీత గడువు తర్వాత సంప్రదించినా రాజు నుంచి ఎలాంటి స్పందన లేదు. దీనిపై ఆరా తీసిన హరీందర్ రామకృష్ణరాజుతో పాటు ఆయన భార్య సంధ్య రాణి, కుమారుడు నరేంద్ర వర్మ, రాథోడ్ నర్సింహులు, బాలు నాయక్, పి.శారయ్య తదితరులు తనను మోసం చేశారని గుర్తించారు. వీరి వల్ల తనకు రూ.12 కోట్ల నష్టం వాటిల్లిందంటూ ఆయన ఇటీవల సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఏసీపీ కట్టంగూర్ శ్రీనివాస్‌రెడ్డి దర్యాప్తు ప్రారంభించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

EDUCATION
- ITI Admissions are open in Jaferia Technical Institute-Darulshifa, Hyd in the following trades: Draughtsman Civil, Fitter, Electrician, Refrigeration & Air-conditioning. Ph: 7901028502, 7675861472. [HA-10798]

Real Estate

FARM LAND
- 32 పండ్ల మొక్కలతో వాస్తుకు అనుగుణంగా, పక్కా రిజిస్ట్రేషన్‌తో 242 గ॥ ఫామ్‌ల్యాండ్ కేవలం 4 లక్షలకే కొనండి హీరో హోండా బైక్ ఉచితంగా పొందండి. ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. 9398309264. [WA-6973]

FLAT FOR SALE
- EAST HYDERABAD NEAR Infosys, Premium 3BHK Flats Gated Community Club House, Modern Amenities. Just Rs: 4699/- Per Sft Call: 9700554544. [H-780804]
- 1BHK Flat for Sale: 550sft. Rate 26 Lakhs, Opp. Sharadha Theatre, Saroor Nagar, Dilsukhnagar Contact: 9010158837. [HA-2797]
- 1719 SFT. 3 BHK FLATS, EAST Face Ready To Occupy Near Deer Park, Hayathnagar. Contact : 9348586855, 9441868788 [H-780902]
- Hubsiguda Street No-8, Hema Mansion 1240 SFT, North Face SBI Bank Building 2BHK Flat For Sale Call : 6300138100 [H-797484]
- East/West facing 2BHK Premium Flats (1110 sft) are for sale in Gajularamaram, KPHB. 56 LAKHS including amenities. No GST. OC RECEIVED ready to move in. 7569642628. [H-797537]
- Hayath Nagar, Near Podar International School, 2BHK (1065 Sft), 3BHK (1370 Sft) for Sale. Cont: 9728369369 [YA-8164]

GOWDONS FOR RENT
- New Godown for Rent Ready to Occupy, HMDA, 43000Sq.ft. 80Ft BT Road, Singannaguda, Baswapur Rd. 12Km from Medchal. Ph: 7396142345, 9849142345. [H-781627]

HOUSE FOR SALE
- Mallapur Annapurna Colony, 10 BHK, Triplex Villa, 250 Sq.Yds. S/F Fully Furnished 5KVA Solar Power, Lift Rent 1Lk. PM. Price 2.9Cr. Ph : 8639139473 [H-781320]
- New House for sale@dammaiguda Main Road, Dr. A.S.Rao Nagar, G+2, 127 sq yds, 2750 Sft, N/F, Price@1.20 Cr Negotiable. Ph: 9731119800 [H-781626]
- 2BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B.Bheem Reddy. Ph: 8885060741 /9700974808. [HA-10784]
- Kukatpally Near Traffic Police Station G+4 Building 130 Yards, Rental Coming 1 Lakh Per Month. Ph: 9052825333. [H-793697]

PLOT FOR SALE
- 2,50,000కే 121చ॥గ॥ ఫామ్ ప్లాటు ఆలేరు రైల్వే స్టేషన్‌కి 3కి.మీ. దూరంలో ప్లాటు బుకింగ్ పై 2గ్రా॥ గోల్డ్ Coin ఫ్రీ స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర: 9000008168. [H-781211]
- 3,02,500 రూ.కే॥ 121చ॥గ॥ ఫాం ల్యాండ్ మహాగని మొక్కలతో జగదేవ్‌పూర్ కి కేవలం 4 కి.మీ. దూరంలో. సంప్ర: 9704499045. [H-781212]
- ప్రతి ప్లాట్‌కి 5గ్రా॥ గోల్డ్ ఆఫర్ కొద్దిరోజులే, DTCP అప్రూవ్డ్ లేఅవుట్ గే॥క॥ సాగర్ హైవే, ఫార్మాసిటీ దగ్గర చ॥గ॥ 7999/- స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 7416428913. [HA-2796]
- 120 Sq.Yds ప్లాట్లలో 640 Sft తో 14 పండ్ల మొక్కలు కల్గిన ఫామ్ హౌజ్, ఫర్నీచర్ అమ్మబడును. బుక్ చేసుకున్నవారికి 1 Lakh worth గోల్డ్ ఫ్రీ. సెల్: 9390111828. [WA-6972]
- కేవలం గజం 7,500/- మాత్రమే బెంగళూర్ హైవే, షాద్‌నగర్, రాజాపూర్, *DTCP Layout, (*స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు) సంప్రదించండి : 9032922944 [H-797679]
- VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 99668 71039 [B-41]
- Prime Property Open Residential Plot East Facing measuring 495Sq.Yds in EC Nagar, Cherlapally, Ph: 8639547482 [HA-02010]
- HUDA Registered, 187 Sq. Yds. Open Plot For Sale. N/W Corner, 2 Sides Road @ Bolarum-Turkapally Road, Railway Employees Colony-Sec'bad. Ph:9346687627, 9059008666. [H-780855]
- Yamnampet, Ghatkesar, 420Sq. Yard Plot, behind Sreenidhi Institute of SCI & TEC. 19500 Sq. Yard. Negotiable. Contact: 9676928599, 9849100419 [HA-11204]
- Plot For Sale 180Sq.Yds. Plot @9,000/- Opp: J&J, P&G, Panjerla, Kothur. Negotiable Contact : Owner: 7075372766. [HA-11205]
- Manneguda-HMDA Villa Plots in Gated Community & insider ORR. Close to Software Hub Near B.N. Reddy Nagar, Bank Loans avbl. Ph : 8985555077 [H-6196]
- Villa Plots For Sale @ Bahadurguda Village, Near Pedda Golconda, Opp: Exit No15, Service Road. Ph : 8247789358/ 9705166447 [HA-3231]
- No Agent Sales, Buy DTCP Plots @ 3300/- Near Aleru, Yadagirigutta, Kolanupaka, Invest on open Plots and be Safe & Secure. Ph : 8712379382, 8106826332. [HA-10791]
- Mallapur Village Saroor Nagar (Mandal) Venkatapur Grampanchayat, Plot No-4, W/F, 33 Ft. Road, 286 Sq. yds RCI Road. Call : 6300138100. [H-797485]

LAND FOR SALE
- నార్కట్‌పల్లి వివేరా హోటల్ వెనుక, హైదరాబాద్-విజయవాడ హైవే 11 ఎకరాలు, ఎర్రటి భూమి, ఉదయ సముద్రం కాలువ ప్రక్కన. ఫోన్ : 9848022133, 9000606511 [HA-3233]

- Prime Property Industrial Land 1 acre North & South Facing Road, Built up area 25000Sq.Ft. at IDA Cherlapally Phase-2. Ph: 8639547482. [HA-02009]

PROPERTY FOR SALE
- అన్ని వసతులతో, అందుబాటు ధరలో వ్యవసాయ భూమి 60ఎ॥ Red Soil-Clear Title పూర్తి నీటి వసతి Road Face అన్ని రకాల తోటలకు అనువైన భూమి. ఫోన్ : 9494563339. [HA-8547]
- Commercial New G+4 Building for Sale at Kukatpally "Y" Junction 25,000 Sft. with MNC Tenent Contact: 7737729393. [H-797488]

RENT / LEASE
- కడ్తాల్ లోని హైదరాబాద్ హైవే మెయిన్ రోడ్‌కి గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ & 2వ అంతస్తుగల 4.500 Sft (G+2, 4.500 Sft) దుకాణములు అద్దెకు ఇవ్వబడును, సెల్ : 7013662389 (E&OE) [J-433]
- AMANGAL టౌన్ నందు అయ్యప్ప కొండ ఎదురుగా Hyd హైవే నందు 30x40 (1200 Sft) రెండు వైపులా హోర్డింగ్ అద్దెకు కలదు. సెల్: 7013662389 [J-434]
- Lease or Rent only for Banks or Super Markets G+2 Each Floor 1955 Sft Beside Triveni School,Hydershakote main Road. Ph: 9030444646, 9059143134 [H-797600]

Services
- రియల్ ఎస్టేట్ లో డిజిటల్ మార్కెటింగ్ తో లీడ్స్ తెప్పుకునే పద్ధతులను Digital BVR తో ప్రాక్టీస్ చేయండి. సులభమైన టెక్నిక్స్, నిపుణుల సపోర్ట్ అత్యుత్తమమైన డిజిటల్ మార్కెటింగ్ ప్రోగ్రాం ట్రైనింగ్ ఫోన్ : 9392479739 [H-797540]
- త్రినేత్ర గోల్డ్: మీ బంగారం బ్యాంకులో గాని ఏ సంస్థలో వున్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును.(స్పాట్‌క్యాష్) బంగారంపై అధికం లోన్ ఇవ్వబడును. ✆ 9389214214. [T-87]

ASTROLOGY
- గురు సమీర్జి వ్యాపార నష్టం, ఆర్థిక ఇబ్బందులు, సంతానం, విదేశీయానం, ప్రేమ వివాహం, విద్య, రాజకీయం, పెళ్ళి కాకపోవడం మొ॥ సమస్యలకై సంప్ర: 9849571233. [HA-2572]

BUSINESS SERVICE
- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797532]

BUSINESS OFFER
- స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11202]
- 200చ.గ. స్థలంలో నూతనంగా నిర్మించిన పెద్దమన్య ప్యాకింగ్ మిషనరీ, Raw మెటీరియల్స్ & ఫార్ములాతో రన్నింగ్ బిజినెస్ చేసుకొనుటకు 1కోటి 10లక్షలు అమ్మకమునకు కలదు. గండిమైసమ్మ, Hyd. ఫోన్ : 7396798623 [H-781376]

YUVATHA MELUKO
- గత 10 సంవత్సరాల నుండి మన బతుకులు నాశనం చేసిన వారిని ఓడిద్దాం. మహిళలకు 50% సీట్లు. మనం కలిస్తే తక్కువ డబ్బుతో రాజకీయం "మా తెలంగాణ పార్టీ" వివరిస్తుంది. సెల్ Whatsapp: 8790476388. [H-780801]

PERSONAL CARE

CHANGE OF NAME
- I, Shweta Shashikant Salvi, W/o. Snehal Khisty, R/o. 33-95/19 SV Colony, R.K Puram, Hyderabad-500056 have changed my name to Shweta Snehal Khisty. [UA-32302]
- I, Ulfath Begum W/o. Mohammed Ibrahim R/o. House No. 4-12-376/1, Gangaram, Vikarabad Mandal & District-501101 Changed My Name from Ulfath Begum to Asiya Begum. [HA-1016]

OLD AGE HOME
- మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-781623]

TOURS & TRAVELS
- మహాదేవ టూర్స్ : అమరనాథ్+వైష్ణోదేవి యాత్ర 2 జూలై నుండి 14రోజులు. రైలు, ACబస్సు, భోజనవసతులతో రూ. 27,500(10కి 11ఉచిత) కాశీయాత్ర 30సెప్టెంబర్ 9 రాత్రులు, రైలు, భోజన వసతులతో రూ.14,000/-@9908844377 [HA-10783]
- షిరిడీ, ఐదు జ్యోతిర్లింగాలు, కొల్హాపూర్+21 క్షేత్రముల మహారాష్ట్ర యాత్ర 8 రోజులు June 14న, రామేశ్వరం+30 క్షేత్రాలు 10 రోజులు June 22న, పూరి జగన్నాథ్ + 14 క్షేత్రాలు 5 రోజులు July 4న, గోవా+ కర్ణాటక 20 క్షేత్రాలు 10 రోజులు July 13న లక్ష్మీటూర్స్. ఫోన్ : 9866246466. [HA-11203]

Wanted
- చందానగర్, కొండాపూర్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, షేక్‌పేట్ బ్రాంచిలో అర్జెంటుగా కొరియర్ సంస్థ World First నందు పనిచేయుటకు పరిసరప్రాంతాల పికప్ & డెలివరీ బాయ్స్ కావలెను. ఫోన్ : 7799994504 / 05 / 02. [H-781323]
- రైటర్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కల్గిన డ్రైవర్లు కావలెను. Q: 8th క్లాస్ & Above సంప్ర: 7799999761, 8328211312 [H-793433]
- కూకట్‌పల్లి KPHB, ఎల్బీ నగర్ ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో Boschలో పనిచేయుటకు సిస్టం ఆపరేటర్, టెలీ-కాలర్స్ వెంటనే కావలెను. జీతం: 10K to 12K Ph: 7675875022 [H-781689]
- రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్లో ఉంటూ పనిచేయుటకు వాచ్‌మెన్ & పనివారు (ఫ్యామిలీ) యువతి, యువకులైన టీచర్స్ ట్యూటర్స్ కం వార్డెన్స్ కావలెను. హయత్‌నగర్. Ph: 8790998430 [H-797493]
- లిథియమ్ అర్బన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు సిటీలో 4 వీలర్ డ్రైవర్స్ కావలెను జీతం - నెలకు రూ.19000 నుండి రూ.22000 + ఆరోగ్య బీమా + పిల్లల విద్య ప్రయోజనం. వివరాలకు 040-49170007 నంబర్‌కు కాల్ చేయండి ఇంటర్వ్యూ: 31, జూబ్లీ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ 500081 [QA-1083]
- అమీర్‌పేట్ ప్రముఖ రియల్ ఎస్టేట్ కం.లో పనిచే॥ ఫార్మ్ ల్యాండ్ లో అనుభవం గల (M/F) మార్కెటింగ్ డే॥ & టెలి కాలర్స్ కా. మంచి జీతం+కమీషన్ VRS, LIC, Chits, Rtd. MLM వాళ్ళు వైప్స్. ఫోన్:7842161232 [H-780805]
- సికింద్రాబాద్ ఏరియాలో ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్ లో పనిచేయుటకు ఆయాలు & వార్డ్ బాయ్స్ కావలెను, 8గం. 12500, 12గం. 18500, 26రో॥ డ్యూటీ, ESI+PF సౌకర్యం కలదు. ఫోన్: 9177854586, 9000238575 [H-781374]
- అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ & అకౌంటెంట్, RTC కార్గో అటెండర్స్ కావలెను. సంప్రదించండి: 8392663777, 9030001313, 9246663777 [HA-1334]
- డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్: 9966310431. [H-781492]
- S.R.నగర్ లో ఇంట్లో పని చేయుటకు అనుభవం గల లేడీస్ కావలెను. యూసఫ్‌గూడ, ఫిలింనగర్, బోరబొండ దగ్గర్లో ఉన్న వారికి ప్రాధాన్యత కలదు. ఫోన్ : 9704675061, 9912354322. [HA-210]
- డైరెక్ట్ జాబ్: షాబాద్, షాద్‌నగర్, బూర్గుల, బాలానగర్, హబ్సిగూడలో సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, లేడీస్ & జెంట్స్ కా॥ రూం ఫ్రీ, జీ: 13K-18K. ఫోన్: 7207205071, 9030910090 [HA-10797]
- HYD లోని ఇంటర్‌నెట్ సంస్థలో Cable work చేయుటకు వర్కర్స్ కావలెను. జీ॥ 9000/-& ఫ్రీ భోజనం + ఉచిత వసతి సౌకర్యం. No Qualification సంప్ర॥ సెల్: 9030555366. [W-785568]
- సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అత్తాపూర్ పిల్లర్ నెం. 150 దగ్గర ప్రముఖ హాస్పిటల్ లో (M/F) 12 గం. డ్యూటీ కోసం గార్డ్స్ కావలెను, జీతం: 15-16వేలు & లక్డీకాపూల్‌లో హౌస్ కీపింగ్ కా॥ ఫోన్: 8978907070 [H-780803]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K-18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్:9640258899. [H-793430]
- 5సం.ల అనుభవం (60సం. లోపు వయస్సు) హెవీ లైసెన్సు డ్రైవర్లు, మెకానిక్‌లు స్కూల్ బస్ నడపటానికి కావలెను. ఇండస్ యూనివర్సల్ స్కూల్, యాప్రాల్. ఫోన్ : 9000551051. [HA-93433]
- ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F పార్ట్/ఫుల్ టైమ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (నెలకు 50వేలు ఆపైన సంపాదించుకోవచ్చు) సంప్ర: 9866845031. [H-797686]
- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786361]
- Well Experienced Cook & House Keeping (Age 30-35yrs) Female, without any Issue 24/7 At home @ Bangalore. Call: 9731274722. [H-797495]
- Wanted Venu Indor Sales Executive Managers, Coustomer Care Executive with/without Experience Part/Full Time. Sal: 12K to 20K. Ph : 9160567379, 7674080266. [H-781213]
- One of the Leading Multi Location C&F Agent requires Warehouse Supervisor at Autonagar, Hyderabad. Interested and Experienced candidates can mail their resume to hr.smslpl@gmail.com [WB-8633]
- M/s. VTL Global Supply Chain Solutions Private Limited. Required Customer Acquisition Executive for Hyd. Branch. Any Graduate with Excellent communication Skills with 1 or 2 years experience in Freight Forwarding, Custom Brokerage and Trucking. Interested Candidates may send their Resumes to hr@vtlpl.com with in 7 days. [H-797542]
- Wanted Urgent Required (M) For Dubai South Indian Tiffins Master (Chef) Contact: 8185924963, 9885000970. [HA-02001]
- Wanted Sales men / Sales Girls for Om Sai krishna pearls and Jewellers Showroom Chapel Road, LB Stadium, Beside Assembly Metro Station Road, Pillar No. 1247, Khan Lateef Khan Estate, Hyd. Contact: 9959963307. [HA-02000]
- Wanted Pharmacist For Patnaik Pharmacy at ESI X Roads, Hyd. Qualification B.Pharmacy. Contact:9441950598 [H-797471]
- Wanted Female Telecallers for Bank Purpose @ Panjagutta Q: Inter, Sal: 11k-15K + incentives. 9866197581. [H-797541]
- Urgently Required Tele Callers (Female) 5Nos & Office Eexecutive (Male) - 1Nos For insurence Firm Qual - Any Degree Location - A S Rao Nagar & Vanasthalipuram Mob: 9014678183 / 9398251723 [H-781428]
- Wanted Sales Managers For IT Company. Q: Degree / MBA. Exp: 1-3 Years in IT/ Computers/ Electronics Sales. Sal : 25K. PARK Systems – 9397848488 [HA-93482]
- For Our Expansion Program for the New Academic Year we are Looking for Senior and Junior Accountants with Accounting/ Audit knowledge. Also Looking for Teachers for all Subjects and Principals. Contact: 9100547885 [HA-10799]
- Wanted Male Campus principal, Male Academic Principal. Salary Upto: 35,000/-, Qualification: Degree, Age: 35 to 45Yrs. Experience: 3 to 5Yrs. Experience in Educational or Any other sector. Job Location: Dilsukhnagar, Hyd. Contact: 9100069434, 9248733346 [G-4275]
- Wanted Marketing incharges, Marketing Team Leaders, Class incharges, Admissions incharges, Female Hostel incharges. Salary : 10,000/- to 25,000/- Qualification: Any Degree, Age: 25 to 45Yrs. Job Location: Dilsukhnagar, Hyd. Contact: 8978180857, 9100069079 [G-4277]

FACULTY TEACHERS
- షాడో టీచర్: మియాపూర్‌లోని ఒక స్కూల్‌లో గ్రేడ్ 1 చదువుతున్న 5 ఏళ్ళ బాబు కి ఉ॥ 8గం. నుండి మ॥ 3గం. వరకు స్కూల్‌లో ఉండి చదివించేందుకు షాడో టీచర్ కావలెను. కనీసం గ్రాడ్యుయేట్ ఉండాలి. సంప్ర: 7989146358, 8317513092. [H-797494]
- Wanted Experienced Faculty to Handle 6th to 10th Mathematics, Biology and Physics Part-Time at Thurkayamjal. Ph: 8142339909. [HA-11206]
- Wanted All Subjects JEE/ NEET Faculty JL's & Warden for Krishnaveni Jr. College, BN Reddy Nagar, Ph: 8008556226 [H-780903]
- Wanted Incharge & Teachers For All Sub (EM) from Nur-10th. Salary 10k-20k on Exp / Fresher also. The Hyd School, P&T Colony, DilsukhNagar. 7013322850 [HA-10796]
- Incharge, Tel, Hindi, Eng., Maths, Bio/Phy Science & Social for 6th-10 & Tel, Eng., Maths & Science for U.K.G-5th. Nadergul, Kongara Kalan. Ph:8790190846, 9963635285. [HA-10794]
- Wanted Female Teachers With Good Communication Skills For Nursery To 2nd Class At Bachpan Moosapet Call : 7989400638 [H-797481]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా...

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

శ్రీనగర్‌కాలనీ: దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాల ఫలాలను తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందిస్తున్నారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద ఆయా పథకాల 32 మంది లబ్ధిదారులకు మంజూరైన నిధులకు సంబంధించిన చెక్కులను వారికి అందించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షాహీన్‌బేగం, మాజీ కార్పొరేటర్ షరీఫ్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ, షరీఫ్ ఖురేషి, రసూల్, శ్రీకాంత్, బాలకృష్ణ, తరుణ్, బాలు, కల్యాణి పాల్గొన్నారు.

జూన్ 2 నుంచి ఫిలింనగర్ పీఎస్‌లో సేవలు



పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

ఫిలింనగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్ 2) నుంచే ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో సేవలు ప్రారంభిస్తామని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ వెల్లడించారు. శుక్రవారం ఆయన ఫిలింనగర్‌లో జరుగుతున్న పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ గదితో పాటు ఎస్ఐ, క్రైం డిపార్ట్‌మెంట్ గదులు వేగంగా పూర్తవుతున్నాయని స్టేషన్ ఆవరణలో చక్కని ల్యాండ్ స్కేపింగ్‌తో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కొనసాగుతున్న 'జాగో జూబ్లీహిల్స్ పాదయాత్ర'



సమస్యలు తెలుసుకుంటున్న ఉపేందర్‌రెడ్డి

శ్రీనగర్‌కాలనీ: టీ హోప్ సంస్థ చైర్మన్ కె. ఉపేందర్‌రెడ్డి చేపట్టిన జాగో జూబ్లీహిల్స్ పాదయాత్ర కొనసాగుతోంది. అందులో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లోని సంజయ్‌నగర్, నటరాజ్ నగర్ కాలనీల్లో 17వ రోజు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. యువత చైతన్య వంతులైతేనే రాజకీయాల్లో మార్పు సాధ్యమని.. ఇందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నేతలు రాహుల్, చింటు, ఆకాష్, మోహన్, సంపత్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరా బంద్

సికింద్రాబాద్: ఆలుగడ్డబావి రైల్వే వంతెన వద్ద అత్యవసర పైప్‌లైన్ పనులు చేపడుతున్న కారణంగా ఈ నెల 27న సీతాఫల్‌మండీ, మెట్టుగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్టు జలమండలి డీజీఎం వై.కృష్ణ తెలిపారు. రోజంతా పనులు చేపడుతున్న కారణంగా రైల్‌కల్యాణ్, దాదర్‌కాంపౌండ్, ప్రగతి స్కూల్ లేన్, గణేశ్ టెంపుల్, దూద్‌బావి, సీతాఫల్‌మండీ రైల్వేస్టేషన్, బసవతారకనగర్, రామాలయం వీధి, మేడిబావి, టీఆర్‌టీ క్వార్టర్స్, నామాలగుండు పరిసర ప్రాంతాలకు తాగునీటి సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

ఘనంగా గోమాత పుట్టినరోజు వేడుకలు

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ ఈశ్వరయ్య నిలయంలో శుక్రవారం గోమాత పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వంశీకృష్ణ అనే యువకుడు తాను పెంచుకుంటున్న గోవు శ్రీగంగ మొదటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోపూజ మహోత్సవానికి తులసీ ఫౌండేషన్ అధ్యక్షుడు, గో సంరక్షణ సమితి నాయకుడు శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... గోవుల సంరక్షణ కోసం తులసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గో సంరక్షణ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. హిందువులంతా ఇంటింటికీ ఒక గోవును పెంచుకోవాలని సూచించారు. గో సంరక్షణ ద్వారా చేకూరే లాభాలను ఆయన వివరించారు. గోపూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.బీఆర్ఎస్ నాయకులు తీగుళ్ల కిరణ్‌కుమార్‌గౌడ్, గరికపోగుల చంద్రశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

ఓటు నమోదుకు మరో అవకాశం

- ఇంటింటి సర్వే ప్రారంభం
- మార్పులు, చేర్పులు, సవరణలకు అవకాశం
- అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా



సమావేశంలో పాల్గొన్న బీఎల్‌వోలు

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం కిందకు వచ్చే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్ నగర్ డివిజన్ల పరిధిలో 245 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 2,79,497 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,45,951 మంది, మహిళలు 1,33,523, ఇతర ఓటర్లు 23 మంది ఉన్నారు.

- జూన్ 24 నుంచి జూలై 24 వరకు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, వాటిలో సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించాల్సి ఉంటుంది.
- ఓటరు జాబితాలో మార్పులకు అనుగుణంగా ఒక పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లు ఉండేలా సరిచూసుకొని అవసరమైన కొత్త కేంద్రాన్ని ప్రతిపాదించాలి. పోలింగ్ కేంద్రాలను ఫొటోలు తీసి ఎన్నికల సంఘానికి పంపించాలి. ఇప్పటికే ఉన్న కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే కొత్త కేంద్రాలను గుర్తించాల్సి ఉంటుంది.

ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రకటించి నవంబర్‌లో ముసాయిదా జాబితా, జనవరి 5న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తుంది. ప్రస్తుతం ఎన్నికల సంవత్సరం నడుస్తుండటంతో రెండో ఓటరు జాబితా సవరణ–2023 పేరుతో మరో షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 25న ప్రారంభమైన నూతన షెడ్యూల్ ఆగస్టు 2న ముసాయిదా జాబితా, అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగియనుంది.

- ప్రస్తుతం బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేపట్టారు. వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను జూలై 25 నుంచి 31 వరకు పరిశీలించి అక్టోబర్ 1వ తారీఖు నాటికి అర్హులైన వారిని జాబితాలో చేర్చే విధంగా కంప్యూటర్‌లో అన్ని వివరాలు నమోదు చేస్తారు.
- వీటి ఆధారంగా ఆగస్టు 2న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. ముసాయిదా జాబితాపై ఆగస్టు 2 నుంచి 31వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు.
- ఈ మధ్యలో నూతన ఓటు నమోదు, తొలగింపులు, మార్పులపై రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక ఓటు శిబిరాలు నిర్వహిస్తారు.
- సెప్టెంబర్ 22న అభ్యంతరాలపై వివరణ ఇస్తారు. అక్టోబర్ 4న ఓటరు తుది జాబితాను విడుదల చేయనున్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే...

- ఖైరతాబాద్ నియోజకవర్గంలోని 245 పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలు ఈ నెల 25 నుంచి జూన్ 23 వరకు ఇంటింటి పరిశీలన చేస్తున్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా బీఎల్‌వోలు అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారిచేత ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కలిగిస్తారు.
- రెండు ఓట్లు కలిగిన వారిని గుర్తించడంతో పాటు చనిపోయి, ఆ ప్రాంతం నుంచి వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించడం కోసం దరఖాస్తులు స్వీకరిస్తారు.
- ఓటరు జాబితాలో సవరణలు ఉంటే సరిదిద్దుకోవాల్సిందిగా ఓటర్లకు అవగాహన కల్పిస్తారు.
- ఇప్పటికే ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల అధికారి బీఎల్‌వోలతో సమావేశమై ఇంటింటి సర్వేపై పూర్తి అవగాహన కల్పించారు.
- ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జాబితాలో సవరణలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని స్పష్టం చేస్తున్నారు.

ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, మెరుగుదలపై సదస్సు



సదస్సును ప్రారంభిస్తున్న ఎవర్‌కేర్ గ్రూప్ సీఈవో మాసిమిలియానో, డాక్టర్లు

వెంకటేశ్వరకాలనీ: ప్రముఖ వైద్య రంగ సంస్థ ఎవర్ కేర్ గ్రూప్ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, మెరుగుదల లక్ష్యంగా తొలి ఆరోగ్య సదస్సును గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు బంజారాహిల్స్‌లో విజయవంతంగా నిర్వహించింది. ఆరోగ్య సంరక్షణ అంశంలో అంతర్ దృక్కోణాన్ని ఆవిష్కరించడం, పరస్పర అభిప్రాయాలు పంచుకోవడం ద్వారా ఈ విభాగంలో అత్యుత్తమ ఫలితాలను సాధించే దిశలో ఈ సదస్సు కొనసాగింది. ఆరోగ్య విభాగంతో పాటు వివిధ రంగాల నుంచి దాదాపు 400 మంది సదస్సులో పాల్గొన్నారు. ఇందులో భాగంగా 50 అబ్‌స్ట్రాక్ట్ సమర్పణలు, 35 పోస్టర్లు, 20 నాణ్యత మెరుగుదల ప్రాజెక్టులను వైద్య, వైద్యేతర రంగాల వ్యక్తులు సమర్పించారు. సందేశాత్మక ఉపన్యాసాలు, ఆకర్షణీయమైన గోడ పత్రికల ఆవిష్కరణలతో శుక్రవారం సదస్సు ముగిసింది. ముగింపు కార్యక్రమలంలో ఎవర్ గ్రూప్ సంస్థ సీఈవో మాసిమిలియానో మాట్లాడుతూ రోగికి అవసరమైన సానుకూల ఫలితాలకు ప్రాధాన్యతనిచ్చే సమగ్ర విధానాన్ని తాము ఈ సదస్సు ద్వారా నిర్ధారించామన్నారు. సదస్సులో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, భారత్‌తో పాటు కెన్యా, నైజీరియా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి అమ్మవారికి కీర్తిరెడ్డి పూజలు



భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కీర్తిరెడ్డి

బంజారాహిల్స్: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవే మార్గంగా పేద ప్రజల కుటుంబాలకు అండగా నిలవడం కోసం ప్రారంభించిన తన ప్రజా జీవితంలో మరింత ముందుకు సాగాలని మరిన్ని గొప్ప కార్యాలు చేసేలా అమ్మవారి ఆశీస్సులు తీసుకునేందుకు చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నట్లు భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె భాగ్యలక్ష్మి అమ్మవారి హారతి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఎలాంటి సమస్యలు లేకుండా అమ్మవారు కరుణించాలని కోరుకున్నట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో నేతలు చంద్రశేఖర్, గణేష్‌గౌడ్, మధుసూదన్, పల్లం సంగీత, శ్రీశైలం, లింగాల రామకృష్ణ, మల్లిక్, సతీష్, అనూప్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడమే లక్ష్యం



రామ్ తవ్వ

బంజారాహిల్స్: ఎడ్‌టెక్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఎక్స్‌ఎల్‌ఆర్ విద్యారంగం, పరిశ్రమల మధ్య నైపుణ్య అంతరాన్ని పూరించడం ద్వారా దేశ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నది. విద్యార్థులను సరికొత్త సాంకేతికతతో సన్నద్ధం చేయాలనే సంకల్పంతో ఎక్స్‌ఎల్‌ఆర్ డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్, మిషన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక కోర్సులను ఇంజినీరింగ్ విద్యార్థుల పాఠ్యాంశంలో ప్రవేశపెట్టిందని సంస్థ వ్యవస్థాపకుడు రామ్ తవ్వా పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్‌తో కలిసి విద్యార్థులు, అధ్యాపకులకు తాము ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. అత్యాధునిక సాంకేతికతలను పాఠ్యాంశంలో చేర్చడం, ఉచిత శిక్షణ కార్యక్రమాలను అందించడం ద్వారా డిజిటల్ యుగంలో తదుపరి తరం నిపుణులు విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాన్ని అందిస్తున్నామని రామ్ స్పష్టం చేశారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు.

పార్లమెంటు నూతన భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి



మాట్లాడుతున్న గజ్జెల కాంతం

పంజగుట్ట: భారత పార్లమెంటు నూతన భవనానికి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరు పెట్టాలని, పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా నిర్వహించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సీఎం కేసీఆర్ 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, సెక్రటేరియట్‌కు అంబేడ్కర్ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అలాగే పార్లమెంటు భవనానికి కూడా అంబేడ్కర్ పేరు పెట్టాలని ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. అంబేడ్కర్ రాజ్యాంగం వల్లే తాను ప్రధాని అయ్యానంటూ మోదీ ప్రధాని అయ్యాక స్వయంగా చెప్పిన విషయాన్ని ఆయన ఉదహరించారు. గిరిజన బిడ్డతో పార్లమెంటు ప్రారంభించకపోతే అణగారిన వర్గాలను, రాజ్యాంగాన్ని అవమానించినట్లే అవుతుందన్నారు. తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు, నేతలు కోలా శ్రీనివాస్, సంజీవ్ నాయక్, గుంటి మంజుల, దండుగుల రామకృష్ణ, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

ది స్పైసీవెన్యూలో ఫుడ్‌ఫెస్టివల్



తాటి ముంజల కూర

బంజారాహిల్స్: నాటు కోడి పులుసుతో గారెలు, నేతి పులావ్‌తో మటన్ ఇగురు, కాల్చిన నాటుకోడి, గుండు జీడిపప్పు కూర, తాటిముంజల కూర తదితర రుచికరమైన వంటకాలతో ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్ రోడ్ నెం. 10లోని ది స్పైసీవెన్యూలో ఆహార ప్రియుల జిహ్వాచాపల్యాన్ని తీరుస్తున్న సరికొత్త రుచులు. హోటల్ ఎండీ సంపత్ తుమ్మల ఈ ప్రత్యేక వంటకాల మెనూను ఆహార ప్రియుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎన్టీ రామారావు ఎంతో ఇష్టంగా తినే ఆహార పదార్థాలను ఇక్కడ ఆహార ప్రియుల కోసం రుచికరంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆంధ్ర సంప్రదాయ వంటకాలను ఇందులో రుచి చూపిస్తున్నారు. శాకాహార, మాంసాహార వంటకాలు నోరూరిస్తున్నాయి. ఫిష్ ఫ్రై విత్ పప్పుచారు, గుమ్మడికాయ, ములగ కాయ అంటు ఇగురు, మిరపకాయ బజ్జీ, రైస్ విత్ మ్యాంగో మరో ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఎన్టీ రామారావు ఏమేమి తినేవారో వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకొని ఆ వంటకాలను ఇక్కడ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్ర స్పెషల్ తాటి ముంజల కూరను చాలా మంది ఇష్టపడుతున్నారని సంపత్ తెలిపారు. ఈ నెల 28 వరకు లంచ్ డిన్నర్‌లో ఈ ప్రత్యేక మెనూ అందుబాటులో ఉంటుందని ఫుడ్ లవర్స్‌కు ఇదొక మంచి అనుభవంగా నిలవబోతుందని ఆయన తెలిపారు.

మైనర్ డ్రైవర్లకు 'సేవ' శిక్ష

బంజారాహిల్స్: బంజారాహిల్స్ పరిధిలో డ్రైవింగ్ చేస్తూ చిక్కిన అయిదుగురు మైనర్లను జువైనల్ హోంలో సేవ చేయాలంటూ కోర్టు తీర్పునిచ్చింది. బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు కథనం ప్రకారం.. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసు రాణా పరిధిలో అయిదుగురు మైనర్లు పట్టుబడ్డారు. వారిని ఐదో ఎసీఎంఎం జువైనల్ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి సైదాబాద్ లోని జువైనల్ హోంలో సామాజిక సేవ చేయాలంటూ తీర్పునిచ్చారు. ఇందులో భాగంగా పట్టుబడిన వారిలో ఒక మైనరుకు ఏడు రోజులపాటు సామాజిక సేవ చేయాలని, మరో నలుగురు ఒక్క రోజుపాటు సామాజిక సేవ చేయాలని న్యాయమూర్తి తీర్పు నిచ్చినట్లు తెలిపారు.

తల్లిని కత్తితో బెదిరించారని ఫిర్యాదు

బంజారాహిల్స్: తన తల్లికి కత్తి చూపి బెదిరించారంటూ ఓ ఫ్యాషన్ మోడల్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లో నివసించే సోబన్ అహ్మద్ అనే ఫ్యాషన్ మోడల్ తన తల్లితో కలిసి నివసిస్తున్నారు. కాగా గురువారం సోబన్ ఇంట్లో లేని సమయంలో ఇద్దరు అగంతకులు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారు. ఇంట్లో ఉన్న వృద్ధురాలైన అతని తల్లిని కత్తి చూపి బెదిరించారు. మళ్లీ వచ్చి సోబన్ను కిడ్నాప్ చేస్తామంటూ వీడియో తీసి ఆయా వీడియోను షాహిద్ బేగ్ అనే వ్యక్తికి పంపారు. ఇంటికి వెళ్లిన సోబన్‌కు తల్లి విషయం తెలియజేయడంతో సోబన్ వచ్చిన ఆగంతకుల గురించి ఆరా తీయగా ఒమర్ అహ్మద్ మొహమ్మద్ జాకీర్‌గా గుర్తించారు. వ్యక్తిగత కారణాలతో తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వృద్ధురాలైన తన తల్లిపై బెదిరింపులకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని సోబన్ గురువారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు షాహిద్ బేగ్, ఒమర్ అహ్మద్, మహ్మద్ జకీర్‌పై కేసు నమోదు చేశారు.

జలసౌధ ఎదుట ఉన్న 'యూటర్న్' బంద్



ఎర్రమంజిల్ ప్రధాన రహదారిలో మూసివేసిన యూ టర్న్

బంజారాహిల్స్: పంజగుట్ట ప్రధాన రహదారిలోని ఎర్రమంజిల్ ప్రణవ బిల్డింగ్ ముందున్న 'యూటర్న్'ను తాత్కాలికంగా పంజగుట్ట ట్రాఫిక్ పోలీసులు మూసివేశారు. ఈ రోడ్డులో కొన్ని రోజులుగా విద్యుత్ శాఖ అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ కేబుల్‌నిర్మాణ పనులు ఈ 'యూటర్న్'కు దగ్గరగా జరుగుతున్నందున వాహనాలు మలుపు తిప్పే సమయంలో తీవ్ర ఆటంకాలు జరుగుతున్నాయి. దీంతో రెండు వైపులా పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో ట్రాఫిక్ పోలీసులు ఈ 'యూటర్న్'ను మూసివేశారు. ఇక్కడ అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే 'యూటర్న్'ను తెరుస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలి

లిబర్టీ: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు పాలకవర్గం లేనందున దళితులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఎవరికి వివరించాలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. శుక్రవారం మాల మహానాడు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు గతంలో నియమించిన కమిటీ కాలపరిమితి పూర్తయిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు, అణిచివేత చర్యలు, లైంగిక దాడులు, కుల వివక్ష, గ్రామాల నుంచి బహిష్కరణ వంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. దళితులు గిరిజనులు ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు సభ్యులకు విన్నవించాలనుకుంటున్న క్రమంలో కమిషన్‌కు పాలకమండలి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

టీజేఎస్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడిగా హన్మంతుగౌడ్



ఫిలింనగర్: తెలంగాణ జన సమితి పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఫిలింనగర్ మహాత్మాగాంధీనగర్ బస్తీకి చెందిన జి. హన్మంతుగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని శుక్రవారం తన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం ఆయనకు అందజేశారు. వరుసగా రెండోసారి తనపై నమ్మకం ఉంచి నియోజక వర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు సమర్థవంతమైన ప్రజాసేవలు అందిస్తానని ఈ సందర్భంగా హన్మంతుగౌడ్ తెలిపారు. త్వరలోనే డివిజన్ కమిటీని కూడా వేస్తామన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

బంజారాహిల్స్: మెట్ల మీది నుంచి జారిపడి చికిత్స పొందుతూ ఇద్దరు వేర్వేరు సంఘటనల్లో ప్రాణాలు విడిచిన సంఘటన బంజారాహిల్స్ పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం .. బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లోని ఇందిరానగర్ లో నివసించే గోగికార్ జగదీష్ (65) గత కొద్ది కాలంగా మద్యానికి అలవాటుపడ్డాడు. ఈ క్రమంలోనే తన రెండో కుమారుడైన మహేష్ నివాసంలో ఉంటున్న అతను ఈ నెల 23న రాత్రి 10.30 గంటల ప్రాంతంలో మద్యం మత్తులో మెట్ల మీది నుంచి జారిపడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణాలు విడిచాడు. తమ తండ్రి మృతిలో ఎలాంటి అనుమానం లేదని కుమారుడు వినోద్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు. చేశారు. ఈ మేరకు పోలీసులు ప్రాథమికంగా అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరో సంఘటనలో ఫిలింనగర్ లోని రౌండ్ టేబుల్ పాఠశాలలో మూసాపేట ప్రాంతానికి చెందిన దిల్లీరావు (40) ఈ నెల 25న వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. అదే సమయంలో ప్రమాదవశాత్తు మూడో అంతస్థు నుంచి అతను జారిపడ్డాడని తోటి కార్మికులు దిల్లీరావు, భార్య సుజాతకు ఫోన్‌లో తెలిపారు. బాధితుడిని వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న దిల్లీరావు పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతిచెందాడు. కాగా కాంట్రాక్టర్లయిన తిరుపతి, భుజంగరావు, శ్రీనివాసరావుల నిర్లక్ష్యం కారణంగానే తన భర్త మృతిచెందాడని సుజాత బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పార్కింగ్ విషయంలో వివాదం.. కేసు నమోదు

బంజారాహిల్స్: పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదంలో ఇరువర్గాలపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసులు కథనం ప్రకారం.. హకీంపేటకు చెందిన పండ్ల వ్యాపారి అబ్దుల్ వాజిద్ (18) ఆరు నెలలుగా పారామౌంట్ కాలనీలోని పాదబాటపై బండి పెట్టుకొని పండ్లు విక్రయిస్తుంటాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన సామాలియన్ దేశస్థులైన అబ్దుల్ రహమాన్, అలీలు తమ ద్విచక్రవాహనం పార్కింగ్ విషయంలో గొడవకు దిగారు. ఈ గొడవలో ఇరువర్గాలు దాడులకు పాల్పడ్డాయి. వాజిద్ స్థానికంగా ఉన్న తన స్నేహితులను పిలవడంతో సామాలియన్ దేశస్తులు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే వాజిద్ అతని స్నేహితులు వారి వెంట పడ్డారు. ఈ గొడవలో సామాలియన్ దేశస్థులకు చెందిన స్నేహితుడికి సంబంధించిన కారు సైతం ధ్వంసమైంది. ఈ వ్యవహారంలో అబ్దుల్ వాజిద్, సామాలియన్ దేశానికి చెందిన అబ్దుల్ రహమాన్లు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు షేక్ అబ్దుల్ వాజిద్ తోపాటు పది నుంచి 15 మంది స్నేహితులపై, అలాగే సామాలియా దేశానికి చెందిన అబ్దుల్ రహమాన్ తోపాటు, అలీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'నిషా'చరులకు జరిమానా

బంజారాహిల్స్: మోతాదుకు మించి మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 32 మంది వాహనదారులను బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం నాంపల్లిలోని ఆరవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచారు. ఒక్కొక్కరికి రూ. 2100 చొప్పున న్యాయమూర్తి జరిమానాలు విధించారు. జరిమానాల రూపంలో రూ. 67,200 వసూలైనట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అదృశ్యం



సందీప్‌రెడ్డి

బంజారాహిల్స్: అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అదృశ్యమైన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ నర్సింగ్‌రావు సమాచారం మేరకు... యూసుఫ్‌గూడ సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివసించే కె.సందీప్‌రెడ్డి(27) సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ పని చేస్తున్నారు. గత నెల 24వ తేదీన ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయి సాయంత్రం అయినా తిరిగి రాలేదు. రోజంతా కుటుంబ సభ్యులు బంధుమిత్రుల ఇళ్లల్లో గాలించారు. స్వగ్రామంలోనూ నగరంలోనూ వెతికినా ఫలితం లేకుండా పోయింది. ఆచూకి లభించకపోవడంతో తన కొడుకు కనిపించడం లేదంటూ తండ్రి భాస్కర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సుమారు నెల రోజులుగా తన కొడుకు ఆచూకీ లేకుండా పోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంత గాలించినా ఫలితం లేదని పేర్కొన్నారు. ఆచూకి తెలిసిన వారు ఫోన్: 87126 61096లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

క్లుప్తంగా...

తెయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కనకయ్య


ప్రొఫెసర్ కనకయ్య

తెయూ(డిచ్‌పల్లి): ఈసీ (పాలకమండలి) నిర్ణయాన్ని బేఖాతరు చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కనకయ్యను వీసీ ప్రొఫెసర్ డి.రవీందర్‌గుప్తా నియమించారు. ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే కనకయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ.. వీసీ రవీందర్‌గుప్తా, పాలక మండలి సభ్యులు, రెగ్యులర్ అధ్యాపకులు, కాంట్రాక్టు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సహకారంతో యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రొఫెసర్ యాదగిరి తర్వాత తానే సీనియర్‌నని చెప్పారు. బయట యూనివర్సిటీలకు చెందిన వారిని రిజిస్ట్రార్‌గా తెస్తే ఒప్పుకునేది లేదన్నారు. ఇదే విషయాన్ని తాను రెండు నెలలుగా ఈసీ మెంబర్లకు చెప్పడంతో పాటు వారిని వ్యక్తిగతంగా కలిసి విన్నవించానని, కొందరు ఈసీ మెంబర్లు సైతం తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారని వివరించారు. వచ్చే నెల 3న జరిగే ఈసీ సమావేశంలో తనను రిజిస్ట్రార్‌గా ఆమోదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన కనకయ్యను పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

ప్రతి నెలా పీఏసీ

- కాంగ్రెస్ ముఖ్య నేతల నిర్ణయం
- పీఏసీలో చర్చించిన తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలి
- 20 రోజుల పాటు 'దశాబ్ది దగా' పేరిట కార్యక్రమాలు
- బీసీ గర్జనకు సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లకు ఆహ్వానం


కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ముఖ్యనేతలు

సాక్షి, హైదరాబాద్: ఇక నుంచి ప్రతి నెలా మొదటి వారంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ ముఖ్య నేతలు నిర్ణయించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అంశాలు పీఏసీలో చర్చించాలని, ఆ తర్వాతే నిర్ణయాలు అమలు చేయాలని తీర్మానించారు. శుక్రవారం గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేతలు జానారెడ్డి, వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మధుయాష్కీ గౌడ్, శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు నదీమ్‌జావెద్, సంపత్‌కుమార్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీ ఉన్నట్టా లేనట్టా?

రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా మాణిక్‌రావ్ ఠాక్రే బాధ్యతలు చేపట్టిన తర్వాత పీఏసీ సమావేశాలు నిర్వహించకపోవడంపై చర్చ జరిగింది. తొలినాళ్లలో ఒకసారి మాత్రమే నిర్వహించారని, ఆ తర్వాత ఎలాంటి సమావేశం జరపకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని పలువురు వ్యాఖ్యానించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ప్రతి నెలా మొదటి వారంలో పీఏసీ సమావేశం నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా పార్టీ తరఫున నిర్వహించాల్సిన కార్యక్రమాలపై కూడా సమావేశంలో చర్చించారు. 'వచ్చే నెల రెండో తేదీన జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె చిత్రపటాలకు పాలాభిషేకం చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం రోజుకో కార్యక్రమం చొప్పున 20 రోజుల పాటు 'దశాబ్ది దగా' పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో చెప్పాలి..' అని నిర్ణయించారు. ఈ కార్యక్రమాలు జరుగుతున్నన్ని రోజులు పార్టీ శ్రేణులు తమ ఇళ్లపై కాంగ్రెస్ జెండాలు ఎగురవేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

ఇప్పుడు వారికే దోచిపెడుతున్నారు: మధుయాష్కీ

గతంలో ఆంధ్ర వాళ్లు దోచుకుంటున్నారని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు వారికే దోచిపెడుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. ముఖ్య నేతల భేటీ అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, వీహెచ్, సంపత్‌కుమార్, నదీమ్ జావెద్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలోనే పార్టీ ఆధ్వర్యంలో బీసీ గర్జన ఏర్పాటు చేస్తామని, ఈ సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లను ఆహ్వానిస్తామని చెప్పారు. పార్లమెంటు నూతన భవన నిర్మాణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలంతా బహిష్కరించనున్నట్టు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. హిమాచల్ సీఎం సుఖుపై బీఆర్ఎస్ నేతల విమర్శలను వారి విచక్షణకే వదిలివేస్తున్నామని శ్రీధర్‌బాబు అన్నారు.

త్వరలో సికింద్రాబాద్-నాగ్‌పూర్ మధ్య.. వందేభారత్

- ప్రస్తుతం ఇరు నగరాల మధ్య 11 గంటల ప్రయాణ సమయం
- వందేభారత్‌తో ఇక ఆరున్నర గంటలే
- మరింత పెరగనున్న వాణిజ్య సంబంధాలు



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌కు త్వరలో మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాబోతోంది. హైదరాబాద్-నాగ్‌పూర్ మధ్య ఈ రైలు ప్రారంభం కానుంది. ఈ సంవత్సరారంభంలో దక్షిణమధ్య రైల్వేకు మూడు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను రైల్వే బోర్డు మంజూరు చేసింది. అందులో తొలి రైలు సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య సంక్రాంతి రోజున ప్రారంభమవగా ఏప్రిల్‌లో సికింద్రాబాద్-తిరుపతి మధ్య రెండో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. మూడో వందేభారత్ రైలు హైదరాబాద్-పుణే మధ్య ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ ఇప్పుడు దానికంటే ముందు నాగ్‌పూర్‌తో అనుసంధానం తెరపైకి వచ్చింది. దీనికి రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కూడా సానుకూలత వ్యక్తం చేశారు. ఈ రెండు నగరాల మధ్య ఉన్న వాణిజ్య సంబంధాలను దృష్టిలో పెట్టుకొని వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది.

తగ్గనున్న ప్రయాణ సమయం..

నాగ్‌పూర్-హైదరాబాద్ మధ్య ఇప్పటివరకు శతాబ్ది, రాజధాని లాంటి ప్రీమియర్ కేటగిరీ రైళ్లు లేవు. సాధారణ రైళ్లు ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు సాగిస్తున్నా ఇరు నగరాల మధ్య 581 కి.మీ. దూరం ఉండటంతో ప్రయాణ సమయం 11 గంటలుగా ఉంటోంది. దీంతో ప్రయాణ సమయాన్ని తగ్గిస్తే వ్యాపార బంధం మరింత దృఢంగా మారుతుందన్న ఉద్దేశంతో మహారాష్ట్రలోని చంద్రాపూర్ ప్రాంతానికి చెందిన ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుదీర్ ముంగంటివార్ ఇటీవల రైల్వే మంత్రిని కలిసి వందేభారత్ రైలును కోరారు. విదర్భలోని వార్ధా ఎంపీ రామ్‌దాస్ కూడా ఈ మేరకు విన్నవించారు. వాటికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించడంతో అధికారులు ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

తాత్కాలిక టైంటేబుల్ ఇలా...

ప్రతిపాదిత వందేభారత్ ఎక్స్‌ప్రెస్ తాత్కాలిక టైంటేబుల్‌ను అధికారులు రూపొందించారు. దీని ప్రకారం రైలు నాగ్‌పూర్‌లో ఉదయం 6 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12:30కు సికింద్రాబాద్ చేరుకోనుంది. మళ్లీ మధ్యాహ్నం 1:30కు సికింద్రాబాద్‌లో బయలుదేరి రాత్రి 8 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటుంది. వారంలో ఆరు రోజులు ఈ రైలు తిరగనుంది. బల్లార్షా, సిర్పూర్, కాగజ్‌నగర్, రామగుండం, కాజీపేటల్లో ఈ రైలుకు తాత్కాలిక స్టాప్‌లను కేటాయించారు. ఎకానమీలో రూ.1,450- రూ.1,550, ఎగ్జిక్యూటివ్‌లో రూ.2,750-రూ.2,850 వరకు చార్జీలను ఖరారు చేసే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

అన్యమత ప్రచారం చేయొద్దు

గోపన్‌పల్లిలో బోర్డు ఏర్పాటు


అన్యమత ప్రచారం చేయొద్దంటూ గోపన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బోర్డు

బిచ్కుంద: తమ గ్రామంలో అన్యమత ప్రచారాన్ని నిషేధించినట్టు కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం గోపన్‌పల్లిలో బోర్డు ఏర్పాటు చేశారు. 'ప్రచారం చేయవద్దు.. దయచేసి సహకరించండి.. అతిక్రమించి గ్రామంలో మత ప్రచారం చేస్తే తన్ని పోలీసులకు అప్పగిస్తామని'.. బోర్డులో పేర్కొన్నారు. కాగా 20 రోజుల క్రితం పుల్కల్ గ్రామంలో అన్యమత ప్రచారం చేస్తున్నారని కొందరు యువకులు ఓ ఇంటిపైకి వెళ్లి దాడి చేశారు. దీంతో వారిపై అట్రాసిటీ కేసు నమోదైంది. పుల్కల్‌లో జరిగిన ఘటన పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో గోపన్‌పల్లిలో బోర్డు ఏర్పాటు చేసినట్టు గ్రామస్తులు కొందరు తెలిపారు.

వలసల జిల్లాగా మార్చిందే కాంగ్రెస్

- పాలమూరును అభివృద్ధి చేసి ఉంటే తెలంగాణ ఏర్పాటు అవసరమేలేదు
- కాంగ్రెస్ పార్టీపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధ్వజం



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): పాలమూరు జిల్లాను వలసలకు చిరునామాగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయేనని.. అప్పుడు పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసి ఉంటే తెలంగాణ రాష్ట్ర డిమాండ్ ఉండేదే కాదని అభిప్రాయపడ్డారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జడ్చర్ల కాంగ్రెస్ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. పాలమూరు జిల్లాలో 14 రోజులకోసారి మంచినీళ్లు వచ్చే పరిస్థితి కాంగ్రెస్ వల్లే దాపురించిందన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాకే పాలమూరులో నిత్యం తాగునీరు వస్తోందని, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలపాటు కరెంట్, రైతులకు పంట పెట్టుబడి అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు పథకం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో కేవలం రెండు టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌ను కూడా కాంగ్రెస్ పాలనలో పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. సాగు, తాగునీటిని అందించి వలసలు వాపస్ వచ్చేలా చేశామని, పెద్దఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు స్థానికంగా ఉపాధి అందిస్తున్నామని, అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.

పార్ట్-బీతో భూములు ఫట్

గ్రామకంఠం భూముల్లో బీఆర్ఎస్ కబ్జాలు: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



బిజినేపల్లి: దేశ విభజన సమయంలో హైదరాబాద్ నుంచి పాకిస్తాన్ వెళ్లిన వారి భూముల సమాచారం సమగ్ర భూ సర్వేతో సేకరించి వాటిని పార్ట్-బీలో చేర్చి విలువైన భూములను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం దోచుకుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. నిజాం పాలకులు సామాజిక అవసరాల కోసం ప్రతి గ్రామంలో కేటాయించిన 30% గ్రామకంఠం భూములను కూడా పార్ట్-బీలో చేర్చి గ్రామాల్లోని బీఆర్ఎస్ పెద్దలు తమకు కావాల్సిన వారి పేరిట ఎక్కించి అమ్ముకుంటున్నారన్నారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శుక్రవారం సాయంత్రం తిమ్మాజిపేట మండలంలోని మరికల్ గ్రామం వద్ద నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రవేశించింది. ఈ సందర్భంగా తిమ్మాజిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రాజధాని ప్రజల దాహార్తి కోసం తీసుకున్న కృష్ణా నీళ్లు ఈ ప్రాంతంలో ఉన్న బీడు భూములకు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఇంటింటికి శుద్ధజలం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ప్రాజెక్టును నిర్వీర్యం చేసి.. ప్రజలకు నీళ్లు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి బిడ్డలకు మంచినీళ్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఐటీడీఏ ప్రాజెక్టుల ద్వారా తవ్విన బావులే ఇప్పటికీ వారి దాహం తీరుస్తున్నాయని పేర్కొన్నారు. కొలువుల కోసం కొట్లాడితే కేసులు పెట్టి ఉద్యోగాలు రాకుండా చేస్తుందన్న భయంతో నిరుద్యోగులు తమ స్వేచ్ఛను కూడా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.


సీపీఎం నాయకుడు సైదులును ఈడ్చేస్తున్న ఎస్‌ఐ మహేష్

సీపీఎం నాయకుడిని ఈడ్చుకెళ్లిన ఎస్‌ఐ

- ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని సీపీఎం ఆందోళన
- ఆందోళనకారులను ఈడ్చిపడేసిన ఎస్‌ఐ

మోతె: సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని విభళాపురం గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం పలువురు లబ్ధిదారులతో పాటు సీపీఎం నాయకులు ఆందోళన చేశారు. డబుల్‌బెడ్రూం ఇళ్ల వద్ద దారికి అడ్డంగా ముళ్లకంచె వేసి ధర్నా చేశారు. అక్కడికి చేరుకున్న స్థానిక ఎస్‌ఐ మహేష్ ఆందోళనకారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న జిల్లా సీపీఎం నాయకుడు సైదులును ముళ్లకంచె మీదుగా ఈడ్చేశాడు. ఈ క్రమంలో లబ్ధిదారులు ఎస్‌ఐని అడ్డుకునే క్రమంలో వారితో కూడా దురుసుగా ప్రవర్తించారు. ఎస్‌ఐ తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులతో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు ఖండించారు.

నగర వార్తలు

బంజారా సేవా సంఘ్ రాష్ట్ర కార్యదర్శిగా విష్ణునాయక్


నియామక పత్రం అందుకుంటున్న విష్ణునాయక్

బంజారాహిల్స్: ఆలిండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జూబ్లీహిల్స్‌లోని దుర్గా భవానీ నగర్ బస్తీకి చెందిన రమావత్ విష్ణునాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సెక్రటేరియట్‌లో గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, అధ్యక్షుడు బి. రాంచందర్‌నాయక్, వాలియానాయక్, ఆలిండియా బంజారా అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌సింగ్, రూప్‌సింగ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

నవ భారత నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించాలి



మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

కవాడిగూడ: నవ భారత నిర్మాణంలో యువత ప్రధాన భూమిక పోషించాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. శుక్రవారం దోమలగూడ గగన్‌మహల్‌లోని ఏవీ కళాశాల 55వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తన భవిష్యత్ కోసం కాకుండా దేశ భవిష్యత్ కోసం ఆలోచించిన వారే మహనీయులవుతారని అన్నారు. కొండా కుటుంబం నిజాం కాలంలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఇప్పటికీ వాటిని కొనసాగించడం అభినందనీయమన్నారు. ఏవీ కళాశాల యాజమాన్యం స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. యోగా మతానికి సంబంధించినది కాదని సంపూర్ణ ఆరోగ్యానికి సంబంధించినదైనందునే ప్రపంచంలోని 172 దేశాలు గుర్తించాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలన్నారు. వంట మానేస్తే ఇంట్లో జంట విడిపోతుందనే విషయాన్ని గుర్తుపెట్టుకుంటే సంసారం బాగుంటుందన్నారు. చిరుధాన్యాలపై మక్కువ పెంచుకోవాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. శారీరక దారుఢ్యం కోసం క్రీడల్లో పాల్గొనాలని, వ్యాయామం చేయాలన్నారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.రాంచంద్రారెడ్డి, కార్యదర్శి బి.అచ్యుత ప్రసాద్‌రెడ్డి, కరస్పాండెంట్ కె.గౌతమి, కన్వీనర్ ఎ.మంజులాదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజలింగం, వైస్ ప్రిన్సిపాల్ పి.పద్మ పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలి

మంత్రి శ్రీనివాస్‌గౌడ్


సంఘీభావం తెలుపుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్

కవాడిగూడ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. అన్ని రాష్ట్రాలకు భిన్నంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. 70 ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీలు ఉచిత విద్యుత్ అందించడంలో విఫలమయ్యాయన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ కేశవులు ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకళాభరణం కృష్ణమోహన్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయన్నారు. సంచార జాతుల హక్కుల చట్టాన్ని కొందరు రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం వాడుకుంటున్నారన్నారు. బండా ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందన్నారు. వకళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని కొనియాడారు. డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. దీక్షలో ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎతిరాజులు, సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సన్నబోయిన ఉషారాణి, నగర జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో శివసేన బలోపేతానికి చర్యలు

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ

సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణలో శివసేన జెండా ఎగరాలనీ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసి ముందుకెళ్లాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆదేశాలు జారీ చేశారని శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి జిల్లాలో పర్యటించి కమిటీలు వేసి, కార్యకర్తల సంఖ్య పెంచాలని ఆదేశించారన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ముంబై వెళ్లిన శివాజీ పార్టీ జాతీయ కార్యదర్శులు అభిజిత్ అడ్సుల్, సుషాంత్‌షేలర్, ఎంపీ భావనగావ్లీ తదితరులతో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామన్నారు.

డీఎస్సీ 2008 మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలి


మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

కవాడిగూడ: డీఎస్సీ-2008 మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని సీఎం కేసీఆర్ వరంగల్ బహిరంగ సభ సాక్షిగా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన డీఎస్సీ 2008 అభ్యర్థులకు న్యాయం చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఆందోళన చేపట్టాలని అభ్యర్థులకు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో వరంగల్ సభలో డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ 2008 బీఈడీ మెరిట్ అభ్యర్థులు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగానికి సెలెక్ట్ అయినా ఉద్యోగం రాక బీఈడీ మెరిట్ అభ్యర్థులు నష్టపోయారని పాలకులకు తెలిసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ 2008 బీఈడీ మెరిట్ అభ్యర్థులకు అనుకూలంగా సుప్రీం కోర్టు, హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేసి వారికి న్యాయం చేయాలని సూచించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వర్‌రెడ్డి, సంగమేశ్వర్లు మాట్లాడుతూ, డీఎస్సీ 2008 బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి న్యాయం చేశారని, అదే తరహాలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం నేతలతో పాటు డీఎస్సీ 2008 బీఈడీ మెరిట్ అభ్యర్థులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో 'స్టీల్‌కేస్' సేవలు ప్రారంభం..



సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని జూబ్లీహిల్స్ వేదికగా ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీస్ ఫర్నిచర్ తయారీదారు 'స్టీల్‌కేస్' సంస్థ ఆధ్వర్యంలోని సీటింగ్ వరల్డ్ నూతన ఫ్లాగ్‌షిప్ డీలర్ షోరూమ్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో స్టీల్‌కేస్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఉలి గ్విన్నర్ మాట్లాడుతూ., టోక్యో, షాంఘై, బీజింగ్, హాంకాంగ్, సింగపూర్, సిడ్నీలలోని తమ వ్యాపారానికి ధీటుగా గ్లోబల్ మార్కెట్ అందించే స్థాయి హైదరాబాద్ నగరానికుందన్నారు. భారత్‌లో 'మేక్ ఇన్ ఇండియా' ప్రస్థానం ప్రారంభించిన తరువాత వ్యాపార రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయన్నారు. ప్రస్తుతం అన్ని వ్యాపార రంగాలు భారత్ వైపు మొగ్గుచూపుతున్నాయన్నారు. 'స్మార్ట్‌వర్కింగ్' సొల్యూషన్స్‌పై దృష్టి సారించే యూకే ఆధారిత డిజైనర్ ఆరెంజ్ బాక్స్‌తో కలిసి మేడ్ ఇన్ ఇండియా స్టీల్‌కేస్ ఫర్నిచర్ స్థానిక ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో నిబద్ధతను చాటుకుంటుందన్నారు. భారత్‌లో పూనే వేదికగా మ్యానుఫ్యాక్చర్ సేవలను అందిస్తున్నామని, భారత్‌తో పాటుగా శ్రీలంక, బంగ్లాదేశ్ ప్రాంతాల్లో 20 కేంద్రాలతో తమ సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. కరోనా సమయంలోనే 3.2 బిలియన్ డాలర్ల మార్కెట్‌ను సాధించిందని ఉలి గ్విన్నర్ పేర్కొన్నారు. గ్లోబల్ పవర్‌హౌస్‌తో భాగస్వామిగా అత్యున్నత సేవలను అందించడానికి సిద్ధంగా ఉందని సీటింగ్ వరల్డ్ వ్యవస్థాపకులు రాజేష్ మంఘ్నాని తెలిపారు.

బస్తీ బతుకుల్లో 'మార్పు'

- మెరుగైన జీవనానికి భరోసా
- స్వచ్ఛంద సంస్థలతో కలిసి రాచకొండ పోలీసుల నిర్వహణ
- జవహర్‌నగర్‌లో అవగాహన సదస్సు

సాక్షి, సిటీబ్యూరో: రాచకొండ పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 'మార్పు కోసం ముందడుగు' పేరుతో సత్ప్రవర్తన కలిగిన నేరస్తులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మురికివాడల్లోని ప్రజలకు మెరుగైన జీవితాన్ని అందించేందుకు 'బస్తీ బతుకుల్లో మార్పు' పేరుతో మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్ ల్యాండ్ స్వచ్ఛంద సంస్థలతో కలిసి రాచకొండ పోలీసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జవహర్‌నగర్‌లోని మురికివాడల్లో ప్రజల బాగోగులకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాచకొండ క్రైమ్స్ డీసీపీ పరవస్తు మధుకర్ స్వామి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఎంతోమంది బాలలకు చదువుకోవాలని ఆశ ఉన్నప్పటికీ పేదరికం కారణంగా పనుల్లో మగ్గిపోతున్నారన్నారు. తెలిసీ తెలియని వయస్సులోనే పెళ్లిళ్లు చేసుకుని అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు స్వచ్ఛంద సంస్థలతో కలిసి రాచకొండ పోలీసులు ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలలను బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలందరినీ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, బాలల సంరక్షణ కోసం తమ సంస్థలు ముందుంటాయని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్ ల్యాండ్ అధ్యక్షులు విద్యా భూషణ్, రఘునాథ్ రెడ్డి, రాచకొండ అడిషనల్ డీసీపీ లక్ష్మి, ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాచకొండ క్రైమ్స్ డీసీపీ పరవస్తు మధుకర్ స్వామి

యువత క్రీడల్లో రాణించాలి

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

బహదూర్‌పురా: యువత క్రీడల్లో ఎక్కువగా రాణించాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఖేలో భారత్... జీతో భారత్ క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు శుక్రవారం సాలార్‌జంగ్ మ్యూజియంలో బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ... యువత అన్ని రంగాలతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడాకారులు న్యూట్రీషన్, మిల్లెట్స్‌తో కూడిన ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత క్రీడలతో పాటు యోగా సాధన చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ఖేలో భారత్... జీతో భారత్‌ను దేశ వ్యాప్తంగా నిర్వహించారన్నారు. ఈ పోటీలకు హైదరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ వ్యవహరించారన్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ... యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో క్రీడాకారులకు పోటీలు నిర్వహించామన్నారు. క్రీడాకారిణి నైనా జైస్వాల్, బీజేపీ ఫ్లోర్ లీడర్, హైదరాబాద్ కన్వీనర్ శంకర్ యాదవ్, అర్జున అవార్డు గ్రహీత అరుణ్ కుమార్, కబడ్డీ కోచ్ జగదీష్ యాదవ్, షహజాదీ బేగం, పాండు యాదవ్, టి. ఉమామహేంద్ర, మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, సురేందర్ పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్

సాక్షి రియల్టీ
శనివారం
27-5-2023

చిన్న ప్రాజెక్ట్‌లు.. పెద్ద లాభాలు!



- విస్తీర్ణంలోనే చిన్నవి.. వసతుల్లో మాత్రం పెద్దవే
- ఏడాదిలో గృహ ప్రవేశం.. వసతులు, గ్రీనరీలకూ ప్రత్యేక ఏర్పాట్లు
- అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో చిన్న ప్రాజెక్ట్‌లే మేలు
- ప్రతికూల పరిస్థితుల్లో ఇవే మేలంటున్న నిపుణులు

సాక్షి, హైదరాబాద్: బడా ప్రాజెక్టులు నిర్మించాలంటే కోట్లలో పెట్టుబడి కావాలి. అమ్మకాలు బాగుంటే పర్వాలేదు.. కానీ, సీన్ రివర్స్ అయ్యిందో ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడం కష్టం. దీంతో అటు కొనుగోలుదారులకు, ఇటు నిర్మాణ సంస్థలకూ తలనొప్పే. ప్రతికూల పరిస్థితుల్లో గొప్పకు పోయి పెద్ద మొత్తంలో బ్యాంకు రుణాలు తెచ్చి ప్రాజెక్ట్‌లు ప్రారంభించి అమ్మకాల్లేక బోర్డు తిప్పేసిన సంస్థలనేకం. అందుకే ఎలాంటి పరిస్థితుల్లోనైనా హాట్‌కేకుల్లా ప్రాజెక్ట్ అమ్ముడుపోవాలంటే చిన్న ప్రాజెక్ట్‌లే మేలని సూచిస్తున్నారు నిపుణులు. చేతిలో ఉన్న కొద్దిపాటి పెట్టుబడితో ప్రాజెక్ట్‌ను ప్రారంభించి.. పునాదుల్లోనే సగానికి పైగా అమ్మకాలు చేసుకునే వీలుంటుంది కూడా.

ఏడాదిలో గృహప్రవేశం..

డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో కొద్దిపాటి స్థలంలోనే చిన్నపాటి నిర్మాణాలు చేపడుతున్నాయి నిర్మాణ సంస్థలు. అప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతం కావటం, ఆధునిక వసతులూ కల్పిస్తుండటంతో కొనుగోలుదారులూ వీటిల్లో ఫ్లాట్లు కొనేందుకు ముందుకొస్తున్నారు. చిన్న ప్రాజెక్ట్‌ల మార్కెట్‌లో లాభాలు తక్కువగానే ఉంటాయి. అయినా నిర్మాణం చేపట్టడానికి సిద్ధం. ఎందుకంటే ఈ నిర్మాణాలు ఏడాది లేక 15 నెలల్లో పూర్తవుతాయి. దీంతో త్వరగానే కొనుగోలుదారుల సొంతింటి కల నెరవేరడంతో పాటు మార్కెట్‌లో తమ కంపెనీ బ్రాండింగ్ పెరుగుతుందనేది నిర్మాణ సంస్థల వ్యూహం. అయితే చిన్న ప్రాజెక్ట్‌లు నిర్మించాలంటే స్థలం అంత సులువుగా దొరకదు. పోటీ ఎక్కువగా ఉంటుంది.

> ప్రతికూల పరిస్థితుల్లోనూ హాట్‌కేకుల్లా ఫ్లాట్లు అమ్ముడుపోవాలంటే..
>
> పునాదుల్లోనే సగానికిపైగా అమ్మకాలు జరగాలంటే..
>
> అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఏడాదిలో గృహ ప్రవేశం చేయాలంటే..
>
> వీటన్నింటికీ ఒకే సమాధానం చిన్న ప్రాజెక్ట్‌లు. నిజం చెప్పాలంటే చిన్న ప్రాజెక్ట్‌లు విస్తీర్ణంలోనే చిన్నవి.. వసతుల్లో మాత్రం పెద్ద ప్రాజెక్ట్‌లకు ఏమాత్రం తీసిపోవు. పైపెచ్చు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఉండటం చిన్న ప్రాజెక్ట్‌లకు మరింత కలిసొచ్చే అంశం.

వసతులకు కొదవేంలేదు..

గతంలో డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్ట్‌ల్లో వసతులు కల్పించకపోయినా గిరాకీకి ఢోకా ఉండేది కాదు. కానీ, ప్రస్తుతం కొనుగోలుదారుల అభిరుచిలో మార్పు వచ్చింది. ధర ఎక్కువైనా.. వసతుల విషయంలో రాజీపడటం లేదు. దీంతో చిన్న ప్రాజెక్ట్‌ల్లోనూ ఆరోగ్యం కోసం వాకింగ్, జాగింగ్ ట్రాక్స్, యోగా, జిమ్, మెడిటేషన్ హాల్, ఆహ్లాదకరమైన ల్యాండ్ స్కేపింగ్‌లతో పాటుగా స్విమ్మింగ్ పూల్, బేబీ, మదర్ కేర్ సెంటర్, లైబ్రరీ.. వంటి ఏర్పాట్లుంటున్నాయి. అంతేకాకుండా చిన్న ప్రాజెక్ట్‌లో కొన్ని ఫ్లాట్లే ఉంటాయి. ఫ్లాట్‌వాసులందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి ఉంటారు. దీంతో ఉమ్మడి కుటుంబాల లోటు తీరుతుందనేది కొనుగోలుదారుల అభిప్రాయం.



బాలానగర్‌లో అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ

సాక్షి, హైదరాబాద్: నిర్మాణ రంగంలో మూడున్నర దశాబ్దాల అనుభవం కలిగిన రఘురామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరో అద్భుతమైన ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే బాలానగర్‌లో ఏ2ఏ లైఫ్ స్పేసెస్ అపార్ట్‌మెంట్, సెంటర్ మాల్ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా పూర్తి చేసిన సంస్థ.. తాజాగా ఏ2ఏ హోమ్ ల్యాండ్ ప్రీమియం అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుంది. బాలానగర్‌లోనే అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ఇదేనని కంపెనీ తెలిపింది. రఘురామ్ ఇన్‌ఫ్రా ఇప్పటివరకు 40 లక్షలకు పైగా చ.అ.లలో 38 పైగా ప్రాజెక్ట్‌లను నిర్మించింది. సుమారు 4 వేలకు పైగా కస్టమర్లున్నారు.

- ఫేజ్–1లో 12 ఎకరాలలో నిర్మించనున్న ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం 7 బ్లాకులుంటాయి. మొత్తం 1,158 ఫ్లాట్లుంటాయి. అన్నీ త్రీ బీహెచ్‌కే ప్రీమియం ఫ్లాట్లే. 1,700 చ.అ. నుంచి 2,260 చ.అ. మధ్య ఫ్లాట్ల విస్తీర్ణాలుంటాయి.
- ఈ ప్రాజెక్ట్‌లో 93 వేల చ.అ. విస్తీర్ణంలో రెండు క్లబ్‌హౌస్‌లతో పాటు క్రచ్, ఇండోర్ గేమ్స్, లెర్నింగ్ సెంటర్, బిజినెస్ లాంజ్, గెస్ట్ రూమ్స్, మల్టీపర్పస్ హాల్, స్విమ్మింగ్ పూల్, కిడ్స్ ప్లే ఏరియా, లైబ్రరీ, జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, యోగా సెంటర్ వంటి అన్ని రకాల ఆధునిక వసతులుంటాయి.
- బాలానగర్ మెట్రో జంక్షన్, కూకట్‌పల్లి వై జంక్షన్‌లకు కూతవేటు దూరంలో ఈ ప్రాజెక్ట్ ఉంటుంది. ప్రధాన నగరంలో ఉండటంతో ఇంటర్నేషనల్ స్కూళ్లు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్ వంటి వాటికి కొదవే లేదు.

పెట్టుబడులకు హెచ్‌ఎన్‌ఐలు ఆసక్తి

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ రియల్టీ రంగంలో హైనెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (హెచ్‌ఎన్‌ఐ)లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. వీరు ప్రధానంగా వాణిజ్య సముదాయాలలో ఇన్వెస్ట్‌మెంట్లకు మొగ్గు చూపుతున్నారని నోబ్రోకర్.కామ్ సీఈఓ అమిత్ అగర్వాల్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కమర్షియల్ ప్రాపర్టీలలో హెచ్‌ఎన్‌ఐ ఇన్వెస్ట్‌మెంట్లు 80 శాతం మేర వృద్ధి చెందాయని పేర్కొన్నారు. హెచ్‌ఎన్‌ఐలు ప్రధానంగా చిన్న ఆఫీసులు, క్లినిక్‌లు, షోరూమ్‌లు, రెస్టారెంట్లు వంటి బహుళ ప్రయోజనాలు గల వాణిజ్య సముదాయాలలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నారని ఆయన వివరించారు. నగరంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఈస్ట్ హైదరాబాద్‌లో మెరుగైన కనెక్టివిటీ, జీవన వ్యయం తక్కువగా ఉండటంతో పెట్టుబడిదారులు ఈ ప్రాంతంపై ఆకర్షితులవుతున్నారని చెప్పారు.

ఈస్ట్ హైదరాబాద్ రయ్ రయ్!

సాక్షి, హైదరాబాద్: అభివృద్ధి నగరం నలువైపులా విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈక్రమంలో మౌలిక వసతులను అన్ని వైపులా విస్తరించింది. ప్రత్యేకంగా ఈస్ట్ హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలు, పరిశ్రమలను ఆకర్షించేందుకు లుక్ ఈస్ట్ పాలసీని తీసుకొచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కంపెనీల ఏర్పాటు వేగవంతమైంది. ఫలితంగా స్థిరాస్తి మార్కెట్‌కు ఊపొచ్చింది. ఇప్పటికే పోచారంలో టెక్ మహీంద్రా, టీసీఎస్, హబ్సిగూడలో జెన్‌ప్యాక్ట్ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఈస్ట్ హైదరాబాద్ ప్రాపర్టీ కొనుగోలు చేయాలని భావిస్తున్న వారి సంఖ్య 91 శాతం మేర పెరిగిందని రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫామ్ నోబ్రోకర్.కామ్ నివేదిక వెల్లడించింది. ఉప్పల్, నాగోల్, ఎల్బీనగర్, పోచారం వంటి ప్రాంతాలు హాట్‌స్పాట్‌గా మారాయని తెలిపింది.



రబ్బర్ ఫ్లోరింగ్.. వారెవ్వా..!

సాక్షి, హైదరాబాద్: ఇంటీరియర్‌లో ఎప్పటికప్పుడు మార్పులు వస్తూనే ఉన్నాయి. ఆధునిక పోకడలు, అభిరుచుల మేరకు వైవిధ్యభరితమైన ఇంటీరియర్ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయి. తాజాగా రబ్బర్ ఫ్లోరింగ్ ట్రెండ్ నడుస్తుంది. చాలా మంది ఇంటీరియర్ ప్రియులు గ్రానైట్, మార్బుల్స్, టైల్స్ బదులుగా రబ్బర్ ఫ్లోరింగ్‌ను ఎంపిక చేసుకుంటున్నారు. గదికో రకంగా డిజైనింగ్ చేయిస్తున్నారు.

- సాధారణంగా రబ్బర్ ఫ్లోరింగ్ అనేవి జిమ్‌లు, క్రీడా మైదానాలలో వినియోగిస్తుంటారు. అయితే ఇప్పుడు ఇళ్లలోనూ ఈ తరహా ఫ్లోరింగ్‌ను కొనుగోలుదారులు ఇష్టపడుతున్నారు. ప్రత్యేకించి పిల్లల గదులలో రబ్బర్ ఫ్లోరింగ్‌ను వేయిస్తున్నారు. పై అంతస్తులో పిల్లలు ఆడుకుంటే కిందికి శబ్దాలు వినిపించకుండా, కిందపడినా దెబ్బలు తగలకుండా ఉండేందుకు ఈ రబ్బర్ ఫ్లోరింగ్‌ను ఎంపిక చేస్తున్నారు. తడిగా ఉంచే కిచెన్, బాత్‌రూమ్ వంటి ప్రాంతాలలో కూడా వీటిని వేసుకోవచ్చు.
- రబ్బర్ ఫ్లోరింగ్ ఉత్పత్తులు మ్యాట్స్, టైల్స్, రోల్స్ రూపంలో, విభిన్న శైలి రంగులలో, డిజైన్‌లలో లభ్యమవుతాయి. వీటికి దీర్ఘకాలం మన్నిక ఉంటుంది. సరిగ్గా నిర్వహణ చేస్తే 20 ఏళ్ల కంటే ఎక్కువ కాలం మన్నుతాయి. ఇతర ఫ్లోరింగ్‌లతో పోలిస్తే చిరిగిపోవటం, పాడైపోవటం వంటివి చాలా తక్కువ. ఫంగస్ కూడా పట్టదు.








సీఆర్డీఏ పరిధిలోని వెంకటపాలెం వద్ద నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్

మారీచులపై నిరుపేదల విజయమిది

దేశ చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయం

- సీఆర్డీఏలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్
- ఒకేసారి 50,793 మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు
- రూ.443.71 కోట్లతో నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లూ అందజేత

సాక్షి, అమరావతి: దేశంలో ఎక్కడైనా సరే పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కావాలని ధర్నాలు చేసే వారిని చూశామని.. రాష్ట్రంలో మాత్రం పేదలకు వాటిని ఇవ్వొద్దని ధర్నాలు చేస్తున్న చంద్రబాబు ముఠాను చూస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తోంటే తట్టుకోలేక గజ దొంగల ముఠా అడ్డు పడుతోందని చెప్పారు. ఈ మారీచులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, సుప్రీంకోర్టు వరకు వెళ్లి.. న్యాయ పోరాటం చేసిమరీ పేదలకు ఇళ్ల పట్టాలిస్తున్న చారిత్రక ఘట్టాన్ని అమరావతిలో చూస్తున్నామని తెలిపారు. ఇది మారీచులపై నిరుపేదల విజయమని, దేశ చరిత్రలోనే ఇది సువర్ణాధ్యాయమని స్పష్టం చేశారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన 50,793 మంది నిరుపేద అక్కచెల్లెమ్మలకు సీఆర్డీఏ పరిధిలో కేటాయించిన ఇళ్ల స్థలాల పట్టాలను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. దీంతోపాటు ఇక్కడ నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్ల పత్రాలను సైతం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ పరిధిలోని వెంకటాయపాలెం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఇలాంటి పోరాటాలు వందలు, వేలు చూశామన్నారు. పేదలకు మేలు జరుగుతుంటే మారీచు, సుభాహులు అడ్డు పడుతున్నారని, వారెన్ని కుయుక్తులు పన్నినా తన పయనం ధర్మం వైపే ఉంటుందని, ప్రభుత్వం నిరుపేదల పక్షానే పని చేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడు పంపిణీ చేసిన స్థలాల్లో ఇళ్లు మంజూరు చేసి.. జూలై 8.. నాన్నగారి (దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి) జయంతి రోజున ఇళ్ల నిర్మాణాలు మొదలు పెడతామని చెప్పారు. ఇప్పటికే ల్యాండ్ లెవలింగ్ పూర్తి చేసి, ప్లాట్లలో సరిహద్దు రాళ్లు కూడా ఏర్పాటు చేశారని, దాదాపు 232 కి.మీ మేర అంతర్గత గ్రావెల్ రోడ్ల నిర్మాణం కూడా పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..

ఈ ఇళ్ల పట్టాలు.. సామాజిక న్యాయ పత్రాలు

→ ఇక్కడ ఈ రోజు జరుగుతున్న సభకు, ఈ సందర్భానికి మన రాష్ట్ర చరిత్రలోనే కాకుండా, దేశ చరిత్రలోనే ఒక ప్రత్యేకత ఉంది. పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలన్న ప్రభుత్వ తాపత్రయం ఒకవైపు.. దాన్ని అడ్డుకునేందుకు మారీచులు, రాక్షసులు ఏకంగా సుప్రీంకోర్టు దాకా తీసుకెళ్లి ఇవ్వకూడదని అడ్డుపడుతున్న పరిస్థితులు ఇంకోవైపు.. బహుశా ఇటువంటి ఘటన ఎక్కడా జరిగి ఉండదు.

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల పరిధిలో 1,402 ఎకరాల్లో 25 లే అవుట్లలో 50,793 మంది నా పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు అందజేసే కార్యక్రమం వారం పాటు పండుగ వాతావరణంలో కొనసాగుతుంది. ప్రతి అక్కచెల్లెమ్మను లే అవుట్ వద్దకు తీసుకెళ్లి, అక్కడే ఇంటి పత్రాలు అందజేస్తారు. ఆ స్థలంలో ఫొటో తీసుకుని, జియో ట్యాగింగ్ కూడా పూర్తయ్యాక ఇళ్లు కట్టించే కార్యక్రమానికి బీజం పడుతుంది.

ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఈ పెద్దమనిషి చంద్రబాబు మళ్లీ ఒక మేనిఫెస్టో అంటాడు. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంటూ మోసపూరిత ప్రేమ చూపిస్తాడు. సామాజిక వర్గాల కోసం ప్రత్యేకంగా మేనిఫెస్టో అని అంటాడు. మోసం చేసేవాడిని ఎప్పుడూ నమ్మకండి. నరకాసురుడినైనా నమ్మొచ్చేమో గాని, నారా చంద్రబాబునాయుడిని మాత్రం నమ్మొద్దు.

- సీఎం వైఎస్ జగన్

→ ఈ రోజు 50,793 మంది అక్కచెల్లెమ్మలకు వారి పేరు మీద ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్న గొప్ప సందర్భం. నా అక్కచెల్లెమ్మల ముఖాల్లో చిరునవ్వులు చూసే ఇంత మంచి అవకాశం నాకు ఇచ్చినందుకు ఆ దేవుడికి రుణపడి ఉంటాను.

→ మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణ, మంత్రి సురేష్‌ను.. ఈ ప్రాంతంలో గజం రేటు ఎంతుంటుందని అడిగాను. ఈ మధ్య కాలంలో జరిగిన వేలంలో గజం రూ.17 వేలకు అమ్ముడుపోయిందని.. కనీసం రూ.15 వేల నుంచి రూ.20 వేల మధ్యలో గజం ధర ఉంటుందన్నారు. అంటే రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలు విలువ చేసే ఇంటి స్థలం నా పేద అక్కచెల్లెమ్మల పేర్లమీద రిజిస్ట్రేషన్ జరగబోతుంది. పేద అక్కచెల్లెమ్మలకు ఇస్తున్న ఇళ్ల స్థలాల పత్రాలు వారికిస్తున్న హక్కులు కావు.. వారికిస్తున్న సామాజిక న్యాయ పత్రాలు కూడా. ఇకపై ఇదే అమరావతి ఇకపై సామాజిక అమరావతి అవుతుంది. మనందరి అమరావతి అవుతుంది.

→ మన ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 30.75 లక్షల మంది అక్కచెల్లెమ్మల పేరిట ఇళ్ల స్థలాలు ఇచ్చాం. వీరిలో 21 లక్షల మందికి ఇళ్లు కూడా మంజూరు చేశాం. ప్రతి అక్కచెల్లెమ్మకు చెపుతున్నా.. 30.75 లక్షల ఇంటి స్థలాల్లో దాదాపు రూ.2.50 లక్షల కోట్లు విలువ చేసే ఇళ్లు రూపుదిద్దుకుంటున్నాయి. ఇల్లు పూర్తయిన తర్వాత ఇంటి విలువ.. ప్రాంతాన్ని బట్టి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుంది.

→ ఈ లెక్కన రాష్ట్ర వ్యాప్తంగా రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్లు.. మీ అన్నగా, మీ బిడ్డగా అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతున్నా. గత ప్రభుత్వంలో పాలకులు ఇలాంటి ఆలోచన చేసే సాహసమైనా చేశారా? గతానికీ, ఇప్పటికీ మధ్య ఎంత తేడా ఉందో గమనించండి.

అవినాశ్‌ను ఇరికించారు

అవినాశ్ లక్ష్యంగా సీబీఐ దర్యాప్తు

ఇప్పటివరకు ఒక్క ప్రాథమిక ఆధారం కూడా చూపలేదు

ఆధారాలు లేకుండా అరెస్టు చేసే ప్రయత్నం చేస్తోంది


కిరాయి హంతకుడు దస్తగిరికేమో పూర్తి సహకారం

- అతడు సీబీఐకి పెంపుడు చిలుక
- తల్లి అనారోగ్యంతో అవినాశ్ ఆస్పత్రిలో ఉన్నారు
- అయినా సరే విచారణకు రావాలని సీబీఐ వేధిస్తోంది
- హత్య చేసిన నలుగురికి వివేకాతో విభేదాలు
- ఇద్దరు నిందితుల తల్లులను వివేకా లైంగికంగా వేధించారు
- ఈ విషయాన్ని ఇద్దరు నిందితులు విచారణలో వెల్లడించారు
- దస్తగిరి దర్జాగా బయట తిరుగుతున్నా సునీత పట్టించుకోవడం లేదు
- గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని మాత్రం సుప్రీంకోర్టుకు వెళ్లారు
- టీడీపీ నేతలను కలిశాకే ఆమె తీరులో మార్పు
- తెలంగాణ హైకోర్టులో అవినాశ్ తరఫు న్యాయవాది వాదనలు
- సీబీఐ వాదనల కోసం విచారణ నేటికి వాయిదా

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి లక్ష్యంగా సీబీఐ విచారణ చేస్తోందని.. ఆయనను ఇందులో ఇరికించడానికి ప్రయత్నిస్తున్నారని తెలంగాణ హైకోర్టులో ఆయన తరఫు న్యాయవాది ఉమామహేశ్వరరావు సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఇప్పటికే పలుమార్లు అవినాశ్ విచారణకు హాజరైనా మళ్లీ రావాలంటూ తీవ్రంగా వేధిస్తోందని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. హత్య చేసిన నలుగురికి వివేకాతో విభేదాలున్నాయన్నారు. ప్రత్యక్ష సాక్షి అయిన రంగన్న స్టేట్‌మెంట్‌ను సీబీఐ రికార్డు చేయలేదని తెలిపారు. ప్రధాన నిందితుడు దస్తగిరి విషయంలోనూ సీబీఐ తీరు ఇలాగే ఉందన్నారు. దస్తగిరి దర్జాగా బయట తిరుగుతున్నా వివేకా కుమార్తె సునీత పట్టించుకోవడం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని మాత్రం సుప్రీంకోర్టు వరకు వెళ్లారని గుర్తు చేశారు. కిరాయి హంతకుడు దస్తగిరికి పూర్తి సహకారం అందిస్తున్న సీబీఐ అవినాశ్ రెడ్డి లక్ష్యంగా దర్యాప్తు జరుపుతోందని అభ్యంతరం వ్యక్తం చేశారు. అవినాశ్ తన తల్లికి అనారోగ్యంగా ఉండటంతో ఆస్పత్రిలో ఉన్నారని.. అయినా విచారణకు రావాలంటూ వేధిస్తోందని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. ఆధారాలు లేకుండా అవినాశ్‌ను అరెస్టు చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముందస్తు బెయిల్ కోరుతూ వైఎస్ అవినాశ్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం ఉదయం హైకోర్టు విచారించింది. న్యాయమూర్తి జస్టిస్ ఎం.లక్ష్మణ్ ధర్మాసనం ముందు.. అవినాశ్ రెడ్డి తరఫున న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు సుదీర్ఘ వాదనలు వినిపించారు. అనంతరం సునీత తరఫు సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ తన వాదనలు వినిపించారు. అప్పటికే సాయంత్రం 6 గంటలు దాటడంతో విచారణను ధర్మాసనం శనివారం (నేడు) ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసింది. నేడు సీబీఐ తరఫు న్యాయవాది వాదనలు వినిపించాల్సి ఉంది. కాగా అవినాశ్ రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు ఇలా సాగాయి..

నాలుగేళ్లుగా సీబీఐ దర్యాప్తు..

'2019, మార్చి 14న వివేకా హత్య జరిగింది. తొలుత నాటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగింది. ఈ క్రమంలో వివేకా కుమార్తె సునీత ఏపీ హైకోర్టును ఆశ్రయించడంతో 2020లో కేసు సీబీఐకి బదిలీ అయ్యింది. కేసు విచారణ చేపట్టిన సీబీఐ దాదాపు నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటివరకు దర్యాప్తులో ఎలాంటి పురోగతి సాధించలేదు. 2021, అక్టోబర్ 26న ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో ఎర్ర గంగిరెడ్డి(ఏ-1), సునీల్ యాదవ్ (ఏ-2), ఉమాశంకర్‌రెడ్డి (ఏ-3), దస్తగిరి (ఏ-4)లను నిందితులుగా పేర్కొంది. గంగిరెడ్డిని 2019, మార్చి 28న సిట్ అరెస్టు చేసింది. గంగిరెడ్డి వివేకాకు అత్యంత సన్నిహితుడు. వీరి మధ్య భూవివాదాలు ఉన్నాయి. బెంగళూరుకు చెందిన ఓ భూవివాదంలో రావాల్సిన కమిషన్ గురించి ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. వివేకా హత్య కేసులో ఎర్ర గంగిరెడ్డి తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇక రెండో నిందితుడు సునీల్‌ను 2021, ఆగస్టు 28న అరెస్టు చేశారు. వివేకా అతడితో వజ్రాల వ్యాపారం చేసేవారు. అంతేకాదు.. సునీల్ తల్లిని వివేకా లైంగికంగా వేధించినట్లు అతడే తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు. మూడో నిందితుడు ఉమాశంకర్‌రెడ్డిని 2021, సెప్టెంబర్ 9న అరెస్టు చేశారు. ఇతడితోనూ వివేకా వజ్రాల వ్యాపారం చేశారు. అంతేకాకుండా ఉమాశంకర్‌రెడ్డి భార్యను కూడా వివేకా లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఆరోపణలున్నాయి. ఇక నాలుగో నిందితుడు దస్తగిరిని ఇప్పటివరకు సీబీఐ అరెస్టు చేయలేదు. వివేకా వద్ద దస్తగిరి డ్రైవర్‌గా పనిచేసేవాడు. 2018 డిసెంబర్‌లో అతడిని తొలగించిన వివేకా.. ప్రసాద్ (ఎల్‌డబ్ల్యూ-16)ను డ్రైవర్‌గా పెట్టుకున్నారు. దస్తగిరి సూచన మేరకే.. హత్యకు ముందు వివేకాతో నిందితులు ప్రసాదే ఈ హత్యకు కారణం అన్నట్లు లేఖ రాయించారు. తానే ఆయుధం తెచ్చానని, హత్య చేశానని చెప్పిన ఓ కిరాయి హంతకుడు (దస్తగిరి) యథేచ్ఛగా బయట తిరగడం, అతడిని సీబీఐ అరెస్టు చేయకపోవడం ఇదే తొలిసారి కావొచ్చు. 2021, నవంబర్ 17న సీబీఐ మరో చార్జిషీట్ దాఖలు చేశారు. దర్యాప్తు పూర్తయిన తర్వాతే చార్జిషీట్ వేయాల్సి ఉండగా, సీబీఐ చట్టాన్ని పాటించలేదు' అని అవినాశ్ న్యాయవాది తన వాదనలు వినిపించారు.



టీడీపీ కుట్రలో భాగంగానే వివేకా ఓటమి

'2017లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా వైఎస్సార్‌సీపీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. దీనికి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి కారణమని.. వారి అంతుచూస్తానని బెదిరించారని సీబీఐ పేర్కొంటున్నా.. అందులో వాస్తవం లేదు. స్థానిక సంస్థల కోటాలో ఆ ఎన్నికలు జరగడం, నాటి అధికార టీడీపీ ఓటర్లను కొనుగోలు చేయడం కారణంగానే వివేకా ఎన్నికల్లో ఓడిపోయినట్టు కొందరు సాక్షులు వెల్లడించారు. వివేకా ఓటమితో భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డిలకు సంబంధం లేదు. వివేకా.. విజయమ్మ, షర్మిలల్లో ఒకరికి కడప ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరినట్లు కూడా ఎవరూ చెప్పలేదు. సీబీఐ మాత్రం ఓ కథ అల్లుకుని.. ఆ మేరకు దర్యాప్తు చేస్తోంది' అని అవినాశ్ న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తెచ్చారు.

సునీత తీరు అనుమానాస్పదం..

'కేసు ట్రయల్‌ను మరో రాష్ట్రానికి మార్చమని వివేకా కుమార్తె సునీత పిటిషన్ వేయడంతో సుప్రీంకోర్టు తెలంగాణకు బదిలీ చేసింది. ప్రతి పిటిషన్‌లో ఇంప్లీడ్ అవుతున్న సునీత.. కిరాయి హంతకుడు (దస్తగిరి) బయట తిరగడంపై మాత్రం ఎలాంటి పిటిషన్ వేయలేదు. దస్తగిరికి బెయిల్ ఇవ్వొద్దని గానీ, ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని గానీ కోరలేదు. వివేకా హత్య తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ తన తండ్రి.. వైఎస్ అవినాశ్ గెలుపు కోసం చనిపోయే ముందు వరకు తీవ్రంగా కృషి చేశారని చెప్పారు. జగనన్నను సీఎంగా చూడటమే తన లక్ష్యంగా పనిచేశారని పేర్కొన్నారు. ఎప్పుడైతే ఆమె టీడీపీ నేతలను కలిశారో.. నాటి నుంచి సునీత తీరులో మార్పు వచ్చింది. టీడీపీ నేతలు సూచించినట్లు ఆమె వ్యవహరిస్తున్నారు' అని అవినాశ్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు.

డబ్బు, ఆయుధం రికవరీ ఏదీ?

'గంగిరెడ్డి ఇచ్చాడని చెప్పి తనకు సునీల్ రూ.కోటి ఇచ్చినట్లు దస్తగిరి వాంగ్మూలంలో పేర్కొన్నాడు. అందులో రూ.25 లక్షలను మళ్లీ సునీల్ తీసుకున్నాడని చెప్పాడు. కేసు నమోదు చేసిన సీబీఐ మిగిలిన రూ.75 లక్షల్లో రూ.46 లక్షలు మాత్రమే రికవరీ చేసింది. మరి మిగతా డబ్బు ఎక్కడికి పోయింది. దస్తగిరి ఆయుధాన్ని నాలాలో వేశానని చెప్పాడు. నాలాలో సీబీఐ ఆయుధాన్ని కూడా రికవరీ చేయలేకపోయింది. ఈ డబ్బు, ఆయుధం ఎక్కడికి పోయాయి. దీనికి సీబీఐ వద్ద సమాధానం లేదు. దస్తగిరి.. సీబీఐ పెంపుడు చిలుక(పెట్)లా మారాడు. వారు ఏం చెబితే అదే చెబుతున్నాడు. అందుకే గిఫ్ట్ కింద మిగిలిన డబ్బు రికవరీ చేయలేదేమో. సీబీఐ కేసు స్వీకరించిన తర్వాత దర్యాప్తు అధికారి ఆదేశాల మేరకు ఢిల్లీ వెళ్లిన దస్తగిరి అక్కడే నెలన్నర ఉన్నాడు. ఈ క్రమంలోనే వారి మధ్య ఒప్పందం కుదిరింది. విచారణ అనుమానాస్పదంగా ఉండటంతో దర్యాప్తు అధికారిపై ఓ ప్రైవేట్ కేసు నమోదు కావడమే కాకుండా ఏకంగా అత్యున్నత న్యాయస్థానం అతడిని పక్కకు పెట్టింది. నిందితుడి నుంచి ఒకసారి వాంగ్మూలం తీసుకుంటారు. కానీ, ఆగస్టు 25, 2021 నుంచి 30 వరకు దస్తగిరి నుంచి మూడుసార్లు వాంగ్మూలం తీసుకున్నారు.. అతడిని అరెస్టు కూడా చేయలేదు. అదే ఏడాది అక్టోబర్ 7న దస్తగిరి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. బెయిల్‌కు అభ్యంతరం లేదని, ఇవ్వొచ్చంటూ సీబీఐ పేర్కొంది. దీంతో దస్తగిరికి అక్టోబర్ 22న ముందస్తు బెయిల్ వచ్చింది. అనంతరం దస్తగిరిని సీబీఐ అప్రూవర్‌గా పేర్కొంది' అని అవినాశ్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు.

అవినాశ్‌ను ఇరికించే యత్నం..

'నిందితుల్లో కొందరు అవినాశ్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఫోన్ మాట్లాడుకోవడం సాధారణం. దాని ఆధారంగా అవినాశ్‌ను ఇరికించాలని చూస్తున్నారు. హత్య జరిగిన రోజు ప్రచారం కోసం జమ్మలమడుగు వెళ్తున్న అవినాశ్.. హత్య విషయం తెలిసి నేరుగా వివేకా ఇంటికే చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న చాలామంది రక్తపు వాంతులతో, గుండెపోటు వచ్చి వివేకా మృతి చెందినట్లు చెప్పడంతో అవినాశ్ కూడా అలాగే భావించారు. సాక్ష్యాలను ధ్వంసం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. వివేకా ఇంట్లో ఆయన లాన్‌లోనే పలువురికి ఫోన్ చేసి విషయం చెబుతూ ఉండిపోయారు. ఇన్నాళ్లయినా సీబీఐ అవినాశ్ ప్రమేయం ఉంది అని చెప్పేందుకు ఒక్క ప్రాథమిక ఆధారాన్ని కూడా చూపలేదు. ప్రత్యక్ష సాక్షి రంగన్న స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకోని సీబీఐ హత్య వెనుక భాస్కర్‌రెడ్డి, అవినాశ్‌లు ఉన్నారని తనకు గంగిరెడ్డి చెప్పాడని దస్తగిరి చెప్పిన వాంగ్మూలాన్ని మాత్రం విశ్వసించడం.. విచారణ ఏ లక్ష్యంగా సాగుతోందో తెలియజేస్తోంది. హంతకుడిని బయట తిరగమని చెప్పి.. ఓ ప్రజాప్రతినిధిని అరెస్టు చేయాలని సీబీఐ చూస్తోంది. కోర్టులో పిటిషన్ వేస్తేగానీ వీడియో, ఆడియో రికార్డింగ్ గురించి వివరాలు చెప్పలేదు' అని కోర్టు దృష్టికి తెచ్చారు.

సెక్షన్ 201 మిస్సింగ్..

'పోలీసు దర్యాప్తుపై సీబీఐ ఆరోపణలు చేసింది. పాత ఎఫ్ఐఆర్‌లోని అంశాలతోనే కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ముందు గుండెపోటు అనుకున్నా.. తర్వాత అదే రోజు పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. అందులో ఐపీసీ 201 (సాక్ష్యాలను ధ్వంసం చేయడం) కేసు నమోదు చేశారు. అయితే సీబీఐ ఎఫ్ఐఆర్‌లో మాత్రం 201 సెక్షనే లేదు. ఏప్రిల్ చివరి నాటికి దర్యాప్తు ముగించాలని కోర్టు చెప్పినా ఆ పని చేయలేదు' అని వివరించారు.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

'ఇప్పటికే పలుమార్లు విచారణకు అవినాశ్ హాజరయ్యారు. ఈ నెల 16న మరోసారి రావాలంటూ సీబీఐ 15వ తేదీ సాయంత్రం నోటీసులు ఇచ్చింది. తాను 19న వస్తానని అవినాశ్ లేఖ రాశారు. ఈ క్రమంలో 19న హైదరాబాద్ బయలుదేరిన ఎంపీ.. తల్లి అనారోగ్యం విషయం తెలియడంతో మళ్లీ పులివెందుల వెళ్లారు. అక్కడి నుంచి ఆయన తల్లిని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన దగ్గరుండి చూసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని అవినాశ్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని న్యాయవాది వెల్లడించారు. కాగా సుదీర్ఘ వాదనలు జరుగుతున్న సమయంలో సునీత జోక్యం చేసుకొని తమ న్యాయవాదులకు వైఎస్ అవినాశ్ రెడ్డి న్యాయవాదికిచ్చిన సమయం వాదనలు వినిపించేందుకు ఇవ్వాలని పేర్కొనడంతో హైకోర్టు మందలించింది. కోర్టు హాల్లో పరిధి దాటి వ్యవహరించవద్దని హెచ్చరించింది.

మెరుగుపడిన ఆరోగ్యం.. 'విశ్వభారతి' నుంచి శ్రీలక్ష్మి డిశ్చార్జి

- గుండెలో రెండు రక్తనాళాలు బ్లాక్..
- తదుపరి చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు



కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రి వద్ద పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తున్న ఎంపీ అవినాశ్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి కర్నూలు: ఎంపీ అవినాశ్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మి ఆరోగ్యం మెరుగుపడటంతో ఆమెను విశ్వభారతి ఆస్పత్రి నుంచి శుక్రవారం ఉదయం డిశ్చార్జ్ చేశారు. తదుపరి చికిత్స కోసం ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. తల్లి వెంట అవినాశ్ కూడా హైదరాబాద్‌కు వెళ్లారు. మరోవైపు.. డిశ్చార్జ్ అయ్యే రోజూ కూడా ఎల్లో మీడియా శుక్రవారం ఉదయం నుంచి అవినాశ్ లక్ష్యంగా తప్పుడు కథనాలే ప్రసారం చేసింది. శ్రీలక్ష్మి డిశ్చార్జ్ కాగానే సీబీఐ అధికారులు అవినాశ్‌ను అరెస్టుచేస్తారని బ్రేకింగ్‌లు, డిబేట్‌లు నిర్వహించింది. వారం రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీలక్ష్మిపై, ఆమె బాగోగులు చూసుకుంటున్న అవినాశ్‌పై కనీస మానవత్వం లేకుండా చికిత్సపై, అవినాశ్ అరెస్టుపై ఇష్టారాజ్యంగా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తూనే ఉంది. ఆస్పత్రి నుంచి బయటకు వచ్చిన అవినాశ్ అక్కడ కార్యకర్తలు, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 'అమ్మ ఆరోగ్యం బాగుంది. గుండెలో రక్తనాళాలు కావడంతో తదుపరి చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నాం. అమ్మను పరామర్శించేందుకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. మీడియాకు ఏదైనా ఇబ్బందులు జరిగి ఉంటే మనసులో పెట్టుకోవద్దు'.. అని ఆయన చెప్పారు.

జగన్ పాత్ర ఉందని ప్రచారం చేయండి

- వివేకా కేసులో సీబీఐ చెప్పిన అంశాలను మీడియాలో విస్తృతంగా చెప్పాలి
- పొలిట్‌బ్యూరో సమావేశంలో నేతలకు చంద్రబాబు సూచనలు

రాజమండ్రి నుంచి సాక్షి ప్రతినిధి : వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌కు పాత్ర ఉందనే విషయాన్ని బాగా ప్రచారం చేయాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. పొలిట్‌బ్యూరో సమావేశంలో ఆయన దీనిపై సుదీర్ఘంగా చర్చించారు. హైకోర్టులో సీబీఐ చెప్పిన అంశాలను మీడియాలో విస్తృతంగా చెప్పాలని, దీనివల్ల వైఎస్సార్‌సీపీ ఇమేజ్‌ను దెబ్బతీయ్యొచ్చని సూచించారు. వివేకా మరణం జగన్‌కు ముందే తెలుసని అజేయ్ కల్లం వంటి వారు కూడా చెప్పారనే విషయాలను పదేపదే చెప్పాలని సూచించినట్లు తెలిసింది. ఇక పార్లమెంటు కొత్త భవనం ప్రారంభోత్సవానికి వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలు ఎన్నుకున్న వ్యక్తే కీలకమని, ప్రధాని చేతుల మీదుగానే పార్లమెంటు ప్రారంభించడమే సముచితమని చంద్రబాబు సహా పలువురు నేతలు ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలిసింది. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏపీ అసెంబ్లీని తామే ప్రారంభించిన విషయాన్ని నేతలు గుర్తుచేసుకున్నారు. ఆర్-5 జోన్‌లో ప్రభుత్వం పట్టాలిచ్చిన విషయంపై ఎవరూ పెద్దగా మాట్లాడవద్దని చంద్రబాబు సూచించినట్లు తెలిసింది.

పూటకో పార్టీతో చంద్రబాబు జట్టు

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



సాక్షి, అమరావతి: చంద్రబాబు ఉదయం ఓ పార్టీతో.. సాయంత్రం మరో పార్టీతో ఉంటారని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఎద్దేవా చేశారు. ఆయన ఎప్పుడు ఏ పార్టీతో కలుస్తారో తెలియదన్నారు. అప్పట్లో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు తమతో ఉదయం సమావేశం నిర్వహించి.. సాయంత్రానికి వాజ్‌పేయ్‌ని కలిసి పొత్తు గురించి మాట్లాడుకున్నారని గుర్తు చేశారు. గతంలో బీజేపీతోనూ, ఆ తర్వాత ఎన్నికల్లో మళ్లీ వామపక్షాలతోనూ చంద్రబాబు పొత్తులు పెట్టుకున్నారన్నారు. అందువల్ల చంద్రబాబు ఇప్పుడు ఎవరితో ఉంటారో చెప్పడం కష్టమని తెలిపారు. అందుకే బీజేపీతో ఆయన పొత్తు పెట్టుకుంటారో, లేదో కచ్చితమైన బ్లూప్రింట్ ఎవరి దగ్గర ఉండదన్నారు. జాతీయ స్థాయిలో ఒక విధానంతో పనిచేసే సీపీఎం ఎన్నికల సమయంలో రాష్ట్రాల్లో ఉన్న స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పొత్తులు పెట్టుకుందని గుర్తు చేశారు. విజయవాడలో సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సీతారాం ఏచూరి ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ బేబీ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. బీజేపీ దేశానికి హానికరమన్నారు.

వైఎస్ భాస్కర్‌రెడ్డికి స్వల్ప అస్వస్థత

ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు

సాక్షి, హైదరాబాద్: వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తులో భాగంగా చంచల్‌గూడ సెంట్రల్ జైల్లో ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి శుక్రవారం ఉదయం అస్వస్థతకు గురవడంతో జైలు అధికారులు ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. భాస్కర్‌రెడ్డికి బీపీ లెవల్స్ తగ్గడంతో జైలు అధికారులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స అనంతరం తిరిగి జైలుకు తరలించారు. భాస్కర్‌రెడ్డికి హృదయ సంబంధ సమస్యలు ఉన్నట్టు గుర్తించిన డాక్టర్లు ఆయనకు యాంజియోగ్రామ్ చేయించాలని సూచించినట్లు తెలిసింది. వైద్యుల సూచన మేరకు భాస్కర్‌రెడ్డిని శనివారం ఉదయం నిమ్స్‌కు తీసుకెళ్లి యాంజియోగ్రామ్ చేయించనున్నట్లు సమాచారం.

ఎర్ర గంగిరెడ్డికి హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే

తదుపరి విచారణ జూలై 14కు వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ఎర్ర గంగిరెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పీఎస్ నరసింహలతో కూడిన వెకేషన్ బెంచ్ విచారించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లోని "రూ.లక్ష పర్సనల్ బాండ్, ఇద్దరు పూచీకత్తుపై జూలై 1న ఎర్ర గంగిరెడ్డిని విడుదల చేయాలని కోర్టు ఆఫ్ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ఫర్ సీబీఐ కేసెస్, హైదరాబాద్‌ను ఆదేశిస్తున్నాం" అనే అంశంపై తదుపరి విచారణ వరకూ స్టే విధిస్తున్నట్లు వివరించింది. తదుపరి విచారణను జూలై 14కు వాయిదా వేసింది.



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్

ప్రత్యేక సాయం వర్తింపజేయండి

- విద్య, ఆరోగ్య రంగాల్లో ఖర్చును క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించాలి
- కేంద్ర ఆర్థిక మంత్రికి ఏపీ సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ : నాడు-నేడు పథకం ద్వారా విద్య, ఆరోగ్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చును క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (మూలధన పెట్టుబడి)గా భావించి ప్రత్యేక సాయం వర్తింపచేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మూడు రోజుల ఢిల్లీ పర్యటనకు వచ్చిన సీఎం.. శుక్రవారం నిర్మలా సీతారామన్‌తో సుమారు 40 నిమిషాలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టే కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌పై కేంద్ర ప్రభుత్వం స్పెషల్ అసిస్టెన్స్ ఇచ్చేలా బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టిందని, స్కూళ్లలో నాడు-నేడు కింద రూ.6 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. తొలి దశ కింద 15,717 స్కూళ్లలో పనులు పూర్తయ్యాయని, ఆరో తరగతి నుంచి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. ఆరోగ్య రంగంలోనూ నాడు-నేడు కింద అనేక పనులు చేపట్టామని, విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు మొదలు టీచింగ్ ఆస్పత్రుల వరకు పనులు చేపట్టామని, ఇందుకు రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ఈ ఖర్చును క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించి స్పెషల్ అసిస్టెన్స్ వర్తింప చేయాలని కోరారు.

ఎల్లో మీడియా స్క్రిప్ట్ ప్రకారమే సీబీఐ దర్యాప్తు

- అఫిడవిట్‌లో సీఎం పేరును ప్రస్తావించడం వెనుక పెద్ద కుట్ర
- ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజం



సాక్షి, అమరావతి: వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డిని, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్‌ను టార్గెట్ చేసుకుంటూ ఒక పక్కా ప్రణాళిక ప్రకారం ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోందని ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎల్లో మీడియా స్క్రిప్టు ప్రకారమే సీబీఐ దర్యాప్తు చేస్తోందని మండిపడ్డారు. ఒక స్క్రిప్టు రాసుకుని.. దాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ప్రజలందరూ చూస్తున్నారన్నారు. 'సీబీఐ ఏం చేయాలనుకుంటుందో ఎల్లో మీడియాకు ముందే తెలుస్తోంది. ఎల్లో మీడియా స్క్రిప్టు తయారు చేస్తుంటే.. దాన్ని సీబీఐ మెన్షన్ చేస్తోంది. దర్యాప్తు సంస్థ ఏదైనా మెన్షన్ చేస్తే దానికి ఆధారాలు చూపిస్తుంది. కానీ, ఇక్కడ అదేమీ జరగలేదు. ముందే అనుకుని అవినాశ్‌రెడ్డి అరెస్టుకు ఏం కావాలో ఎల్లో మీడియా రాస్తోంది. సీబీఐ ఆ అంశాలను ప్రస్తావించగానే మేం ముందుగానే చెప్పాం కదా అంటున్నారు. ఇదంతా ఒక పక్కా ప్రణాళిక ప్రకారం సాగుతోంది. సీబీఐ కౌంటర్ వేయకముందే దానిలో పొందుపరిచే అంశాలను ముందుగా ఎల్లో మీడియా ప్రచారం చేస్తోంది. సీబీఐలో అత్యంత, అన్యాయమైన తీరు కనిపిస్తోంది. హఠాత్తుగా సీఎం జగన్ పేరును ప్రస్తావించడమే దీనికి నిదర్శనం' అంటూ సజ్జల నిప్పులు చెరిగారు.


సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
శనివారం ॥ 27-5-2023

పరిశోధన



స్పెషల్ పిల్లలకు టీనేజ్ గైడ్

'ఇంటెలెక్చువల్ డిజేబిలిటి'.. అంటే బుద్ధిమాంద్యంతో ఉంటే పిల్లల పెంపకం, విద్యాబోధన సవాల్ అయితే టీనేజ్‌లో వారి లైంగిక ప్రవర్తనలను సరిచేయడం ఇంకా పెద్ద సవాలు. ఈ విషయంలో తల్లిదండ్రులు, టీచర్లకు విలువైన చేయూతగా మాన్యువల్ తయారు చేశారు తాడేపల్లిగూడేనికి చెందిన స్పెషల్ టీచర్ సాయి స్వరూప. బుద్ధిమాంద్య పిల్లలపై లైంగిక దుర్మార్గాలు జరక్కుండా కూడా ఈ మాన్యువల్ దిక్సూచిలా ఉంటుందంటున్నారు ఆమె.



స్వరూప రాసిన మాన్యువల్

'ముందు ఇంటెలెక్చువల్ డిజేబిలిటీ అంటే ఏమిటో తెలుసుకుని అలాంటి పిల్లలను గుర్తించగలిగితే ఆ తర్వాత వారికోసం ఏం జాగ్రత్తలు తీసుకోవాలో గ్రహించ వచ్చు' అంటారు ఎస్.వి.సాయి స్వరూప.

ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెం సమీపంలోని పెంటపాడు 'గవర్నమెంట్ పోస్ట్ బేసిక్ పాఠశాల'లో స్పెషల్ టీచర్‌గా పని చేస్తున్న సాయి స్వరూప బుద్ధి మాంద్యం ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా ఏళ్లపాటు పరిశోధించి 'సెక్సువాలిటీ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ట్రయినింగ్ ఫర్ చిల్డ్రన్ అండ్ ఇంటెలెక్చువల్ డిజేబిలిటీస్' పేరుతో మాన్యువల్ తెచ్చారు. దీనిని క్లుప్తంగా 'సీట్' అనొచ్చు. ఇలాంటి మాన్యువల్ తయారు చేసిన తొలి తెలుగు మహిళ స్వరూపే కావచ్చు.

'మా స్కూల్లో 600 మంది విద్యార్థులు ఉంటారు. ప్రతి విద్యా సంవత్సరంలో స్కూల్ మొత్తానికి కలిపి నలభై మందన్నా ఇంటెలెక్చువల్ డిజేబిలిటీ ఉన్న విద్యార్థులు ఉంటారు. అంటే ఇలా ప్రతి ఊళ్లో ఎంత మంది ఉంటారో ఊహించుకోవచ్చు. వీరికోసం విస్తృత కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉంది' అంటారామె.

ఇంటెలెక్చువల్ డిజేబిలిటీ

ఏ పిల్లల్లో అయితే 'నేర్చుకోవడం' సమస్యగా ఉంటుందో వారు, ఏ పిల్లల్లో అయితే 'సొంతంగా తమ పనులు చేసుకోవడం కష్టం'గా ఉంటుందో వారు ఇంటెలెక్చువల్ డిజేబిలిటీ ఉన్న పిల్లల కిందికి వస్తారు. భాష చదవలేక, రాయలేకపోవడం, లెక్కలు చేయలేకపోవడం, జ్ఞాపకశక్తి లేమి, కమ్యూనికేషన్ స్కిల్స్ లేమి, స్నేహాలు చేయలేకపోవడం, దైనందిన పనులు– శారీరక శుభ్రత స్వయంగా చేసుకోలేకపోవడం, డబ్బు నిర్వహణ రాకపోవడం... వీటిలో ఏ లక్షణం పిల్లల్లో కనిపించినా వారు ఇంటెలెక్చువల్ డిజేబుల్‌గా భావించాలి. ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సీ, ఏడిహెచ్‌డి (అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్) తదితర సమస్యలు ఉన్న పిల్లల్ని ఈ తరహా స్పెషల్ పిల్లలుగా చెప్పవచ్చు.



స్వరూప

అక్క కుమారుణ్ణి చూసి...

'మా సొంత అక్క కుమారుడు మైల్డ్ డౌన్ సిండ్రోమ్‌తో జన్మించాడు. ఆ అబ్బాయిని దగ్గరగా చూసినప్పుడు అతడి ప్రవర్తన సరిచేయడానికి మా దగ్గర ఎలాంటి మార్గదర్శకాలూ లేవనిపించింది. అలాంటి పిల్లల మానసిక, భౌతిక, లైంగిక ప్రవర్తనలకు చేయూతనిచ్చే రంగంలో పని చేయాలని స్పెషల్ టీచర్‌గా మారాను. అందుకోసం స్పెషల్ ఎడ్యుకేషన్‌లో ఎంఈడీ చేశాను. ఇప్పుడు పీహెచ్‌డీ చేస్తున్నాను. టీనేజ్ సమయంలో స్పెషల్ పిల్లల సంరక్షణకు టీచర్ల, తల్లిదండ్రులకు ఉండాల్సిన శిక్షణ కోసమే 'సీట్' మాన్యువల్‌ని తెచ్చాను. ఈ విలువైన కృషి అందరికీ తెలియాలి' అన్నారు స్వరూప.

ముందే గుర్తించాలి

'జన్మతః బుద్ధిమాంద్యంతో పుట్టే పిల్లలను గుర్తించడంలో తల్లిదండ్రులు ఆలస్యం చేస్తారు. ఐదేళ్ల తర్వాత వారు గుర్తించేసరికి వైద్యపరంగా అందాల్సిన సహాయం జాప్యం అవుతుంది. ఇలాంటి పిల్లలకు ఆరవ ఏట నుంచే ట్రయినింగ్ అవసరం. పిల్లలు, తల్లిదండ్రులు, టీచర్లు కలిసి కనీస ప్రవర్తన నేర్పించగలగాలి. స్పెషల్ పిల్లలకు ఏదీ ఒకపట్టాన అర్థం కాదు. పదే పదే చెప్పాలి. వీరు చాలా నెమ్మదిగా పని చేస్తారు. లేదా పిడుగు పడినంత వేగంగా ఆగం పుట్టిస్తారు. వీరు టీనేజ్‌కు వచ్చే సమయానికి బుద్ధి ఎలా ఉన్నా శారీరక మార్పులు కామన్‌గా ఉంటాయి. లైంగిక ప్రవర్తనలు మొదలవుతాయి. ఇందుకు అబ్బాయిలు, అమ్మాయిలు అన్న తేడా లేదు. ఇది ముందే ఊహించి సరిచేయడానికి ఆరేడు సంవత్సరాల వయసు నుంచే పునాది వేసుకుంటూ రావాలి. నా మాన్యువల్ ఈ విషయంలో పెద్ద సహాయకారి అవుతుంది' అంటారు సాయి స్వరూప.

అదుపు లేని ప్రవర్తన

'టీనేజ్‌లో వచ్చిన స్పెషల్ పిల్లలు లైంగిక తీవ్రతలతో సతమతమవుతారు. ఎదురుగా ఎవరున్నారో చూడక బట్టలు తీసేయడం, స్పర్శ కోసం చూడటం, చాటుకు వెళ్లకుండా స్వయంతృప్తికి ప్రయత్నించడం చేస్తారు. ఎవరిని తాకాలో తాకకూడదో వీరికి తెలియదు. తమను ఎవరు ఏ విధంగా తాకుతున్నారో గుర్తించలేరు. తాము చేస్తున్న లైంగిక చర్య, తమపై సాగుతున్న లైంగిక చర్య వీరు గుర్తించలేరు. చాలామంది ఆడపిల్లల మీదే అకృత్యాలు జరుగుతాయనుకుంటారు. కాని మగపిల్లలు కూడా సమాన బాధితులే. ఇలాంటి పిల్లలు తమను తాము కాపాడుకోవడం ఎలానో తర్ఫీదు ఇవ్వాలి. అందుకు ఏం చేయాలో నా పుస్తకంలో టూల్స్, మెటీరియల్స్, ఫ్లోచార్ట్స్ ద్వారా వివరించాను. ప్రస్తుతం ఇంగ్లిష్‌లో ఉన్న ఈ మాన్యువల్‌ను త్వరలో తెలుగులో తెస్తాను. అలాగే హిందీలో తెచ్చే ఆలోచన చేస్తున్నాను' అన్నారు స్వరూప.

చాలా విలువైన ఈ మాన్యువల్ ప్రతి హైస్కూల్‌లో, స్పెషల్ స్కూల్‌లో, ఇంటెలెక్చువల్ డిజేబుల్ పిల్లలున్న ఇంట్లో తప్పక ఉండాలి.

– సాక్షి ఫీచర్స్ ప్రతినిధి



• అభివృద్ధికి చిరునామా

ప్రతిభకు మారు పేరు ఆ ఊరు

**అది ఆదివాసీ గ్రామం.
ఆ ఊరికి సర్పంచ్ ఓ మహిళ.
అక్కడ రాజకీయాల్లేవు.
ఉన్నదంతా జనంలో ఐకమత్యమే.
ఊరిలో అవినీతికి తావు లేదు.
అభివృద్ధికి చిరునామాగా మారింది.
ఊరంతా సస్యశ్యామలంగా ఉంది.
జీవవైవిధ్యతకు ప్రతీకగా నిలిచింది.
సర్పంచ్ ప్రతిభకు మారుపేరయింది.**

తెలంగాణ, కుమ్రుం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, మార్లవాయి గ్రామం. ఆ గ్రామ సర్పంచ్ ప్రతిభ మంగళవారం నాడు (మే, 23వ తేదీ) ఇంటర్నేషనల్ బయో డైవర్సిటీ డే సందర్భంగా 'తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ' అవార్డు అందుకున్నారు కనక ప్రతిభ. తన ప్రతిభతో గ్రామాన్ని నందనవనంగా మార్చిన ఆమె సాక్షితో పంచుకున్న విశేషాలివి.

''మహిళా రిజర్వేషన్‌లో భాగంగా మా పంచాయితీని మహిళలకు కేటాయించారు. చదువుకున్న వాళ్లయితే బాగుంటుందని మా ఊరి వాళ్లందరూ 2019లో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగని నేను ఎక్కువేమీ చదువుకోలేదు. డిగ్రీ మొదటి సంవత్సరంలో ఉండగా పెళ్లయింది. ఊరిని బాగు చేయాలనే సంకల్పం ఉంటే ఈ చదువైనా చాలు. మా ఊరి జనాభా 708, మొత్తం కుటుంబాలు 130. ప్రాథమిక పాఠశాల, ఆశ్రమ పాఠశాల కూడా ఉంది. ఇక అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ భవనం ఉన్నాయి. నేను వచ్చిన తర్వాత 26 మంది మహిళలకు చేతన ఫౌండేషన్ ద్వారా టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించి, ఎస్‌బీఐ– ఆర్‌ఎస్‌ఈటీ సహకారంతో కుట్టు మిషన్‌లు ఇప్పించాను. వాళ్లకు చేతిలో పని ఉండడానికి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే ఏర్పాటు చేశాం. డ్వాక్రా గ్రూపులు పదకొండున్నాయి. డ్వాక్రా డబ్బుతో కొంత మంది కిరాణా దుకాణాలు పెట్టుకున్నారు.

వీధి వీధీ తెలుసు!

మా ఊరిలో ప్రతి వీధీ, ప్రతి కుటుంబమూ తెలుసు. బడి వయసు పిల్లలందరినీ బడికి పంపించాలని ఇంటింటికీ వెళ్లి చెబుతుంటాను. అలాగే పదేళ్లలోపు ఆడపిల్లలందరికీ 'సుకన్య సమృద్ధి యోజన' పథకం కింద బ్యాంకు ఖాతాలు తెరిపించాను. పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వ సహకారం బాగుంది. వీధులన్నీ సిమెంట్ రోడ్లు వచ్చాయి. అన్ని ఇళ్లకూ టాయిలెట్‌లున్నాయి. కిరోసిన్ దీపం వెలిగించాల్సిన అవసరం లేదు, అన్ని ఇళ్లకూ కరెంట్ ఉంది. వందకు పైగా ఇళ్లలో దీపం పథకం గ్యాస్ సిలిండర్‌లున్నాయి. చదువుకున్న వాళ్ల కోసం చిన్నపాటి వీధి గ్రంథాలయం కూడా పెట్టాం. అలాగే హరితహారంలో భాగంగా మొక్కలు నాటాం. గ్రామంలో ఏ మూలకెళ్లినా పచ్చదనం పరిఢవిల్లుతోంది. మంచినీటి సౌకర్యం, పరిశుభ్రతలో భాగంగా ఎప్పటికప్పుడు డ్రైనేజీ శుభ్రం చేయించడం, ప్లాస్టిక్ వాడకంలో విచక్షణ, తడిచెత్త– పొడి చెత్త పట్ల అవగాహన వంటివన్నీ జీవవైవిధ్య పురస్కారం ఎంపికకు ప్రమాణాలయ్యాయి.

- ఉత్తమ గ్రామ పంచాయితీ 2021 అక్టోబర్
- ఉత్తమ మహిళా సర్పంచ్ 2021 మార్చి 8
- జాతీయ స్థాయిలో సంసద్ ఆదర్శ గ్రామీణ యోజనలో ఉత్తమ గ్రామ పంచాయితీ
- పేదరికరహిత, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో మొదటి స్థానం
- బెస్ట్ బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ అవార్డు 2023



హైదరాబాద్‌లోని బి.ఎం. బిర్లా సైన్స్ సెంటర్, భాస్కర ఆడిటోరియమ్‌లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్ నుంచి అవార్డు అందుకున్న ప్రతిభ

అందరూ ఇంటిపన్ను కడతారు

మా ఊరిలో అంతా క్రమశిక్షణతో నడుచుకుంటారు. అందరూ ఇంటి పన్ను కడతారు. అంతకు ముందెప్పుడో ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయి. ఎక్కువ మందికి మంచి ఇళ్లున్నాయి. కొంతమంది పెంకుటిళ్లలో ఉంటే, ఇప్పటికీ కొంతమంది మట్టికప్పు ఇళ్లలోనే ఉన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మాత్రం రాలేదు. మా ఊరి వాళ్ల గొప్పమనసు ఏమిటంటే... ఊరి బాగు కోసం ఏ పని చేపట్టినా అంతా కలసి వస్తారు. అందరూ ఇంకుడు గుంతలు తవ్వుకున్నారు. జీవవైవిధ్యత నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడంలో సంతోషంగా ముందుకు వస్తారు. వీధులకు రెండువైపులా రకరకాల మొక్కలు నాటాం. గిరి వికాస్ పథకం ద్వారా వ్యవసాయానికి 30 బావులు తవ్వించాం. అంతకు ముందు ఇరవై బావులుండేవి. ఊరిలో ఎక్కువ మంది వ్యవసాయం చేస్తారు. ఒక్కొక్కరికి పదెకరాలకు తక్కువ లేకుండా భూమి ఉంది. అసలే భూమి లేని వాళ్లు కూడా ఉన్నారు. వాళ్లకు ఉపాధి హామీ పనుల కార్డు ఉంది. పొలాలకు గట్లు, చెరువు పూడిక తీయడం, పొలాల్లోకి వెళ్లడానికి మట్టిరోడ్లు వేయడం వంటి పనులు ఉపాధి హామీలో చేయిస్తాం. ఆకలి, పేదరికం మా ఊరి పొలిమేరలకు కూడా రావు. వ్యవసాయంతోపాటు ఆవులు, గేదెలు, మేకలు, కోళ్లు పెంచుకుంటారు. ప్రతి ఒక్కరూ పని చేస్తారు. సంతోషంగా జీవిస్తారు.

మా ఊరికి సర్పంచ్‌గా నేను తొలి మహిళను. మహిళ అయిన కారణంగా నన్ను తక్కువ చేసి చూడడం మా దగ్గర ఉండదు. అంతా అభిమానంగా ఉంటారు. ఊరందరూ ఒక మాట మీద ఉంటారు కాబట్టి నేను ఇన్ని పనులు చేయగలుగుతున్నాను'' అని గ్రామ తొలి మహిళగా తన అనుభవాలను వివరించారు ప్రతిభ.

– **వాకా మంజులారెడ్డి**, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

బ్యూటిప్స్

చల్లగా.. తాజాగా...

ఈ కాలం ఎండ వేడికి కమిలిపోయే చర్మానికి తిరిగి నిగారింపు రావాలంటే..

- ఎండనుంచి ఇంటికి వచ్చాక ఐస్ క్యూబ్‌తో ఎండ ప్రభావానికి లోనైన చర్మంపై మృదువుగా రబ్ చేయాలి. దీంతో చల్లగా ఉండటంతో పాటు, ట్యాన్ సమస్య బాధించదు.



- చెమట వాసన రాకుండా ఉండేందుకు డియోడరెంట్లు, పెర్ఫ్యూమ్‌లు ఈ కాలంలో ఎక్కువగా వాడుతుంటారు. ఇవి చర్మానికి నేరుగా స్ప్రే చేయడం వల్ల దురద పెట్టే అవకాశం ఉంది. దద్దుర్లూ రావచ్చు. అందుకని ధరించిన బట్టలపై మాత్రమే స్ప్రే చేసుకోవాలి.
- ఎన్ని నీళ్లు తాగినా ఎండతాకిడికి లోనైన చర్మం త్వరగా పొడిబారుతుంది. దీని వల్ల చర్మం ముడతలు పడే అవకాశమూ ఉంది. ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఇ–విటమిన్ శాతం ఎక్కువ ఉన్న బాడీ లోషన్ లేదా మాయిశ్చరైజర్ వాడితే చర్మం పొడిబారదు.
- టీ స్పూన్ తేనె, 10–15 చుక్కల నారింజ రసం, టేబుల్ స్పూన్ ఓట్స్, టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ కలిపి పేస్ట్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో ఉంచి, చల్లబడ్డాక ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో శుభ్రపరుచుకోవాలి. ఎండ ప్రభావం నుంచి ముఖచర్మం త్వరగా విశ్రాంతి పొందుతుంది.

మల్టీ టాలెంట్



మీరా @ బామ్మ ది గ్రేట్

అవార్డ్ విన్నింగ్ టీవీ సిరీస్ 'ది కుమార్స్ ఎట్ నెంబర్:42'లో మీరా స్యాల్ పోషించిన సుశీల అనే బామ్మ పాత్ర సూపర్ డూపర్ హిట్ అయింది. చాలామంది ప్రేక్షకులకు మీరా అంటే సుశీలమ్మే. ప్రతిష్ఠాత్మకమైన బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) ఫెలోషిప్‌కు ఎంపికైన మీరా తన కార్యాచరణకు విస్తృతరూపం ఇస్తోంది. ఔత్సాహిక కళాకారులకు అండగా నిలుస్తోంది...

కమేడియన్, రైటర్, ప్లే రైటర్, సింగర్, జర్నలిస్ట్‌గా బహుముఖ ప్రజ్ఞ చాటుకుంటున్న మీరా స్యాల్ బ్రిటన్‌లోని ఆసియన్ ప్రముఖులలో ఒకరిగా పేరు తెచ్చుకుంది.

మీరా తల్లిదండ్రులు సురీందర్ కౌర్, సురీందర్ స్యాల్ దిల్లీ నుంచి బ్రిటన్‌కు వలస వచ్చారు. వోల్వర్‌హాంప్టన్ నగరంలో పుట్టిన మీరాకు బాల్యం నుంచే కళలపై అమిత ఆసక్తి ఉండేది.

యూనివర్శిటీ ఆఫ్ మాంచెస్టర్‌లోని 'స్టీఫెన్ జోసెఫ్ స్టూడియో'లో చేరిన తరువాత తనలోని సృజనాత్మక కళ ఊపిరిపోసుకుంది.

యూనివర్శిటీ ఆఫ్ లీడ్స్‌లో ఎం.ఏ. డ్రామా, సైకోథెరపీ చదువుకుంది. మరో రచయితతో కలిసి రాసిన 'వన్ ఆఫ్ అజ్' నాటకానికి ఎంతో పేరు వచ్చింది. ఇంట్లోనుంచి పారిపోయి సినిమా స్టార్ అయిన యువతి పాత్రను ఈ నాటకంలో పోషించి భేష్ అనిపించుకుంది మీరా. 'నేషనల్ స్టూడెంట్ డ్రామా' అవార్డ్ అందుకుంది.

'వన్ ఆఫ్ అజ్'కు వచ్చిన అనూహ్యమైన స్పందన గమనించిన లండన్‌లోని 'రాయల్ కోర్ట్ థియేటర్' ఒక నాటకం కోసం మీరాతో మూడు సంవత్సరాల ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

ఇక రచయిత్రిగా 'అనితా అండ్ మీ' పుస్తకానికి ఎంతో గుర్తింపు వచ్చింది. రచయితల తొలి పుస్తకానికి ఇచ్చే ప్రఖ్యాత 'బెట్టీ ట్రాస్క్' అవార్డ్ గెలుచుకుంది. 'అనితా అండ్ మీ' నవల సినిమాగా వచ్చింది. ఈ సినిమాకు స్క్రిప్ట్ తానే సమకూర్చింది,

ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూర్చిన 'బాంబే డ్రీమ్స్'కు స్క్రిప్ట్ రైటర్‌గా తన ప్రత్యేకత చాటుకుంది. 1993లో ప్రముఖ బ్రిటిష్ ఫిల్మ్ డైరెక్టర్ గురీందర్ చద్దా తీసిన 'బజీ ఆన్ ది బీచ్' సినిమాకు స్క్రీన్‌ప్లే సమకూర్చింది.

'అనితా అండ్ మీ' తరువాత రాసిన 'లైఫ్ ఈజ్ నాట్ ఆల్ హా హా హీ హీ'



మీరా నటప్రతిభ

'ది హౌజ్ ఆఫ్ హిడెన్ మదర్స్' పుస్తకాలకు మంచి పేరు వచ్చింది.

ఇంటర్ నేషనల్ ఎమ్మీ అవార్డ్ విన్నింగ్ టీవీ సిరీస్ 'కుమార్స్ ఎట్ నెంబర్:42'లో మీరా పోషించిన 'సుశీల' అనే బామ్మ పాత్రకు ఎంతో గుర్తింపు వచ్చింది. చాలామంది ప్రేక్షకుల దృష్టిలో మీరా అంటే సుశీలే.

ఈ పాత్ర ఎంత పాపులర్ అయిందంటే 2021లో 'బీబీసి రేడియో4'లో 'గాసిప్ అండ్ గాడెసెస్' సిరీస్ కోసం సుశీలమ్మ తన అభిమానులను మరోసారి అలరించింది.

మీరాలోని మరో టాలెంట్ గానం.

పంజాబ్ గ్రామీణ ప్రాంతాలలోని జానపదాల నుంచి పాశ్చాత్యసంగీతం వరకు ఆమె గొంతు విప్పి పాడుతుంటే చుట్టుపక్కల వాళ్లు మంత్రముగ్ధులై వినాల్సిందే.

'నా బాధ్యతను మరింత పెంచింది. ప్రతిభావంతులైన ఎంతోమంది కళాకారులతో పనిచేసే అదృష్టం లభించింది' అంటూ 'బాఫ్టా' ఫెలోషిప్‌పై స్పందించింది 61 సంవత్సరాల మీరా.

ఫెలోషిప్‌లో భాగంగా మీరా ఎన్నో టాలెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహించనుంది. 'ఆర్ట్స్ ఛారిటీ'తో కలిసి ప్రత్యక్షంగా పనిచేయనుంది.

'సినిమాలు, రంగస్థలం సాహిత్య కళలపై అద్భుతమైన ప్రభావాన్ని చూపింది మీరా. ఆమె బహుముఖ ప్రజ్ఞాశాలి. ఈతరానికి స్ఫూర్తిని ఇచ్చే సృజనాత్మక శక్తి' అని ప్రశంసిస్తున్నారు 'బాఫ్టా' ప్రతినిధి జేన్ మిల్లీచిప్.

స్పృహ

అరటి హ్యాండ్‌బ్యాగులు!

వ్యాపారానికి పర్యావరణ స్పృహను జత చేసి ప్రయాణం మొదలుపెట్టింది 'రష్కి' కంపెనీ. బనానా బేస్డ్ లెదర్, ప్లాంట్–బేస్డ్ లెదర్ ప్రొడక్ట్స్‌తో మార్కెట్‌లో తన ప్రత్యేకతను చాటుకొని విజయం సాధించింది. 'మార్పు కోసం ప్రయత్నించడం మంచిదే!' అనే ఆశావహ దృక్పథంతో బయలుదేరిన 'రష్కి' తన ఉత్పత్తుల ద్వారా యువతరం ఆలోచనలలో మార్పు తీసుకువస్తోంది.





పర్యావరణ స్పృహ ఫ్యాషన్ డిజైన్‌లోకి కూడా వచ్చిన తరువాత కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయి. మన 'రూట్స్'లోకి వెళ్లి సంప్రదాయాలను పలకరిస్తున్నాయి. 'ఆహా' అనిపిస్తున్నాయి.

శివాని పోపట్‌కు కళాశాల రోజుల నుంచి పర్యావరణ విషయాలపై అవగాహన ఉంది. ఆ అవగాహనే పునాదిగా తనలాంటి ఆలోచనలే ఉన్న రాహుల్ జైన్, రుస్తంలతో కలిసి బెంగళూరు కేంద్రంగా 'రష్కి' అనే స్టార్టప్‌కు శ్రీకారం చుట్టింది.

దీనికి ముందు పర్యావరణ సంబంధిత విషయాలు, కంఫర్టబుల్ డిజైన్‌లను దృష్టిలో పెట్టుకొని ఎంతో రిసెర్చ్ చేసింది.

'ఫ్యాషన్ అనేది కేవలం సౌందర్యానికి మాత్రమే పరిమితమైనది కాదు. దానికి పర్యావరణ స్పృహ కూడా తోడు కావాలి' అని రష్కి నమ్మింది.

వినియోగదారులు ఇష్టపడే లైఫ్‌స్టైల్ బ్రాండ్స్‌లో తమది ఒకటి కావాలనే లక్ష్యంతో బయలుదేరిన 'రష్కి' తక్కువ కాలంలోనే విజయం సాధించింది.

మరిన్ని స్టార్టప్‌లకు ధైర్యాన్ని ఇచ్చింది. 'యువతరం ఫ్యాషన్‌కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తుందనేది నిజం కాదు. వారి ఎంపిక (లైఫ్‌స్టైల్ ఛాయిస్) అనేది పర్యావరణంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో స్పష్టంగా వివరించగలిగితే వారు మార్పుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇతరులు కూడా మారేలా ప్రేరణ ఇస్తారు' అంటోంది శివాని.

తమ బ్యాగులు, యాక్సెసరీలకు ముందు 'క్రుయాల్టీ–ఫ్రీ' అనే వాక్యాన్ని చేర్చి ఎంతోమందికి దగ్గరైంది రష్కి. 'రిమూవ్ ది ట్యాగ్' క్యాంపెయిన్‌లో పాలుపంచుకున్న శివాని ఒక వీడియోలో తన అభిప్రాయాన్ని ఇలా పంచుకుంది...



శివాని

'మేల్ ఎంటర్‌ప్రెన్యూర్, ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్, మామ్ ఎంటర్‌ప్రెన్యూర్... ఇలా ట్యాగ్‌లు ఇవ్వడంతో పాటు వారికి తమదైన నిర్వచనాలు ఇస్తుంటారు. ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌లకు పరిమితులు ఉంటాయని చెప్పకనే చెబుతుంటారు. అయితే జెండర్ అనేది సామర్థ్యాన్ని నిర్ణయించే ప్రమాణం కాదు. ఎంటర్‌ప్రెన్యూర్‌గా స్త్రీ అయినా పురుషుడు అయినా ఎదుర్కొనే స్ట్రగుల్ ఒకటే. చిన్న విజయమా, పెద్ద విజయమా అనేది కాదు... ఏ విజయమైనా ముఖ్యమే'

విశేషం ఏమిటంటే కొందరు ఇంటర్నెట్ సెలబ్రిటీలు 'రష్కి'కి సహకారం అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడం. 'ముందుకు వెళ్లాలనే సంకల్పం గట్టిగా ఉంటే మనల్ని ఏ శక్తీ వెనక్కి లాగదు' అంటోంది శివాని. 'రష్కి' కంపెనీ ప్రస్తుతం పర్యావరణ హిత పాదరక్షల మార్కెట్‌పై దృష్టి పెట్టింది.

సీబీఐ చిలుక 'కొత్త పలుకు'

వివేకా హత్య కేసులో తొలగిన సీబీఐ ముసుగు



సాక్షి, అమరావతి: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో సీబీఐ ముసుగు పూర్తిగా తొలగిపోయింది. లోపల ఉన్నదంతా పచ్చ కుట్రేనని వెల్లడైంది. టీడీపీ పాడుతున్న పాత పాటనే సీబీఐ న్యాయస్థానంలో తన అఫిడవిట్‌లో శుక్రవారం వినిపించింది. సీబీఐలో కొందరు అధికారులు పదవీ విరమణ, స్థాన చలనానికి ముందు టీడీపీ ముఖ్య నేతల ప్రలోభాలకు గురై వారు చెప్పినట్టుగా అఫిడవిట్ పేరుతో కుట్రకు తెరతీసింది. వైఎస్ వివేకానంద రెడ్డి మృతి చెందారని ఆయన పీఏ కృష్ణారెడ్డి అందరికంటే ముందు గుర్తించారన్నది నాలుగేళ్లుగా ముక్త కంఠంతో చెబుతున్న మాట. అప్పట్లో టీడీపీ ప్రభుత్వం నియమించిన సిట్ కూడా అదే విషయం చెప్పింది. కానీ టీడీపీ ఆరు నెలలుగా కుట్రపూరితంగా ఓ వాదనను తెరపైకి తెచ్చింది. వివేకా మృతి చెందిన విషయం ఆయన పీఏ కంటే ముందే ఎంపీ అవినాశ్ రెడ్డి.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెప్పారని దుష్ప్రచారం చేస్తోంది. సరిగ్గా అదే అసంబద్ధ ఆరోపణను సీబీఐ శుక్రవారం తన అఫిడవిట్‌లో పేర్కొనడం విస్మయ పరుస్తోంది. పైగా ఏమాత్రం సాంకేతికంగా చెల్లుబాటుగాని ఐపీడీఆర్ (ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ డీటైల్ రికార్డ్) నివేదిక అంటూ ప్రజల కళ్లకు గంతలు కట్టేందుకు యత్నించింది. ఐపీడీఆర్ నివేదిక అంటూ సీబీఐ చెప్పడమే ఆ అఫిడవిట్ పూర్తిగా కట్టు కథ అని... అభూతకల్పనలు, నిరాధార అభియోగాలేనని నిపుణులే స్పష్టం చేస్తున్నారు. 2019 మార్చి 14 రాత్రే కాదు... అంతకు 20 రోజుల ముందు 20 రోజుల తర్వాత కూడా ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ ఐపీడీఆర్ డేటా అదేరీతిలో చూపిస్తోంది. అర్ధరాత్రి వేళల్లో కూడా ఆయన ఫోన్‌కు సంబంధించి ఐపీడీఆర్ డేటా పనిచేస్తునే ఉన్నట్టుగా వెల్లడిస్తోంది. రోజూ ఎక్కువ సేపు ఫోన్ మాట్లాడేవారి ఐపీడీఆర్ డేటా అలానే చూపిస్తూ ఉంటుంది. ఎందుకంటే ఆ ఫోన్‌కు సంబంధించి బైట్స్ అప్‌లోడ్, డౌన్‌లోడ్‌లకు ఆ సమయం తీసుకుంటూ ఉంటుంది. మరి సీబీఐ ఆ ముందు 20 రోజులు, తర్వాత 20 రోజులు ఐపీడీఆర్ డేటాను ఎందుకు ప్రస్తావించ లేదు? ఎందుకంటే అది చాలా సాధారణమైన విషయం కాబట్టి ఉద్దేశపూర్వకంగా విస్మరించింది.

సునీత, నర్రెడ్డి, బీటెక్ రవిల ఐపీడీఆర్ డేటా కూడా అంతే..

ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ ఐపీడీఆర్ డేటానే కాదు.. వివేకానందరెడ్డి కుమార్తె సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర రెడ్డి, టీడీపీ నేత బీటెక్ రవి, ఆయన స్నేహితుడు ఎర్ర గంగిరెడ్డి ఫోన్ల ఐపీడీఆర్ డేటా కూడా అలానే చూపించింది. 2019 మార్చి 14న రాత్రి కూడా వారి ఫోన్లు పని చేస్తున్నట్టుగానే ఐపీడీఆర్ వెల్లడిస్తోంది. అంటే వివేకా హత్యకు వారు కుట్ర పన్నినట్టు భావించ వచ్చు కదా. అందులోనూ వివేకానందరెడ్డి రెండో వివాహంతో ఆ కుటుంబంలో ఆస్తి, రాజకీయ వారసత్వ విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. బీటెక్ రవితో రాజకీయ విభేదాలు, ఎర్ర గంగిరెడ్డితో భూవివాదాలు ఉన్నాయన్నది బహిరంగ రహస్యమే. వారంతా సన్నిహితులు కూడా. మరి సీబీఐ అధికారులు సునీత, ఆమె భర్త రాజశేఖరరెడ్డి, బీటెక్ రవి, ఎర్ర గంగిరెడ్డిల ఫోన్ల ఐపీడీఆర్ డేటా గురించి ఎందుకు ప్రస్తావించ లేదు? ఆ డేటా ఆధారంగా వారే వివేకా హత్య చేయించి ఉంటారని ఎందుకు భావించడం లేదు? అంటే సీబీఐ అధికారులు ఏవో అదృశ్య శక్తుల ప్రభావానికి లోనై కేసు విచారణ కంటే ముందే ఓ నిర్ణయానికి వచ్చి ఆ దిశగానే ఎంపీ అవినాశ్‌కి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్నది స్పష్టమైంది.

ఫోన్ చేశారా.. మెసేజ్ చేశారా అన్నది కూడా నిర్ధారించలేం..

ఫోన్‌లో వాడిన మొబైల్ డేటాను బట్టి ఒక ఫోన్ నుంచి మరొకరికి ఫోన్ చేశారా? మెసేజ్ చేశారా అన్నది కూడా నిర్ధారించడం సాధ్యం కాదు. మొబైల్ డేటా ఆధారంగా ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్ మెసేజ్‌లు, ఫేస్‌బుక్ డేటాను విభజించి, విశ్లేషించే పరిజ్ఞానం 2020 వరకు లేనే లేదు. ఇప్పటికీ సాధికారికంగా లేదు. మరి సీబీఐ ఫోన్ మొబైల్ డేటాను బట్టి ఎంపీ అవినాశ్ రెడ్డి.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఫోన్ చేసినట్టు ఎలా నిర్ధారణకు వచ్చింది?

సీబీఐ ఫోన్ నంబర్లు ఎందుకు చెప్పలేకపోయింది?

2019 మార్చి 15 తెల్లవారు జామున ఎంపీ అవినాశ్ రెడ్డి ఏ మొబైల్ నంబర్ నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంబంధించిన ఏ మొబైల్ నంబర్‌కు ఫోన్ చేశారో సీబీఐ ఎందుకు వెల్లడించ లేకపోయింది? ఫోన్ చేసి ఉంటే ఆ రెండు నంబర్లు చెప్పాలి కదా? ఆ నంబర్లు చెబితే వాటి కాల్ రికార్డ్ డేటా ఎప్పటికీ అందుబాటులో ఉంటుంది. అందులో పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి. దీన్ని బట్టి ఆ రోజు తెల్లవారుజామున ఎంపీ అవినాశ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేయలేదన్న వాస్తవం వెల్లడవుతుంది. అందుకే సీబీఐ ఆ ఫోన్ నంబర్లను తన అఫిడవిట్‌లో ప్రస్తావించలేకపోయింది.

ఆధారాలు ధ్వంసం చేయాలంటే అర్ధరాత్రే చేసేవారు కదా..

వైఎస్ వివేకా హత్యా స్థలంలో సాక్ష్యాధారాలను ఉదయ్‌కుమార్ రెడ్డి ద్వారా ఎంపీ అవినాశ్ రెడ్డి 2019 మార్చి 15న ఉదయం 7.30 గంటల సమయంలో ధ్వంసం చేయించారంటూ సీబీఐ మరో నిరాధార అభియోగాలు మోపింది. వివేకా హత్య తర్వాత తెల్లవారు జామున 4గంటలకు ఉదయ్‌కుమార్ రెడ్డి.. ఎంపీ అవినాశ్‌రెడ్డిని కలిశారని సీబీఐ పేర్కొంది. ఐపీడీఆర్ డేటా ద్వారా ఆ విషయాన్ని నిర్ధారించామని చెప్పింది. పరస్పర విరుద్ధంగా ఉన్న ఈ రెండు అంశాలను పరిశీలిస్తే సీబీఐ అభియోగాలు పూర్తి అవాస్తవం అన్నది తేటతెల్లమవుతోంది. సీబీఐ చెప్పేదే నిజమైతే అప్పుడే ఆధారాలు ధ్వంసం చేయమని అవినాశ్ చెప్పేవారు కదా.. అసలు ఉదయ్‌కుమార్ రెడ్డి ఆరోజు తెల్లవారుజామున అవినాశ్‌ని కలవనే లేదు.

తీవ్రంగా పరిగణిస్తున్న వైఎస్సార్‌సీపీ

టీడీపీ కుట్రలో భాగస్వాములై కొందరు సీబీఐ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై వైఎస్సార్‌సీపీ తీవ్రంగా స్పందించింది. ఏమాత్రం హేతుబద్ధంగాని ఐపీడీఆర్ నివేదిక పేరిట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విషం చిమ్మేందుకు బరితెగించిన అధికారులపై.. సాంకేతికంగా ఐపీడీఆర్ హేతుబద్ధత, టెలికాం మార్గదర్శకాలు వెల్లడిస్తున్న అంశాల ఆధారంగా న్యాయపరమైన చర్యలకు సిద్ధమవుతోంది.

ఐపీడీఆర్ ఎలా పనిచేస్తుందో తెలియదా?

వివేకానందరెడ్డి హత్యకు ముందు, ఆ తర్వాత అవినాశ్ రెడ్డి ఫోన్ కాల్స్ ఉన్నాయంటూ సీబీఐ చేసిన అభియోగాలు పూర్తి అహేతుకం. ఫోన్ కాల్స్ ఉన్నాయంటూ ఐపీడీఆర్ డేటా పేరిట సీబీఐ ఏకంగా న్యాయస్థానాన్ని పక్కదారి పట్టించేందుకు యత్నించడం విస్మయ పరుస్తోంది. అసలు ఐపీడీఆర్ ఎలా పని చేస్తుందనే కనీస సాంకేతిక అవగాహన కూడా సీబీఐకి లేదా అనే సందేహం కలుగుతోంది. ఐపీడీఆర్ ఫోన్ బైట్స్‌ను నిరంతరం అప్‌లోడ్, డౌన్‌లోడ్ చేస్తూనే ఉంటుంది. ఫోన్ ఆన్‌లో ఉన్నంతసేపు మనం ఫోన్ మాట్లాడుతున్నా లేకపోయినా సరే అది బైట్స్‌ను అప్‌లోడ్, డౌన్‌లోడ్ చేసుకుంటూ ఉంటుంది. అంటే మనం మొబైల్ యాప్‌లు వాడకపోయినాసరే అవి నిరంతరం పని చేస్తునే ఉంటాయి. సర్వర్ ఆ డాటాను తీసుకుంటూనే ఉంటుంది. సాధారణంగా రాత్రి వేళల్లో సర్వర్ డాటాను తీసుకుంటూ ఉంటుంది. ఎందుకంటే ఆ సమయంలో ఫోన్లు వాడరు కాబట్టి, ఆ ఫోన్లకు సంబంధించిన బ్యాకప్ తీసుకుంటూ ఉంటుంది. రోజూ ఎక్కువ సేపు ఫోన్లు మాట్లాడేవారు, వాట్సాప్, ఫేస్‌బుక్ ఎక్కువుగా వాడేవారి ఫోన్ డాటాను అర్ధరాత్రి వేళల్లో మరింత ఎక్కువ సేపు ఐపీడీఆర్ అప్‌లోడ్, డౌన్లోడ్ చేస్తూ ఉంటుంది. అది నిరంతరం జరిగే ప్రక్రియ. కాబట్టి డాటా బర్న్ అవుతునే ఉంటుంది. ఆ సమయంలో ఐపీడీఆర్ నివేదిక తీసుకుంటే ఫోన్‌లో మొబైల్ డాటా బర్న్ అవుతున్నట్టుగానే కనిపిస్తుంది. అంత మాత్రాన ఫోన్ మాట్లాడినట్టు కాదు. కాబట్టి ఐపీడీఆర్ డాటాను బట్టి ఒక ఫోన్‌ను ఓ నిర్దిష్ట సమయంలో ఉపయోగించినట్టుగాని, ఆ సమయంలో వారు ఫోన్ మాట్లాడారని చెప్పడంగానీ సాధ్యం కాదు. ఇది టెలీకమ్యూనికేషన్ల ప్రొటోకాల్ వెల్లడిస్తున్న వాస్తవం. అటువంటిది ఎంపీ అవినాశ్ రెడ్డి 2019 మార్చి 14 రాత్రి వివేకా హత్యకు ముందు.. ఆ తర్వాత కూడా ఫోన్లో మాట్లాడారని ఐపీడీఆర్ డేటా ఆధారంగా సీబీఐ చెప్పడం విడ్డూరం. 2019 మార్చి 15 తెల్లవారుజామునే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడారని ఐపీడీఆర్ నివేదిక ద్వారా తెలుసుకున్నామని చెప్పడం అహేతుకం. ఇది అసంబద్ధమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఐపీడీఆర్ డేటాను బట్టి ఒకరు ఆ సమయంలో ఫోన్ మాట్లాడారని చెప్పడం సాధ్యం కాదని, కేవలం సీబీఐ దురుద్దేశ పూరితంగానే ఈ విషయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరును ప్రస్తావించిందన్నది స్పష్టమవుతోంది.

అవినాశ్ ఫోన్ చేసింది 2019 మార్చి 15 ఉదయం 6.30కే..

వైఎస్ వివేకానందరెడ్డి మృతి చెందారనే విషయాన్ని చెప్పేందుకు ఎంపీ అవినాశ్ రెడ్డి 2019 మార్చి 15న ఉదయం 6.30 గంటలకే తొలిసారిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయకుడి నంబరుకు ఫోన్ చేసి చెప్పారు. ఆ కాల్ రికార్డులు ఉన్నాయి కూడా. ఆ రోజు ఉదయం 6.10 గంటలకి పీఏ కృష్ణారెడ్డి తొలిసారిగా వివేకానందరెడ్డి మరణించారన్న విషయాన్ని గుర్తించారు. ఆ వెంటనే ఆయన భార్య సౌభాగ్యమ్మ, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, పెద్ద బావమరిది నర్రెడ్డి శివ ప్రకాశ్ రెడ్డిలకు ఫోన్ చేసి సమాచారం తెలిపారు. అనంతరం నర్రెడ్డి శివ ప్రకాశ్ రెడ్డి ఉదయం 6.20 గంటల సమయంలో ఎంపీ అవినాశ్ రెడ్డికి ఫోన్ చేసి వివేకానందరెడ్డి మృతి చెందారనే విషయాన్ని చెప్పారు. వెంటనే వివేకా నివాసానికి వెళ్లిన అవినాశ్ రెడ్డి ఆయన మృతదేహాన్ని చూసి వెంటనే బయటకు వచ్చారు. ఆ తర్వాత 6.30 గంటల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయకుడి ఫోన్‌కు కాల్ చేసి వివేకా మృతి చెందిన విషయాన్ని తెలిపారు. అంటే వివేకా మృతి చెందారనే విషయం ఆయన కుటుంబ సభ్యులకు తెలిసిన తర్వాతే ఎంపీ అవినాశ్ రెడ్డికి.. ఆ తర్వాతే ఎంపీ ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెలిసింది. ఈ విషయాన్ని పీఏ కృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డి కాల్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. వాస్తవం ఇలా ఉంటే.. వివేకా మృతి చెందిన విషయం పీఏ కృష్ణారెడ్డి కంటే ముందే వైఎస్ అవినాశ్‌రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు తెలుసంటూ సీబీఐ అభూతకల్పనలు సృష్టించి దుష్ప్రచారానికి పాల్పడటం వెనుక టీడీపీ ప్రలోభాలు, కుట్ర ఉన్నాయన్నది స్పష్టమవుతోంది.

కమిట్మెంట్‌కు కట్టుబడి కట్టు కథ!

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తును తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభావితం చేసేందుకు టీడీపీ మొదటి నుంచీ పన్నాగం పన్నుతూనే ఉంది. ఆ పార్టీ అధినేత చంద్రబాబు, ఆయనకు వంతపాడే బీజేపీలోని టీడీపీ నేతలు, ఆ పార్టీకి కొమ్ముకాసే పచ్చ మీడియా అందులో ప్రధాన పాత్రధారులుగా మారారన్నది సుస్పష్టం. రిటైర్ అవ్వబోతున్న కొందరు సీబీఐ అధికారులను ప్రలోభాలకు గురి చేశారన్నది సర్వత్రా బహిరంగ రహస్యంగా మారింది. ఆ ప్రకారం ఎంపీ అవినాశ్ రెడ్డిని ఎలాగైనా అరెస్టు చేయించాలన్నది ఒప్పందం. అందుకోసం టీడీపీ భారీగా నిధులు వెదజల్లినట్టు సమాచారం. అందుకే సీబీఐ ఇటీవల హఠాత్తుగా దూకుడు పెంచింది. ఎంపీ అవినాశ్ రెడ్డి దర్యాప్తునకు ఎంతగా సహకరిస్తున్నాసరే ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికి ఆయన ఏడుసార్లు సీబీఐ ఎదుట విచారణకు హాజరయ్యారు. అయినా సరే ఆయన విచారణకు సహకరించడం లేదంటూ సీబీఐ అధికారులు అసంబద్ధ అభియోగాలు చేస్తూ న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తున్నారు. గత మూడు రోజుల్లో ఎలాగైనా సరే ఎంపీ అవినాశ్‌ను అరెస్టు చేయాలని కొందరు సీబీఐ ఉన్నతాధికారులు ప్రయత్నించారు. అందుకు తగ్గట్టుగానే టీడీపీ అనుకూల పచ్చ మీడియా చానళ్లు రోజుల తరబడి టీవీలలో చర్చలు నిర్వహిస్తూ వస్తున్నాయి. కానీ ఎంపీ అవినాశ్‌రెడ్డిని అరెస్టు చేయలేమని ఓ ఉన్నతాధికారి గుర్తించారు. కానీ టీడీపీతో కుదుర్చుకున్న కమిట్మెంట్‌కు న్యాయం చేసేందుకు ఆయన కొత్తకుట్రకు తెరతీశారు. 'మీరు ఉండగా ఎంపీ అవినాశ్ రెడ్డిని అరెస్టు చేయలేకపోతే... కమిట్మెంట్‌కు లోబడి మరొకటి చేయండి' అని టీడీపీ పెద్దల నుంచి ఆయనకు సందేశం అందినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే వివేకా మృతి గురించి ఎంపీ అవినాశ్ రెడ్డికి.. ఆయన ద్వారా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి తెలిసి ఉంటుందని సీబీఐ తన అఫిడవిట్‌లో పేర్కొంది. ఒప్పందంలో భాగంగా రాజధానిలో పేదలకు ప్రభుత్వ ఇళ్ల స్థలాల పంపిణీ నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, టీడీపీ మహానాడులో ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు ఓ అంశాన్ని అందించేందుకే సీబీఐ అధికారి ఇంతటి దుర్మార్గానికి పాల్పడినట్టు స్పష్టమవుతోంది. దీనిని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా పరిగణిస్తూ న్యాయపరమైన చర్యలకు ఉపక్రమిస్తోంది.

అది హత్య అని డాక్టరైన సునీతకు తొలుత తెలీదా?

స్వయంగా డాక్టర్ అయిన సునీత వివేకానందరెడ్డి మృతదేహం ఫొటోలతో న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించేందుకు యత్నించడం విస్మయ పరుస్తోంది. ఆమె తరఫు న్యాయవాదులు వివేకానందరెడ్డి మృతదేహం ఫొటోలను న్యాయస్థానానికి చూపిస్తూ వాటిని చూస్తే ఎవరికైనా అది హత్య అని తెలుస్తుంది కదా.. అని చెప్పుకొచ్చారు. కానీ వాస్తవం ఏమిటంటే.. వివేకానందరెడ్డి మృతదేహాన్ని ఆయన టైపిస్ట్ ఇనయతుల్లా ఫొటోలు తీశారు. ఆ ఫొటోలను పీఏ కృష్ణారెడ్డి.. సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డిలకు పంపారు. ఆ ఫొటోలు చూసిన తర్వాత కూడా వారు అది హత్య అని చెప్పనే లేదు. పైగా తాము వచ్చే వరకు వివేకా రాసిన లేఖ, ఆయన సెల్‌ఫోన్ దాచి పెట్టమని చెప్పారు. మరి డాక్టర్ అయిన సునీత తన తండ్రి మృతదేహం ఫొటోలను చూసి అది హత్యేనని వెంటనే ఎందుకు చెప్పలేదు? సునీత తరఫు న్యాయవాదులు న్యాయస్థానానికి శుక్రవారం చూపిన ఫొటోలు మృతదేహం పోస్టుమార్టం టేబుల్‌పై ఉన్నప్పటి ఫొటోలు. ఆ ఫొటోలను టీడీపీ బాగా రిజల్యూషన్ పెంచి ఒక బుక్‌లెట్‌లో ప్రచురించింది. ఈ ఫొటోలు చూపుతూ.. ఎవరికైనా అది హత్య అని తెలీదా అని ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. అవినాశ్ రెడ్డి వెళ్లేసరికి వివేకా మృతదేహం బాత్రూమ్‌లో కమోడ్ వద్ద గోడకు చేరబడి ఉంది. ఆ కోణంలో గాయాలు ఏవీ కనిపించనే లేదు. ఆయన వెంటనే బయటకు వచ్చేశారు. వివేకా మృతి విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పేందుకు ఫోన్లు చేశారు.

సినిమా

టైటిల్‌కి డేట్ ఫిక్స్



మహేశ్‌బాబు

హీరో మహేశ్ బాబు ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్. మహేశ్‌బాబు హీరోగా నటిస్తున్న తాజా సినిమా టైటిల్‌ను సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఈ నెల 31న అధికారికంగా ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఎంపిక చేసిన కొన్ని థియేటర్స్‌లో మహేశ్‌బాబు ఫ్యాన్స్ చేతుల మీదగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ వీడియోను విడుదల చేసేలా చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. 'అతడు', 'ఖలేజా' చిత్రాల తర్వాత హీరో మహేశ్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ ఫిల్మ్ ఇది. ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. జూన్ మొదటివారంలో ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఆరంభం కానున్నట్లు తెలిసింది. కాగా ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించి విభిన్న రకాల టైటిల్స్ తెరపైకి వచ్చినప్పటికీ 'గుంటూరు కారం', 'ఊరికి మొనగాడు' టైటిల్స్‌లో ఏదొకటి ఖరారు అయ్యే చాన్స్ ఉందని సమాచారం. మరి.. వేరే ఏదైనా టైటిల్ తెర పైకి వస్తుందా? అనేది చూడాలి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది.

మళ్లీ సెట్...



అల్లు అర్జున్

హీరో అల్లు అర్జున్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన 'జులాయి', 'సన్నాఫ్ సత్యమూర్తి', 'అల.. వైకుంఠపురములో..' సినిమాలకు మంచి ప్రేక్షకాదరణ లభించింది. వీరి కాంబినేషన్‌లో మరో సినిమా వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల త్రివిక్రమ్ చెప్పిన ఓ స్టోరీ లైన్ అల్లు అర్జున్‌కు బాగా నచ్చిందట. దీంతో త్రివిక్రమ్‌తో సినిమా చేసేందుకు అల్లు అర్జున్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ నిర్మించనుందట. ప్రస్తుతం 'పుష్ప: ది రూల్'తో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇటు మహేశ్‌బాబు సినిమాతో త్రివిక్రమ్ బిజీ. సో... వీరి కమిట్‌మెంట్స్ పూర్తయ్యాక అల్లు అర్జున్, త్రివిక్రమ్ సినిమా సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంటుందేమో?

దర్శక-నిర్మాత కె. వాసు మృతి



ప్రముఖ, దర్శక-నిర్మాత కె. వాసు (72) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో (కిడ్నీ సంబంధిత వ్యాధి) బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో రెండు నెలలుగా చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. 1951, జనవరి 15న కె. వాసు జన్మించారు. ఆయన అసలు పేరు కొల్లి శ్రీనివాసరావు. ప్రముఖ దర్శకుడు కె. ప్రత్యగాత్మ తనయుడే కె. వాసు. తండ్రి, సోదరుడు హేమాంబరధరరావు దర్శకులు కావడంతో దర్శకత్వంపై మక్కువ పెంచుకున్నారు వాసు. తండ్రి ప్రత్యగాత్మ వద్ద 'ఆదర్శ కుటుంబం, మనసు మాంగల్యం, పల్లెటూరి బావ' వంటి సినిమాలకు అసోసియేట్‌గా చేశారు. తన 22 ఏళ్ల వయసులోనే 'ఆడపిల్లల తండ్రి' అనే సినిమాకు దర్శకత్వం వహించి, నిర్మించారు వాసు. ఆ చిత్రం తర్వాత చిరంజీవి హీరోగా 'ప్రాణం ఖరీదు' సినిమాని తెరకెక్కించారాయన. చిరంజీవి తొలి సినిమా 'పునాది రాళ్లు' అయినా 'ప్రాణం ఖరీదు' (1978) ముందు రిలీజైంది. చిరంజీవితో 'ఆరని మంటలు, కోతల రాయుడు, అల్లుళ్లొస్తున్నారు' వంటి సినిమాలూ తెరకెక్కించారు కె. వాసు. అలాగే 'తోడు దొంగలు, పల్లెటూరి పెళ్లాం, ఇంట్లో శ్రీమతి వీధిలో కుమారి, శ్రీ షిర్డీ సాయి బాబా మహత్యం', 'అయ్యప్పస్వామి మహత్యం' వంటి పలు చిత్రాలకు దర్శకత్వం వహించారు. 'శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం' సూపర్ హిట్ భక్తిరస చిత్రంగా నిలిచింది. 'గజిబిజి' (2008) కె.వాసు చివరి చిత్రం. కాగా 1982లో రత్నకుమారిని వివాహం చేసుకున్నారు వాసు. వీరికి అన్నపూర్ణ, దీప్తి సంతానం. ఆయన మృతిపట్ల చిరంజీవితో పాటు పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. శనివారం మహాప్రస్థానంలో కె. వాసు అంత్యక్రియలు జరుగుతాయి.



అనిల్, అశ్విన్, సాయిధరమ్, నందిత, గంగపట్నం శ్రీధర్

ట్రైలర్ అదిరిపోయింది

- సాయిధరమ్ తేజ్

''క్రికెట్ వల్ల అశ్విన్‌తో నాకు పరిచయం ఏర్పడింది. అశ్విన్ హీరోగా నటించిన 'హిడింబ' ట్రైలర్ లాంచ్‌కు రావడం సంతోషంగా ఉంది. ట్రైలర్ అదిరిపోయింది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి'' అన్నారు సాయిధరమ్ తేజ్. అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హిడింబ'. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సాయిధరమ్ ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. అశ్విన్‌బాబు మాట్లాడుతూ– ''హిడింబ' నా కెరీర్‌లో హయ్యెస్ట్ బడ్జెట్ మూవీ. ఈ సినిమా అందర్నీ ఎంటర్‌టైన్ చేస్తుంది'' అన్నారు. ''ఈ సినిమాలో చాలా కీలకమైన పాత్ర చేశాను'' అన్నారు నందితా శ్వేత. ''ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ నుంచి హిస్టారికల్ ఫిక్షన్‌కు వెళ్లే చిత్రమిది. అశ్విన్ యాక్టింగ్ స్కిల్స్ ఈ సినిమాతో తెలుస్తాయి'' అన్నారు అనిల్. ''అశ్విన్ సపోర్ట్ వల్ల ఈ ప్రాజెక్ట్ సాధ్యమైంది. త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం'' అన్నారు నిర్మాతలు. ఈ సినిమాకు సంగీతం: వికాస్ బాడిస, కెమెరా: బి. రాజశేఖర్.

ప్రియమైన థ్రిల్



అశోక్, లీషా

అశోక్ కుమార్, లీషా ఎక్లెయిర్స్ హీరో హీరోయిన్‌గా ఏజే. సుజిత్ దర్శకత్వం వహించిన సైకో థ్రిల్లర్ 'ప్రియమైన ప్రియ'. గోల్డెన్ గ్లోరి బ్యానర్ పై సీతారామ్ యాదవ్ నిర్మాణ నిర్వహణ సారథ్యంలో సుజిత్, బాబు నిర్మించారు. త్వరలోనే ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ఆడియో, ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ వేదికపై హీరో అశోక్ మాట్లాడుతూ– ''మంచి సైకో థ్రిల్లర్ ఫిల్మ్ ఇది. ఈ చిత్రంలో నేనే హీరో, నేనే సైకో. యాక్టర్‌గా నన్ను నేను ప్రూవ్ చేసుకునే చిత్రమిది'' అన్నారు. ''మ్యూజిక్ డైరెక్టర్‌గా నా కెరీర్‌లో వందో చిత్రం ఇది'' అన్నారు శ్రీకాంత్ దేవా. నిర్మాతల మండలి అధ్యక్షుడు కేఎల్ దామోదర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: షా, సహ-నిర్మాత: కె. లక్ష్మీకాంత్.

టాలీలో మాలీ హవా

'ప్రతిభకి భాషతో సంబంధం లేదు' అనే మాట చిత్ర పరిశ్రమలో తరచుగా వినిపిస్తుంటుంది. టాలెంటెడ్ ఆర్టిస్టులు ఏ భాషలో ఉన్నా తెలుగు పరిశ్రమ సాదర స్వాగతం పలుకుతుంది. ప్రస్తుతం తెలుగులో సెట్స్‌పై ఉన్న పలు చిత్రాల్లో జయరామ్, పృథ్వీరాజ్ సుకుమారన్, ఫాహద్ ఫాజిల్, దేవ్ మోహన్, జోజూ జార్జ్, సుదేశ్ నాయర్.. వంటి పలువురు మలయాళ నటులు కీలక పాత్రలతో హవా సాగిస్తున్నారు. ఈ మాలీవుడ్ నటులు చేస్తున్న తెలుగు చిత్రాలపై ఓ లుక్కేద్దాం.

బిజీ బిజీగా...

'భాగమతి.. అల వైకుంఠపురములో, రాధేశ్యామ్, ధమాకా... ఇలా వరుసగా తెలుగు సినిమాలు చేశారు మలయాళ సీనియర్ నటుడు జయరామ్. నెగటివ్, పాజిటివ్ క్యారెక్టర్స్‌తో తెలుగులో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వం వహిస్తున్న 'గేమ్ ఛేంజర్'తో పాటు మహేశ్‌బాబు హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న చిత్రంలో జయరామ్ కీలక పాత్ర చేస్తున్నారు.

అదిరే ఎంట్రీ

మలయాళం స్టార్ హీరోల్లో ఒకరైన ఫాహద్ ఫాజిల్ 'పార్టీ లేదా పుష్పా..' అంటూ తెలుగులోకి అడుగుపెట్టారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్' చిత్రంలో పోలీస్ ఆఫీసర్ భన్వర్ సింగ్ షెకావత్ పాత్రతో అదిరే ఎంట్రీ ఇచ్చారు ఫాహద్. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'పుష్ప 2: ది రూల్' చిత్రంలోనూ భన్వర్ సింగ్ షెకావత్ పాత్రలో నటిస్తున్నారు ఫాహద్ ఫాజిల్. 'పుష్ప' మొదటి భాగంలో ఆయన పాత్ర నిడివి తక్కువగానే ఉన్నా రెండో భాగంలో మాత్రం పూర్తి స్థాయిలో ఉంటుందని టాక్.

పదమూడేళ్ల తర్వాత...

మాలీవుడ్‌లో ఓ వైపు స్టార్ హీరోగా దూసుకెళుతూ మరోవైపు డైరెక్టర్‌గా (లూసిఫర్, బ్రో డాడీ) ప్రతిభ చూపిస్తున్నారు పృథ్వీరాజ్ సుకుమారన్. కాగా మన్మోహన్ చల్లా దర్శకత్వం వహించిన 'పోలీస్ పోలీస్' (2010) చిత్రం ద్వారా తెలుగులో ఎంట్రీ ఇచ్చారు పృథ్వీరాజ్. ఆ చిత్రంలో ఓ హీరోగా నటించిన ఆయన పదమూడేళ్ల గ్యాప్ తర్వాత మరో తెలుగు చిత్రంలో ('సలార్') నటిస్తున్నారు. ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో జగపతిబాబు ఓ విలన్‌గా నటిస్తుండగా ఆయన తనయుని పాత్రలో పృథ్వీరాజ్ నటిస్తున్నారట. పృథ్వీ పాత్ర నెగటివ్ టచ్‌తో ఉంటుందని టాక్. సెప్టెంబర్ 28న 'సలార్' విడుదల కానుంది.

'శాకుంతలం'తో వచ్చి...

గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందిన 'శాకుంతలం'తో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు దేవ్ మోహన్. మలయాళంలో నటించింది కొన్ని సినిమాలే అయినా తొలి తెలుగు చిత్రంలోనే సమంత వంటి స్టార్ హీరోయిన్‌కి జోడీగా నటించే అవకాశం అందుకున్నారు దేవ్ మోహన్. ఈ సినిమాలో దుష్యంత మహారాజుగా నటించి, మెప్పించారు దేవ్. ఇలా 'శాకుంతలం'తో తెలుగుకి వచ్చి, రెండో తెలుగు సినిమా 'రెయిన్‌బో'లోనూ మరో స్టార్ హీరోయిన్ రష్మికా మందన్నాకి జోడీగా నటించే చాన్స్ అందుకున్నారు దేవ్. శాంత రూబన్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది.

జోజు.. సుదేశ్ కూడా...

మలయాళంలో నటుడిగా, నిర్మాతగా, గాయకుడిగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న జోజూ జార్జ్ 'ఆది కేశవ' సినిమాతో తెలుగులోకి అడుగుపెడుతున్నారు. వైష్ణవ్ తేజ్ హీరోగా శ్రీకాంత్ ఎన్. రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో విలన్‌గా నటిస్తున్నారు జోజూ. అలాగే నితిన్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్న సినిమా ద్వారా సుదేశ్ నాయర్ తెలుగుకి ఎంట్రీ ఇస్తున్నారని టాక్. ఈ చిత్రంలో ఆయన స్టైలిష్ విలన్ పాత్రలో కనిపిస్తారట. వీళ్లే కాదు.. మరికొందరు మలయాళ నటులు కూడా తెలుగు సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



జయరామ్




'పుష్ప'లో ఫాహద్



జోజు



సుదేశ్



'సలార్'లో పృథ్వీరాజ్

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు	
సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
629	178
62,502	18,499

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ఫ్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్	12,974	▲ 276
డోజోన్స్	33,076	▲ 311
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,627	▲ 56
డాక్స్	15,984	▲ 190
షాంఘై	3,213	▲ 11
నికాయ్	30,916	▲ 115

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో	
ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	60,142 ▽ 219
బంగారం (99.5 స్వచ్ఛత)	59,901 ▽ 218
వెండి (కిలో)	70,500 ▲ 215

నిస్సాన్ మాగ్నైట్ గీజా ఎడిషన్


హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వాహన తయారీ సంస్థ నిస్సాన్ మోటార్ ఇండియా తాజాగా ఎస్‌యూవీ మాగ్నైట్ గీజా స్పెషల్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టింది. ధర ఎక్స్‌షోరూంలో రూ.7.39 లక్షల నుంచి ప్రారంభం. 9 అంగుళాల హై–రిజొల్యూషన్ టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ కనెక్టివిటీతో ఆన్‌డ్రాయిడ్ కార్‌ప్లే, ప్రీమియం జేబీఎల్ స్పీకర్స్, యాప్ ఆధారంగా నియంత్రించగలిగే ఆంబియెంట్ లైటింగ్, ట్రాజెక్టరీ గైడ్‌లైన్స్‌తో రేర్ కెమెరా, షార్క్ ఫిన్ యాంటెన్నా పొందుపరిచారు. ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, హిల్ స్టార్ట్ అసిస్ట్ వంటి భద్రతా ఫీచర్లున్నాయి. నిర్వహణ వ్యయం కిలోమీటరుకు 35 పైసలు అవుతుందని కంపెనీ తెలిపింది. గ్లోబల్ ఎన్‌సీఏపీ నుంచి 4–స్టార్ సేఫ్టీ రేటింగ్ ఉంది.



మెక్‌లారెన్ కారు @ రూ. 5.1 కోట్లు

న్యూఢిల్లీ: లగ్జరీ కార్ల తయారీలో ఉన్న యూకే సంస్థ మెక్‌లారెన్ ఆటోమోటివ్ భారత మార్కెట్లో ఆర్చురా హైబ్రిడ్ స్పోర్ట్స్ మోడల్‌ను పరిచయం చేసింది. ఎక్స్‌షోరూంలో ఈ కారు ధర రూ.5.1 కోట్లుగా ఉంది. 680 పీఎస్ పవర్, 720 ఎన్ఎం టార్క్, 8 స్పీడ్ ట్రాన్స్‌మిషన్‌తో 2,993 సీసీ ట్విన్ టర్బోచార్జ్‌డ్ వీ6 పెట్రోల్ ఇంజిన్, లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్ పొందుపరిచారు. గంటకు గరిష్ట వేగం 330 కిలోమీటర్లు. గంటకు 100 కిలోమీటర్ల వేగాన్ని 3 సెకన్లలో, 200 కిలోమీటర్ల వేగాన్ని 8.3 సెకన్లలో అందుకుంటుంది. వినియోగదారుడు కోరితే కస్టమైజ్ చేస్తారు. ఇంగ్లండ్‌లో ఉత్పత్తి అయిన ఈ కారు భారత్‌కు దిగుమతి అవుతుంది. 'తొలి ఏడాది భారతీయ మార్కెట్లో కంపెనీ ప్రభా వం అత్యద్భుతంగా ఉంది. మా కస్టమర్లకు అసాధారణమైన సేవ, డ్రైవింగ్ అనుభవాన్ని అందించడం కోసం ఎదురుచూస్తున్నాం' అని మెక్‌లారెన్ ఆటోమోటివ్ అపాక్, చైనా ఎండీ హ్యారిస్ తెలిపారు.





- సెన్సెక్స్ 629 పాయింట్లు అప్
- 62,502 వద్ద ముగింపు
- నిఫ్టీ 178 పాయింట్లు ప్లస్
- అన్ని రంగాలూ లాభాల్లోనే

మార్కెట్ల హైజంప్

ముంబై: కొత్త డెరివేటివ్ సిరీస్ తొలి రోజు దేశీ స్టాక్ మార్కెట్లు దూకుడు చూపాయి. సెన్సెక్స్ 629 పాయింట్లు జంప్‌చేసి 62,502 వద్ద ముగిసింది. నిఫ్టీ 178 పాయింట్లు ఎగసి 18,499 వద్ద నిలిచింది. వెరసి వరుసగా రెండో రోజు మార్కెట్లు లాభపడ్డాయి. జూన్ ఎఫ్అండ్‌వో కాంట్రాక్టుల ప్రారంభం నేపథ్యంలో మార్కెట్లు సానుకూలంగా మొదలయ్యాయి. ఆపై ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో సమయం గడిచేకొద్దీ జోరందుకున్నాయి. చివరికి ఇంట్రాడే గరిష్టాల వద్ద నిలిచాయి. ప్రపంచ మార్కెట్ల సానుకూలతలు సైతం సెంటిమెంటుకు ప్రోత్సాహాన్నిచ్చినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. చివర్లో సెన్సెక్స్ 657 పాయింట్ల వృద్ధితో 62,530కు చేరింది. నిఫ్టీ సైతం 18,508ను దాటింది. మరోవైపు క్యూ4 జీడీపీ వృద్ధి అంచనాలతోపాటు సాధారణ రుతుపవన అంచనాలు రూపాయికి హుషారునిచ్చాయి. డాలరుతో మారకంలో 12 పైసలు పుంజుకుని 82.60ను తాకింది.

టాటా మోటార్స్‌కు సై

మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ తాజాగా దేశీ ఆటో రంగ దిగ్గజం టాటా మోటార్స్ రేటింగ్ ఔట్‌లుక్ స్థిరత్వం నుంచి సానుకూలానికి అప్‌గ్రేడ్ చేసింది. ఈ నేపథ్యంలో బీఎస్ఈలో ఈ కంపెనీ షేర్ 1% పెరిగి 519 వద్ద ముగిసింది.

రిలయన్స్ దన్ను

ఎన్ఎస్ఈలో అన్ని రంగాలూ బలపడ్డాయి. 2.25–0.5 % మధ్య పుంజుకున్నాయి. బ్లూచిప్స్‌లో ఇండెక్స్ హెవీవెయిట్ రిలయన్స్(ఆర్ఐఎల్) 3 శాతం ఎగసింది. దీంతో మార్కెట్లకు బలమొచ్చింది. యూఎస్ కన్జూమర్ కంపెనీ జనరల్ మిల్స్‌తో జట్టు కట్టడం ద్వారా ఎఫ్ఎంసీజీలో విస్తరించనున్న వార్తలు ఆర్ఐఎల్‌కు జోష్‌నిచ్చాయి. ఇతర నిఫ్టీ దిగ్గజాలలో సన్ ఫార్మా, హిందాల్కో, హెచ్‌యూఎల్, హెచ్‌సీఎల్ టెక్, దివీస్, విప్రో, యూపీఎల్, టెక్ ఎం, టాటా స్టీల్, ఎస్‌బీఐ లైఫ్, టాటా కన్జూమర్, మారుతీ, అల్ట్రాటెక్, టైటన్, టీసీఎస్, ఐసీఐసీఐ 2.3–1% మధ్య ఎగశాయి. బ్లూచిప్స్‌లో ఓఎన్‌జీసీ, గ్రాసిమ్, బజాజ్ ఆటో, ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ మాత్రమే(1.2–0.4 శాతం మధ్య) నీరసించాయి.

లాభాల్లోకి సన్ ఫార్మా

- క్యూ4లో రూ. 1,984 కోట్లు
- షేరుకి రూ. 4 డివిడెండ్



న్యూఢిల్లీ: హెల్త్‌కేర్ రంగ దేశీ దిగ్గజం సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ గత ఆర్థిక సంవత్సరం (2022–23) చివరి త్రైమాసికంలో టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి–మార్చి(క్యూ4)లో నష్టాలను వీడి రూ. 1,984 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది(2021–22) ఇదే కాలంలో రూ. 2,277 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం సైతం 16 శాతం ఎగసి రూ. 10,931 కోట్లకు చేరింది. అంతక్రితం క్యూ4లో రూ. 9,447 కోట్ల టర్నోవర్ సాధించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 4 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. ఇక మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం భారీ వృద్ధితో రూ. 8,474 కోట్లను తాకింది. 2021–22లో కేవలం రూ. 3,273 కోట్లు ఆర్జించింది. ఇక మొత్తం ఆదాయం రూ. 38,645 కోట్ల నుంచి రూ. 43,886 కోట్లకు ఎగసింది.

ఫలితాల నేపథ్యంలో సన్ ఫార్మా షేరు బీఎస్ఈలో దాదాపు 3 % జంప్‌చేసి రూ. 971 వద్ద ముగిసింది.

మహీంద్రా లాభం రూ. 2,637 కోట్లు

- క్యూ4లో 18 శాతం అప్
- ఆదాయం రూ. 32,366 కోట్లు



ముంబై: మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) నాలుగో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ. 2,637 కోట్ల నికర లాభం ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం(2021–22) క్యూ4లో నమోదైన రూ. 2,237 కోట్లతో పోలిస్తే ఇది 18 శాతం అధికం. ఆదాయం రూ. 25,934 కోట్ల నుంచి రూ. 32,366 కోట్లకు చేరింది. ఇక, పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను లాభం రూ. 6,577 కోట్ల నుంచి 56 శాతం ఎగిసి రికార్డు స్థాయిలో రూ. 10,282 కోట్లకు చేరిందని సంస్థ తెలిపింది. ఆదాయం రూ. 90,171 కోట్ల నుంచి 34 శాతం పెరిగి రూ. 1,21,269 కోట్లకు చేరింది. రూ. 5 ముఖ విలువ గల షేరు ఒక్కొంటికి రూ. 16.25 (325 శాతం) డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

ఫలితాల నేపథ్యంలో మహీంద్రా షేరు బీఎస్ఈలో స్వల్ప లాభంతో రూ. 1,282 వద్ద ముగిసింది.

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎఫ్‌డీ రేట్ల పెంపు

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడాది కాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై (ఎఫ్‌డీలు) రేట్లను పెంచింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లు చేసే రిటైల్ ఇన్వెస్టర్లకు ఏడాది కాల డిపాజిట్‌పై 7 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. అదే 60 ఏళ్లు నిండిన వృద్ధులకు ఏడాది కాల ఎఫ్‌డీపై 7.50 శాతం, 80 ఏళ్లు నిండిన వారికి 7.65 శాతం ఇస్తున్నట్టు బ్యాంక్ ప్రకటించింది. తాజా రేట్ల సవరణ తర్వాత ఏడు రోజుల నుంచి పదేళ్ల కాలం వరకు డిపాజిట్లపై రేట్లు 3–7 శాతం మధ్య ఉన్నాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

27-5-2023	
విశాఖ	490–00
చిత్తూరు	523–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	485–00
విజయవాడ	485–00
రిటైల్ ధర (డజను)	72.00
26-5-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	453–00
వరంగల్	455–00
రిటైల్ ధర	5.15

స్నాక్స్ వ్యాపారంలోకి రిలయన్స్ రిటైల్

జనరల్ మిల్స్‌తో భాగస్వామ్యం



న్యూఢిల్లీ: ఎఫ్ఎంసీజీ రంగంలో కార్యకలాపాలు మరింతగా విస్తరించే క్రమంలో అమెరికాకు చెందిన బ్రాండెడ్ కన్జూమర్ ఫుడ్స్ తయారీ సంస్థ జనరల్ మిల్స్‌తో రిలయన్స్ రిటైల్ చేతులు కలిపింది. తద్వారా అత్యంత వేగంగా ఎదుగుతున్న స్నాక్స్ ఉత్పత్తుల విభాగంలోకి అడుగుపెట్టింది. దేశీ మార్కెట్లో అలాన్స్ బ్యూగుల్స్ బ్రాండ్ కార్న్ చిప్స్ స్నాక్స్‌ను ప్రవేశపెట్టినట్లు రిలయన్స్ రిటైల్‌లో భాగమైన రిలయన్స్ కన్జూమర్ ప్రోడక్ట్స్, (ఆర్‌సీపీఎల్) శుక్రవారం తెలిపింది. ముందుగా కేరళతో ప్రారంభించి ఇతర రాష్ట్రాల్లో క్రమంగా వీటిని అందుబాటులోకి తేనున్నట్లు వివరించింది. వీటి ధర రూ. 10 నుంచి ప్రారంభమవుతుంది. 110 బిలియన్ డాలర్ల ఎఫ్ఎంసీజీ (ఫాస్ట్ మూవింగ్ కన్జూమర్ గూడ్స్) మార్కెట్లో గణనీయ మార్కెట్ వాటాను దక్కించుకునే ప్రయత్నాల్లో భాగంగా ఆర్‌సీపీఎల్ ఇటీవల క్యాంపా, సోస్యో, రస్కిక్, టాఫీమ్యాన్ తదితర బ్రాండ్స్‌ను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

కాప్28 సలహాదార్ల కమిటీలో ముకేశ్ అంబానీ



న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్ 28వ సెషన్‌కు (కాప్ 28) మార్గదర్శకత్వం వహించే అంతర్జాతీయ అడ్వైజరీ కమిటీలో సభ్యునిగా ఎంపికయ్యారు. ఆయనతో పాటు భారత్ నుంచి వాతావరణ మార్పుల ఉద్యమ నేత సునీత నారాయణ్ ఎంపికయ్యారు. ఈ ప్యానెల్‌లో 31 మంది అంతర్జాతీయ నిపుణులు ఉంటారు. వాతావరణ మార్పులపై 2023 ఐక్యరాజ్యసమితి సదస్సు దుబాయ్‌లో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 వరకు జరుగనుంది.

సెయిల్ లాభాలకు కోత

క్యూ4లో రూ.1,159 కోట్లకు పరిమితం



న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ ఉక్కు తయారీ సంస్థ సెయిల్ మార్చి త్రైమాసికానికి బలహీన ఫలితాలను ప్రకటించింది. నికర లాభం క్రితం ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చి చూసినప్పుడు సగం పడిపోయి రూ.1,159 కోట్లకు పరిమితమైంది. ఆదాయం సైతం 5 శాతం వరకు తగ్గి రూ.1,29,416 కోట్లుగా ఉంది. అంతక్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.2,479 కోట్లు, ఆదాయం రూ.31,175 కోట్ల చొప్పున ఉన్నాయి. ఒక్కో షేరుకు 50 పైసల చొప్పున తుది డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ నిర్ణయించింది. అధిక బొగ్గు ధరలకు తోడు, స్టీల్ ధరల్లో ఆటుపోట్లు కంపెనీ మార్జిన్లపై ప్రభావం చూపించాయని సెయిల్ ప్రకటించింది. 2022–23 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆదాయం 1,04,448 కోట్లుగా, నికర లాభం రూ.2,177 కోట్లుగా నమోదైంది. 2021–22లో ఆదాయం రూ.1,03,477 కోట్లు, నికర లాభం రూ.12,243 కోట్ల చొప్పున ఉండడం గమనార్హం.

ఫలితాల నేపథ్యంలో సంస్థ షేరు బీఎస్ఈలో స్వల్ప నష్టంతో రూ. 82 వద్ద ముగిసింది.



చివరి నిమిషంలో భారత్ ఓటమి

అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్‌లో భాగంగా ఒలింపిక్ చాంపియన్ బెల్జియంతో లండన్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ 1–2 గోల్స్ తేడాతో ఓడిపోయింది. చివరి నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను నెల్సన్ ఒనానా గోల్‌గా మలిచి బెల్జియం జట్టును గెలిపించాడు. అంతకు ముందు థిబె స్టాక్‌బ్రోక్స్ (18వ ని.లో) గోల్‌తో బెల్జియం 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే 25వ నిమిషంలో మన్‌దీప్ సింగ్ గోల్‌తో భారత్ 1–1తో స్కోరును సమం చేసింది. ఇక మ్యాచ్ 'డ్రా'గా ముగియడం ఖాయమనుకున్న దశలో భారత జట్టు గోల్ సమర్పించుకొని మూల్యం చెల్లించుకుంది. నేడు జరిగే రెండో మ్యాచ్‌లో బ్రిటన్‌తో భారత్ తలపడుతుంది.

భారత్ X పాకిస్తాన్

ఆసియాకప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నీలో భారత్ నేడు పాకిస్తాన్‌తో ఆడనుంది. ఒమన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో పూల్ 'ఎ'లో భారత్, పాక్ తాము ఆడిన తొలి రెండు లీగ్ మ్యాచ్‌ల్లో గెలుపొందాయి.

గిల్ గర్జన...

మే 7న లీగ్ దశలో లక్నోతో జరిగిన మ్యాచ్‌లో శుబ్‌మన్ గిల్ 94 పరుగులతో అజేయంగా నిలిచాడు. సెంచరీ కోల్పోవడంపై స్పందిస్తూ... ఇంకా కొన్ని మ్యాచ్‌లు ఉన్నాయి కదా, శతకం సాధిస్తాను అంటూ చెప్పాడు. అతని ఆత్మవిశ్వాసం ఎలాంటిదంటే ఒక సెంచరీ కాదు, తర్వాతి ఐదు మ్యాచ్‌ల్లో ఏకంగా మూడు సెంచరీలు సాధించేశాడు! శుక్రవారం మ్యాచ్‌లో అతని సత్తా ఏమిటో మళ్లీ కనిపించింది. అసలైన 'సెమీస్' సమరంలో అతను అద్భుత ఆటతో ఐదుసార్లు చాంపియన్ ముంబైను పుట్టి ముంచాడు. గిల్ శతకంతో భారీ స్కోరు సాధించిన గుజరాత్ ఆపై పదునైన బౌలింగ్‌తో రోహిత్ సేనను కట్టి పడేసింది. హోరాహోరీ అనుకున్న సమరం ఏకపక్షంగా మారిపోగా, డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండో ఏడాది ఫైనల్‌కు సిద్ధమైంది. రేపు చెన్నై సూపర్ కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.



శుబ్‌మన్ గిల్

60 బంతుల్లో 7 ఫోర్లు, 10 సిక్స్‌లతో 129

- శుబ్‌మన్ సూపర్ సెంచరీ
- బంతితో మెరిసిన మోహిత్ (5/10)
- ఫైనల్లో గుజరాత్ టైటాన్స్
- క్వాలిఫయర్–2లో ముంబైపై గెలుపు
- రేపు చెన్నై సూపర్ కింగ్స్‌తో తుది పోరు

అహ్మదాబాద్: హార్దిక్ పాండ్యా నాయకత్వంలో గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ టోర్నీలో వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్–2లో గుజరాత్ 62 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 233 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శుబ్‌మన్ గిల్ (60 బంతుల్లో 129; 7 ఫోర్లు, 10 సిక్స్‌లు) శతకంతో కదం తొక్కాడు. గిల్, సాయి సుదర్శన్ (31 బంతుల్లో 43; 5 ఫోర్లు, 1 సిక్స్) రెండో వికెట్‌కు 64 బంతుల్లోనే 138 పరుగులు జోడించారు. అనంతరం ముంబై 18.2 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. సూర్యకుమార్ (38 బంతుల్లో 61; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలవగా, తిలక్ వర్మ (14 బంతుల్లో 43; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించాడు. గుజరాత్ బౌలర్ మోహిత్ శర్మ 14 బంతుల్లో కేవలం 10 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు.

అంతా గిల్‌మయం...

ఓపెనర్ సాహా (18) తొందరగానే అవుటయ్యాక గిల్ జోరు మొదలైంది. జోర్డాన్ ఓవర్లో వరుసగా 6, 4 కొట్టిన తర్వాత అదే ఓవర్లో గిల్ ఇచ్చిన కష్టసాధ్యమైన క్యాచ్‌ను (వ్యక్తిగత స్కోరు 30 వద్ద) డేవిడ్ వదిలేయడం కూడా కలిసొచ్చింది. 32 బంతుల్లో అతని అర్ధ సెంచరీ పూర్తయింది. మరోవైపు సుదర్శన్ కూడా తన వంతుగా సహకారం అందించాడు. హాఫ్ సెంచరీ తర్వాత గిల్ మరింత చెలరేగిపోయాడు. 50 నుంచి 100కు చేరేందుకు అతనికి 17 బంతులు మాత్రమే సరిపోయాయి. ఇందులో 6 భారీ సిక్సర్లు ఉండటం విశేషం. ఆకాశ్ మధ్వాల్ వేసిన ఓవర్లోనే 3 సిక్సర్లు బాదిన అతను చావ్లా ఓవర్లో మరో రెండు సిక్స్‌లు కొట్టాడు. 49 బంతుల్లో సెంచరీ సాధించిన అనంతరం గ్రీన్ ఓవర్లో గిల్ వరుసగా 6, 4, 6తో తన ధాటిని కొనసాగించాడు. మరో షాట్‌కు ప్రయత్నించి డేవిడ్‌కే క్యాచ్ ఇవ్వడంతో ఎట్టకేలకు ఆ అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. చివర్లో వేగంగా ఆడటంలో విఫలమైన సుదర్శన్ 'రిటైర్డ్ అవుట్'తో తప్పుకోగా, హార్దిక్ (13 బంతుల్లో 28 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపు షాట్లతో గుజరాత్ భారీ స్కోరుతో ముగించింది.

తిలక్ మెరుపులు...

గుజరాత్ ఇన్నింగ్స్ సమయంలో మైదానంలో కలిసి నడుస్తుండగా జోర్డాన్ మోచేయి అనుకోకుండా ఇషాన్ కంటికి తగిలింది. దాంతో 'కన్‌కషన్'కు గురైన అతను ఆడలేని స్థితిలో ఉండగా, ఓపెనర్‌గా వచ్చిన నేహల్ వధేరా (4) తొలి ఓవర్లోనే వెనుదిరిగాడు. షమీ తర్వాతి ఓవర్లోనే రోహిత్ శర్మ (8) కూడా అవుట్ కావడంతో ముంబై కష్టాలు పెరిగాయి. ఈ దశలో తిలక్ జోరుతో ముంబై కోలుకుంది. తన తొలి 4 బంతుల్లోనే 2 సిక్స్‌లు కొట్టిన తిలక్... షమీని ఓ ఆటాడుకున్నాడు. అతని ఓవర్లో వరుసగా 4, 4, 4, 4, 2, 6 కొట్టడంతో 24 పరుగులు వచ్చాయి. అయితే రషీద్ చక్కటి బంతితో తిలక్‌ను బౌల్డ్ చేయగా, గ్రీన్ (20 బంతుల్లో 30; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయాడు. అయినా సూర్య క్రీజ్‌లో ఉండటంతో జట్టు ఆశలు మిగిలే ఉన్నాయి. కొన్ని చూడచక్కటి షాట్లు ఆడిన అతను 33 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ మోహిత్ ఓవర్లో మరో మెరుపు షాట్‌కు ప్రయత్నించి సూర్య బౌల్డ్ కావడంతో గెలుపు దారులు మూసుకుపోయాయి.



సూర్యకుమార్



మోహిత్ శర్మ

స్కోరు వివరాలు

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (స్టంప్డ్) ఇషాన్ (బి) చావ్లా 18; గిల్ (సి) డేవిడ్ (బి) ఆకాశ్ 129; సుదర్శన్ (రిటైర్డ్ అవుట్) 43; పాండ్యా (నాటౌట్) 28; రషీద్ (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు) 233. వికెట్ల పతనం:** 1–54, 2–192, 3–214. **బౌలింగ్:** బెహ్రన్‌డార్ఫ్ 4–0–28–0, గ్రీన్ 3–0–35–0, ఆకాశ్ మధ్వాల్ 4–0–52–1, జోర్డాన్ 4–0–56–0, చావ్లా 3–0–45–1, కార్తికేయ 2–0–15–0.

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) లిటిల్ (బి) షమీ 8; వధేరా (సి) సాహా (బి) షమీ 4; గ్రీన్ (బి) లిటిల్ 30; సూర్యకుమార్ (బి) మోహిత్ 61; తిలక్ వర్మ (బి) రషీద్ 43; విష్ణు (సి) పాండ్యా (బి) మోహిత్ 5; డేవిడ్ (ఎల్బీ) (బి) రషీద్ 2; జోర్డాన్ (సి) సుదర్శన్ (బి) మోహిత్ 2; చావ్లా (సి) మిల్లర్ (బి) మోహిత్ 0; కార్తికేయ (సి) మిల్లర్ (బి) మోహిత్ 6; బెహ్రన్‌డార్ఫ్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (18.2 ఓవర్లలో ఆలౌట్) 171. వికెట్ల పతనం:** 1–5, 2–21, 3–72, 4–124, 5–155, 6–156, 7–158, 8–161, 9–162, 10–171. **బౌలింగ్:** షమీ 3–0–41–2, పాండ్యా 2–0–24–0, రషీద్ 4–0–33–2, నూర్ 4–0–35–0, లిటిల్ 3–0–26–1, మోహిత్ 2.2–0–10–5.

సెమీస్‌లో సింధు, ప్రణయ్

క్వార్టర్ ఫైనల్లో ఓడిన శ్రీకాంత్



కౌలాలంపూర్: తమ అద్భుత ప్రదర్శన కొనసాగిస్తూ మలేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్–500 బ్యాడ్మింటన్ టోర్నీ లో భారత స్టార్స్ పీవీ సింధు, హెచ్ఎస్ ప్రణయ్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. శుక్రవారం హోరాహోరీగా సాగిన సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో సింధు 74 నిమిషాల్లో 21–16, 13–21, 22–20తో యి మన్ జాంగ్ (చైనా)పై గెలుపొందగా... ప్రణయ్ 91 నిమిషాల్లో 25–23, 18–21, 21–13తో కెంటా నిషిమోటో (జపాన్)ను ఓడించాడు. అయితే భారత మరో స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్‌కు నిరాశ ఎదురైంది. 57 నిమిషాలపాటు జరిగిన క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 23వ ర్యాంకర్ శ్రీకాంత్ 21–16, 16–21, 11–21తో ప్రపంచ 57వ ర్యాంకర్ క్రిస్టియన్ అడినాటా (ఇండోనేసియా) చేతిలో ఓడిపోయాడు. నేడు జరిగే సెమీఫైనల్స్‌లో గ్రెగోరియా టున్‌జంగ్ (ఇండోనేసియా)తో సింధు; అడినాటాతో ప్రణయ్ తలపడతారు.

డబ్ల్యూటీసీ విజేత జట్టుకు 16 లక్షల డాలర్లు



దుబాయ్: వచ్చే నెలలో లండన్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ విజేత జట్టుకు 16 లక్షల డాలర్ల (రూ. 13 కోట్ల 21 లక్షలు) ప్రైజ్‌మనీ దక్కనుంది. జట్టుకు ప్రైజ్‌మనీతోపాటు వెండి గదను కూడా అందజేస్తారు. 2021–2023 డబ్ల్యూటీసీకి సంబంధించి ప్రైజ్‌మనీ వివరాలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జూన్ 7 నుంచి 11 వరకు డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. రన్నరప్‌గా నిలిచిన జట్టుకు 8 లక్షల డాలర్లు (రూ. 6 కోట్ల 60 లక్షలు) లభిస్తాయి. మూడో స్థానంలో నిలిచిన దక్షిణాఫ్రికా జట్టు 4,50,000 డాలర్లు (రూ. 3 కోట్ల 71 లక్షలు), నాలుగో స్థానం పొందిన ఇంగ్లండ్ జట్టు 3,50,000 డాలర్లు (రూ. 2 కోట్ల 89 లక్షలు) సొంతం చేసుకున్నాయి. ఐదో స్థానం దక్కించుకున్న శ్రీలంక జట్టు ఖాతాలో 2 లక్షల డాలర్లు (రూ. కోటీ 65 లక్షలు) చేరాయి. వరుసగా ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిదో స్థానాల్లో నిలిచిన న్యూజిలాండ్; పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్లకు 1 లక్ష డాలర్ల (రూ. 82 లక్షలు) చొప్పున ప్రైజ్‌మనీ లభించింది.

రన్నరప్ షన్విత రెడ్డి



పటాన్‌చెరు టౌన్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) జూనియర్ బాలికల టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ అమ్మాయి నూకల షన్విత రెడ్డి రన్నరప్‌గా నిలిచింది. ఉగాండా రాజధాని కంపాలాలో శుక్రవారం ముగిసిన ఈ టోర్నీ బాలికల సింగిల్స్ ఫైనల్లో హైదరాబాద్‌కు చెందిన షన్విత రెడ్డి 4–6, 3–6తో టాప్ సీడ్ లేలా అక్మెటోవా (రష్యా) చేతిలో ఓటమి చవిచూసింది. అంతకుముందు షన్విత రెడ్డి తొలి రౌండ్‌లో 6–1, 6–1తో ఫెయిత్ ఉరాసా (కెన్యా)పై, క్వార్టర్ ఫైనల్లో 6–2, 6–2తో సియా మహాజన్ (భారత్)పై, సెమీఫైనల్లో 6–1, 6–3తో నాలుగో సీడ్ షనా మార్టిన్ మావో (టాంజానియా)పై విజయం సాధించింది.

హారిక మరో 'డ్రా'



నికోసియా: మహిళల గ్రాండ్‌ప్రి చెస్ టోర్నీలో బెలా ఖొటెనాష్‌విలి (జార్జియా)తో శుక్రవారం జరిగిన పదో రౌండ్ గేమ్‌ను భారత గ్రాండ్‌మాస్టర్ హారిక 31 ఎత్తుల్లో 'డ్రా'గా ముగించింది. హారికకిది వరుసగా ఐదో 'డ్రా'. పదో రౌండ్ తర్వాత హారిక ఆరు పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉంది.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.